అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదివారం 31-3-2024
సంపుటి : 10 సంచిక : 90
Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar
14 పేజీలు + వెలలో (సోపతి) వెల : 8.00



ఓడించాల్సిందే..

బీజేపీ విధానాలు కార్పొరేట్లకు దాసోహం

మోడీ పదేండ్ల పాలనలో ప్రజల బాధలు తీరలే

మతోన్మాదాన్ని రెచ్చగొట్టి.. ప్రజా సమస్యలు పక్కదారి పట్టించే కుట్ర

- కోట్ల మంది ప్రజలకు పౌష్టికాహారాన్ని అందించలేని దైన్యం
- రాష్ట్రంలో పంటలెండుతున్నా.. పరిశీలించని మంత్రులు
- ఆయారాం గయారాంలతో రక్తి కడుతున్న రాష్ట్ర రాజకీయాలు
- లౌకిక, ప్రజాస్వామ్య విలువలను కాపాడేది కమ్యూనిస్టులే
- వామపక్షాల రాష్ట్ర సదస్సులో నేతలు



మాట్లాడుతున్న ఎస్. వీరయ్య

ఏప్రిల్ 1నుంచి 15 వరకు కార్పొరేట్, మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా విస్తృత ప్రచారం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'రాజ్యాంగ మౌలిక సూత్రాలకు ప్రమాదమేర్పడింది. పదేండ్ల మోడీ పాలనలో నియంతృత్వం రాజ్యమేలు తున్నది. అప్రకటిత చీకటి పాలన సాగుతున్నది. ప్రజలకు 'సేవచేస్తానని అధికారంలోకొచ్చిన మోడీ సర్కార్.. కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్నది. వారి సంపదను రెట్టింపు చేసేందుకు కావాల్సిన విధానాలను రూపొందించింది. ఇదేంటని అడిగిన వారిపై ఉక్కుపాదాన్ని మోపుతున్నది. సీఏఏ, ఎన్ఆర్సీ, ఎన్పీఆర్ పేరుతో మైనారిటీలను భయభ్రాంతులకు గురిచేస్తున్నది. ఎన్నికల సందర్భంగా ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యానికి పాల్పడింది. కోట్లాది మంది ప్రజలు ఆకలి, దారిద్ర్యం, నిరుద్యోగం, అవిద్యతో బాధపడుతుంటే.. మోడీ ఫిడేలు వాయించుకుంటూ ఖరీదైన సూటూ, బూటుతో ఫొటోలకు ఫోజులిస్తే.. ప్రజా సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయ' ని పలువురు వామపక్ష నేతలు విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 11 వామపక్షాల ఆధ్వర్యంలో 'కేంద్ర ప్రభుత్వ విధానాలు, మతోన్మాదం' అనే అంశంపై రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నర్సింహారావు అధ్యక్షత వహించగా శాసన సభ్యులు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పి రంగారావు, న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్ వెంకటేశ్వర్ రావు, ఎన్డీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎ మధు, ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, ఎస్‌యూసీఐ నాయకులు జానీపాష, ఆర్ఎస్పీ కార్యదర్శి జానకిరాములు, సీపీఐ(ఎంఎల్) కార్యదర్శి ప్రసాదన్న, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ కార్యదర్శి ఎం రమేష్‌రాజా పాల్గొని ప్రసంగించారు.

ఏప్రిల్ ఒకటి నుంచి 15 వరకు కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, మతోన్మాద చర్యలను ఎండగట్టేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు, సదస్సులు, ప్రచార క్యాంపియన్ నిర్వహించాలని సదస్సు తీర్మానించింది. సీపీఐ(ఎం) నేత వీరయ్య మాట్లాడుతూ.. పదేండ్ల మోడీ ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించటంలో పూర్తిగా విఫలమైందని చెప్పారు. వారి అసంతృప్తిని ...3లో

కరెంటు కోతలు... నీటి కొరత ఉండొద్దు

వేసవికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించండి



- ట్యాంకర్ బుక్‌చేస్తే 12 గంటల్లో డెలివరీ...
- పరీక్షల సమయం...విద్యార్థుల్ని ఇబ్బందిపెట్టొద్దు
- అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి : సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో విద్యుత్ కోతలు, తాగునీటి కొరత ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. దీనికోసం రెండు శాఖలు తక్షణం వేసవి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించు కోవాలనీ, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు అధికారులే బాధ్యులని స్పష్టం చేశారు. శనివారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో విద్యుత్, తాగునీటి శాఖలపై ఆయన ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా శాఖలు చేపడుతున్న కార్యాచరణల్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నందున ఎక్కడా ఎలాంటి విద్యుత్ సమస్యలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. పీక్ డిమాండ్ పెరుగుతున్నా, నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నందుకు ఆ శాఖ మంత్రి భట్టి విక్రమార్క, డిస్కంల సీఎమ్‌డీలను అభినందించారు. అలాగే రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మున్సిపాల్టీలు, కార్పొరేషన్ల పరిధిలో ట్యాంకర్ బుక్ చేస్తే 12 గంటల్లో డెలివరీ అయ్యేలా ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు. ఈ మేరకు అవసరమైన వాటర్ ట్యాంకర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఏప్రిల్, మే, జూన్ వరకు బోర్‌వెల్స్, బావులు వంటి స్థానిక నీటి వనరులను ఉపయోగించు కోవాలని సూచించారు. తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడకుండా జిల్లా కలెక్టర్లు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. సమస్య ఉన్న చోట తక్షణ పరిష్కారాలను పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో ఒక సీనియర్ అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించాలని ఆదేశించారు. గ్రామాల వారీగా డ్రింకింగ్ వాటర్ యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలనీ, అవసరాన్ని బట్టి రాష్ట్ర స్థాయి నుంచి సంబంధిత శాఖల ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని చెప్పారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు రాష్ట్రంలోని డిమాండ్, సప్లయ్ వివరాలను ముఖ్యమంత్రికి వివరించారు. గత ఏడాదితో పోలిస్తే విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరిగిందనీ, రాష్ట్రంలో సగటున 9,712 మెగావాట్ల విద్యుత్ లోడ్ ఉంటున్నదని చెప్పారు. గడచిన రెండు వారాలుగా 14 వేల మెగావాట్ల నుంచి 15 వేల మెగావాట్ల పీక్ డిమాండ్ ఉంటున్నదని వివరించారు. ఏప్రిల్ నెల రెండో వారం వరకు దాదాపు ఇదే స్థాయిలో డిమాండ్ ఉంటుందని అంచనా వేశామని అధికారులు తెలిపారు. గత ఏడాది (2023) జనవరి నుంచి మార్చి వరకు సగటున రోజుకు 239.19 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా జరిగిందనీ, 2024 జనవరి నుంచి మార్చి వరకు మూడు నెలల్లో రోజుకు సగటున 251.59 మిలియన్ ...13లో

ఇద్దరు అదనపు ఎస్పీలపై వేటు

ఫోన్ ట్యాపింగ్ కేసులో భుజంగరావు, తిరుపతన్న సస్పెండ్



- రెండోరోజు కస్టడీలో వారి విచారణ
- ఎన్నికల సమయంలో టాస్క్‌ఫోర్స్ వాహనాల్లోనే బీఆర్ఎస్ నాయకులకు డబ్బుల చేరవేత

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇద్దరు అదనపు ఎస్పీలపై ప్రభుత్వం వేటు వేసింది. ఈ కేసులో అరెస్టయిన ఇద్దరు అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నలను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. అంతకముందు, ఫోన్ ట్యాపింగ్ కేసులో మహబూబాబాద్ అదనపు ఎస్పీగా ఉన్న భుజంగరావును, ఇంటెలిజెన్స్‌లో అదనపు ఎస్పీ తిరుపతన్నలను పంజాగుట్ట స్పెషల్ టీం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారనీ, వీరిపై చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర డీజీపీ రవి గుప్తా ప్రభుత్వానికి నివేదికను పంపించారు. ఈ నివేదిక మేరకు ప్రభుత్వం ఈ ఇద్దరు అధికారులను సస్పెండ్ చేస్తూ చర్య తీసుకున్నది. ఈ కేసులో ఇప్పటికే ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావును ప్రభుత్వం సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే.

ఐదు రోజుల పాటు కస్టడీలోకి తీసుకున్న భుజంగరావు, తిరుపతన్నలను శనివారం రెండో రోజు కూడా స్పెషల్ టీం అధికారులు సుదీర్ఘంగా విచారించారు. ముఖ్యంగా, వీరు ఎవరెవరి ఫోన్లను ట్యాపింగ్ చేశారు? వారి నుంచి ఫోన్ ట్యాపింగ్ ద్వారా ఎలాంటి సమాచారాన్ని సేకరించారు? ఈ ఫోన్ నెంబర్లను ట్యాపింగ్ చేయాలని చెప్పిందెవరు? సేకరించిన సమాచారాన్ని ఎవరికి అందజేశారు. అనే కోణంలో ఇద్దరు ...13లో

వామపక్షాలకూ ఐటీ నోటీసులు

న్యాయస్థానం అక్షింతలు వేసినా మారని తీరు

- గతంలో సమాధానానికి గడువు కోరినా ఇవ్వని వైనం
- కుంటి సాకులు చూపుతూ తాఖీదులు



జరిమానాలు, వడ్డీలు కలిపి రూ.1,823 కోట్ల రూపాయలు చెల్లించాలంటూ కాంగ్రెస్ పార్టీకి ఆదాయపన్ను శాఖ నోటీసు ఇచ్చిన రోజే రెండు వామపక్ష పార్టీలకు కూడా ఇదే రకమైన తాఖీదులు పంపారు. రూ.11 కోట్ల బకాయి చెల్లించాలని సీపీఐకి, రూ.15.59 కోట్లు కట్టాలని సీపీఐ (ఎం)కు నోటీసులు పంపారు.

కొల్‌కతా : పాత పాన్‌కార్డు ఉపయోగించిందన్న సాకు చూపి రూ.11 కోట్లు కట్టాలని సీపీఐకి పంపిన నోటీసులో సూచించారు. దీనిపై న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని ఆ పార్టీ యోచిస్తోంది. ఇక సీపీఐ (ఎం)కు సంబంధించి 2016-17లో ఇచ్చిన పన్ను మినహాయింపును రద్దు చేశారు. ఆ మదింపు సంవత్సరానికి సంబంధించి సెక్షన్ 148ఏ కింద తమకు నోటీసు పంపారని పార్టీ వర్గాలు తెలిపాయి. 'మదింపుదారుడు బ్యాంక్ ఖాతాను నిర్వహిస్తున్నారు. కానీ ఈ ఖాతాను ఆదాయపన్ను రిటర్న్‌లోని కాలమ్ 13 (బి)లో ప్రకటించలేదు' అని ఆ నోటీసులో తెలియజేశారు. ఈ సెక్షన్ కింద మదింపు జరగని ఆదాయంపై నోటీసు అందజేస్తారు.

సీపీఐ (ఎం) ఏం చెప్పిందంటే...

కేంద్ర కమిటీ స్థాయిలో తాము ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్లను ఫైల్ చేస్తామని, ఈ బ్యాంక్ ఖాతాను ఉదహరించకపోవడం పొరబాటున జరిగిందని సీపీఐ (ఎం) వివరణ ఇచ్చింది. అయితే దీనిని ఆదాయపన్ను శాఖ 2022 జూలై 29న తోసిపుచ్చింది. కేసును తిరగదోడి సెక్షన్ 148 కింద ...13లో

ప్రతి పౌరుడిపై రూ.లక్షన్నర అప్పు

పదేండ్లలో దేశం అప్పు రూ.55 లక్షల కోట్ల నుంచి రూ. 205 లక్షల కోట్లకు

మోడీ పాలనలో పెరిగిన రుణభారాలు : ప్రియాంక గాంధీ



న్యూఢిల్లీ: ఎన్డీఏ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం గత పదేండ్లలో రూ.150 లక్షల కోట్లు అప్పు చేసింది. ఇప్పుడు మరలా రూ.14 లక్షల కోట్ల రుణం తీసుకునేందుకు ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వద్రా తీవ్రంగా తప్పుపట్టారు. దేశ ప్రజలను ఎందుకు అప్పుల ఊబిలోకి నెట్టేస్తున్నారని ఆమె కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దేశంలో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ఆర్థిక సంక్షోభం పెరుగుతోంది. ఆర్థిక లోటును పూడ్చేందుకు రాబోయే ఆర్థిక సంవత్సరానికి ...13లో

భారతరత్న పురస్కారాలు ప్రదానం

మాజీ ప్రధాని పీవీతో పాటు మరో ముగ్గురికి అందజేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

వివరాలు 13లో..



జూన్ 1నుంచి ఇంటర్ తరగతులు

- నవంబర్ 18 నుంచి అర్ధసంవత్సర పరీక్షలు
- మార్చి మొదటివారంలో వార్షిక పరీక్షలు
- జూనియర్ కాలేజీల పనిదినాలు 227 5లో..
- వచ్చే విద్యాసంవత్సరం అకడమిక్ క్యాలెండర్ విడుదల

కాంగ్రెస్ ఖాతాలో జీహెచ్ఎంసీ..?

ఇప్పటికే డిప్యూటీ మేయర్, పలువురు కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరిక

తాజాగా మేయర్, మరికొంత మంది



నవతెలంగాణ- సిటీబ్యూరో

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాజకీయాల్లో జోరుగా మార్పులు జరుగుతున్నాయి. ముఖ్యంగా పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తర్వాత ప్రధాన రాజకీయ పార్టీలు తమ తమ వ్యూహాల్లో నిమగ్నమయ్యాయి. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్ నియోజకవర్గాల తోపాటు హైదరాబాద్ బల్దియాపై దృష్టి సారించింది. రాష్ట్రానికి గుండెకాయ లాంటి బల్దియాపై కాంగ్రెస్ జెండా ఉండాలని ప్రత్యేక వ్యూహంతో ముందుకెళ్తోంది.గత ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ హవా కొనసాగినా గ్రేటర్ హైదరాబాద్‌లో మాత్రం ఓటర్లు బీఆర్ఎస్‌కే పట్టం కట్టిన విషయం తెలిసిందే. గ్రేటర్‌లో 25 అసెంబ్లీ సీట్లకుగాను కాంగ్రెస్ ఒక్కటి కూడా గెలువలేదు. ఈ నేపథ్యంలో బల్దియాపై పూర్తి స్థాయిలో పట్టు కోసం కాంగ్రెస్ అధిష్టానం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటాలంటే మరింత బలం అవసరమని భావించిన కాంగ్రెస్ పెద్దలు బల్దియాలో పార్టీ మరింత బలోపేతం కోసం ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఎక్కువ మంది కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలే కాకుండా క్షేత్రస్థాయి నాయకులను కూడా తమ వైపు తిప్పుకునేందుకు వ్యూహాలు రచిస్తున్నారు.

బల్దియాలో మార్పు...

గతంలో బీఆర్ఎస్ నుంచి గెలిచిన వారిలో చాలా మంది నాయకులు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. ఇప్పటికే ...13లో



కేకే నివాసానికి సీఎం

హైదరాబాద్‌లో బంజారాహిల్స్‌లో నివాసముంటున్న బీఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ, సీనియర్ నేత కే. కేశవరావు ఇంటికి శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెళ్లారు. ఆయనతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీలు రేణుకాచౌదరి, అనిల్‌కుమార్ యాదవ్, సీనియర్ నేత కె జానారెడ్డి, ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, వివేక్ తదితరులు వెళ్లారు. పార్టీలో చేరే విషయంపై ఆయనతో చర్చించారు.

వందరోజుల హామీలు నీటి బుడగలు

నష్టం చేసే వారి లెక్కలు తీస్తున్నాం.. వడ్డీతో తీసుకుంటాం : మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

నవతెలంగాణ- గజ్వేల్

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వంద రోజుల హామీలు అన్నీ నీటి బుడగలేనని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని శనివారం ఓ అతిథి గృహంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ చేసిందేమీ లేదన్నారు. ఉద్దెర పథకాలు మొదలు పెట్టారని ఆర్టీసీ, సివిల్ సప్లై దివాలా తీస్తున్నాయన్నారు. పెన్షన్ రూ.నాలుగు వేలు, రైతుబంధు రూ.15000, కూలీలకు రూ.12000 ఇప్పటివరకు ప్రభుత్వం వేయలేదన్నారు. మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయన్నారు. ఆరు నెలలు ఓపిక పట్టండి.. భవిష్యత్ కేసీఆర్ నాయకత్వంలో ఉంటుందని చెప్పారు. కష్ట కాలంలో పార్టీని వదిలి వెళ్లిపోతున్న వారిని తిరిగి తీసుకోబోమని, పార్టీకి నష్టం చేసిన వాళ్ల లెక్కలు తీస్తున్నామని, వడ్డీతో తీసుకుంటామని అన్నారు. మెదక్ పార్లమెంటు అభ్యర్థి వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్ పార్టీ మెదక్ పార్లమెంటు అభ్యర్థి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. గజ్వేల్ అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేసిన బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావుపై గ్రామాల్లో చర్చ పెట్టాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మెదక్ జిల్లా పరిషత్



చైర్మెన్ హేమలత శేఖర్ గౌడ్, గజ్వేల్ మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి, వైస్ చైర్మెన్ జకీర్, నాయకులు ప్రభాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మాదాసు శ్రీనివాస్, కొట్టాల యాదగిరి, ఎంపీపీ దాసరి అమరావతి, జెడ్పిటిసి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ఫీజు బకాయిలను విడుదల చేయాలి

- మెస్ బిల్లులు, డైట్ చార్జీలు ఇవ్వాలి : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మూడేండ్లుగా పెండింగ్‌లో ఉన్న రూ.7,800 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. డిగ్రీ, పీజీ కాలేజీలకు రూ.750 కోట్లు చెల్లిస్తామంటూ టోకెన్లు ఇచ్చినా ఇంకా డబ్బులెందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. వసతి గృహాలకు కేటాయించిన మెస్ బిల్లుల బడ్జెట్‌ను కూడా ఈ-కుబేర్ నుంచి విడుదల చేయలేదని తెలిపారు. వాటిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని ఆదివారంలోగా ఇచ్చిన టోకెన్లకు డబ్బులు మంజూరు చేయాలని కోరారు. సంక్షేమ రంగానికి సంబంధించిన మెస్ బిల్లులు, డైట్ చార్జీలను వెంటనే విడుదల చేయాలనీ, టోకెన్లు ఇచ్చిన వాటికైనా బిల్లులను చెల్లించాలని తెలిపారు. నిర్దిష్ట గడువులోగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించడంతోపాటు ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా చెల్లించేందుకు మెరుగైన విధానాన్ని అమలు చేయాలని సూచించారు.

టీవీ, సోషల్ మీడియా ఛానళ్లకు కేటీఆర్ లీగల్ నోటీసులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తమకు సంబంధం లేని విషయాల్లో, తమ పేరును, ఫోటోలను ప్రస్తావిస్తున్న ప్రతి ఒక్క మీడియా సంస్థ యూట్యూబ్ ఛానల్ పైనా న్యాయపరమైన చర్యలతో పాటు పరువు నష్టం కేసులు వేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ఈ మేరకు శనివారం మీడియా సంస్థలు, యూట్యూబ్ ఛానళ్లకు ఆయన నోటీసులు పంపారు. ఆ సంస్థలు భవిష్యత్తులోనూ నోటీసులతోపాటు, కేసులు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. కేవలం తనను, తన కుటుంబాన్ని బదనాం చేయాలనే కుట్రలో భాగంగా అసత్య ప్రచారాలను, కట్టు కథలను ప్రచారం చేస్తున్నారని తెలిపారు. మీడియా ముసుగులో కుట్రలు చేస్తున్నాయని పేర్కొన్నారు. తమ ఫొటోలను వాడుకుంటూ అత్యంత హీనమైన తంబ్ నెయిల్స్ పెడుతూ పబ్బం గడుపుతున్న ఈ ఛానళ్లపై చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు. ఇప్పటికైనా తమకు, తమ కుటుంబానికి సంబంధంలేని అంశాలపై పెట్టిన వీడియోలను వెంటనే తొలగించాలని ఆయా సంస్థలకు పంపిన లీగల్ నోటీసుల్లో పేర్కొన్నారు. వాటిని తొలగించకుంటే మరిన్ని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొందరు వ్యక్తులు నడిపే యూట్యూబ్ ఛానల్‌తో పాటు కొన్ని మీడియా సంస్థలు కూడా పక్కా ప్రణాళిక ప్రకారం తమపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు.

సీఎం ఇంటి వద్ద వ్యక్తి ఆత్మహత్యాయత్నం

- అదుపులోకి తీసుకున్న పోలీసులు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం వద్ద ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేశాడు. సీఎం తనకు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. భూపాలపల్లి జిల్లాకు చెందిన కృష్ణసాగర్ శనివారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసం వద్ద పెట్రోల్ పోసుకున్నాడు. అప్రమత్తమైన పోలీసులు వెంటనే అతన్ని పట్టుకొని ఒంటిపై నీళ్ల పోసి జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కాంగ్రెస్ పార్టీలోకి కొత్తగా వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తూ కొన్ని సంవత్సరాలుగా పార్టీని నమ్ముకున్న తమకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదని, అందుకే ఆత్మహత్యాయత్నం చేశానని పోలీసుల విచారణలో కృష్ణాసాగర్ తెలిపాడు. సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడంతోనే ఈ ఘటనకు పాల్పడినట్టు అతను చెప్పినట్టు తెలిసింది.

లోక్‌సభ ఎన్నికల ఫిర్యాదుల పరిష్కారం కోసం 'టీపీసీసీ కమిటీ'

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పార్లమెంటు ఎన్నికల ఫిర్యాదుల పరిష్కారానికి టీపీసీసీ కమిటీని నియమించింది. ఈమేరకు శనివారం సీఎం రేవంత్‌రెడ్డి ఆ కమిటీ సభ్యుల పేర్లను ప్రకటించినట్టు పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. ఎలాంటి ఫిర్యాదులు ఉన్న కమిటీ దృష్టికి తీసుకెళ్లాలని రేవంత్ సూచించారు.

టెన్త్ పరీక్షల సిబ్బందిలో ఐదుగురిపై వేటు


- ముగిసిన ప్రధాన పరీక్షలు : ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు కృష్ణారావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదో తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించి శనివారం వరకు ప్రధాన సబ్జెక్టుల పరీక్షలు ముగిశాయి. శనివారం ఏడోరోజు సోషల్ స్టడీస్ పరీక్షను నిర్వహించామని ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు ఎ కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షకు రెగ్యులర్ విద్యార్థులు 4,95,146 మంది దరఖాస్తు చేస్తే, 4,93,664 (99.70 శాతం) మంది పరీక్ష రాశారని పేర్కొన్నారు. 1,482 (0.30 శాతం) మంది గైర్హాజరయ్యారని వివరించారు. ప్రయివేటు విద్యార్థుల్లో 669 మంది దరఖాస్తు చేసుకుంటే, 404 (60.39 శాతం) మంది పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. 265 (39.61 శాతం) మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. ఏడోరోజు ఒక్క విద్యార్థిపై కూడా మాల్‌ప్రాక్టీస్ కేసును నమోదు చేయలేదని వివరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన పదో తరగతి పరీక్షల సిబ్బందిలో ఐదుగురిపై వేటు వేశామని తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో ఒక చీఫ్ సూపరింటెండెంట్, ఒక డిపార్ట్‌మెంటల్ అధికారి, ముగ్గురు ఇన్విజిలేటర్లను విధుల నుంచి తొలగించామని పేర్కొన్నారు. ఈ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని తెలిపారు. ఏప్రిల్ ఒకటిన సోమవారం ఓఎస్ఎస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-1 (సంస్కృతం, అరబిక్)తోపాటు ఎస్ఎస్సీ ఒకేషనల్ కోర్సు (థియరీ), ఏప్రిల్ రెండున మంగళవారం ఓఎస్ఎస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-2 (సంస్కృతం, అరబిక్) పరీక్షలుంటాయి.

శ్రీచైతన్య బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



శ్రీచైతన్య విద్యాసంస్థల బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రముఖ సినీనటి శ్రీలీల వ్యవహరిస్తారని శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మశ్రీ బొప్పన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యారంగంలో ఎన్నో సంచలన విజయాలు నమోదు చేస్తూ జాతీయ స్థాయి పోటీ పరీక్షలైన ఐఐటీ-జేఈఈ, నీట్‌లలో గతేడాది మూడు ప్రథమ ర్యాంకులను సాధించిన ఘన చరిత్ర తమకుందని పేర్కొన్నారు. బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీలను నియమించడం మరో ముందడుగు అని వివరించారు. దీంతో తమ విద్యాసంస్థ ప్రజలకు మరింత చేరువవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 39 ఏండ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన శ్రీచైతన్య విద్యాసంస్థలు, విద్యారంగంలో విప్లవాత్మక పద్ధతులతో ఎంతో మంది విద్యార్థులను డాక్టర్లు, ఇంజినీర్లుగా దేశానికి అందించిందని వివరించారు. అగ్రశ్రేణి అధ్యాపక బృందం పర్యవేక్షణలో ఒత్తిడిలేని విద్యతోపాటు పోటీ పరీక్షలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రణాళికాబద్ధమైన బోధనను ప్రవేశపెట్టి విశ్వవిజేతలను అందించిన ఘనత శ్రీచైతన్యదేనని స్పష్టం చేశారు. ఎన్నో రంగాల్లో శ్రీచైతన్య విద్యార్థులుండడం తమకు గర్వకారణమని తెలిపారు. ఈ విద్యాసంస్థ మరిన్ని మైలురాళ్లు అధిగమించేందుకు శ్రీలీల సమగ్ర పాత్ర పోషిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. శ్రీలీల మాట్లాడుతూ శ్రీచైతన్య అంటే విద్యారంగంలో అద్వితీయమైన శక్తి అని అన్నారు. విద్యార్థులను విజయతీరాలకు చేర్చే దిక్సూచి అని చెప్పారు. శ్రీచైత్యను ఎంచుకోవడంతోనే వారి విజయం ఖాయమని వివరించారు. శ్రీచైతన్య విద్యాసంస్థల యాజమాన్యం తనను బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంచుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు.

రూ.10 వేలకోట్ల బాండ్లు

- సుప్రీం తీర్పునకు ముందు కూడా ముద్రణకు కేంద్రం ఓకే



న్యూఢిల్లీ : ఎన్నికల బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధమంటూ సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడానికి మూడు రోజుల ముందు నరేంద్ర మోడీ ప్రభుత్వం రూ.10,000 కోట్ల విలువైన బాండ్లను ముద్రించేందుకు ఆమోదం తెలిపింది. బాండ్ల పథకానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన పక్షం రోజుల తర్వాతే అంటే ఫిబ్రవరి 28న వాటి ముద్రణను ఆపేయాలని సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌పీఎంసీఐఎల్)కు ఎస్‌బీఐ సమాచారం పంపింది. బాండ్ల ముద్రణను నిలిపివేయాలని ఆర్థిక మంత్రిత్వ శాఖ నుండి ఆదేశాలు వచ్చిన తర్వాతే ఎస్‌బీఐ ఈ సమాచారాన్ని చేరవేసింది. 'ఎన్నికల బాండ్ల సెక్యూరిటీ పత్రాలు మాకు ఫిబ్రవరి 23న చేరాయి. నాలుగు పెట్టెల్లో మొత్తం 8,350 బాండ్లు ఉన్నాయి. అయితే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు దృష్ట్యా మిగిలిన 1,650 బాండ్ల ముద్రణను ఆపేయాలని కోరుతున్నాం' అని ఎస్‌పీఎంసీఐఎల్‌కి లావాదేవీల బ్యాంకింగ్ విభాగానికి చెందిన ఎస్‌బీఐ జనరల్ మేనేజర్ లేఖ రాశారు. సమాచార హక్కు చట్టం ద్వారా ఎస్‌బీఐ, ఆర్థిక మంత్రిత్వ శాఖ మధ్య నడిచిన ఈ-మెయిల్ సందేశాలను 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రిక సేకరించింది.

ఎస్‌పీఎంసీఐఎల్ అప్పటికే 8,350 బాండ్లను ముద్రించి ఎస్‌బీఐకి పంపిందని రికార్డుల ద్వారా ఆ పత్రిక తెలుసుకుంది. ఎన్నికల బాండ్ల పథకాన్ని ప్రారంభించిన తర్వాత వివిధ రాజకీయ పార్టీలు 22,217 బాండ్లను నగదుగా మార్చుకున్నాయి. వీటి ద్వారా బీజేపీకి అత్యధికంగా రూ.8,451 కోట్లు లభించగా కాంగ్రెస్‌కు రూ.1,950 కోట్లు, తృణమూల్ కాంగ్రెస్‌కు రూ.1,707.81 కోట్లు, బీఆర్ఎస్‌కు రూ.1,407.30 కోట్లు వచ్చాయి.

మాగుంట కుటుంబానికి టీడీపీ ఎంపీ టిక్కెట్టు ఎలా ఇచ్చింది?

- ఆయన గురించి ప్రధాని మోడీ, పార్టీ ప్రచారం : ఆప్ నేత, ఢిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అప్రూవర్‌గా మారిన మాగుంట రాఘవ్ రెడ్డి తండ్రి మాగుంట శ్రీనివాసుల రెడ్డిని ఒంగోలు లోక్‌సభ అభ్యర్థిగా బీజేపీ మిత్రపక్షమైన టీడీపీ నిలబెట్టడాన్ని ఆప్ నేత, ఢిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ ప్రశ్నించారు. శనివారం నాడిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా ప్రధాన సాక్షిగా ఉన్న వ్యక్తి కోసం ప్రధాని నరేంద్ర మోడీ, ఆయన పార్టీ ప్రచారం చేస్తుందని అన్నారు. 'శరత్ చంద్రారెడ్డికి బీజేపీతో ఉన్న సంబంధాల గురించి చెప్పాం. మనీలాండరింగ్ కేసులో అరెస్టై బీజేపీకి విరాళాలు ఇచ్చాడు. వైసీపీ మాజీ ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి, ఆయన కుమారుడు మాగుంట రాఘవ రెడ్డి గురించి మాట్లాడుతున్నాం. ఎన్డీఏ పక్షం టీడీపీ ఆయనని (మాగుంట రెడ్డి) లోక్‌సభ ఎన్నికల్లో అభ్యర్థిగా ప్రకటించింది. దీని అర్థం (ఢిల్లీ సీఎం) అరవింద్ కేజ్రీవాల్‌కి వ్యతిరేకంగా ప్రధాన సాక్షిగా ఉన్న వ్యక్తికి ఇప్పుడు ప్రధాని మోడీ, మొత్తం బీజేపీ ఓట్లు వేస్తాయి" అని ఆయన అన్నారు.

లిక్కర్ స్కాం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కస్టడీలో ఉన్న అరవింద్ కేజ్రీవాల్ గురువారం ఢిల్లీలోని రూస్ అవెన్యూ కోర్టుకు సమర్పించిన సమయంలో ఆ వ్యక్తి పేరును వెల్లడించారు. కేజ్రీవాల్ తన కార్యాలయం అప్పటి వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డిని పది రోజుల తరువాత కలవడానికి అపాయింట్‌మెంట్ ఇచ్చిందని చెప్పారు. "ఢిల్లీలో మా కుటుంబానికి చెందిన చారిటబుల్ ట్రస్ట్‌ను తెరవాలనుకుంటున్నానని ఆయన వచ్చి చెప్పాడు. భూమి మా కిందకు రాదని, అది లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్‌జి) కిందకు వస్తుందని నేను ఆయనతో చెప్పాను" అని ఢిల్లీ సీఎం కోర్టులో చెప్పారు. అనంతరం ఈడీ ఆయనకు సంబంధించిన కంపెనీలు,


(ఫైల్)

కార్యాలయాల్లో సోదాలు చేసిందని, ఆయన కుమారుడిని అరెస్టు చేసిందని కేజ్రీవాల్ పేర్కొన్నారు. "తన కుమారుడు ఐదు నెలల పాటు అరెస్టై జైల్లో ఉన్నప్పుడు, తండ్రి తన స్టేట్‌మెంట్‌ను 2023 జూలై 16న మార్చాడు. ఆయన కుమారుడు జూలై 18న విడుదలయ్యాడు. మిషన్ పూర్తయింది. అంటే ఈడీ ఏకైక లక్ష్యం నన్ను పొందడం"అని ఆయన అన్నారు. కేజ్రీవాల్ చెప్పిన దాని ప్రకారం మాగుంట శ్రీనివాస్ రెడ్డి ఏజెన్సీకి మూడు వాంగ్మూలాలు ఇచ్చారని, అయితే ఒకటి మాత్రమే పరిగణనలోకి తీసుకోబడింది. "25 వేల పేజీల ఈడీ నివేదికలో కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా ఉన్న ఒకే ఒక్క ప్రకటనను ఎందుకు చేర్చారు. మిగిలిన రెండు స్టేట్‌మెంట్‌లను ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదు? ఈ మూడు వాంగ్మూలాలను కోర్టు దృష్టికి తీసుకురావాలి. తద్వారా అది నిజం నిర్ణయించబడుతుంది" అని కేజ్రీవాల్ అన్నారు.

టెట్‌పై టీచర్లలో గందరగోళాన్ని తొలగించండి

- విద్యాశాఖ అదనపు సంచాలకులకు ఉపాధ్యాయ సంఘాల వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) విషయంపై ఉపాధ్యాయులకు స్పష్టత ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాయి. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ అదనపు సంచాలకులు లింగయ్యను శనివారం హైదరాబాద్‌లో యూఎస్‌పీసీ, జాక్టో, పీఆర్టీయూటీఎస్, ఆర్‌యూపీపీటీఎస్ సంఘాల నాయకులు కలిసి వినతిపత్రాలను సమర్పించారు. పలు అంశాలపై చర్చించారు. ఇన్ సర్వీసు ఉపాధ్యాయుల సందేహాలపై వీలైనంత త్వరగా వివరణ ఇవ్వాలని కోరారు. ఉపాధ్యాయుల్లో నెలకొన్న గందరగోళాన్ని తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు కె జంగయ్య, చావ రవి (టీఎస్‌యూటీఎఫ్), పి నాగిరెడ్డి (టీపీటీఎఫ్), టి లింగారెడ్డి (డీటీఎఫ్), జి సదానందంగౌడ్, ఇష్తేకార్ అహ్మద్ (ఎస్టీయూటీఎస్), బి కమలాకర్‌రావు (పీఆర్టీయూటీఎస్), జి జగదీష్, లింగం, అబ్దుల్లా (ఆర్‌యూపీపీటీఎస్) తదితరులు పాల్గొన్నారు.

టీచర్ల సందేహాలను నివృత్తి చేయాలి : యూఎస్‌పీసీ

టెట్‌కు సంబంధించి ఇన్ సర్వీసు ఉపాధ్యాయుల సందేహాలను విద్యాశాఖ అధికారులు నివృత్తి చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) కోరింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ అదనపు సంచాలకులు లింగయ్యను శనివారం హైదరాబాద్‌లో యూఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు కె జంగయ్య, చావ రవి, పి నాగిరెడ్డి, టి లింగారెడ్డి కలిసి వినతిపత్రం సమర్పించారు. 2010, ఆగస్టు 23కి ముందు సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ అర్హత మినహాయించబడిందని తెలిపారు. కానీ ప్రస్తుత నోటిఫికేషన్‌లో ఆ నిబంధనను తొలగించారని పేర్కొన్నారు. కానీ ఇన్ సర్వీసు ఉపాధ్యాయులు ఎవరు, ఏ పేపర్ రాయాలో పేర్కొనలేదని వివరించారు. ఇది ఉపాధ్యాయుల్లో తీవ్ర గందరగోళానికి దారితీస్తున్నదని తెలిపారు. 2010, ఆగస్టు 23కి ముందే నియామకమైన ఉపాధ్యాయులు టెట్ అర్హత నుంచి మినహాయించబడ్డారంటూ పదేండ్లుగా ప్రభుత్వమే చెప్పిందని గుర్తు చేశారు. టెట్ రాసేందుకు గరిష్ట వయోపరిమితి 44 ఏండ్లుగా నిర్ణయించారని పేర్కొన్నారు. దీంతో ఇప్పటి వరకు పలువురు ఉపాధ్యాయులు టెట్ రాసే ఆలోచన చేయలేదని తెలిపారు. పదోన్నతి కోసం ఎదురుచూస్తున్న ఉపాధ్యాయులు 45 ఏండ్లకు పైబడి, ఉద్యోగ విరమణకు దగ్గరలో ఉన్నారని వివరించారు. దీర్ఘకాలంగా ఒకే సబ్జెక్టు బోధనకు పరిమితమైన ఉపాధ్యాయులు సాధారణ టెట్ కోసం నిర్ణయించిన అన్ని సబ్జెక్టుల సిలబస్‌తో పరీక్ష రాయడం ఈ వయసులో ఇబ్బందికరమని తెలిపారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల కారణంగా స్కూల్ అసిస్టెంట్ పదోన్నతికి టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి కావడంతో ఇన్ సర్వీసు ఉపాధ్యాయుల కోసం ప్రత్యేకంగా టెట్‌ను నిర్వహించాలని కోరారు. విద్యారంగంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితిని ఎన్‌సీటీఈకి వివరించి ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు లేదా ప్రత్యేక టెట్ నిర్వహణకు వీలైనంత త్వరగా అనుమతి తీసుకోవాలని సూచించారు.

ముందు రేవంత్ భాష గురించి మాట్లాడండి..

- అవసరమైతే ఆయనకు శిక్షణనిప్పించండి...: డిప్యూటీ సీఎంకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద సూచన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తమ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భాష గురించి మాట్లాడేముందు సీఎం రేవంత్‌రెడ్డి వాడే భాష గురించి చర్చిస్తే బావుంటుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద... డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు సూచించారు. అవసరమైతే రేవంత్‌కు... ఏఐసీసీ పెద్దలతో భాషపై శిక్షణనిప్పించాలని ఎద్దేవా చేశారు. డిప్యూటీ సీఎం కూడా ఆయనకు ట్రైనింగ్ ఇవ్వొచ్చని వ్యాఖ్యానించారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వివేకానంద మాట్లాడుతూ... సీఎం, మంత్రులు సత్యదూరమైన మాటలతో రాష్ట్ర ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నారని విమర్శించారు. రేవంత్ ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా వ్యక్తిగత దూషణ భాషణలకు దిగుతున్నారని గుర్తు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ వయసుకు కూడా గౌరవం ఇవ్వకుండా రేవంత్ నీచంగా, ఘోరంగా మాట్లాడుతున్నారని వాపోయారు. అందువల్ల ముందుగా ఆయన తన భాషను మార్చుకుంటే అందరూ స్వాగతిస్తారని అన్నారు. అలాంటి మంచి సంప్రదాయాన్ని నెలకొల్పాలంటూ సీఎంకు సూచించారు. ఆరు గ్యారెంటీలను పక్కకుబెట్టిన కాంగ్రెస్ నేతలు, మంత్రులు... ఫోన్ ట్యాపింగ్ విషయాలను ముందుకు తెస్తున్నారని విమర్శించారు. సాగునీరు లేక రైతులు ఇబ్బంది పడుతుంటే, వారికి ధైర్యం చెప్పలేని సీఎం, మంత్రులు తప్పించుకుని తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. ఏప్రిల్ కూడా రాకముందే హైదరాబాద్‌లో నీటి ఎద్దడి ప్రారంభమైందని వివేకానంద ఆందోళన వ్యక్తం చేశారు.

పట్టణ ప్రజల సమస్యల్ని మ్యానిఫెస్టోల్లో చేర్చాలి

- జాతీయ పట్టణ పోరాటాల వేదిక డిమాండ్



నవతెలంగాణ-హైదరాబాద్ బ్యూరో

ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో రాజకీయ పార్టీలన్నీ పట్టణ ప్రజల సమస్యలను తమ మ్యానిఫెస్టోల్లో చేర్చాలని జాతీయ పట్టణ పోరాటాల వేదిక విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శనివారం నాడిక్కడి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో పలు సంఘాల నేతలు మాట్లాడారు. జాతీయ ప్రజా ఉద్యమాల వేదిక (ఎన్ఏపీఎమ్) జాతీయ నాయకులు మీరా సంఘమిత్ర, యువజన విభాగం నాయకులు జాన్, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పీ శంకర్, రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, నిరాశ్రయ శ్రామిక సంఘం నాయకులు ఫిరోజ్ తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజల సమస్యలతో కూడిన మ్యానిఫెస్టోను వారు విడుదల చేశారు. ఈ మ్యానిఫెస్టో ప్రతుల్ని అన్ని రాజకీయపార్టీలకు అందజేసి, తమ ఎన్నికల ప్రణాళికల్లో చేర్చాలని కోరతామని చెప్పారు. సమ్మిళిత నగరాలు, గృహ నిర్మాణం, జీవనోపాధి, కార్మికహక్కుల పరిరక్షణను అన్ని పార్టీలు విధిగా ప్రకటించాలని కోరారు. పట్టణాల్లో పనిచేస్తున్న వివిధ వర్గాల శ్రామిక వర్గాల జనాభా 70 శాతానికి పైగా ఉన్నదనీ, నగరాల్లో వారికి న్యాయమైన వాటాను ఇవ్వాలని డిమాండ్ చేశారు. నగరాభివృద్ధి పేరుతో వారి ప్రాథమిక అవసరాలు, హక్కులకు ఎప్పుడూ భంగం కలుగుతూనే ఉన్నదని వివరించారు. ఈ సందర్భంగా పది అంశాలతో కూడిన పట్టణ మ్యానిఫెస్టో అమలును తాము డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

- సీఎం రేవంత్‌కు టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి




నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి- హైదరాబాద్

రాష్ట్రంలోని జర్నలిస్టులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేసింది. ఈమేరకు శనివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డితో కలిసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, కార్యదర్శులు ఎస్‌కె.సలీమ, బి.జగదీశ్వర్, ఈ.చంద్రశేఖర్ తదితరులు సీఎంను కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. జర్నలిస్టుల ఇండ్లస్థలాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అన్ని కార్పొరేట్, ప్రయివేటు ఆస్పత్రుల్లో పనిచేసేలా కొత్త హెల్త్‌కార్డుల విధానం తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అక్రిడిటేషన్ కార్డులను చూపిస్తే సచివాలయంలోకి అనుమతించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. తెలంగాణ మీడియా అకాడమీలో అన్ని పత్రికల సంపాదకులను నియమించాలనీ, అలాగే జీవో 239 ద్వారా ప్రభుత్వ గుర్తింపు పొందిన అన్ని యూనియన్లకు మీడియా అకాడమీ సభ్యత్వం కల్పించాలని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. మహిళా జర్నలిస్టులు, చిన్న, మధ్య తరహా పత్రికల సమస్యలను పరిష్కరించాలని సూచించారు . ఇందుకు స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల తర్వాత జర్నలిస్టుల సమస్యలపై దృష్టిపెట్టి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

కృత్రిమ మేధాపై 'ఏఐ డేస్'లో విస్తృత చర్చ

- స్వేచ్ఛ సదస్సుకు 2వేల మంది హాజరు
- రెండు రోజుల కాన్ఫరెన్స్ ప్రారంభం
- తెలుగు ఏఐ వాయిస్ అసిస్టెంట్ ఆవిష్కరణ



నవ తెలంగాణ - బిజినెస్ బ్యూరో

భారతదేశంలో అతిపెద్ద కాన్ఫరెన్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్)పై 'ఏఐ డేస్ 2024' శనివారం హైదరాబాద్‌లోని జెఎన్‌టియులో ప్రారంభమైంది. దీనిని 'ఏఐ4సొసైటీ' థీమ్‌తో నిర్వహిస్తున్న ఈ సదస్సులో కృత్రిమ మేధా (ఏఐ)పై విస్తృత చర్చ జరుగుతోంది. భాగస్వాముల సహకారంతో స్వేచ్ఛ ఈ రెండు రోజుల కాన్ఫరెన్స్‌ను ఏర్పాటు చేసింది. ఈ సదస్సులో 2,000 మందికి పైగా ఐటి నిపుణులు, పరిశోధకులు, స్టార్టప్‌లు, విద్యార్థులతో పాటు ప్రముఖ టెక్ కంపెనీల నుంచి ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన ఏఐ, ఎంఎల్ నిపుణులు హాజరయ్యారు. ఈ సదస్సుతో హైదరాబాద్ ఏఐ రాజధానిగా మారేందుకు మార్గం సుగమం అవుతుంది. ఏఐ డేస్ వివిధ రంగాలకు చెందిన నిపుణులను ఒక చోటకు చేర్చింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, హెల్త్‌కేర్, అగ్రిటెక్, ఫిన్‌టెక్, సెమీ కండక్టర్స్, ఎడ్యుటెక్, వివిధ స్టార్టప్‌లు సమాజ శ్రేయస్సు కోసం ఏఐని నిర్మించడంలో ముందుకు సాగే మార్గం కోసం గూగుల్, ఫేస్‌బుక్ (మెటా) మైక్రోసాఫ్ట్, క్వాల్కామ్, మైక్రాన్, ఓజోనెటెల్, టెక్ వేదిక డిజిక్వాన్ట్రా, ఆర్కా మీడియా వర్క్స్ వంటి ఇతర సంస్థల స్పీకర్‌లు చర్చలలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఏఐ పాలన, విధానపరమైన అంశాలపై విస్తృతంగా చర్చలు జరిగాయి.

ఈ సదస్సులో తెలుగు ఏఐ వాయిస్ అసిస్టెంట్‌ను ప్రారంభించారు. రైతులు, ఫ్రంట్‌లైన్ హెల్త్‌కేర్ కార్మికులు, పారిశుధ్య కార్మికులు, ఇతరులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అద్భుతాలను యాక్సెస్ చేయడానికి ఇది వీలు కల్పిస్తుంది. ఈ ప్రాజెక్ట్ మాతృభాషలో సొంత స్వరాన్ని ఉపయోగించి ఏఐతో పరస్పర చర్యకు అవకాశం ఇస్తుంది. ఈ కాన్ఫరెన్స్‌లో పొలాల్లోని నీటి పంపులను రిమోట్‌గా ఆపరేట్ చేయడానికి తెలుగు ఏఐ వాయిస్ అసిస్టెంట్‌ను ఉపయోగించడంపై ప్రత్యక్ష ప్రదర్శన జరిగింది. దీంతో రైతులు నీటి పంపులను భౌతికంగా ఆన్, ఆఫ్ చేసేటప్పుడు ఏర్పడే కరెంట్ షాక్ మరణాలను నివారిస్తుంది. ఈ సదస్సులో అధిక పనితీరు కలిగిన డిస్ట్రిబ్యూట్ సూపర్ కంప్యూటర్‌ను ఆవిష్కరించారు. రెండు రోజుల ఈ సదస్సులో ఏఐ, ఎంఎల్ పై అనేక కీనోట్‌లు, అరవై పైగా సెషన్‌లు కలవు. ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్ గౌరవ్ రైనా, తెలంగాణ అడిషనల్ డిజిపి శిఖా గోయెల్, సేల్స్‌ఫోర్స్ విపి, ఇంజనీరింగ్ డాక్టర్ జైదీప్ గంగూలీ, కంప్యూటర్ సైన్స్ దిగ్గజం డాక్టర్ కృష్ణ పాలెం హాజరయ్యారు. మొదటి రోజు ప్రముఖ వక్తలు పద్మభూషణ్ డాక్టర్ విఎస్ రామచంద్రన్, మొబైల్ పేమెంట్స్ ఫోరమ్ ఆఫ్ ఇండియా మాజీ ఛైర్మన్ ప్రొఫెసర్ గౌరవ్ రైనా, ఫౌండర్ సిటిఒ ఓజోనెటెల్ చైతన్య, టెక్ మహీంద్రా విపి నాగ్ మల్లాది, స్వేచ్ఛా వ్యవస్థాపకుడు వై కిరణ్ చంద్ర, సీనియర్ సలహాదారు సాలమండర్ నాగి వి, ఫేస్‌బుక్ ఇండియా డైరెక్టర్ సునీల్ అబ్రహం, టెక్ వేదిక ఫౌండర్ సిఇఒ సాయి ఎస్, స్వేచ్ఛా కార్యదర్శి ప్రవీణ్ చంద్రహాస్ పాల్గొన్నారు.

అంతా నియంతృత్వమే

ప్రతిపక్షాలు, పౌర సమాజం లక్ష్యంగా దాడులు

- కేజ్రీవాల్ అరెస్టు నుంచి కాంగ్రెస్ ఖాతాల స్తంభన వరకు ఇదే తీరు
- ఇటీవల యూఎస్ వ్యాఖ్యలనూ బీజేపీ రాజకీయంగా వాడుకునే అవకాశం
- మేధావులు, రాజకీయ నిపుణులు, విశ్లేషకుల ఆందోళన


న్యూఢిల్లీ : మోడీ పదేండ్ల పాలనలో ప్రజాస్వామ్యం చాలా దారుణంగా దిగజారిపోయిందనీ, ప్రతిపక్షాలు, పౌర సమాజమే లక్ష్యంగా దాడులకు పాల్పడుతూ నియంతృత్వంగా వ్యవహరించిందని మేధావులు, రాజకీయ నిపుణులు, విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్, కాంగ్రెస్ ఖాతాల ఫ్రీజ్, వాటిపై యూఎస్, జర్మనీల స్పందన వంటి తాజా అంశాలనూ రాబోయే ఎన్నికల్లో బీజేపీ ఏ విధంగా వాడుకుంటుందో అన్నదానిని కూడా వారు అంచనా వేశారు.

యూఎస్ వ్యాఖ్యలపై బీజేపీ స్పందన

కేజ్రీవాల్ అరెస్టు అనంతరం అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్స్ చేసిన వ్యాఖ్యను "భారత న్యాయవ్యవస్థపై దూషణ"గా బీజేపీ అభివర్ణించింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కేజ్రీవాల్ అరెస్ట్, కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయడాన్ని నిశితంగా గమనిస్తున్నామని అమెరికా తెలిపింది. యూఎస్ న్యాయమైన, పారదర్శకమైన, సమయానుకూల చట్టపరమైన ప్రక్రియలను ప్రోత్సహిస్తుందని విదేశాంగ శాఖ ప్రతినిధి మాథ్యూ మిల్లర్ తెలిపారు. భారతదేశ అత్యంత విశ్వసనీయమైన వ్యూహాత్మక భాగస్వామి నుంచి వచ్చిన ఈ ప్రకటన బీజేపీ ఊహించి ఉండకపోవచ్చనీ, ఆ పార్టీ వాదిస్తున్నట్టుగా న్యాయవ్యవస్థపై ఎలాంటి దూషణగానూ చూడరాదని విదేశాంగ న్యాయ నిపుణులు అంటున్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఈ అంశాన్నీ బీజేపీ ఒక ప్రచారంగా వాడుకునే అవకాశమున్నట్టు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

‘న్యాయ వ్యవస్థ భుజాలపై నుంచి కాల్పులు జరిపే యత్నం’

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో నేపథ్యంలో కేజ్రీవాల్ అరెస్టు జరగటం, ఈ కేసులో న్యాయమైన, సమయానుకూలమైన చట్టపరమైన ప్రక్రియ జరగాలని కోరుకుంటున్నట్టు యూఎస్ నుంచి ప్రకటన రావటం జరిగిన విషయం విదితమే. "సమయానుకూలమైన, న్యాయమైన చట్టపరమైన ప్రక్రియను నిర్ధారించడం,చట్టం అమలు, కేసుల విచారణను పర్యవేక్షించే మోడీ పాలన యొక్క బాధ్యత. కంచె పంటలను తినడం ప్రారంభిస్తే, ఇప్పుడు జరుగుతున్నట్టుగా అప్పుడు న్యాయవ్యవస్థ పెద్దగా ఏమీ చేయదు. ఇక్కడ న్యాయ వ్యవస్థకు పెద్ద పరీక్ష" అని ప్రస్తుత మోడీ పాలన పరిస్థితులను గమనిస్తున్న మేధావులు కొందరు అంటున్నారు. లోక్‌సభ ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో విపక్షాలపై కేంద్ర



మన ప్రజాస్వామ్య ఆరోగ్యానికి తీవ్ర ఆందోళన కలిగించే ఈ చర్యలన్నీ కార్యనిర్వాహక వర్గం నుంచి వెలువడుతున్నాయని మేధావులు, విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. " వారితో న్యాయవ్యవస్థకు ఎలాంటి సంబంధం లేదు. న్యాయవ్యవస్థను కొన్ని శక్తులు దెబ్బతీస్తున్నాయని 600 మంది న్యాయవాదులు సంతకం చేసిన పిటిషన్‌కు హరీశ్ సాల్వే నాయకత్వం వహించటం చాలా గొప్ప విషయం.అసలు సమస్య ఎక్కడ ఉందో ప్రజలకు బాగా తెలుసు. కాబట్టి మోడీ ప్రభుత్వం ప్రతిపక్షాన్ని, పౌర సమాజాన్ని లక్ష్యంగా చేసుకోవటంలో న్యాయవ్యవస్థ భుజాల నుంచి కాల్పులు జరపకపోతే మంచిది. అన్ని వర్గాల్లో అవగాహన వచ్చినా.. భారత్‌లో ప్రజాస్వామ్యం ఇంకా ప్రమాదంలో ఉన్నది" అని వారు అంటున్నారు.


‘అసలు సమస్య ప్రజలకు బాగా తెలుసు’

పాలనలో నిరంకుశత్వం

తాజా ఆర్డినెన్స్‌లు, చట్టం ద్వారా సుప్రీంకోర్టును ఎవరు బలహీనపరుస్తున్నారో మనందరికీ తెలుసని చెప్తున్నారు. " పదేండ్లుగా మోడీ పాలనకు సారథ్యం వహిస్తున్నారు. అతను అత్యంత నిరంకుశ ప్రభుత్వాన్ని నడిపాడు. ఆయన ప్రభుత్వం ప్రతిపక్షం, పౌర సమాజంపై కనికరంలేని దాడిని సాగించింది. ఇలాంటి పాలనలో ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు న్యాయవ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నాయని గొంతె త్తటం, ఐక్యం కావటం కాస్త గొప్ప విషయమే" అని మేధావులు, రాజకీయ విశ్లేషకులు, నిపుణులు అంటున్నారు.

‘కేజ్రీవాల్ అరెస్ట్‌తో ఎన్నికలు, ప్రజాస్వామ్యంపై ప్రభావం’

ఢిల్లీ మద్యం కుంభకోణంలో అప్రూవర్‌గా మారిన కొందరు నిందితుల వాంగ్మూలాలు మినహా వ్యక్తిగత మనీ ట్రయల్ ఏదీ ఇంకా జరగలేదు. మద్యం కుంభకోణంలో భాగమని ఆరోపించబడిన ఒక వ్యాపార వేత్త బెయిల్ పొందిన తర్వాత అప్రూవర్‌గా మారారు. ఇప్పుడు వచ్చే లోక్‌సభ ఎన్నికలకు ఏపీలోని బీజేపీ-టీడీపీ కూటమికి అభ్యర్థిగా మారారు. కేజ్రీవాల్ తరపు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదిస్తున్నారు. కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన సమయం, విధానం మన ప్రజాస్వామ్యం, నిష్పక్షపాతమైన ఎన్నికలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుందనీ, ఫలితంగా ఇవి రాజ్యాంగం ప్రాథమిక నిర్మాణాన్ని ఉల్లంఘిస్తున్నాయని సింఘ్వీ ఆరోపించారు.



కాంగ్రెస్‌పై ‘ఐ’టీ

లోక్‌సభ ఎన్నికలకు ముందు ప్రధాన ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ బ్యాంకు ఖాతాను స్తంభింపజేయడం కూడా ప్రజాస్వామ్యంపై అదే ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని మేధావులు, న్యాయ నిపుణులు అంటున్నారు. 24 మంది కాంగ్రెస్ సభ్యులు రూ. 14 లక్షల నగదు డిపాజిట్‌ను ఉల్లంఘించినందుకు ఆదాయపు పన్ను(ఐటీ) శాఖ మొదట కాంగ్రెస్ పార్టీకి నోటీసు ఇవ్వటం ప్రారంభించింది. సాధారణ పన్ను విషయంలో, పన్ను డిమాండ్ రూ. 14 లక్షలు, గరిష్టంగా 300 శాతం జరిమానా విధించబడుతుంది. తర్వాత కేసు క్లోజ్ అవుతుంది. కానీ ఈ సందర్భంలో, గరిష్ట పెనాల్టీని చెల్లించాలని కాంగ్రెస్ నివేదించినప్పుడు.. ఐటీ శాఖ ఈ విషయాన్ని పరిష్కరించటానికి నిరాకరించటం గమనార్హం.

ఓడించాల్సిందే



(మొదటి పేజీ తరువాయి)

మళ్లించేందుకు వైషమ్యాలు సృష్టించటం, కాదంటే.. నిరంకుశత్వాన్ని ప్రదర్శించటం చేస్తున్నదని విమర్శించారు. రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర వ్యవస్థలు మోడీ జేబు సంస్థలుగా మారి, ప్రతిపక్ష పార్టీలను వేధిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో మెజారిటీ హిందువుల ఓట్లను పొందేందుకు వీలుగా మత వైషమ్యాలు సృష్టించేందుకు కుట్రలు పన్నుతున్నదని విమర్శించారు. ప్రజా సమస్యలు పరిష్కరించలేని బీజేపీ ప్రభుత్వం, అంబానీ, అదానీ లాంటి బడా కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచి పెడుతోందని మండిపడ్డారు. దేశంలో 100కోట్ల మంది పౌష్టికాహారం లేక ఇబ్బందులు పడుతున్నారని అంతర్జాతీయ నివేదికలు చెబుతుంటే.. లేదు..లేదు 81కోట్ల మందే పౌష్టికాహార లేమితో బాధపడుతున్నారని మోడీ ప్రభుత్వం చెప్పిందంటే ఇంత కంటే సిగ్గుమాలిన వ్యవహారం ఇంకోటి ఉంటుందా? అని ప్రశ్నించారు. వీరంతా తీవ్ర అనారోగ్యాలతో ఆస్పత్రుల పాలవుతుంటే.. భారత్ వెలిగిపోతున్నదని ప్రచారం చేసుకోవటమేంటని ప్రశ్నించారు. శ్రమకు తగిన ఫలితం లేక కోట్లాది మంది కార్మికులు ఇబ్బందులు పడుతుంటే.. మోడీ కనీస వేతనాలు ప్రకటించిన తీరు అత్యంత దారుణంగా ఉందని విమర్శించారు. వ్యవసాయ కార్మికులకు కనీస కూలి లేదు, రైతుల ఆందోళనను పట్టించుకునే దిక్కు లేదు, మరి ఎవరి కోసం ఈ దేశాన్ని ఏలుతున్నారో చెప్పాలని ప్రశ్నించారు. ప్రజల మధ్య చిచ్చు పెట్టి, తిరిగి ఎన్నికల్లో గెలవాలని బీజేపీ తాపత్రయ పడుతున్నదని చెప్పారు. దేశంలో అదానీకి మించిన దేశభక్తుడు లేడని ఆర్ఎస్ఎస్ చెప్పడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. దేశంలో తామేం చేసినా చెల్లుబాటు అవుతుందని బరితెగించి వ్యవహరిస్తున్నారని చెప్పారు. మోడీ ప్రజా వ్యతిరేక, మతోన్మాద విధానాలపై వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర వాదులు పోరాడాల్సిన ఆవశ్యకత పెరిగిందని చెప్పారు. రాష్ట్రంలో పంటలు ఎండిపోతుంటే వాటిని పరిశీలించి, రైతులకు భరోసా కల్పించాల్సిన మంత్రులు మిన్నకుంటున్నారని చెప్పారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు ఆయారాం, గయారాంల తీరును తలపిస్తున్నాయని ఎద్దేవా చేశారు.

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ.. రాజ్యాంగం ఆధారంగా ఎన్నికైన మోడీ ఆ విలువలనే తుంగలో తొక్కుతున్నారనీ, నిరంకుశ పద్ధతుల్లో పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. మోడీనీ, బీజేపీ నీ ప్రశ్నించే వారిని, విమర్శించే వారిని సహించడం లేద న్నారు. ఈడీ, సీబీఐ, ఐటీ ద్వారా దాడులు చేసి తప్పుడు కేసులు నమోదు చేసి అరెస్టు చేయిస్తున్నారనీ, జైళ్లకు పంపుతున్నారని చెప్పారు. బీజేపీ బ్లాక్‌మెయిల్ ఎత్తుగడ లకు లొంగి ఆ పార్టీలో చేరితే ఎంతటి నేరస్తులైనా వారిపై కేసులుండడం లేదన్నారు. బీజేపీలో ఫాసిజం, నాజీయిజం ఇమిడి ఉందని చెప్పారు. ప్రతి ఎన్నికలకు ముందు ఒక ఆయుధం తీసుకొస్తున్నారని చెప్పారు. ఈ ఎన్నికల్లో సీఏఏ, ఎన్ఆర్సీ, ఎన్‌పీఆర్‌ల బూచి చూపి మైనారిటీలను భయ భ్రాంతులకు గురిచేస్తున్నారని చెప్పారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలను తుంగలో తొక్కి, మత ప్రాతిపదికన దేశాన్ని విభజించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

మాస్‌లైన్ కార్యదర్శి రంగారావు మాట్లాడుతూ బీజేపీ.. ఈడీని కేడీగా మార్చి ప్రశ్నించే గొంతులను నొక్కుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మతరాజ్య స్థాపన, కార్పొరేట్ల సంపద పెంపే లక్ష్యంగా బీజేపీ విధానాలను రూపొందించిందని చెప్పారు.

ఎస్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మోడీ హయాంలో దేశంలో మతోన్మాదం వికటాట్టహాసం చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. కనీస హక్కులను కాలరాస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎ మధు మాట్లాడుతూ అడవుల్లో నిక్షిప్తమైన 89 రకాల ఖనిజ సంపదను దోచి, కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు రకరకాల చట్టాలను బీజేపీ ప్రభుత్వం తీసుకొస్తున్నదని చెప్పారు. రవి, జానీపాష, జానికి రాములు, ప్రసాదన్న, రమేష్‌రాజా,ఆర్‌పీ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు, లౌకికవాదాన్ని కాపాడుకోవడానికి ప్రజలు సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్రం తీరు మారకుంటే ప్రజల నుంచి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ కార్యదర్శి వర్గ సభ్యులు బాలమల్లేశ్ పాల్గొన్నారు.



పంటలు ఎండిపోతున్నాయ్.. నీళ్లివ్వండి..

రోడ్డుపై బైటాయించిన రైతులు

నవతెలంగాణ - కథలాపూర్

పంట పొలాలు ఎండిపోతున్నాయి.. నీళ్లిచ్చి ఆదుకోండి.. అంటూ రైతులు రోడ్డెక్కారు. శనివారం జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని దుంపేట ఎస్సారెస్పీ వరద కెనాల్‌పై బైటాయించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. చేతికొచ్చే దశలో పంట ఎండిపోతుందని, ఎస్సారెస్పీ వరద కెనాల్‌లో నీటిని విడుదల చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. మొన్న విడుదల చేస్తున్నామని చెప్పి నీళ్లు ఇవ్వకపోవడం దారుణమన్నారు. నీళ్లు ఇవ్వకపోతే పంటలు పూర్తిగా ఎండిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే నీటిని విడుదల చేయాలని కోరారు.

బీఆర్ఎస్ సర్కారు భూకుంభకోణాలకు పాల్పడింది

కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



గత బీఆర్ఎస్ ప్రభుత్వం భూకుంభకోణానికి పాల్పడిందని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 22ఏను ఆధారంగా చేసుకుని అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. శామీర్‌పేట మండలం తూముకుంట గ్రామంలో 164./1లో 26 ఎకరాల అటవీ భూమి ప్రయివేట్ వ్యక్తులకు కట్టబెట్టిందని తెలిపారు. సర్వే నెంబర్ 260/2, 261, 265/8, 361/7, 361/9 డిఫెన్స్ ల్యాండ్‌ని బాలాజీ అసోసియేట్ అనే సంస్థకు ఇచ్చారని ఆరోపించారు. బొంరాష్‌పేట్ గ్రామంలో 1065 ఎకరాల ప్రయివేటు భూమి అసలైన రైతులకు దక్కకుండా సంతోష్ కుటుంబానికి చెందిన ఎఫ్4ఎల్ ఫామ్స్‌కు ధారాదత్తం చేశారని తెలిపారు. ఎంపీ సంతోష్‌కుమార్ 23ఎకరాల నిషేధిత భూమిని రిజర్వేషన్ చేసుకున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం వేల ఎకరాల రైతుల భూములను పూర్తిగా నిషేధిత జాబితాలో పెట్టిందనీ, ఎన్నికలు ముగియగానే అంబూజ్ అగర్వాల్ పేరిట రిజిస్ట్రేషన్ చేశారని పేర్కొన్నారు. చేవెళ్ల మండలం చందవెల్లిలో 15 వందల ఎకరాలు దళిత రైతుల దగ్గర లాక్కొని ఎకరాకు తొమ్మిది లక్షలు చెల్లించారని ఆరోపించారు. తమకు అనుకూలమైన కంపెనీకి రూ.1.30 కోట్లకు అమ్ముకున్నారని విమర్శించారు.అన్ని సమగ్ర ఆధారాలతో ప్రభుత్వానికి సమర్పించిందని పేర్కొన్నారు. మాజిద్‌పూర్ గ్రామంలో ఆనాడు ల్యాండ్ సీలింగ్‌లో కోల్పోయినందుకు 25 ఎకరాల భూమికి పట్టా ఇచ్చారని తెలిపారు. రెవిన్యూ వ్యవస్థకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.

జాతీయ మ్యానిఫెస్టోలో రాష్ట్ర సమస్యలకు ప్రాధాన్యత

మ్యానిఫెస్టో కమిటీ చైర్మెన్, మంత్రి శ్రీధర్‌బాబు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



రాష్ట్రానికి సంబంధించిన అంశాలను జాతీయ మ్యానిఫెస్టోలో అత్యంత ప్రాధాన్యత ఇస్తామని ఏఐసీసీ ఎన్నికల మ్యానిఫెస్టో కమిటీ చైర్మెన్, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన అంశాలపై చర్చించారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో శ్రీధర్‌బాబు అధ్యక్షతన మ్యానిఫెస్టో కమిటీ సమావేశమైంది. సమావేశంలో సభ్యులు అల్తాస్ జానయ్య, జనక్ ప్రసాద్, రియజుద్దీన్, వినోద్‌కుమార్, అనంతుల శ్యామ్ మోహన్, కమలాకర్‌రావు ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రాంతీయ ఎయిర్ పోర్టులు, వరం గల్ ఎయిర్ పోర్ట్ ఆధునీకరణ, సింగరేణి రైల్వే, స్పోర్ట్స్ యూనివర్సిటీ, కేంద్రీయ విద్యాల యాలు, సైనిక స్కూల్స్, నవోదయ పాఠశాల లను తీసుకొస్తామని భరోసా ఇచ్చారు.

కేటీఆర్, హరీశ్‌రావు నీతిమంతుల్లా మాట్లాడుతున్నారు : ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అధికారం కోల్పోయిన తర్వాత మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు ఎంతో నీతిమంతుల్లా మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఎద్దేవా చేశారు. పదేండ్లలో ఎన్నో అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. కల్వకుంట్ల కుటుంబ నేతలను మించిన పవర్ బ్రోకర్లు ఇంకెవరూ లేరని చెప్పారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. పదేండ్ల ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదేనన్నారు. తాము చేస్తే సంసారం..వేరే వాళ్ళు చేస్తే వ్యభిచారంలా బీఆర్ఎస్ నేతలు ప్రవర్తిస్తున్నారని ఎద్దేవా చేశారు.


ఈ ఎన్నికలు లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణకు ఒక రెఫరెండం!

సీఏఏ అమలును లౌకికవాద సమస్యగానే చూడాలి

మెతక హిందూత్వ ధోరణితో బీజేపీని నిలువరించలేం

అభివృద్ధి చెందిన దేశాల సరసన కేరళ

హిందూ ఇంటర్వ్యూలో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్



తిరువనంతపురం : "ప్రస్తుతం జరగనున్న పార్లమెంటరీ ఎన్నికలు భారతదేశ లౌకిక ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంపై ఒక రెఫరెండం." అని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ స్పష్టం చేశారు. పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) అమలును వామపక్ష ప్రజాతంత్ర సంఘటన (ఎల్‌డీఎఫ్) తీవ్రంగా ప్రతిఘటించడాన్ని మైనారిటీ లేదా మెజారిటీ సమస్యగా చూడడం తప్పని విజయన్ పేర్కొన్నారు. దానికి బదులుగా దీన్ని లౌకికవాదానికి సంబంధించిన సమస్యగా చూడాలని అన్నారు. మెతక హిందూత్వ ధోరణిని అనుసరించడం వల్ల మరింత దూకుడుతో వ్యవహరిస్తున్న బీజేపీని నిలువరించలేమని అన్నారు. లౌకిక, ప్రజాస్వామ్య పార్టీల నుంచి మితవాద పార్టీలోకి జరుగుతున్న ఫిరాయింపులనేవి కలవరపరుస్తున్నాయని విజయన్ వ్యాఖ్యానించారు. కేరళలోని 20లోక్‌సభా నియోజకవర్గాల్లో 24 రోజుల పాటు పర్యటనకు శ్రీకారం చుడుతూ ముఖ్యమంత్రి పినరయి విజయన్ శనివారం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. 2024 పార్లమెంటరీ ఎన్నికల కీలక స్వభావాన్ని ఆయన వివరించారు. శుక్రవారం ఈ-మెయిల్ ద్వారా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు విషయాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు.

సీఏఏ అమలు గురించి కాంగ్రెస్ అసందిగ్ధతపైనే మీరు ప్రధానంగా ప్రచారం చేస్తున్నారు కదా. సాంప్రదాయంగా యూడీఎఫ్ వైపే వుండే మైనారిటీ ఓటర్లను... ఎల్‌డీఎఫ్ లౌకిక, బీజేపీ వ్యతిరేక ఎజెండా వైపునకు తీసుకురాగలగుతారా?

ఇది మైనారిటీ లేదా మెజారిటీ సమస్య కాదు, లౌకికవాదానికి సంబంధించిన సమస్య. భారతదేశాన్ని లౌకిక ప్రజాస్వామ్య దేశంగానే వుండడాన్ని కొనసాగించాలా లేక ఆఫ్ఘనిస్తాన్ మాదిరిగా మతపరమైన రాజ్యాల సరసన నిలబెట్టాలా? అదీ అసలైన సమస్య. భారతదేశంలో ఆనాటి వలస పాలనకు వ్యతిరేకంగా మహోజ్వలంగా సాగిన స్వాతంత్ర్య ఉద్యమ సంగ్రామంలో అన్ని మత విశ్వాసాలకు చెందినవారు పాల్గొని పోరాడారు. అలాగే ఏ మతాన్ని విశ్వసించని వారు కూడా పోరాడారు. లౌకికవాద భారతదేశం కోసం వారు పోరు సల్పారు. అందువల్ల వారి మతపరమైన గుర్తింపు ప్రాతిపదికగా భారత పౌరసత్వాన్ని ఎవరికీ నిరాకరించరాదు. మేం ఓట్ల కోసం చూడడం లేదు. భారతదేశ లౌకికవాద గుర్తింపును పరిరక్షించడంపైనే మా దృష్టంతా వుంది.

కాంగ్రెస్ నుంచి బీజేపీలోకి ఫిరాయింపులు ఎల్‌డిఎఫ్‌ను ఆందోళనపరుస్తున్నాయా? కేరళలో కాంగ్రెస్ విచ్ఛిన్నమయ్యేలా చూడడం ఎల్‌డీఎఫ్‌కి ప్రయోజనకరం కాదని మీరు పదే పదే చెబుతున్నారు కదా. ఎందుకు కాదో కాస్త మీరు వివరించగలుగుతారా? అటువంటి పరిస్థితి కేరళలో మితవాద పార్టీకి సాధికారతను కల్పిస్తుందా?

ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని మతోన్మాద బీజేపీ పాలనకు వ్యతిరేకంగా అన్ని లౌకికవాద, ప్రజాస్వామ్య శక్తులను ఏకతాటిపైకి తీసుకురావాలని మేం భావిస్తున్నాం. అందువల్ల దేశంలో లౌకిక, ప్రజాస్వామ్య శక్తులు బలహీనపడుతున్నాయంటే అది కచ్చితంగా ఆందోళన చెందే అంశమే. ప్రజలు లౌకిక, ప్రజాస్వామ్య పార్టీల నుండి మతోన్మాద, నిరంకుశవాద పక్షాల వైపునకు మళ్ళినపుడు కచ్చితంగా అది మితవాద విభాగానికి సాధికారత కల్పిస్తుంది. మెతక హిందూత్వ విధానాలను అనుసరించడం ద్వారా బీజేపీని ఓడించడం సాధ్యం కాదు, రాజీపడని ధోరణిలో మతోన్మాద వ్యతిరేక రాజకీయ వైఖరిని అనుసరించడం ద్వారానే వారిని ఎదుర్కొనాల్సిన అవసరం వుంది.

పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా నిరసనలకు దిగిన వారిపై కేసులను ఉపసంహరించుకోవడం ద్వారా మీరు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని, పైగా మైనారిటీ కమ్యూనిటీల్లో భయాన్ని పాదుగొల్పడం ద్వారా మతం పేరుతో ఓటర్లను విభజిస్తున్నారని బీజేపీ చేస్తున్న ఆరోపణలకు మీరు ఎలా స్పందిస్తారు?

ఏ కమ్యూనిటీలోనూ మేం భయాన్ని పాదుగొల్పడం లేదు. తమ హింసా, విద్వేష రాజకీయాలతో, విచక్షణాపూరిత విధానాలతో, సీఏఏ, ఎన్ఐఏ వంటి వాటిని వ్యాప్తి చేయడం ద్వారా భారత సమాజంలోని వివిధ వర్గాల మధ్య భయం నెలకొల్పుతోంది బీజేపీ-ఆర్ఎస్ఎస్ కూటమినే.

నవ్ కేరళ సదస్సు మీ ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత సన్నిహితం చేసిందని మీరు భావిస్తున్నారా? ఆర్థిక సమాఖ్యవాదంపై దారుణమైన ఉల్లంఘనలు, కేంద్రం యొక్క ఘర్షణాయుత వైఖరి రాష్ట్ర అభివృద్ధికి, విస్తృతమైన సామాజిక భద్రతా వ్యవస్థకు ముప్పుగా పరిణమించాయని ఓటర్లను మీ ప్రభుత్వం ఒప్పించగలిగిందా?

అవును, సంపూర్ణంగా చేయగలిగాం. కేరళ పట్ల కేంద్ర ప్రభుత్వ వివక్షను మరింత ప్రశ్నించడాన్ని, ఇటువంటి వివక్షాపూరిత విధానాలను ప్రశ్నించని కేరళలోని ప్రతిపక్షమైన యుడిఎఫ్‌ను విమర్శించడాన్ని మేం చూస్తున్నాం.

విజ్ఞానాధారిత ఆర్థిక వ్యవస్థ ద్వారా నడిచే ఆధునిక కేరళ పట్ల మీ దార్శనికత ప్రజలకు మీరు చేరువయ్యే సుస్థిరమైన అంశంగా వుంది. రాబోయే కాలంలో అక్షరాస్యత, అత్యంత నాణ్యతతో కూడిన జీవన సూచీలు కలిగిన కేరళ, నేర్చుకోవడానికి, ఉదారవాదానికి, లౌకికవాదానికి ఒయాసిస్‌గా ఆవిర్భవించగలుగుతుందని మీరు భావిస్తున్నారా?

నిస్సందేహంగా. అనేక అభివృద్ధి సూచీల్లో కేరళ ఇప్పటికే దేశానికి మార్గదర్శకత్వం వహిస్తోంది. ముఖ్యంగా విద్య, ఆరోగ్య రంగాల్లో అగ్ర భాగాన వుంది. అనేక విషయాల్లో అభివృద్ధి చెందిన దేశాల సరసన మేం వున్నాం. కేరళలో వున్న లక్షలాదిమంది గెస్ట్ వర్కర్లు వారి స్వంత దేశాలతో పోలుస్తూ మా రాష్ట్రం గురించి ఏమంటున్నారో మేం చూస్తున్నాం. వారు ఇక్కడ మరింత మెరుగైన విద్యా, ఆరోగ్య సౌకర్యాలు, అధిక ఆదాయాలు పొందుతున్నామని చెబుతున్నారు. అందువల్ల, విజ్ఞానాధారిత ఆర్థిక వ్యవస్థ, వినూత్న సమాజంగా ఆవిర్భవించే బాటలోనే కచ్చితంగా మేమున్నాం.



న్యాయాన్యాయాలు

సంపాదకీయం

ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన ఒకటీ రెండు తీర్పులు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి మింగుడు పడని విష యంగా మారింది. అందులో ముఖ్యంగా ఎన్నికల బాండ్లకు సంబంధించినది. 2017లో మోడీ ప్రభుత్వం కావాలని తెచ్చిన ఎన్నికల బాండ్ల విధానాన్ని సుప్రీం అవినీతికరమైనదని, వెంటనే బహిరంగపర్చాలని ఆదేశించింది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను కోర్టుకు సమర్పించాలని, ఎస్‌బిఐని ఆదేశించింది. మొత్తం ఎన్నికల బాండ్లలో సగానికి పైగా బీజేపీ పార్టీకే వెళ్లడమే కాక, ఈడి, సిబిఐ, ఐటి దాడుల తర్వాత సదరు కంపెనీలు బాండ్ల రూపంలో కోట్ల రూపాయలు అధికార పార్టీకి అందించిన విషయాలు తేటతెల్లమయ్యాయి.

"మనం మిట్ట మధ్యాహ్నం, కోర్టు ఆవరణలోకి, అడుగిడితే మన కళ్లముందు, మెరిసేవన్నీ, నలనల్లని అబద్ధాలే!' అంటాడు అలిశెట్టి ప్రభాకర్, కోర్టుల్లో న్యాయం జరుగుతుందని, అబద్ధాలు ఓడిపోతాయని దేశంలోని అశేష ప్రజానీకం నమ్ముతున్న దాన్ని పటాపంచలు చేస్తూ చెప్పిన పద్యమది. అయితే కోర్టులలో పొందే న్యాయం గురించి అనేకమైన తీర్లుగా వ్యాఖ్యనాలూ, హాస్యాలూ, వ్యంగ్యాలూ మనం వింటాం. కోర్టులో న్యాయం కోసం తిరిగీ తిరిగీ చివరికి తీర్పు వెలువడ్డాక, గెలుపొందిన వాడూ పెద్దగా సంతోషించలేని పరిస్థితే ఉంటుందని, ఓడినవాడు కోర్టులో ఏడిస్తే, గెలిచినవాడు ఇంటికెళ్లి ఏడుస్తాడని ఓ నానుడి ఉంది. న్యాయస్థానాల న్యాయానికి సంకేతంగా కళ్లకు గంతలు కట్టుకున్న న్యాయ దేవతను చూపెడతారు. ఎందుకంటే వాదనలు విన్నదాని మేరకే న్యాయం ఆధారపడి వుంటుందని అర్థం. అది వాస్తవమే అయినా, న్యాయమూర్తులకు కళ్లూ పనిచేస్తూనే ఉంటాయి. న్యాయమూర్తులూ మానవమాత్రులే కావున అన్ని రకాల భావోద్వేగాలను వారు కలిగి వుంటారనేది విస్మరించరాని వాస్తవం. మన సామాజిక, రాజకీయ అవగాహనలు కుడా తీర్పులలో ప్రతిఫలిస్తాయనేది కూడా వాస్తవమే. ఏది ఏమైనా కోర్టులు, న్యాయమందించే కేంద్రాలుగా ఉంటాయనేది ఓ నమ్మకం. ఆ నమ్మకం వమ్మయ్యే పరిస్థితులు తలెత్తుతున్నాయని న్యాయవ్యవస్థ భాగస్వాములే ఆందోళన చెందటం మనం చూస్తున్నాము.

న్యాయ వ్యవస్థ ప్రతిష్టకు భంగం కలిగించే, ముప్పువాటిల్లే ప్రమాదం పెరుగుతున్నదని, రాజకీయ ఒత్తిళ్లతో వ్యవస్థ విశ్వసనీయత దెబ్బతింటున్నదని, దీన్ని అరికట్టాలని 600 మంది దేశంలోని న్యాయవాదులు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్‌కు లేఖ రాశారు. కోర్టు తీర్పులు తమకు అనుకూలంగా రాకపోతే, బహిరంగ విమర్శలకు దిగుతున్నారు. సోషల్ మీడియాలో అవాస్తవాలను ప్రచారం చేస్తూ న్యాయ మూర్తులపై ఒత్తిడి తెస్తున్నారని వారు ఆందోళన చెందారు. ఈ సంఘటన పైన ప్రధాని మోడీ కూడా స్పందించారు. ఇతరులను బుజ్జగించడం, వేధించడం, కాంగ్రెసు సంస్కృతి అని ఆయన ఆరోపించారు కూడా. దీనికి ప్రతిగా ప్రధానియే దేశంలోని ప్రతి వ్యవస్థ పైనా బల ప్రయోగానికి పాల్పడుతున్నారని, రాజ్యాంగాన్ని దెబ్బతీశారని కాంగ్రెసు నేత ఖర్గే విమర్శించారు. వీళ్లేమి విమర్శలు చేసుకున్నాగానీ కోర్టులపైనా, న్యాయమూర్తులపైనా, రాజకీయులు ప్రభావాన్ని కలిగిస్తున్న మాట వాస్తవం.

ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన ఒకటీ రెండు తీర్పులు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి మింగుడు పడని విష యంగా మారింది. అందులో ముఖ్యంగా ఎన్నికల బాండ్లకు సంబంధించినది. 2017లో మోడీ ప్రభుత్వం కావాలని తెచ్చిన ఎన్నికల బాండ్ల విధానాన్ని సుప్రీం అవినీతికరమైనదని, వెంటనే బహిరంగపర్చాలని ఆదేశించింది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను కోర్టుకు సమర్పించాలని, ఎస్‌బిఐని ఆదేశించింది. మొత్తం ఎన్నికల బాండ్లలో సగానికి పైగా బీజేపీ పార్టీకే వెళ్లడమే కాక, ఈడి, సిబిఐ, ఐటి దాడుల తర్వాత సదరు కంపెనీలు బాండ్ల రూపంలో కోట్ల రూపాయలు అధికార పార్టీకి అందించిన విషయాలు తేటతెల్లమయ్యాయి. ఇదే కాదు, రాష్ట్ర ప్రభుత్వాలపై గవర్నర్ల తీరుపై కూడా సుప్రీం ఆగ్రహం వ్యక్తం చేయటం, మొదలైన కొన్ని తీర్పులు, వ్యాఖ్యానాలు కేంద్రానికి ఇబ్బంది కలిగిస్తున్నాయి. అసలు స్వతంత్రంగా వ్యవహరించాల్సిన కేంద్ర సంస్థలను రాజకీయంగా తమ ప్రత్యర్థులపై ఉపయోగిస్తూ కేసులు పెట్టి జైల్లో పెడుతున్నది కేంద్ర ప్రభుత్వం. ఈడి, సిబిఐ, ఐటిలను పావులుగా వాడుతున్న విషయం బహిరంగ రహస్యమే. ఎన్నికల వేళ ప్రత్యర్థులను వేధించి, ప్రజాస్వామ్యాన్ని హేళన చేయడంపై అనేక విమర్శలు తలెత్తుతున్నాయి. మొన్న అమెరికా, జర్మనీ స్వేచ్ఛా వాతావరణంపై అనుమానాలు వ్యక్తం చేయగా, ఐక్యరాజ్యసమితి కూడా రాజకీయ హక్కులకు రక్షణ ఉండాలని కాంక్షించింది.

ఇది మాత్రమే కాదు ఇంత క్రితం అతి సున్నితమైన రామజన్మభూమి, బాబ్రీమసీదు కేసులో, ప్రభుత్వ వాదనకు అనుకూలంగా తీర్పునిచ్చిన జస్టిస్ రంజన్ గోగొయ్‌కు రాజ్యసభ సీటునిచ్చి గౌరవించింది. ఇటీవల కలకత్తా హైకోర్టు మాజీ న్యాయమూర్తి అభిజిత్ గంగోపాధ్యాయకు బీజేపీ లోక్‌సభ అభ్యర్థిత్వాన్ని ప్రకటించింది. 'ఎవరైనా న్యాయ వ్యవస్థ నుంచి రాజకీయాల్లోకి వస్తే, అది ప్రశ్నలను లేవనెత్తుతుంది' అన్న బెంగాల్ మంత్రి వ్యాఖ్యలు అక్షర సత్యాలు. దేశ చరిత్రలోనే న్యాయమూర్తులుగా ఉన్నవాళ్లు 2018లో మీడియా ముందుకొచ్చి న్యాయ వ్యవస్థలోని అవకతవకలపై విమర్శించారు. న్యాయమూర్తుల నియామకాల విషయంలోనూ కొలీజియం సిఫారసులకు భిన్నంగా ప్రభుత్వం జోక్యం చేసుకోవటాన్ని మనం చూస్తాము. రాజకీయ జోక్యం లేని న్యాయవ్యవస్థతోనే రాజ్యాంగ పరిరక్షణ సాధ్యమని పూర్వ న్యాయమూర్తి రేఖాశర్మ అన్నారంటే, జోక్యం పెరుగుతోందని గమనించాలి. న్యాయస్థానాలు, ప్రభుత్వ సంస్థల స్వతంత్రతను దెబ్బతీస్తున్న తీరును ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఉంది. ఆ జోక్యాన్ని అరికట్టగలిగితేనే రాజ్యాంగ హక్కులు పొందగలుగుతాము.

దారి తప్పుతున్న దేశం



దేశం ఇంకా బతికే ఉంది
మానవత్వమే
చచ్చిపోయింది

మంచివాడెవడో
పిచ్చి ముదిరిన
వాడెవడో
తెలిసీ తెలియని
వాడెవడో
తెలిసీ తెలియనట్టు
తెలియకపోయినా తెలిసినట్టు...
ఎవరెంతమందో

ఉట్టిపడుతున్న అజ్ఞానం
ఇదే భారతీయ సుజ్ఞానం
సిగ్గులేని ప్రచారకులు
నిర్లక్ష్యపు జనాలు

ఏది లౌకికమో..ఏది అలౌకికమో
ఏది సహజమో..ఏది అసహజమో

దారి చూపాల్సిన
మార్గదర్శకులే
దారి తప్పితే
మార్గ మధ్యలో చీకటి
కమ్మదా!?
తెల్లబారిన సమాజం ఫక్కున
నవ్వదా...

ఇదే మా దారి, రహదారి అంటూ
తొడలు చరచుకున్నా
గుండెలు గుద్దుకున్నా
వాచేది వారికేనేమో!?
వెనకబడేది
నవ్వుల పాలయ్యేదీ దేశం.

- మహేశ్ దుర్గే
83339 87858

న్యాయం ముసుగులో అన్యాయ లేఖ



తెలకపల్లి రవి

ఒక వ్యవస్థను రక్షించే పేరిట దానిపైనే దాడి చేయడం ఒక విచిత్రమైన ఎత్తుగడ, విడ్డూరమైన ప్రయత్నం. న్యాయాన్ని, ధర్మాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాల్సిన సుప్రీంకోర్టు చుట్టూనే ఈ తతంగమంతా జరగడం, దానిపై సాక్షాత్తూ దేశప్రధాని,విశ్వగురు నరేంద్రమోడీ క్షణాల మీద జోక్యం చేసుకోవడం మామూలు సంగతా? గురువారం నాడు 600 మంది ప్రముఖ న్యాయవాదులు భారత ప్రధాన న్యాయమూర్తి సిజెఐ డివై చంద్రచూడ్‌కు రాసిన లేఖ అలాంటి ఉదాహరణే. ఈ మధ్య తెలుగువారు ఎక్కువగా విన్న పేరు హరీశ్ సాల్వే, అదీశ్ అగర్వాలా, చేతన్ మిట్టల్, పింకీ ఆనంద్, హితేశ్ జైన్, స్వరుపమ చతుర్వేది, తదితరులు ఈ లేఖపై సంతకాలు చేశారు. 'న్యాయవ్యవస్థకు ప్రమాదం-రాజకీయ వృత్తిపరమైన ఒత్తిళ్లనుంచి న్యాయవ్యవస్థ రక్షణ' అని ఆ లేఖకు పేరుపెట్టారు.

ఒక స్వార్థపర బృందం న్యాయవ్యవస్థపై ఒత్తిడి తేవడానికి, కోర్టులను అపఖ్యాతి పాలు చేయడానికి ప్రయత్నిస్తుందని లేఖలో ఆరోపించారు. అర్థరహితమైన తర్కాలు, కాలం చెల్లిన రాజకీయ ఎజెండాలతో వారు కోర్టులను ఒత్తిడి చేస్తున్నారని లేఖ విమర్శించింది. "రాజకీయ కేసుల్లో వారి ఒత్తిడి, ఎత్తుగడలు అత్యంత స్పష్టంగా కనిపిస్తాయి. మరీ ముఖ్యంగా కీలకమైన నాయకులకు సంబంధించిన అవినీతి కేసులలో ఇది జరుగుతుంది.ఈ ఎత్తుగడలు మన కోర్టులను దెబ్బతీస్తున్నాయి. ప్రజాస్వామ్య చట్రానికి ముప్పు తెస్తున్నాయి" న్యాయవ్యవస్థ పనిచేయడానికి కీలకమైన విశ్వాసం, సుహృద్భావంతో కూడిన వాతావరణం వారి కుప్పిగంతుల వల్ల కలుషితమై పోతున్నది.ఈ ఉద్దేశపూర్వకమైన ఈ వర్గాలు వివిధ రూపాల్లో పనిచేస్తాయి. లేనిపోని కథనాలు సృష్టిస్తాయి. కోర్టులు గతంలో చాలా మెరుగ్గా వుండేవంటూ ఇప్పటి పరిస్థితిని పోల్చి చూపిస్తుంటాయి. ఇవి కావాలని చేసే ప్రకటనలు మాత్రమే. కొన్ని రాజకీయ ప్రయోజనాల కోసమే ఇవన్నీ ముందుకు తెస్తారు. కోర్టుల నిర్ణయాలను ప్రభావితం చేయడానికి, కోర్టులను ఇబ్బందిలో పెట్టడానికి ప్రయత్నిస్తాయి. కొంతమంది న్యాయ వాదులు ఉదయం పూట ఒక రాజకీయ నేతను సమర్థిస్తూ వాదించి, రాత్రి పూట మీడియా ద్వారా ఆ న్యాయ మూర్తిని ప్రభావితం చేసేందుకు ప్రయత్నిస్తారు. గతంలో కోర్టులు ఇలాంటి ప్రభావాలకు సులభంగా లోబడేవన్న అభిప్రాయం కలిగించడం ప్రజల విశ్వాసానికి భంగం కలిగిస్తుంది. ఇలా ఆ లేఖలో అనేక ఆరోపణలు గుప్పించారు.

ఇవన్నీ నిజం కాదా?

ఇంతటితో ఆగకుండా బెంచి ఫిక్సింగ్(అనుకున్న ధర్మాసనానికి వచ్చేలా చేయడం) అనే సిద్ధాంతాన్ని కూడా ముందుకు తెస్తున్నారని ఆ లేఖ తిట్టిపోసింది. ఇది అగౌరవపరిచేదే గాక కోర్టు ధిక్కారం కూడా. కొన్ని సార్లు ఇది దుష్ప్రచారాలకు సంబంధిత జడ్జిలపై పరోక్ష ఆరోపణలకు కూడా దారితీస్తుంటుంది. వారు మరీ దిగజారి మన కోర్టులను చట్టబద్ధ పాలన లేని దేశాలతో పోల్చడానికి కూడా తెగబడుతున్నారు. ఇవి కేవలం విమర్శలే కాదు, కోర్టులపై ప్రత్యక్షదాడులే అంటూ ఆ లేఖ రాసిన వారు తీవ్రంగా వ్యాఖ్యానించారు. 'మా మాటే చెల్లాలి..లేదంటే రోడ్డుకెక్కుతాం' అనే ఈ పద్ధతి అనర్థదాయకమని హెచ్చరించారు.రాజకీయ వేత్తలు తాము అవినీతిపరులని ఆరోపించినవారి తరపునే కోర్టులో వాదించడం మరో విపరీతం. కోర్టుల్లోనూ బయట కూడా తప్పుడు సమాచారం వ్యాప్తిచేస్తారు. లోపాయికారీ ఎత్తుగడలకు పాల్పడతారు. అదికూడా కీలకమైన ఎన్నికల సమయంలో ఇలాంటి పనులు చేయడం మరింత సందేహాస్పదమైంది. 2018-19 ఎన్నికల సమయంలోనే ఈ విధమైన ఎత్తుగడలకు పాల్పడటం చూశామంటూ,



ఇప్పుడు జరుగుతున్నదీ అదేననే భావన కలిగించేందుకు ఆ లేఖ ప్రయత్నించింది. ఇలాంటివారిని మౌనంగా సహించే సమయం కాదనీ, ప్రధాన న్యాయమూర్తి నాయకత్వంలో సరైన నిర్దేశం కోసం, నిర్ణయాత్మక నాయకత్వం కోసం తాము ఎదురుచూస్తున్నామనీ ఆ లేఖ ముగింపులో రాశారు.

> **ఎన్నికల సమయంలో ప్రతిపక్షాలపై కేసులు, అరెస్టులు, ఈడి ప్రయోగాలు పాలక బీజేపీకే మేలు చేస్తాయి. సమానతా సూత్రాన్ని దెబ్బతీస్తాయి. దేశ దేశాల్లో నిరంకుశ పాలకులు అనుసరించే ఒక ముఖ్యమైన ఎత్తుగడ అది. ఈ సమయంలో సుప్రీంకోర్టు గట్టిగా నిలబడటం చాలా కీలకమవుతుంది.సుప్రీం కోర్టుతో సహా న్యాయవ్యవస్థ అనేక కేసుల్లో రాజ్యాంగపరమైన విమర్శలు ఎదుర్కొంది గానీ ఒక మేరకు కేంద్రానికి మింగుడు పడని నిర్ణయాలు, ఆదేశాలు ఈ కాలంలో వెలువడిన మాట నిజం. ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్షణ కోరే న్యాయనిపుణులు, న్యాయవాదులు, మాజీ న్యాయమూర్తులు, మాజీ ఉన్నతాధికారులు కూడా తరచూ ఆమేరకు పిలుపులిస్తున్నారు. అలాంటి ప్రయత్నాలను దొంగతోవలో అడ్డుకోవడానికి వారికి ఉద్దేశాలు ఆపాదించడానికి ఆరువందలమంది మూకుమ్మడి లేఖ.**

మోడీ అర్జెంటు మద్దతు రహస్యం?

ఆ లేఖపై ఇంకా ఎవరూ పెద్దగా స్పందించకముందే స్వయంగా ప్రధాని నరేంద్రమోడీ రంగంలోకి దిగారు. అన్ని వ్యవస్థలనూ దెబ్బకొట్టి లొంగదీసుకోవడం కాంగ్రెస్‌కు అలవాటని మోడీ ఎక్స్(ట్విటర్)లో రాశారు. అంటే ఒక విధంగా న్యాయవ్యవస్థకు వ్యతిరేకంగా పనిచేస్తున్న వర్గం ప్రతిపక్షం అండతో పనిచేస్తోందని ఆరోపించారన్న మాట. లోబడి వుండే న్యాయవ్యవస్థను కాంగ్రెస్ కోరుకుంటుందంటూ ఎమర్జెన్సీనాటి నినాదాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. అందుకే 140 కోట్ల భారతీయులు వారిని తిరస్కరిస్తున్నారని ఎన్నికల భాషలో మాట్లాడారు. దీనిపై కాంగ్రెస్ కూడా వెంటనే స్పందించింది. ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే 'ఎక్స్'లో రాస్తూ ప్రజాస్వామ్యాన్ని తారుమారు చేయడంలోనూ, రాజ్యాంగాన్ని దెబ్బతీయడంలోనూ మోడీ ప్రత్యేక ప్రజ్ఞ సాధించారని ఎగతాళి చేశారు. న్యాయవ్యవస్థకు ముప్పు తెచ్చే అనేక చర్యలు మోడీనే తీసుకున్నారని ఉదాహరణలతో సహా ప్రస్తావించారు. 2018లో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నలుగురు సీనియర్ న్యాయమూర్తులు న్యాయవ్యవస్థ పరిణామాలపై ఆందోళన వెలిబుచ్చడం, ప్రజాస్వామ్యం నాశనమవుతుందని హెచ్చరించడం గుర్తు చేశారు.వారిలో ఒకరిని (రంజన్ గోగోయ్) రాజ్యసభకు పంపడం న్యాయవ్యవస్థను లోబడి వుండేలా చేసుకోవడం కోసం కాదా అని ఖర్గే ప్రశ్నించారు. ఒక హైకోర్టు న్యాయమూర్తిని (బెంగాల్‌లో) మీ పార్టీ అభ్యర్థిగా నిలబెట్టడం దేనికి సూచన అని నిలదీశారు.న్యాయాధికారుల నియామక కమిషన్ బిల్లును లోపభూయిష్టంగా తీసుకొచ్చి సుప్రీంకోర్టు కొట్టివేసే పరిస్థితి తెచ్చింది మీరే కదా అనీ ఆక్షేపించారు.నిజానికి ఈ లేఖలో రహస్యమే అది.

> **ఆ లేఖపై ఇంకా ఎవరూ పెద్దగా స్పందించకముందే స్వయంగా ప్రధాని నరేంద్రమోడీ రంగంలోకి దిగారు. అన్ని వ్యవస్థలనూ దెబ్బకొట్టి లొంగదీసుకోవడం కాంగ్రెస్‌కు అలవాటని మోడీ ఎక్స్(ట్విటర్)లో రాశారు. అంటే ఒక విధంగా న్యాయవ్యవస్థకు వ్యతిరేకంగా పనిచేస్తున్న వర్గం ప్రతిపక్షం అండతో పనిచేస్తోందని ఆరోపించారన్న మాట. లోబడి వుండే న్యాయవ్యవస్థను కాంగ్రెస్ కోరుకుంటుందంటూ ఎమర్జెన్సీనాటి నినాదాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. అందుకే 140 కోట్ల భారతీయులు వారిని తిరస్కరిస్తున్నారని ఎన్నికల భాషలో మాట్లాడారు. దీనిపై కాంగ్రెస్ కూడా వెంటనే స్పందించింది. ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే 'ఎక్స్'లో రాస్తూ ప్రజాస్వామ్యాన్ని తారుమారు చేయడంలోనూ రాజ్యాంగాన్ని దెబ్బతీయడంలోనూ మోడీ ప్రత్యేక ప్రజ్ఞ సాధించారని ఎగతాళి చేశారు.**

మింగుడు పడని తీర్పులు, నిరసనలు

పైకి చూస్తే న్యాయవ్యవస్థను సమర్థిస్తున్నట్టు, సంరక్షించడానికే ఉద్దేశించినట్టు రాసిన ఈ లేఖ వాస్తవానికి సిజెఐతో సహా మొత్తం వ్యవస్థను బెదిరించడానికే రాసింది. ఎన్నికల బాండ్లతో సహా కొన్ని కేసుల్లో వచ్చిన సంచలన తీర్పులు ఈ వర్గానికి కంటగింపుగా మారాయి. సాక్షాత్తూ హోంమంత్రి అమిత్ షా తీర్పును గౌరవిస్తున్నానంటూనే వాటిని రాజ్యాంగ విరుద్ధమనడాన్ని తప్పుపట్టారు. దీనికి బదులు ఏదో ఒక మధ్యే మార్గం చూపించి వుండాల్సిందన్నారు. ప్రయోగాత్మకంగా చేసినప్పుడు పొరబాట్లు వుండొచ్చని అంతమాత్రాన మొత్తం తప్పంటే సమస్య అని ఆరెస్సెస్ మార్గదర్శక మండలి వ్యాఖ్యానించింది. ఎన్నికల బాండ్ల బండారం ఒకవైపున బహిర్గతమవుతుంటే బీజేపీ నేతలు, గురువులు ఇలా మాట్లాడారంటే ఈ తీర్పు వారికి ఎంత ఇబ్బందిగా మారిందో తెలుస్తుంది. రాష్ట్రాల హక్కులకే కేరళ, తమిళనాడు వేసిన కేసులలో కూడా సుప్రీంకోర్టు గట్టి తీర్పులే ఇచ్చింది. తమిళనాడు గవర్నర్‌కు ఆదేశాలిచ్చి మరీ ఆయన నిరాకరించిన మంత్రితో ప్రమాణ స్వీకారం చేయించింది. పేద రాష్ట్రమైన కేరళ ఆర్థిక సవాళ్లను అధిగమించేందుకు ఏ పద్ధతిలో సహకరిస్తారని ప్రశ్నించింది. తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసైకీ, కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్‌కూ కూడా రాజ్యాంగపరమైన సహకారం అందించనందుకు చివాట్లు పెట్టింది.ఇప్పటికీ కొన్ని కీలకబిల్లులపై సంతకాలు పెట్టకుండా సతాయిస్తున్న గవర్నర్‌ను, తనను నియమించే రాష్ట్రపతిని దారికి తేవాలని కేరళ వేసిన తాజా కేసు ఇప్పుడు నడుస్తున్నది. అంతేగాక ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్టుతో సహా అనేక ప్రతిపక్ష ప్రభుత్వాలు, నేతల కేసులు ముందుకు రానున్నాయి. మీడియా ప్రముఖులపైన, మానవ హక్కుల కార్యకర్తలపైన ఆంక్షలు, నిర్బంధాలను ప్రశ్నించే పిటిషన్లు సాగుతున్నాయి. ఇదివరకే చెప్పుకున్నట్టు ఎన్నికల కమిషనర్ల నియామకం ఆదరాబాదరాగా చేసేస్తే దాన్ని కొట్టివేయకపోయినా ఈ తొందరపాటు ఎందుకని కూడా సుప్రీంకోర్టు అసంతృప్తి వెలిబుచ్చింది.మీడియా సంస్థలపై ఆరోపణల్లో ముందస్తు చర్యలు తీసుకోవద్దని తాజాగా తీర్పు వెలువడింది. ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబాను విడుదల చేయడమే గాక ప్రబీర్ పురకాయస్త వంటివారి పిటిషన్లు కూడా పరిశీలించేందుకు వివిధ స్థాయిల్లో కోర్టులు సిద్ధమవుతున్నాయి. దిగువ కోర్టులు బెయిలివ్వడానికి భయపడనవసరం లేదని స్వయంగా సిజెఐ చంద్రచూడ్ స్పష్టత నిచ్చారు. సుప్రీంకోర్టులో కొంతమంది అడ్వకేట్లు కేకలు వేసినప్పుడు మందలించడమే గాక గట్టిగా చివాట్లు పెట్టారు. కేజ్రీవాల్ అరెస్టు తర్వాత ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడానికి నిరాకరిస్తే రాజ్యాంగం 163,164 ప్రకారం ఆ అవసరం లేదని ఢిల్లీ హైకోర్టు తీర్పునివ్వడం సంచలనం కలిగించింది. అమెరికా, జర్మనీ మాత్రమే గాక ఐక్యరాజ్యసమితి కూడా రంగంలోకి దిగి భారత న్యాయవ్యవస్థ సక్రమంగా పనిచేస్తుందని ఆశిస్తున్నట్టు వ్యాఖ్యానించాయి. బయటి దేశాల జోక్యమనే మాట అటుంచితే సరిగ్గా ఈ పరిణామమే కార్పొరేట్ కాషాయ పాలక కూటమికి కంపరం కలిగించింది. తత్ఫర్యవసానమే ఈ లేఖ.

> **పైకి చూస్తే న్యాయవ్యవస్థను సమర్థిస్తున్నట్టు, సంరక్షించడానికే ఉద్దేశించినట్టు రాసిన ఈ లేఖ వాస్తవానికి సిజెఐతో సహా మొత్తం వ్యవస్థను బెదిరించడానికే రాసింది. ఎన్నికల బాండ్లతో సహా కొన్ని కేసుల్లో వచ్చిన సంచలన తీర్పులు ఈ వర్గానికి కంటగింపుగా మారాయి. సాక్షాత్తూ హోంమంత్రి అమిత్ షా తీర్పును గౌరవిస్తున్నానంటూనే వాటిని రాజ్యాంగ విరుద్ధమనడాన్ని తప్పుపట్టారు. దీనికి బదులు ఏదో ఒక మధ్యే మార్గం చూపించి వుండాల్సిందన్నారు. ప్రయోగాత్మకంగా చేసినప్పుడు పొరబాట్లు వుండొచ్చని అంతమాత్రాన మొత్తం తప్పంటే సమస్య అని ఆరెస్సెస్ మార్గదర్శక మండలి వ్యాఖ్యానించింది.**

సుప్రీంను అడ్డుకోవడానికేనా?

ఎన్నికల సమయంలో ప్రతిపక్షాలపై కేసులు, అరెస్టులు, ఈడి ప్రయోగాలు పాలక బీజేపీకే మేలు చేస్తాయి. సమానతా సూత్రాన్ని దెబ్బతీస్తాయి. దేశ దేశాల్లో నిరంకుశ పాలకులు అనుసరించే ఒక ముఖ్యమైన ఎత్తుగడ అది. ఈ సమయంలో సుప్రీంకోర్టు గట్టిగా నిలబడటం చాలా కీలకమవుతుంది.సుప్రీం కోర్టుతో సహా న్యాయవ్యవస్థ అనేక కేసుల్లో రాజ్యాంగపరమైన విమర్శలు ఎదుర్కొంది గానీ ఒక మేరకు కేంద్రానికి మింగుడు పడని నిర్ణయాలు, ఆదేశాలు ఈ కాలంలో వెలువడిన మాట నిజం. ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్షణ కోరే న్యాయ నిపుణులు, న్యాయవాదులు, మాజీ న్యాయ మూర్తులు, మాజీ ఉన్నతాధికారులు కూడా తరచూ ఆమేరకు పిలుపు లిస్తున్నారు. అలాంటి ప్రయత్నాలను దొంగతోవలో అడ్డుకోవడానికి వారికి ఉద్దేశాలు ఆపాదించడానికి ఆరువందలమంది మూకుమ్మడి లేఖ. మాజీ సుప్రీం న్యాయమూర్తి మదన్ బిలోకూర్ ఈ లేఖపై స్పందిస్తూ గౌరవనీయుడైన ప్రధాన న్యాయమూర్తిపై ప్రత్యక్షదాడిగా ఈ లేఖను అభివర్ణించారు.వివిధ సందర్భాలలో ఆయన వెలిబుచ్చిన అభిప్రాయాలను సహేతుక వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకోబట్టే ఇది రాసి వుండవచ్చని పేర్కొన్నారు.పాట్నా హైకోర్టు మాజీ న్యాయమూర్తి అంజనా ప్రకాశ్ స్పందిస్తూ ఈ లేఖలో ఉపయోగించిన పరిభాష సుప్రీంకోర్టు గౌరవానికి గానీ, లేఖ రాసిన వారి విజ్ఞతకు గాని పొసగదని స్పష్టం చేశారు. రాజ్యాంగ విలువల ప్రకారమే కోర్టులు తీర్పులిస్తాయి తప్ప ఇతర ఒత్తిళ్లకు లొంగి కాదని పేర్కొన్నారు. అందుకు కట్టుబడి పనిచేసే న్యాయవాదుల నిజాయితీని ప్రశ్నించడం సరికాదని కూడా వ్యాఖ్యానించారు.

మద్రాసు హైకోర్టు సీనియర్ న్యాయవాది ఆర్ వైగై మరింత సూటిగానే చెప్పేశారు. ఇవిఎంలు, పౌరసత్వ సవరణ చట్టం, వంటి అతి కీలక అంశాలను అత్యున్నత న్యాయస్థానం విచారిస్తున్న తరుణంలో అసమ్మతి అణచివేత, మీడియా స్వేచ్ఛ వంటి విషయాలపై ఆందోళన పెరుగుతున్న వేళలో సుప్రీంకోర్టు బాధ్యతలు నిర్వహించకుండా అడ్డుకోవడానికే ఈ లేఖ ఉద్దేశించిందని తేల్చారు.

ఢిల్లీ సీనియర్ లాయర్ చందర్ ఉదయ్ సింగ్ చరిత్రను కూడా గుర్తుచేస్తూ న్యాయవ్యవస్థ టార్గెట్‌గా చేసి లొంగదీసుకోవడానికి ఒత్తిడి చేయడం హిట్లర్ నాజీ పాలన నాటినుంచి నిరంకుశులకు పరిపాటి అని వైర్ పత్రికతో చెప్పారు. తాను గతంలో దీనిపై రాసిన వ్యాసాన్ని కూడా గుర్తు చేశారు.కనుకనే ఈ అన్యాయ లేఖలో అదృశ్య కోణాలు గుర్తించి ఎదుర్కోవడం తప్పనిసరి.ఎన్నికల వేళ ఇది మరింత అవశ్యకం. ప్రజల తీర్పుపైన, కోర్టుల తీర్పులపైన నమ్మకం లేని వారికి తగిన పాఠం చెప్పాల్సి వుంటుంది.

"పరివార్"



రఘు హాల్లో కూర్చుని సత్య తీసుకొచ్చిన టీ తాగుతున్నాడు. ఆడుకోవటానికి బయటికి వెళ్ళిన చింటూగాడు పరిగెత్తుకుంటూ ఇంట్లోకి వచ్చాడు. తండ్రి దగ్గర కూచున్నాడు.

"పరివార్ అంటే ఏంటి డాడి?" అడిగాడు చింటూ.

"పరివార్ అంటే కుటుంబం అంటే ఫ్యామిలీ అన్నమాట"! అన్నాడు రఘు.

"పరివార్ అంటూ ఆట బందుచేసి ఇంటికి వచ్చావు! డౌటు ఎందుకు వచ్చిందిరా?" అడిగింది సత్య.

"నా ఫ్రెండ్ వాళ్ళ డాడి, మాది మోడీ పరివార్ అంటూ ఎవరికో చెబుతున్నాడు!' అందుకే డౌటు వచ్చి అడుగుతున్నాను". అన్నాడు చింటూ.

"నీకు డౌటే అవసరం లేదు! మనది కూడా మోడీ పరివార్ అని పదిమందికీ గర్వంగా చెప్పురా!" అన్నాడు రఘు గర్వంగా ఛాతీ విరుచుకుని.

"ఓకే డాడీ! కాని ఫ్యామిలీ అంటే ఏమిటీ డాడీ?" మళ్లీ అడిగాడు చింటూ.

"చూశావా! నా మోడీ అన్న ఒక్క మాటతో మన సంస్కృతి ఏమిటో తర్వాత తరానికి కూడా తెలిసే అవకాశం వచ్చింది!" అన్నాడు రఘు మరింత గర్వంగా.

"అది సరే! ముందు మీ కుమార రత్నం అనుమానాలు నివృత్తి చేయండి! అన్నది సత్య నవ్వుతూ.

"సరే! ఈ దెబ్బకి చింటుగాడు మన సంస్కృతి మొత్తం ఔపోసన పట్టేస్తాడు చూడు! పరివార్ అంటే ఫ్యామిలీ. ఒక ఫ్యామిలీలో ఒకపెద్ద ఉంటాడు. ఆ కుటుంబ పెద్ద, ఆ కుటుంబానికి కావల్సినవన్నీ తెచ్చి పెడుతుం టాడు. ఆ కుటుంబంలో ఎవరికైనా ఇబ్బంది వస్తే, కుటుంబ పెద్ద ఆదుకుంటాడు!" అని వివరించాడు రఘు.

"అంటే నీలాగా అన్నమాట! కదూ డాడీ!" అన్నాడు చింటూ తండ్రిని చూస్తూ గర్వంగా.

"రఘు షర్టు బిగ్గర అయ్యి ఒక గుండీ తెగిపోయింది. కొడుకును దగ్గరకు తీసుకుని జేబులోంచి పెద్ద చాక్లెట్ తీసి ఇచ్చాడు.



> **"ఛీ! ఛీ! ఇదేం పరివారం డాడీ! తన కుటుంబ సభ్యుల మంచీ చెడ్డలు చూడకుండా వారి కష్టాలు పట్టించు కోకుండా, వారి కోసం ఏమీ చేయకుండా, మోడీ పరివార్ అని చెప్పకోవటం ఎందుకు? ఇలాంటి పరివారంలో నీవు, నేనూ, అమ్మా ఎందుకుండాలి? అమ్మ అలిగినా, నేను అలిగినా, నీవు మమ్మల్ని బుజ్జగించి, మేము అన్నం తినేవరకు నీవు కూడా తినవు! నీకు కొత్త డ్రెస్ కొనకున్నా మాకు మాత్రం కొత్త డ్రెస్సులు తెచ్చి పెడతావు! మాకు కొంచెం ఫీవర్ వచ్చినా, వెంటనే హాస్పిటల్ తీసుకుని వెళతావు! కుటుంబ పెద్ద అంటే నీలా ఉండాలి! కానీ మోడీ తాతలా ఉండొద్దు! అందుకే మనం మోడీకా పరివార్ కాదు!" అంటూనే చింటుగాడు బయటికి వెళ్ళాడు.**

"కుటుంబ పెద్ద తన కుటుంబ సభ్యులందరినీ సమానంగా చూస్తాడు. కుటుంబ సభ్యులంతా సమానమే తేడాలేమీ ఉండవు!.కుటుంబ సభ్యులు ఒకరికోసం మరొకరు నిలబడతారు! ఇదీ పరివార్ అంటే! మోడీ మన కుటుంబ పెద్దలా అన్నీ చూసుకుంటున్నాడు. కనుక ఆయనే మన కుటుంబ పెద్ద! మనమంతా ఆయన పరివారం! అన్నమాట! అర్థమైందా?" అన్నాడు రఘు.

"మోడీ పరివార్‌లో మనమూ, మా ఫ్రెండ్ వాళ్లేనా, ఇంకా ఎవరైనా ఉన్నారా? డాడీ!" అడిగాడు చింటూ.

"మోడీ అంటే ఎవరనుకున్నావురా? విశ్వగురు! ఈ భారతదేశంలోని ప్రజలంతా ఆయన పరివారమే! అంటే భారతీయులంతా మోడీ పరివార్ అన్నమాట!" అన్నాడు రఘు గర్వాన్ని అలానే మెయింటెన్ చేస్తూ!.

"అంటే మన కుటుంబపెద్ద మోడీ మనదేశంలో ఎవరికీ ఏ ప్రాబ్లం లేకుండా చూస్తున్నాడన్న మాట అంతేనా డాడీ!" అడిగాడు చింటూ.

"అది ముమ్మాటికీ నిజం! మోడీ ఉన్నాడు కాబట్టి! మన దేశం ఉంది! మనమంతా ఉన్నాం! ఆయన లేకపోతే మనమంతా పాకిస్తాన్ లేదా చైనాలో కలిసిపోయే వారం!" అన్నాడు రఘు మరింత గర్వంగా.

"ఓహో! అలాగా! అయితే పక్కింటి శేఖరన్న ఎంఎ చదివి ఉద్యోగం రావటం లేదని, మిర్చిబండి పెట్టుకున్నాడంట! మన కుటుంబ పెద్ద మోడీ తాత, శేఖరన్నకు ఉద్యోగం ఇప్పించొచ్చుకదా!" అడిగాడు చింటూ.

"ప్రభుత్వ ఉద్యోగం రాసిపెట్టి ఉండాలి. లేకపోతే రాదు! అయినా మిర్చిబండి పెట్టుకోవటం కూడా ఉద్యోగమేలే!" అన్నాడు రఘు.

"అదన్నమాట సంగతి! మరి మణిపూర్‌లో అక్కలను రేప్ చేసి రోడ్లమీద బట్టలు లేకుండా నడిపించారంట! వారికి ఇంతవరకూ మోడీ తాత హెల్ప్ చేయలేదంట! కనీసం ఫోన్ కూడా చేయలేదంట! మణిపూర్ అక్కలు మోడీ పరివార్‌లో లేరా డాడీ! అడిగాడు చింటూ.

మణిపూర్ గురించి నీకెవరు చెప్పార్రా!" పళ్ళు కొరుకుతూ అన్నాడు రఘు.

"అమ్మ చెప్పిది డాడీ!" అన్నాడు చింటూ.

"మీ అమ్మకేం పనిలేదు! అందుకే అట్లా చెబుతుంది! మోడీ తాత బాగా బిజీగా ఉన్నాడు అందుకే మణిపూర్ వెళ్ళలేదు!" అన్నాడు రఘు పళ్ల కొరుకుతూనే.

"సరే! మరి తాము పండించిన పంటకు ధర పెంచమని ఫార్మర్ అంకుల్స్ ఢిల్లీకి పోతుంటే, పోలీసులు రైతులను కొట్టారట! ఆ పోలీసులను, మన దేశానికి మోడీ తాత ఎందుకు రానిచ్చాడు డాడీ! తాతకు తెలియకుండా వచ్చారా? అనుమానంగా అడిగాడు చింటూ.

"ఆ పోలీసులు కూడా మోడీ పరివారమే!" అన్నది సత్య నవ్వుతూ.

"అలాంటి పోలీసులను మోడీ తాత పరివారంలో నుండి బయటకు ఎందుకు పంపలేదు డాడీ!" తండ్రిని ప్రశ్నించాడు చింటూ.

చింటూ గాడి ప్రశ్నకు రఘు బిత్తరపోయాడు. ఏం చెప్పాలో అర్థం కాక అటూ ఇటూ చూశాడు.

"అంటే తన పరివారంలోని రైతు అంకుల్స్‌ను పోలీసుల చేత మోడీ తాతే కొట్టించాడన్న మాట! ఇదేం బాలేదు డాడీ!" అన్నాడు చింటూ సీరియస్‌గా.

రఘు ఏదో చెప్పబోయాడు!

"సరే డాడీ! మన ఇంటిలో నీకు ఇన్‌కంటాక్స్ బాగా కట్ అయ్యిందని అమ్మతో నిన్న రాత్రి చెప్పావు కదా! మరి మోడీ తాత తన పరివారంలోని సభ్యులకు ఇన్‌కంటాక్స్‌లో ఎందుకు ఫేవర్ చేయటం లేదు. చెప్పు డాడీ!" అన్నాడు చింటూ ఇంకా సీరియస్‌గా.

చింటూ గాడి ప్రశ్నకి రఘు మైండ్ బ్లాంక్ అయ్యింది! "నిజమే గత పదేండ్లు తనలాంటి చిరుద్యోగులకు ఇన్‌కంటాక్స్ స్లాబు పెంచలేదు! ఏదో చిన్న చిన్న మార్పులు చేసిన పాత స్లాబులే ఇంకా కొనసాగుతున్నాయి. పదేండ్లకి ఇప్పటికీ ఆదాయం పెరిగిన మాట నిజమే! కాని ఆదాయానికి నాలుగు రెట్లు ఖర్చులు పెరిగాయి! పన్ను స్లాబును, పరిమితిని కొంతైనా పెంచితే తనకు తనలాంటి వారికి వెసులుబాటు వచ్చేది! ధర్మం కోసం భరించటం ఎంతకాలం సాధ్యపడుతుంది! భరించినా దాని వల్ల ఏమీ ప్రయోజనం లేదు! కదా!" అనుకున్నాడు రఘు.

"మరో డౌటు డాడీ!" అన్నాడు చింటూ

అడుగమన్నట్లు చూశాడు రఘు.

"మోడీ తాత గత పదేండ్లలో లక్షకోట్ల అప్పు చేశాడంట కదా!" అన్నాడు చింటూ.

"అవును చేశాడు!" అన్నాడు రఘు.

"మరి అంత పెద్ద అప్పు చేసి, ఒక ఫ్యాక్టరీ కట్టలేదు! శేఖరన్న లాంటి వాళ్ళకి ఉద్యోగాలు ఇవ్వలేదు! ఒక ప్రాజెక్టు కూడా కట్టలేదు! ఒక యూనివర్సిటీ కూడా ఏర్పాటు చేయలేదు! ఒక్క పార్లమెంటు మాత్రమే కట్టారంట! దానికే లక్షకోట్లు ఖర్చు అయ్యిందా డాడీ? అడిగాడు.

"ఇందంతా ఎవరు చెప్పారు?" బేలగా అడిగాడు రఘు.

"అమ్మ చెప్పింది! నిజమా కాదా నీవు చెప్పు!" అడిగాడు చింటూ.

"నిజమే!" అన్నట్లు తలాడించాడు రఘు.

"ఛీ! ఛీ! ఇదేం పరివారం డాడీ! తన కుటుంబ సభ్యుల మంచీ చెడ్డలు చూడకుండా వారి కష్టాలు పట్టించు కోకుండా, వారి కోసం ఏమీ చేయకుండా, మోడీ పరివార్ అని చెప్పకోవటం ఎందుకు? ఇలాంటి పరివారంలో నీవు, నేనూ, అమ్మా ఎందుకుండాలి? అమ్మ అలిగినా, నేను అలిగినా, నీవు మమ్మల్ని బుజ్జగించి, మేము అన్నం తినేవరకు నీవు కూడా తినవు! నీకు కొత్త డ్రెస్ కొనకున్నా మాకు మాత్రం కొత్త డ్రెస్సులు తెచ్చి పెడతావు! మాకు కొంచెం ఫీవర్ వచ్చినా, వెంటనే హాస్పిటల్ తీసుకుని వెళతావు! కుటుంబ పెద్ద అంటే నీలా ఉండాలి! కానీ మోడీ తాతలా ఉండొద్దు! అందుకే మనం మోడీకా పరివార్ కాదు!" అంటూనే చింటుగాడు బయటికి వెళ్ళాడు.

రఘు, సత్యా ఆందోళనగా బయటకు వెళ్లి చూశారు!

అప్పటికే చింటూగాడు గేటు మీద రాసేశాడు!

"మేము మోడీ పరివార్ కాదు!"

-ఉషాకిరణ్



అవకాశవాదులకు బుద్ధి చెప్పాలి

- పార్లమెంట్ ఎన్నికల్లో ఉద్యమకారులను గెలిపించండి: సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి

నవతెలంగాణ-నకిరేకల్

రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అవకాశవాదులకు బుద్ధి చెప్పి ఉద్యమకారులను గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా నకిరేకల్ పట్టణ కేంద్రంలోని నర్రా రాఘవరెడ్డి భవనంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పదేండ్ల పాలనలో దేశంలోని అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసిందన్నారు. వ్యవసాయ రంగాన్ని, కార్మిక రంగాన్ని నిర్వీర్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదను కొల్లగొట్టి బడా కార్పొరేటు సంస్థలకు అప్పగిస్తోందన్నారు. దేశంలో ఉన్న ప్రజల ఆస్తులను, కంపెనీలను, సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ప్రజాస్వామ్యం నిలబడాలన్నా.. రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలన్నా రానున్న ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తే దేశాన్ని తాకట్టు పెట్టడం ఖాయమన్నారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం నుంచి సీపీఐ(ఎం) అభ్యర్థిగా ఎండీ జహంగీర్ పోటీ చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో మిగిలిన 16 స్థానాలలో ఎవరికి మద్దతు ఇవ్వాలో త్వరలో ప్రకటిస్తామన్నారు. జహంగీర్ విద్యార్థి దశ నుంచి నేటి వరకు 35 ఏండ్లుగా.. అనేక ప్రజాసంఘాలలో పనిచేస్తూ ప్రజల కోసం పోరాటాలు నిర్వహించారని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గం నుంచి సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించి ఎర్రజెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. జహంగీర్ గెలుపు కోసం సీపీఐ, ఇతర వామపక్ష పార్టీల మద్దతు కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి సాగర్, పోతినేని సుదర్శన్, మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందాల ప్రమీల ఉన్నారు.



సుజనా పరిశ్రమ యూనిట్-4 సీజ్

నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం

సంగారెడ్డి జిల్లా బొల్లారం పారిశ్రామికవాడలోని సుజనా స్టీల్ యూనిట్-4 ఆస్తి పన్ను చెల్లించడంలో విఫలం కావడంతో.. ప్రాపర్టీ ట్యాక్స్ కలెక్షన్స్ డ్రైవ్‌లో భాగంగా పరిశ్రమను శనివారం సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, బిల్ కలెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



మహిళా రైతులకూ

ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలి

రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతినేని సుదర్శన్, తీగల సాగర్ డిమాండ్

- నకిరేకల్‌లో మహిళా రైతుల రాష్ట్ర సదస్సు

నవతెలంగాణ-నకిరేకల్

పురుష రైతుల మాదిరిగా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను మహిళా రైతులకూ వర్తింపజేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పోతినేని సుదర్శన్, తీగల సాగర్ డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా నకిరేకల్ పట్టణ కేంద్రంలోని కేఆర్ ఆడిటోరియంలో శనివారం మహిళా రైతుల రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యవసాయంలో మహిళలు రోజుకు 12 నుంచి 15 గంటలు పని చేస్తున్నారని వివరించారు. వారు చేసే పనుల్లో ఎక్కువ భాగం లెక్కకు రావడం లేదన్నారు. పురుషులతో పోల్చినప్పుడు మహిళలు తెచ్చే ఆదాయం తక్కువగానే కనిపిస్తున్నా.. పని మాత్రం అధికంగా ఉంటుందని చెప్పారు. మహిళలు పురుషులతో సమానంగా పని చేస్తున్నా వేతనం, కూలి తక్కువగా అందుతోందని వివిధ అధ్యయనాలు పేర్కొంటున్నాయని తెలిపారు. సాగుకు ప్రోత్సాహకంగా ప్రభుత్వం అందిస్తున్న పథకాల ప్రయోజనాలు పురుషులతో సమానంగా మహిళా రైతులకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి ప్రధాన కారణం రెవెన్యూ రికార్డులలో మహిళా రైతుల పేరు నమోదు కాకపోవడమేనని చెప్పారు. ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా అన్ని రెవెన్యూ రికార్డుల్లో మహిళల పేర్లు నమోదయ్యేలా చట్టాన్ని మార్చాలని డిమాండ్ చేశారు.

రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర మహిళా కన్వీనర్ కందాల ప్రమీల మాట్లాడుతూ.. వ్యవసాయంలో మహిళల సామర్థ్యం పెరగనిదే వ్యవసాయ ఉత్పాదకత పెరగదన్నారు. మహిళల్లో సాంకేతిక సామర్థ్యాన్ని పెంచడానికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామీణ మహిళల సమస్యలను గుర్తించటానికి నిపుణుల బృందంతో కూడిన కమిటీని ఏర్పాటు చేసి తక్షణ సమస్యలను గుర్తించాలన్నారు. కమిటీ సూచనలకు అనుగుణంగా మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల కోసం ప్రత్యేక పనిముట్లు, యంత్రాలను రూపొందించి అందుబాటులోకి తీసుకొచ్చేలా ప్రత్యేక పథకాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఆఫీస్ బేరర్ వెంకటేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొప్పుల రజిత, కంచర్ల ఊర్మిళ, మండల కార్యదర్శి మర్రి వెంకటయ్య, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రాచకొండ వెంకట్, సీఐటీయూ నాయకులు ఒంటెపాక వెంకటేశ్వర్లు, మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యులు నాగమణి, జిట్టా సరోజ తదితరులు పాల్గొన్నారు.

పొలిటికల్ మైండ్ గేమ్

రాష్ట్రాన్ని హీటెక్కిస్తున్న నేతల వ్యాఖ్యలు

- దుర్భాషలు, దుందుడుకు మాటలతో కవ్వించే యత్నం
- ఎవ్వరి నోటా విన్నా గేట్లెత్తేస్తాం.. కూల్చేస్తాం.. పడగొట్టేస్తాం మాటలే
- రాజకీయంగా పైచేయి సాధించేందుకు పాట్లు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎండలతోనేగాదు.. నేతల హాట్‌హాట్ కామెంట్లతోనూ రాష్ట్రంలో ఒక్కసారిగా రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఎన్నికల తేదీకి ఇంకా నెలకుపైగా గడువున్నప్పటికీ నేతల మధ్య మాత్రం మాటల యుద్ధం మాత్రం ఇప్పటికే షురూ అయ్యింది. దుర్భాషలు, దుందుడు మాటలు, రెచ్చగొట్టే వ్యాఖ్యల వాగ్దాటి తీవ్రమైంది. గేట్లెత్తేస్తాం.. కూల్చేస్తాం.. పడగొట్టేస్తాం.. ఖాళీచేసేస్తాం.. ఖతంచేసేస్తాం వంటి మాటల్ని నేతల నోటి నుంచి నిత్యం వినాల్సి వస్తోంది. ఇలా ఎవరికి వారు రాజకీయంగా పట్టు సాధించేందుకు పాట్లుపడుతున్నారు. సోషల్ ఇంజినీరింగ్‌తో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు కామెంట్లతో మైండ్ గేమ్ ఆడుతున్నారు. ఈ విమర్శలు, ప్రత్యారోపణల పర్వం ఎటువైపు దారితీస్తుందో వేచిచూడాల్సిందే. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే...చల్ బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే..కాదుకాదు బీజేపీ-కాంగ్రెస్ ఒక్కటే అనే మాటలతో ఇంతకూ ఏ పార్టీ దేనితో మిలాఖత్ అయ్యిందో అనేది అర్థం కానంతగా జనాన్ని అయోమయానికి, గందరగోళానికి గురిచేస్తున్న పరిస్థితి నెలకొంది. లోగుట్టు పెరుమాండ్లకే ఎరుక. రాజకీయ విమర్శల దాటిలో ప్రజాసమస్యలు, కీలకమైన అంశాలు మరుగునపడిపోతున్నాయనే చర్చ మొదలైంది.

'మూడు నెలల్లో ప్రభుత్వం కూలిపోతుంది. ఎంపీ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండదు' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో కల్వకుంట్ల తారకరామారావు పొలిటికల్ కామెంట్ గేమ్‌కు తెరలేపారు. మరోవైపు కాంగ్రెస్, బీజేపీ ఎంపీ అభ్యర్థులు గెలిచేదాన్ని బట్టి ఆగస్టు తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులుంటాయనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. బొటాబొటి మెజార్టీ (కేవలం ఐదుగురు ఎమ్మెల్యేలే ఎక్కువ) ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ కలవరం మొదలైంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పైచేయి సాధించేందుకు చాపకింది నీరులా సైలెంట్‌గా మైండ్‌గేమ్ మొదలుపెట్టింది. లేదు..లేదు..చేర్చుకోం అంటూనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై ఫోకస్ పెట్టింది. పార్లమెంట్ ఎన్నికల్లో ఏమాత్రం తేడా వచ్చినా బీజేపీతో మొదటికే మోసం అన్న భయంతో గేట్లు ఎత్తేసింది. బీఆర్ఎస్ కీలక నేతలకు గాలం వేసి మరీ హస్తం ఖాతాలో వేసుకుంటున్నది. బీఆర్ఎస్‌ను రాష్ట్రంలో లేకుండా చేస్తామంటూ కొందరు నేతలు బాహాటంగానే చెబుతున్నారు. కాంగ్రెస్ నేతలు చెబుతున్నట్టుగానే సీనియర్లు, జూనియర్లు అనే తేడా లేకుండా గులాబీ నేతలు ఫంక్చర్ అయిన కారు(అధికారం కోల్పోయిన బీఆర్ఎస్‌ను) దిగి చేయి పట్టుకునేందుకు తహతహలాడుతున్నారు. ఇప్పటికే దానం, కేకే, కడియం కాంగ్రెస్ గూటికి చేరిపోయారు. 30 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని కాంగ్రెస్ నేతలు బాహాటంగానే చెబుతున్నారు. ఈ సమయంలోనే మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఒకడుగు ముందుకేసి తమతో 8 మంది బీజేపీ ఎమ్మెల్యేలు కూడా టచ్‌లో ఉన్నారంటూ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. దీనికి కౌంటర్‌గా బీజేపీ మైండ్‌గేమ్ మొదలుపెట్టింది. కాంగ్రెస్ మంత్రులు తమతో ఐదుగురు టచ్‌లో ఉన్నారనీ, తమ ఎమ్మెల్యేల్లో ఏ ఒక్కరిని టచ్‌చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేస్తామంటూ బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి బాంబు పేల్చారు. ఇంతకీ ఆ ఐదుగురు మంత్రులెవ్వరూ? కోమటిరెడ్డి లాంటోళ్లు ఐదుగురున్నారని చెబుతూ మహేశ్వర్‌రెడ్డి తన మాటల్లోనే వెంకట్‌రెడ్డి ఒకరని చెప్పకనే చెప్పారు. ఇంకా ఆ నలుగురెవరు? అందులో ఉన్నదెవరు? నిజంగా పొంగులేటి బీజేపీతో టచ్‌లోకి వెళ్లారా? ఇలా లీడర్ల ఒక్కోమాట ఎన్నో ప్రశ్నలను రేకెత్తిస్తోంది. రాష్ట్ర రాజకీయాలను వేడెక్కిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సెల్ఫ్ డిఫెన్స్‌లో పడేసింది. బీజేపీ స్ట్రాటజీలో భాగంగానే ఏలేటి వ్యాఖ్యలు చేశారనే చర్చా రాజకీయ వర్గాల్లో నడుస్తున్నది.



బీజేపీ-బీఆర్ఎస్ ఒక్కటేనని అవసరమున్నప్పుడల్లా ఒకదానికొకటి సహకరించుకుంటాయనీ, అందుకే ఎంపీ ఎన్నికల్లో బీజేపీకి లబ్ధి చేకూర్చేందుకు బీఆర్ఎస్ బలహీన అభ్యర్థులను బరిలోకి దింపిందనే విమర్శలను కాంగ్రెస్ పార్టీ ఎక్కుపెడుతున్నది. తామేం తక్కువ కాదంటూ ఓడిపోయే స్థానాల్లో బీసీలకు, గెలిచే స్థానాల్లో రెడ్లకు కాంగ్రెస్ పార్టీ టికెట్లను ఇస్తోందనే ఆరోపణలను ఎక్కుపెట్టి రాజకీయ లబ్ధి పొందాలని బీఆర్ఎస్ పార్టీ చూస్తోంది. బీఆర్ఎస్-కాంగ్రెస్ పలు సందర్భాల్లో రాజకీయంగా పొత్తులు పెట్టుకుని ముందుకు సాగాయనీ, ఆ రెండు పార్టీలూ ఒక్కటేనని బీజేపీ ఆరోపిస్తున్నది. అంతిమంగా మూడు పార్టీలూ ప్రజా సమస్యలు, విభజన హామీలు, రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, ఇలా కీలకాంశాలను మరిచి రాజకీయ వాదులాటల్లో మునిగిపోయారనే విమర్శలొస్తున్నాయి. సోషల్ ఇంజినీరింగ్‌లో పైచేయి సాధించేందుకు కాంగ్రెస్, బీజేపీ పోటాపోటీగా ముందుకెళ్తున్నాయి. ఈ విషయంలో బీఆర్ఎస్ కాస్త వెనుకపట్టు పట్టినట్టు కనిపిస్తోంది.

బీజేపీ బలపడితే రాష్ట్రానికి చేటు

- ప్రశ్నించే గొంతుకలపై ఉక్కుపాదం మోపుతారు
- ఫాసిస్ట్ శక్తులు బలపడకుండా ఐక్యంగా పోరాడాలి : వంద రోజుల కాంగ్రెస్ పాలనపై రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

"తెలంగాణలో బీజేపీ బలపడితే రాష్ట్రం అధోగతి పాలవుతుంది. కాస్తో...కూస్తో ఇప్పుడున్న భావ ప్రకటన స్వేచ్ఛ కూడా హరించుకుపోతుంది. ప్రశ్నించే గొంతుకలపై ఉక్కుపాదం మోపుతారు. పోలీసులను ఆయుధంగా వాడుకుని ప్రజా ఉద్యమాలను అణచివేస్తారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ అనుసరిస్తున్న రాజకీయ ఎత్తుగడలు కాషాయ పార్టీ బలపడేలా ఉన్నాయి. అందువల్ల ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా విశాల వేదికను ఏర్పాటు చేసి పోరాటం సాగించాలి" అని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ప్రజాతంత్ర పత్రిక ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ వంద రోజుల పాలనపై ప్రొఫెసర్ రమా మేల్కొటే అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమాశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు జరుగనున్న కీలక తరుణంలో ప్రజలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ఫాసిస్టు అనుకూల శక్తులు బలపడకుండా అడ్డుకోవాలని సూచించారు. కాంగ్రెస్ వంద రోజుల పాలనలో గత సర్కార్ కంటే కొంత భిన్నంగా వ్యవహరిస్తున్నప్పటికీ పూర్తిగా నమ్మడానికి వీల్లేదన్నారు. ఆ పార్టీ అనుసరిస్తున్న తీరు రాష్ట్రంలో బీజేపీ బలపడడానికి దోహద పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వీక్షణం ఎడిటర్ కె.వేణుగోపాల్ మాట్లాడుతూ బీజేపీ భావజాలాన్ని, ఫాసిస్టు విధానాలను ప్రశ్నిస్తున్న వారిపై వామపక్ష తీవ్రవాదులుగా ముద్రవేసి అక్రమంగా నిర్బంధిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో సైతం పోలీసుల తీరు ఏ మాత్రం మారలేదన్నారు. ఎన్నికల ముందు ప్రజాస్వామ్య పునరుద్ధరణ గురించి పలు మార్లు మాట్లాడిన సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత దాని ఊసే ఎత్తడం లేదని ఆక్షేపించారు. గత నలభై ఏండ్లుగా స్పెషల్ ఇంటిలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) రాష్ట్రంలో నరహంతక మూఠాగా తయారై, సమాంతర ప్రభుత్వాన్ని నడిపిందని గుర్తు చేశారు. అలాంటి సంస్థపై కేవలం ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలోనే కాకుండా మొదటి నుంచి చేసిన దురాగతాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాల మాదిరిగానే రేవంత్ సర్కార్ సైతం సభలు, సమావేశాలు, ఊరేగింపులకు అనుమతులివ్వడం లేదని విమర్శించారు. పీవోడబ్ల్యూ సంధ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో మార్పును ఆశించడం అత్యాశే అవుతుందన్నారు. అదే సందర్భంలో ప్రజా సంఘాలు, పౌర సమాజం ప్రభుత్వ విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని పిలుపు నిచ్చారు. ధరణి, విద్య, వ్యవసాయం, తదితర అంశాలతో పాటు ఎన్నికల్లో తెలంగాణ ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ చిత్తశుద్ధితో అమలు చేయాలని పలువురు వక్తలు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజాతంత్ర ఎడిటర్ దేవులపల్లి అజయ్, రైతు స్వరాజ్య వేదిక నాయకులు కన్నెగంటి రవి, విస్సా కిరణ్, భూమిక ఎడిటర్ కె.సత్యవతి, గల్ఫ్ జెఏసి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.స్వదేశ్, ట్రాన్స్ జెండర్ నాయకురాలు రచనా, పర్యావరణ శాస్త్రవేత్త బాబురావు తదితరులు పాల్గొన్నారు.



చరిత్రను వక్రీకరించిన

రజాకార్ సినిమా

- యువకుల మెదళ్లను విషపూరితం చేస్తున్నారు: రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

నవతెలంగాణ-ముషీరాబాద్

అమరవీరుల పోరుగాథను వక్రీకరించి యువకుల మెదళ్లను విషపూరితం చేస్తున్నారని.. రజాకార్ సినిమాలో తెలంగాణ సాయుధ రైతాంగ చరిత్రను వక్రీకరించారని వక్తలు అన్నారు. శనివారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రజాసాంస్కృతిక కేంద్రం అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు, కోట రమేష్ అధ్యక్షతన 'రజాకార్ సినిమా చరిత్ర వక్రీకరణ-వాస్తవాలు'పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. కమ్యూనిస్టు పార్టీ, నాయకత్వంలో జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మహత్తర పోరాటం అని.. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వీరోచిత పోరాట గాథ అని అన్నారు. 4వేల మంది అమర వీరుల పోరుగాథను ప్రస్తుతం రజాకార్ సినిమాలో వక్రీకరించి యువకుల మెదళ్లను విషపూరితం చేస్తూ మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సినిమాలో పచ్చి అబద్ధాలు చెప్పడంతో ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. అందువల్లే సినిమా అట్టర్ ఫ్లాప్ అయ్యిందని చెప్పారు. మూలాల్ని విస్మరిస్తే.. మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. నిజమైన చరిత్రను వక్రీకరించి సినిమా తీసిన దర్శక నిర్మాతలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సినిమాలో కుండెడు అబద్ధాల విషం పోసి, చిటికెడు నిజం కలిపారని వ్యాఖ్యానించారు. దీనికి కాలమాన ప్రణాళిక లేకుండా కలగాపులగంగా చరిత్రను వక్రీకరించి చెప్పడం దేశ ద్రోహం కాదా అని ప్రశ్నించారు. అతి త్వరలో నిజమైన చరిత్రను డాక్యుమెంటరీ చిత్రాల ద్వారా గ్రామగ్రామాన ప్రచారం చేయాలని ఈ సందర్భంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎస్.వినయకుమార్, తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం గౌరవాధ్యక్షులు జి.రాములు, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్‌బాబు, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు మహేష్, ఎస్.నాగేశ్వరరావు, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జావేద్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మమత, ఏఐఎస్‌వై రాష్ట్ర కార్యదర్శి వనం సుధాకర్, సీఐటీయూ రాష్ట్ర నాయకులు వంగూరి రాములు తదితరులు పాల్గొన్నారు.

జూన్ 1 నుంచి ఇంటర్ తరగతులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో జూన్ ఒకటి నుంచి జూనియర్ కాలేజీలకు కొత్త విద్యాసంవత్సరం (2024-25) ప్రారంభం కానుంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు అదే రోజు తరగతులను ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించిన జూనియర్ కాలేజీల అకడమిక్ క్యాలెండర్‌ను ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా శనివారం విడుదల చేశారు. మొత్తం 302 రోజులకుగాను ఆదివారాలు, పండుగలు, ఇతర సెలవులు 75 ఉన్నాయని తెలిపారు. వచ్చేవిద్యాసంవత్సరంలో జూనియర్ కాలేజీలకు 227 పనిదినాలుంటాయని స్పష్టం చేశారు. ఈ ఏడాది నవంబర్ 18 నుంచి 23వ తేదీ వరకు అర్ధసంవత్సర పరీక్షలుంటాయని తెలిపారు. 2024, మార్చి మొదటివారంలో ఇంటర్ వార్షికలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఫిబ్రవరి మొదటి వారంలో ప్రాక్టికల్ పరీక్షలుంటాయని వివరించారు. వచ్చేఏడాది జనవరి 20 నుంచి 25వ తేదీ వరకు ప్రీఫైనల్ పరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు. జూనియర్ కాలేజీలకు చివరి పనిదినం మార్చి 29 అని పేర్కొన్నారు. అదేనెల 30 నుంచి జూన్ ఒకటో తేదీ వరకు వేసవి సెలవులుంటాయని వివరించారు. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను మే చివరి వారంలో నిర్వహిస్తామని తెలిపారు. 2025-26 విద్యాసంవత్సరంలో జూనియర్ కాలేజీలు వచ్చే ఏడాది జూన్ రెండో తేదీ నుంచి ప్రారంభమవుతాయని వివరించారు. అక్టోబర్ ఆరు నుంచి 13 వరకు దసరా సెలవులు, వచ్చే ఏడాది జనవరి 11 నుంచి 16 వరకు సంక్రాంతి సెలవులుంటాయని తెలిపారు.

అకడమిక్ క్యాలెండర్‌లో ముఖ్యాంశాలు

- జూన్ 1 నుంచి జూనియర్ కాలేజీలు ప్రారంభం
- నవంబర్ 18 నుంచి 23 వరకు అర్ధసంవత్సరం పరీక్షలు
- జనవరి 20 నుంచి 25 వరకు ప్రీఫైనల్ ఎగ్జామ్స్
- ఫిబ్రవరి మొదటివారంలో ప్రాక్టికల్స్
- మార్చి మొదటివారంలో వార్షిక పరీక్షలు
- మార్చి 30 నుంచి జూన్ 1 వరకు వేసవి సెలవులు
- అక్టోబర్ 6 నుంచి 13 వరకు దసరా సెలవులు
- 2025, జనవరి 11 నుంచి 16 వరకు సంక్రాంతి సెలవులు

షెడ్యూల్ ప్రకారమే ప్రవేశాలు కల్పించాలి

రాష్ట్రంలోని ప్రయివేటు జూనియర్ కాలేజీలన్నీ ఆదివారం నుంచి మే 31వ తేదీ వరకు వేసవి సెలవుల్లో బంద్ చేయాలని శృతి ఓజా యాజమాన్యాలను ఆదేశించారు. వేసవి సెలవులు, ఆదివారాలు, పండుగలకు ప్రభుత్వం ఆదేశాల ప్రకారం తప్పనిసరిగా సెలవు ప్రకటించాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించిన కాలేజీ యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇంటర్ బోర్డు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే ప్రవేశాల ప్రక్రియను చేపట్టాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవేశాలు కల్పించిన కాలేజీలపై చర్యలు తీసుకుంటామేని హెచ్చరించారు.

మా ఎమ్మెల్యేలను ముట్టుకుంటే మీ ప్రభుత్వాన్ని కూల్చేస్తాం

- బీజేపీతో టచ్‌లో ఐదుగురు మంత్రులు
- సీఎం కుర్చీపై పదిమంది మినిష్టర్ల కన్ను
- భయంతోనే రేవంత్‌రెడ్డి చేరికలను ప్రోత్సహిస్తున్నారు
- కోమటిరెడ్డి దమ్ముంటే భువనగిరి అభ్యర్థిని గెలిపించుకో : బీజేపీ ఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి హాట్‌హాట్ కామెంట్లు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీజేపీకి చెందిన ఎనిమిది మంది ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారనీ, తమ పార్టీలోని ఒక్క ఎమ్మెల్యేని టచ్‌చేసినా 48 గంటల్లోపు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేస్తామని బీజేపీ శాసనసభాపక్ష నేత ఎ.మహేశ్వర్‌రెడ్డి హెచ్చరించారు. షిండేలుగా మారేందుకు కోమటిరెడ్డిలాంటోళ్లు ఐదుగురు మంత్రులు సిద్ధంగా ఉన్నారంటూ ఆయన బాంబు పేల్చారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ నేతలు ప్రకాశ్‌రెడ్డి, రామారావు, రామిరెడ్డితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఏ మంత్రి తనను సీఎం పదవి నుంచి దించుతాడోనన్న భయం రేవంత్‌రెడ్డిని వెన్నాడుతున్నదనీ, ఆయన నిద్రలేని రాత్రులు గడుపుతుంటే సీఎం సీటుపై పది మంది మంత్రులు కన్నేశారని చెప్పారు. బీజేపీ ఎమ్మెల్యేలు కాదు.. అసలు మీ తమ్ముడు రాజగోపాల్‌రెడ్డి మీతో టచ్‌లో ఉన్నాడో లేడో చూసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి సూచించారు. రాజగోపాల్‌రెడ్డి భార్య లక్ష్మికి అధిష్టానం భువనగిరి టికెట్ ఇస్తానంటే అడ్డుకున్నది మీరేనన్నది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. దమ్ముంటే భువనగిరిలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవాలని వెంకట్‌రెడ్డికి సవాల్ విసిరారు. వెంకట్‌రెడ్డీ మీరు గడ్కరీనీ, అమిత్‌షాను కలిసొచ్చింది వాస్తవం కాదా? తెలంగాణలో షిండే పాత్రను పోషించడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పింది నిజం కాదా? అని ప్రశ్నించారు. కోమటిరెడ్డిపై విశ్వాసం లేకే ఆయనకు తమపార్టీ షిండే పాత్రను అప్పగించటం లేదన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేలు రాజీనామా చేసి పోవాలని డిమాండ్ చేసిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఏం మొహం పెట్టుకుని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలను పార్టీలో చేర్చుకుంటున్నావని నిలదీశారు. రంజిత్‌రెడ్డి భూ, దేవాలయ భూముల అక్రమణలు, మొక్కజొన్న కుంభకోణాలు చేశారని ఆరోపించింది మీరే గదా? ఇప్పుడెందుకు విచారణ చేయించట్లేదు? ఏం మొహం పెట్టుకుని ఆయనతో చెట్టాపట్టాలేసుకుని తిరుగుతున్నారు? ఓట్లు ఎలా అడుగుతారు? అని రేవంత్‌రెడ్డిపై ప్రశ్నల వర్షం కురిపించారు. విచారణల పేరుతో భయపెట్టి వసూళ్లకు పాల్పడుతున్నది వాస్తవం కాదా? ఎక్కడెక్కడ డబ్బులు వసూలు చేస్తున్నావో తమ దగ్గర చిట్టా ఉందని రేవంత్‌రెడ్డిని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీకి హైదరాబాద్ డబ్బులు అందుతున్నాయనీ, తెలంగాణలో ఆర్ ట్యాక్స్ పేరుతో ఇప్పటికే మూడు వేల కోట్ల రూపాయలు వసూలు చేసి అందులో రూ.1500 కోట్లను ఢిల్లీకి పంపారనీ, ఇంకో ఐదొందల కోట్లు పంపేందుకు సిద్ధంగా ఉన్నారని ఆరోపించారు. ఫోన్‌ట్యాపింగ్ కేంద్ర హోం శాఖ పరిధిలోకి వస్తుంది కదా? దానిపై విచారణ చేసేందుకు సీబీఐని ఎందుకు అనుమతించడం లేదని ప్రశ్నించారు.

మతి స్థిమితం కోల్పోయి

ఏలేటి మాట్లాడుతుండు

- రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మతి స్థిమితం కోల్పోయి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు.



బీజేపీ నేతలు నితిన్ గడ్కరీ, అమిత్ షా దగ్గరికి వెళ్లి తాను ఏదో చెప్పానని పనికిమాలిన కామెంట్లు చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే బీజేపీ నేతలను భాగ్యలక్ష్మీ టెంపుల్‌కు రమ్మనండి.... నేను వస్తా ఇద్దరం ప్రమాణం చేద్దామని కొమటిరెడ్డి సవాల్ విసిరారు. ఐదేండ్లకో పార్టీ మార్చే గాలిమాటల మహేశ్వర్ రెడ్డికి తనను విమర్శించే అర్హత లేదన్నారు. బీజేపీ గేట్లెత్తితే 48 గంటల్లో అన్ని పార్టీలు ఖాళీ అవుతాయని ఒకసారీ, అరుగురు మంత్రులు టచ్ లో ఉన్నారని మరోసారీ అవాకులు, చెవాకులు పేలుతున్నారని విమర్శిచారు. నేను షిండే అవుతానో కాదో కాలమే చెబుతుంది... కాని ప్రస్తుతం ఏలేటి మాత్రం కిషన్‌రెడ్డి, ఈటెల రాజేందర్‌కు వెన్నుపోటు పొడుస్తాడని విమర్శలు గుప్పించారు. ఇప్పటికైనా ఆయన తన ప్రవర్తన మార్చుకోకుంటే ప్రజలు తగిన బుద్ధి చేబుతారని హెచ్చరించారు.

బిజినెస్

2030 నాటికి 34 శాతం ఈవీ కార్లే..

- ప్రపంచ దేశాలతో పోల్చితే వెనుకబాటు
- గోల్డ్‌మాన్ సాచే అంచనా
- గ్లోబల్ మార్కెట్‌లో 7శాతం వాటా



న్యూఢిల్లీ : ప్రపంచ విద్యుత్ వాహన రంగంలో భారత్ కీలక మార్కెట్‌కు చేరుకోనుందని గోల్డ్‌మాన్ సాచే అంచనా వేసింది. 2040 నాటికి గ్లోబల్ ప్యాసింజర్ వెహికల్ (పివి) మార్కెట్‌లో 7 శాతం వాటాను పొందొచ్చని పేర్కొంది. భారత్ ప్రస్తుతం ఒక్క శాతం మార్కెట్ వాటాను మాత్రమే కలిగి ఉంది. 2024 అంచనాల ప్రకారం.. ఎలక్ట్రిక్ ప్యాసింజర్ కార్ల అమ్మకాలు 2023 నాటికి దాదాపు లక్ష కంటే ఎక్కువ లేదా తక్కువ స్థాయిలోనే ఉంటాయని గోల్డ్‌మాన్ సాచే అంచనా వేసింది. 2030 నాటికి 13 లక్షల యూనిట్ల మార్క్‌ను, 2040 నాటికి 55 లక్షల యూనిట్లకు చేరుకోవచ్చని అంచనా వేసింది.

ఇతర దేశాలతో పోలిస్తే ఇవి వాహనాల మార్కెట్ విస్తరణలో భారత్ చాలా వెనుకబడి ఉంది. ప్రపంచ సగటు కంటే చాలా తక్కువగా ఉంది. భారత మొత్తం వాహన అమ్మకాల్లో 2026 నాటికి ఇవిల వాటా 7 శాతంగా, 2030లో 21 శాతం, 2040 నాటికి 57 శాతానికి చేరుకోవచ్చు. అదే అమెరికాలో 2030 నాటికి 34 శాతం, 2040 నాటికి 62 శాతం ఇవి వాహనాలు ఉండొచ్చని అంచనా. జపాన్, చైనా, ఇయు, భారత్ దేశాల్లోని ఇవి పురోగతి మిగితా ప్రపంచంపై ప్రధానంగా ఉంటుంది.విద్యుత్ వాహన రంగంలో 30 శాతం వృద్ధి రేటును సాధించాలనే నీతి ఆయోగ్ లక్ష్యం కంటే సవరించిన అంచనాలు భారీగా తగ్గాయి. దీంతో ఇవి పరిశ్రమను ప్రోత్సహించడానికి కేంద్రం ఇటీవల ఎలక్ట్రిక్ మొబిలిటీ ప్రమోషన్ స్కీమ్ (ఇఎంపిఎస్)ను ప్రవేశపెట్టింది. ఈ పథకం జూన్ 2024తో ముగుస్తుంది. నాలుగు నెలల పాటు అమల్లో ఉండే ఇఎంపిఎస్‌లో భాగంగా ప్రతి ద్విచక్ర వాహనానికి రూ.10,000 వరకు రాయితీని అందిస్తుంది. తేలికపాటి త్రీవీలర్‌కు రూ.25,000 (ఇ-రిక్షాలు వంటివి), భారీ త్రీ వీలర్‌కు రూ.50,000 (ఆటోలు మరియు వాణిజ్య యూనిట్లు వంటివి) రాయితీలు లభించనున్నాయి. ఇవి విభాగంలో టాటా మోటార్స్ ప్రస్తుతం టియాగో, నెక్సాన్, టిగోర్, పంచ్ వంటి మోడళ్లతో ఇవి మార్కెట్‌లో ఆధిపత్యం చెలాయిస్తోంది, తర్వాత ఎంజి మోటార్ ఇండియా, మహీంద్రా అండ్ మహీంద్రా మార్కెట్‌పై పట్టునకు ప్రయత్నిస్తున్నాయి.

స్మార్ట్ టీవీల ధరలు పెరగొచ్చు

న్యూఢిల్లీ : దేశంలో స్మార్ట్ టివిల ధరలు పెరగొచ్చని కౌంటర్ పాయింట్స్ ఐఒటి సర్వీస్ పేర్కొంది. అంతర్జాతీయ మార్కెట్లో ప్యానెల్ ధరలు పెరగడమే ఇందుకు కారణమని తెలిపింది. ఈ ఏడాది తొలి ఆరు నెలల్లో టివిల ధరలు పెరిగే అవకాశం ఉందని విశ్లేషించింది. దేశీయంగా ప్రీమియం మాడళ్లకు డిమాండ్ అధికంగా ఉంది. ధరలు పెరిగినప్పటికీ స్మార్ట్ టివి దిగుమతులు 9 శాతం పెరగొచ్చని అంచనా వేసింది. వినియోగదారుల అభిరుచులు మారుతున్నాయని తెలిపింది. దేశ ఆర్థిక పరిస్థితులు బలహీనంగా ఉండటంతో గతేడాది టివిల దిగుమతుల్లో 16 శాతం పతనం కనబడింది.

గ్రామీణ మహిళలకు డ్రోగో డ్రోన్స్ మద్దతు



హైదరాబాద్ : డ్రోన్ టెక్నాలజీ సంస్థ డ్రోగో డ్రోన్స్ గ్రామీణ మహిళల సాధికారత కోసం డ్రోన్లను అందించినట్లు తెలిపింది. 10 వేర్వేరు ప్రదేశాల నుండి ఏకకాలంలో 1,000 డ్రోన్‌లను ప్రధాని మోడీ పంపిణీ చేశారని తెలిపింది. గ్రామీణ మహిళలకు నైపుణ్యం కలిగిన డ్రోన్ పైలట్లు కావడానికి అవసరమైన నైపుణ్యాలు, సాధనాలను అందించడం ద్వారా వారిని ఉద్ధరించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని డ్రోగో డ్రోన్స్ సిఇఒ యశ్వంత్ బొంతు తెలిపారు. నమో డ్రోన్ దీదీ పథకంలో భాగంగా అధునాతన డ్రోన్లను అందించడం ద్వారా కంపెనీ తన నిబద్ధతను ప్రదర్శించిందని పేర్కొన్నారు. వ్యవసాయ సరఫరా ప్రక్రియలో మహిళలను డ్రోన్ పైలట్‌లుగా చేర్చడం ద్వారా, ఈ పథకం ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పెంపొందిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

2047 నాటికి 2 లక్షల కంపెనీ సెక్రెటరీలు అవసరం

- ఈ ఏడాది 25వేల మంది విద్యార్థులకు శిక్షణ
- ఏప్రిల్‌లో సింగపూర్‌లో అంతర్జాతీయ సదస్సు
- ఐసిఎస్ఐ ప్రెసిడెంట్ నరసింహన్ వెల్లడి



హైదరాబాద్ : ప్రస్తుత ఏడాదిలో వివిధ కోర్సుల్లో రెట్టింపు విద్యార్థులను నమోదు చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా (ఐసిఎస్ఐ) వెల్లడించింది. శనివారం హైదరాబాద్‌లో 'డెమిస్టిఫైయింగ్ ఎన్‌సిఎల్‌టి ప్రాక్టిసెస్'పై సెమినార్‌ను నిర్వహించింది. ఈ సందర్భంగా ఐసిఎస్ఐ నేషనల్ ప్రెసిడెంట్ బి నరసింహన్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ ఆర్ వెంకట రమణ మీడియాతో మాట్లాడారు. ప్రతీ ఏడాది వివిధ ప్రోగ్రామ్స్‌ల్లో 14,000 మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ ఏడాది దీన్ని 25వేల వరకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రస్తుతం దేశంలో 72వేల మంది కంపెనీ సెక్రటరీలు ఉన్నారని నరసింహన్ తెలిపారు. 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్లకు ఆర్థిక వ్యవస్థ చేరితే.. 2 లక్షల మంది కంపెనీ సెక్రటరీల అవసరం ఉంటుందన్నారు. ఐసిఎస్ఐలో 72వేల పైగా సభ్యులు, 2 లక్షల మేర విద్యార్థులు నమోదై ఉన్నారని వెల్లడించారు. దేశంలోని 141 యూనివర్శిటీలతో ఒప్పందం కలిగి ఉన్నామన్నారు. తాజాగా ఉస్మానియా యూనివర్శిటీతో ఒప్పందం కుదర్చుకుంటున్నామన్నారు. సెక్యూరిటీస్ మార్కెట్స్‌పై ప్రోగ్రామ్‌ను చేపట్టడానికి సెబీతో భాగస్వామ్యం ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఏప్రిల్ 5-6 తేదిల్లో సింగపూర్‌లో ఐసిఎస్ఐ మూడో అంతర్జాతీయ సదస్సును నిర్వహించనున్నామన్నారు. దీనికి భారత్ నుంచి 100 మంది ప్రతినిధులు హాజరు కానున్నారని తెలిపారు.

క్లియర్ ట్రిప్ ప్రచారకర్తగా ధోని



బెంగళూరు : ఫ్లిప్‌కార్ట్‌కు చెందిన క్లియర్ ట్రిప్ తమ కొత్త బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రముఖ క్రికెటర్ మహేంద్ర సింగ్ ధోనిని నియమించుకుంది. ఈ భాగస్వామ్యం క్లియర్‌ట్రిప్‌కి ఒక చారిత్రాత్మక మైలురాయిని సూచిస్తుందని పేర్కొంది. సౌకర్యవంతమైన, ఆందోళన రహిత ప్రయాణ అనుభవాలను అందించడానికి ప్రయాణికులను ప్రోత్సహించడం ఈ బ్రాండింగ్ లక్ష్యమని క్లియర్‌ట్రిప్ సిఇఒ, అయ్యప్పన్ ఆర్ పేర్కొన్నారు.

జీలో 50% ఉద్యోగులపై వేటు

బెంగళూరు : పొదుపు చర్యల్లో భాగంగా జీ ఎంటర్‌టైన్‌మెంట్ భారీగా ఉద్యోగులను ఇంటికి పంపిస్తోంది. బెంగళూరు టెక్ సెంటర్‌లో పని చేసే సిబ్బందిలో 50 శాతం మందిపై వేటు వేస్తోందని శనివారం రిపోర్టులు వచ్చాయి. సోనీతో విలీనం బెడిసికొట్టిన క్రమంలో ఈ తొలగింపులు జరగడం చర్చనీయాంశం అవుతోంది. సాధ్యమైనంత వరకు మానవ వనరుల తగ్గించుకుని పొదుపునపై దృష్టి సారించాలనే ఉద్దేశ్యంతో జీ ఎండి, సిఇఒ పునీత్ గోయంక ఈ చర్యలు తీసుకున్నారని సమాచారం.

'పువ్వాడ' నాన్‌లోకల్

- బీఆర్ఎస్ కార్యకర్తల్లో నిస్తేజం
- కవిత అరెస్టుపై నిరసనలకూ దూరం
- పార్లమెంటు ఎన్నికల ప్రచారానికైనా వచ్చేనా?



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ప్రతీక్షణం కాలం గతి మారుతుందంటారు.. 'ఓడలు బండ్లు.. బండ్లు ఓడలు' అవుతాయంటారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ విషయంలోనూ ఆ మాటలు నిరూపితమైనట్టు విశ్లేషకులు చెబుతున్నారు. అధికారంలో ఉండగా వల్లించిన మాటలు.. పలికిన ప్రగల్భాలు.. చేసిన చేష్టలు.. ఓటమి అనంతరం ఆయన్ను తీవ్రంగా కుంగదీసినట్టు చర్చించుకుంటున్నారు. కుటుంబ ఆస్తుల పంపకాల్లో భాగంగా హైదరాబాద్‌లోని బాచుపల్లి మమత మెడికల్ కళాశాల అజయ్ చేతుల్లోకి వెళ్లినట్టు తెలుస్తోంది. దీంతో ఆయన ఇక ఖమ్మం నియోజకవర్గానికి గుడ్‌బై చెప్పి హైదరాబాద్‌లో ఏదో ఒక సెగ్మెంట్ వెతుక్కునే పనిలో ఉన్నట్టు సమాచారం.

ఎందుకనీ ఈ ముఖావం...?

గతేడాది డిసెంబర్ 3వ తేదీ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ముందు వరకు ఓ వెలుగు వెలిగిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను ఓటమి తీరని నైరాశ్యానికి లోనుచేసినట్టుంది. తదనంతరం ఒక్కసారిగా అదృశ్యమయ్యారు. కొద్దిరోజుల తర్వాత నియోజకవర్గానికి వచ్చి బీఆర్ఎస్ శ్రేణులతో సమావేశమైనా.. అదీ మూణ్నాళ్ల ముచ్చటగానే మిగిలింది. బీఆర్ఎస్ లోక్‌సభ అభ్యర్థి నామ నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ మార్చి 7వ తేదీన ఖమ్మంలో ఏర్పాటు చేసిన పార్లమెంటరీ పార్టీ సమావేశానికి హాజరయ్యారు. ఆ మీటింగ్‌లో.. మరో పది రోజులైతే కాంగ్రెస్ వంద రోజుల గడువు తీరుతుంది.. ఆ తర్వాత నుంచి ఆ పార్టీని నిలేస్తామన్న పువ్వాడ మళ్లీ జాడ లేకుండాపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారంలో ఉన్నప్పుడు ఇతర పార్టీల నేతలను 'సంక్రాంతి గంగిరెద్దు'లతో పోల్చిన పువ్వాడ ఇప్పుడు నాన్‌లోకలేమో..! అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. మార్చి 15వ తేదీన లిక్కర్ స్కాం కేసులో కవిత అరెస్టు అయిన మరుసటి రోజు నిర్వహించిన నిరసనల్లోనూ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మినహా మిగిలిన ఏ ఒక్క ముఖ్యనేత కనిపించకపోవడం గమనార్హం. అజయ్ కనీసం నిరసన తెలిపేందుకు రాలేదు. అజయ్ ముఖ్య అనుచరులు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, దేవభక్తిని కిశోర్ అరెస్టు సందర్భంలోనూ.. జైలు నుంచి రిలీజ్ అయినప్పుడు కూడా అజయ్ వచ్చి పలుకరించిందీ లేదు.

బీఆర్ఎస్‌ను వీడే యోచనలో...!

మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కూడా బీఆర్ఎస్‌ను వీడే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఆయన బీజేపీలో చేరి హైదరాబాద్‌లోని ఏదో ఒక నియోజకవర్గంపై దృష్టి సారిస్తారని విశ్వసనీయ సమాచారం. అందుకే ఆయన హైదరాబాద్‌లోనే తిష్ట వేసి ఉంటున్నారనే చర్చ జరుగుతోంది. ఆస్తుల సంరక్షణ కోసం సేఫ్ జోన్‌ను వెతుక్కునే పనిలో ఉన్నట్టు రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. దీనిలో భాగంగానే అజయ్‌కు నమ్మినబంటు పూర్వ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్‌ను ముందుగా బీజేపీలోకి పంపించి మార్గం సుగుమం చేసుకోవాలనే ప్రయత్నం చేశారనే టాక్ నడుస్తోంది. అది బెడిసికొట్టడంతో మరో దారి కోసం అన్వేషణలో ఉన్నారని అంటున్నారు.

పార్లమెంట్ ప్రచారానికి వచ్చేనా...?

ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో అజయ్ పాల్గొనేది అనుమానంగానే ఉంది. చుట్టపు చూపుగా కూడా నియోజకవర్గానికి రాకపోవడం, ఎవర్నీ కలవకపోవడంతో కార్యకర్తలు, ఆయన్ను నమ్ముకున్న నేతల్లో నైరాశ్యం అలుముకుంది. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేదాన్ని బట్టి ఆయన పార్టీ మారేది లేనిది తేటతెల్లం అవుతుంది.

రేవంత్‌రెడ్డికి పరిపాలనపై సోయి లేదు

- రాష్ట్రంలో లక్ష ఎకరాల్లో ఎండిన పంటలు
- విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండటౌన్

"సీఎం రేవంత్‌రెడ్డికి పరిపాలనపై సోయి లేదు.. ఇప్పటివరకు వ్యవసాయంపై ఒక్క మంత్రి కూడా సమీక్ష చేయలేదు.. రాష్ట్రంలో లక్ష ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి.." అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో కేసీఆర్ ఉంటే.. భూమి ఆకాశాన్ని ఒక్కటి చేసైనా సరే అన్నదాతలకు నీళ్లందించే వారని చెప్పుకొచ్చారు. పంట పొలాల పరిశీలనకు కేసీఆర్ ఆదివారం ఉదయం 9 గంటలకు బయలుదేరి భువనగిరి మీదుగా జనగామ వెళ్తారని చెప్పారు. మొదట దేవరుప్పులలో ఎండిన పంటలను పరిశీలిస్తారని, ఆ తర్వాత సూర్యాపేట జిల్లాలోని అర్వపల్లి, తుంగతుర్తి మండలాల్లో పంట పొలాలను పరిశీలిస్తారని తెలిపారు. అనంతరం సూర్యాపేట పట్టణంలోని జనగామ రోడ్‌లో పంటల పరిశీలన తర్వాత సూర్యాపేటలో ప్రెస్‌మీట్‌లో మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడతారని చెప్పారు. అక్కడి నుంచి హాలియా, మిర్యాలగూడ రోడ్ పక్కన ఉన్న సాగర్ ఆయకట్టులో ఎండిన పొలాలను పరిశీలించి హైదరాబాద్ వెళ్తారని తెలిపారు. తన ఆరోగ్యం బాగా లేకున్నా రైతుల కష్టాలు చూడలేక వారిని ఓదార్చేందుకు కేసీఆర్ వస్తున్నారన్నారు. రాష్ట్రంలో సాగు నీళ్లు అందక లక్షల ఎకరాల్లో పంటలు ఎండుతున్నాయని రైతులు మొరపెట్టుకున్నా ప్రభుత్వంలో కదలిక లేదని విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో సాగర్‌లో డెడ్ స్టోరేజ్‌లో నీళ్లు వున్నా పంటలకు నీరందించి అన్నదాతలను ఆదుకున్నామని చెప్పారు. జిల్లా మంత్రులు అక్రమ వసూళ్లు, దందాలు మొదలుపెట్టారని, మిల్లర్లను బెదిరించి కోట్లు వసూలు చేశారని.. మిల్లర్లు అన్నదాతలను పీక్కుతింటున్నారని ఆరోపించారు. కోమటిరెడ్డి ఓ జోకర్.. ఆయన మాటలకు ఎక్కడా విలువ లేదని విమర్శించారు. రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి సీఎంగా ఉండటం మన దౌర్భాగ్యం అన్నారు. పరిపాలన చేతకాక అడ్డగోలుగా ఆరోపణలు చేస్తున్నారని, ప్రజలు కాంగ్రెస్ నయవంచనను అర్థం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో కోటిరెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, కౌన్సిలర్లు ఉన్నారు.

మీడియాలో వచ్చిన ఆరోపణలు నిజం కావు

- 'ఉపా' కేసును తోసిపుచ్చిన 'న్యూస్‌క్లిక్'
- ఎనిమిది వేల పేజీలతో ప్రబీర్‌పై చార్జీషీటు దాఖలు
- ఏప్రిల్ 16కి విచారణ వాయిదా



న్యూఢిల్లీ : ఢిల్లీ పోలీసుల ప్రత్యేక విభాగం దర్యాప్తు చేస్తున్న చట్టవిరుద్ధ కార్యకలాపాల (నివారణ) చట్టం (ఉపా) కింద కేసు గురించి మీడియాలో ప్రచురించిన ఆరోపణలను 'న్యూస్‌క్లిక్' నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. " మేము అనేకసార్లు పునరుద్ఘాటించినట్టుగానే.. న్యూస్‌క్లిక్, చైనా లేదా చైనీస్ సంస్థల నుంచి ఎలాంటి నిధులూ, సూచనలను స్వీకరించలేదు. ఏ 'దేశ వ్యతిరేక' చర్యలోనూ పాల్గొనలేదు, ప్రోత్సహించలేదు" అని స్పష్టం చేసింది. "వివిధ ప్రభుత్వ సంస్థలు న్యూస్‌క్లిక్‌పై పలుమార్లు ఇటువంటి ఆరోపణలు చేశాయి. కానీ, వారు ఎలాంటి సాక్ష్యాలనూ అందించలేకపోయారు. తాజా వాదనలు కూడా భిన్నంగా లేవు. న్యూస్‌క్లిక్ పని అంతా పబ్లిక్ డొమైన్‌లో ఉన్నది. న్యూస్‌క్లిక్‌పై వచ్చిన ఆరోపణలు మన స్వతంత్ర జర్నలిజాన్ని మట్టుబెట్టేలా ఉన్నాయని నిర్ధారించడానికి క్లుప్త పరిశీలన సరిపోతుంది. విచారణ సమయంలో ఇటువంటి ఆరోపణలు కొట్టివేయబడతాయని మేము విశ్వసిస్తున్నాము. మన పని నిరూపితమవుతుంది" అని వివరించింది. మరోవైపు ఢిల్లీ పోలీసులు ఎనిమిదివేల పేజీలతో చార్జీషీటు దాఖలు చేశారు. ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ అదనపు సెషన్స్ జడ్జి హర్దీప్ కౌర్ ముందు తుది నివేదికను దాఖలు చేసింది. ఈ కేసు తదుపరి విచారణ ఏప్రిల్16కి వాయిదా వేసింది.

అవిశ్వాసాలు నెగ్గాయ్...

- కామారెడ్డి మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మెన్‌గా గడ్డం ఇందుప్రియ



నవతెలంగాణ-కామారెడ్డి/ రామడుగు

కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్‌పై, కరీంనగర్ జిల్లా రామడుగు మండల ఎంపీపీపై సభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాలు నెగ్గాయి. శనివారం కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, మున్సిపల్ కమిషనర్ సుజాత ఆధ్వర్యంలో చైర్‌పర్సన్ నిట్టు జాహ్నవిపై అవిశ్వాస తీర్మానం సమావేశం నిర్వహించారు. 49 మంది సభ్యులున్న కౌన్సిల్‌లో అవిశ్వాసం నెగ్గడానికి 34 మంది సభ్యులు అవసరం ఉండగా.. 37 మంది సభ్యులు హాజరై తమ మద్దతు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన 27 మంది కౌన్సిలర్లు, బీఆర్ఎస్‌కు చెందిన 10 మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా మద్దతు తెలిపారు. 37 మంది సభ్యులు మున్సిపల్ చైర్‌పర్సన్ జాహ్నవికి వ్యతిరేకంగా చేతులెత్తి మద్దతు తెలిపారు. దీంతో అధికారులు అవిశ్వాసం నెగ్గినట్టు ప్రకటించారు. ఇన్‌చార్జి చైర్మెన్‌గా ప్రస్తుతం వైస్ చైర్మెన్‌గా ఉన్న గడ్డం ఇందుప్రియ బాధ్యతలు స్వీకరించారు.

రామడుగు ఎంపీపీపై..

కరీంనగర్ జిల్లా రామడుగు మండల ఎంపీపీపై సభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. మండల పరిషత్‌లో 14మంది సభ్యులు ఉన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీ ఎంపీటీసీలు 12మంది.. ఈ యేడాది జనవరి నెలలో టీఆర్ఎస్‌కు చెందిన ఎంపీపీ కలిగేటి కవితాలక్ష్మణ్‌పై అవిశ్వాసం ప్రకటిస్తూ ఆర్‌డీఓకు తీర్మాన పత్రం అందజేశారు. ఈ క్రమంలో అవిశ్వాసంపై ఎంపీపీ హైకోర్టును ఆశ్రయించి స్టే తెచ్చుకున్నారు. స్టే కాలం ముగియడంతో మండల కేంద్రంలో ఆర్‌డీఓ మహేశ్వర్ శనివారం ఎంపీడీఓ రాజేశ్వరి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అవిశ్వాస తీర్మానానికి 12 మంది సభ్యులు చేతులెత్తి మద్దతు పలికారు. దీంతో ఎంపీపీ కలిగేటి కవితపై అవిశ్వాస తీర్మానం నెగ్గినట్టు ప్రకటించారు. ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన వచ్చేవరకు ఇన్‌చార్జి ఎంపీపీగా వైస్ ఎంపీపీ పూరెల్ల గోపాల్‌గౌడ్ కొనసాగుతారని ఆర్‌డీఓ తెలిపారు. సభ్యులంతా అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన వన్నారం ఎంపీటీసీ జవ్వాజి హరీష్ వైపు మొగ్గుచూపుతున్నట్టు సమాచారం.

దొంగ బాబాలను నమ్మొద్దు

- ప్రభుత్వ భూములు ఆక్రమించి మోసాలు : తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-ముషీరాబాద్

దొంగ బాబాలు, స్వామీజీలు ఆశ్రమాల పేరుతో ప్రభుత్వ భూములను ఆక్రమించి మోసాలు చేస్తున్నారని, వారిని నమ్మొద్దని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో.. దొంగ బాబాలు.. స్వామీజీలను నమ్మొద్దంటూ మూఢనమ్మకాల నిర్మూలన కమిటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కొంతమంది బాబాలు, దొంగ స్వాముల వేషం వేసుకొని అతీంద్రియశక్తులు ఉన్నాయని, వాటితో మీ జీవితాలను మారుస్తామంటూ అమాయక ప్రజలను దోచుకుంటున్నారని తెలిపారు. అలాంటివారిలో రామదూత అనే ఓ దొంగస్వామి ప్రకాశం జిల్లాలో ప్రభుత్వ భూములను ఆక్రమించి ఆశ్రమం పేరుతో మోసం చేస్తుండగా.. అక్కడి హేతువాదులు అతనికి వ్యతిరేకంగా పోరాటం చేశారని చెప్పారు. దాంతో ఆయన అక్కడి నుంచి పారిపోయాడన్నారు. పారిపోయిన ఆ దొంగ స్వామి హైదరాబాద్‌లో ఆశ్రమం ఏర్పాటు చేసుకొని శనివారం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో దీక్ష పేరుతో యాగం చేయడానికి ప్రచారం చేస్తున్నాడని తెలిపారు.

ఇలాంటివారి మోసాలను రట్టుచేస్తూ.. దొంగ బాబాలను తక్షణమే అరెస్టు చేయాలని, జీవిత కాల శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. బాబాల పేరుతో చెలామణి అవుతున్న వారిలో చాలా మంది ఆశ్రమాల్లో హత్యలు, లైంగికదాడులు, భూ కుంభకోణాలు, మాదకద్రవ్యాల అమ్మకాలు, చెక్ బౌన్స్ ఘటనలు ఇలా ఎన్నో బయటపడినా ఇంతవరకు ప్రభుత్వాలు వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ది డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమిడీ యాక్ట్ 1954 కింద అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు, ప్రభుత్వాలు దొంగ బాబాలకు ఆశ్రయమిస్తే.. ఆ గేట్ల దగ్గర హేతువాద సంఘాలు కాపలా కాస్తాయని హెచ్చరించారు. బాబాలు ఆక్రమించిన భూములను వెంటనే స్వాధీనం చేసుకొని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హేతువాద సంఘం అధ్యక్షులు నార్ని వెంకట సుబ్బయ్య, జనవిజ్ఞాన దర్శిని నాయకులు రమేష్, జేవీవీ నాయకులు టివి.రావు, మానవ వికాసవేదిక నాయకులు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

బలహీనవర్గాలకు బీఆర్ఎస్ ఏం చేసిందో చెప్పండి

- మాజీమంత్రి కేటీఆర్‌కు పొన్నం ప్రభాకర్ సవాల్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బలహీనవర్గాలకు బీఆర్ఎస్ సర్కారు ఏం చేసిందో చెప్పాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్‌ను డిమాండ్ చేశారు. దానిపై చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. అధికారంలో ఉండగా మీరే అన్ని ముఖ్యమైన పదవులు చేపట్టి, ఇప్పుడు కల్లబొల్లి మాటలు చెబుతున్నారని విమర్శించారు. బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే అది కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. త్వరలోనే కులగణన చేపట్టబోతున్నామని చెప్పారు. 16 కులాలకు కార్పొరేషన్లు కేటాయించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో బలహీన వర్గాలకు అన్యాయం జరిగితే అడిగే స్వేచ్ఛ తమకుందని చెప్పారు. బీఆర్ఎస్‌లో బలహీన వర్గాలకు న్యాయం దక్కలేదన్నారు. బీజేపీ బలహీన వర్గాల వ్యక్తిని అధ్యక్ష పదవి నుంచి తొలగించి జి. కిషన్‌రెడ్డికి ఆ బాధ్యతలు అప్పగించిందని విమర్శించారు. కాంగ్రెస్ నేతలపై విమర్శలు చేసే ముందు కేటీఆర్ ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని పొన్నం హెచ్చరించారు.

'కార్యకర్తల కష్ట ఫలితమే కాంగ్రెస్‌కు అధికారం'

నవతెలంగాణ-మఠంపల్లి

పదేండ్లలో కాంగ్రెస్ కార్యకర్తల కష్టం ఫలితమే తెలంగాణలో తమ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఏఐసీసీ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి అన్నారు. సూర్యాపేట జిల్లా మట్టపల్లి వద్ద నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన శనివారం బహిరంగ సభ జరిగింది. ఈ సభలో ఆమె మాట్లాడుతూ.. దేశంలో పదేండ్ల బీజేపీ పాలనలో ప్రజలు అన్ని విధాలా మోసపోయారన్నారు. రాహుల్‌గాంధీ పేదలకు అండగా ఉండేందుకు కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, మణిపూర్ నుంచి మహారాష్ట్ర వరకు యాత్రలు చేశారని చెప్పారు. దేశ ప్రజలు చేతితో చేయి కలిపి కాంగ్రెస్‌ను గెలిపించేందుకు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

డైట్ బిల్లులు విడుదల చేయాలి

- విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాలు : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు



నవతెలంగాణ-శంషాబాద్

"గత ప్రభుత్వం విద్యారంగంపై నిర్లక్ష్యం వహించినట్టుగానే ఈ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తాం.. వెంటనే డైట్ బిల్లులు విడుదల చేయాలి.. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి" అని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా 25వ మహాసభ శనివారం శంషాబాద్‌లో జరిగింది. ఈ సమావేశంలో నాగరాజు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు నడుస్తున్నా ఇప్పటివరకు పెండింగ్ ఉపకార వేతనాలు, హాస్టల్ బిల్లులు చెల్లించలేదన్నారు. హాస్టళ్లలో విద్యార్థులకు డైట్ బిల్లులు ఇవ్వక సంక్షేమ వసతి గృహాల పరిస్థితి దయనీయంగా తయారైందన్నారు. డైట్ బిల్లులు సకాలంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేసవి సెలవుల్లో ఎప్‌సెట్, నీట్ కోచింగ్ ఇవ్వాలని, ఆర్థిక స్థోమత లేని విద్యార్థులకు మెడిసిన్, బీడీఎస్, అగ్రికల్చర్ బీఎస్సీ వంటి కోర్సులకు ఉచిత కోచింగ్ ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.శంకర్, జిల్లా అధ్యక్షులు కేవై ప్రణయ్, ఉపాధ్యక్షులు మస్కు చరణ్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

కేటీఆర్‌పై కేసు నమోదు

- సీఎం రేవంత్‌పై వ్యాఖ్యలపై..


(ఫైల్)

నవతెలంగాణ-బంజారాహిల్స్

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై హైదరాబాద్ బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. సీఎం రేవంత్ రెడ్డి బిల్డర్లు, వ్యాపారుల నుంచి రూ.2,500 కోట్లు వసూలు చేసి ఢిల్లీ పెద్దలకు ఇచ్చారంటూ, లోక్‌సభ ఎన్నికల తర్వాత సీఎం రేవంత్ బీజేపీలోకి వెళ్తారని ఇటీవల కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత బత్తిన శ్రీనివాసరావు హనుమకొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేటీఆర్ నిరాధారమైన ఆరోపణల వల్ల శాంతి భద్రతలకు విఘాతం కలిగి పార్టీల మధ్య విద్వేషాలు చెలరేగే అవకాశం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. అందువల్ల ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు హనుమకొండ పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు. బంజారాహిల్స్ పోలీసులు ఐపీసీ 504, 505(2) సెక్షన్ల కింద కేటీఆర్‌పై కేసు నమోదు చేశారు.

మీరు పట్టించుకోకపోతే కోర్టుకెళతాం...

- 'దానం' వ్యవహారంపై స్పీకర్‌కు బీఆర్ఎస్ హెచ్చరిక

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తమ పార్టీ నుంచి గెలిచి, కాంగ్రెస్‌లో చేరిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి... స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు మరోసారి విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై ఈనెల 18న తాము వినతిపత్రం సమర్పిస్తే... ఇప్పటి వరకూ స్పీకర్ చర్యలు తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే ముఠా గోపాల్, బండారి లక్ష్మారెడ్డితో కలిసి కౌశిక్ విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. దానంపై స్పీకర్ సత్వరమే నిర్ణయం తీసుకుంటే దేశం మొత్తం హర్షిస్తుందని అన్నారు. అందువల్ల తామిచ్చిన ఫిర్యాదుపై తక్షణమే స్పందించాలని విజ్ఞప్తి చేశారు. లేదంటే తాము న్యాయ స్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. సీనియర్ నేత కడియం శ్రీహరి బీఆర్ఎస్‌ను నమ్మించి మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
ఎల్బీనగర్ -మహేశ్వరం
ఆదివారం | మార్చి 31, 2024 | www.navatelangana.com

సామ రంగా రెడ్డికి ఈటల శుభాకాంక్షలు



నవతెలంగాణ - హయత్ నగర్

అర్బన్ రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డికి మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మన్సూరాబాద్‌లో ఉన్న బీజేపీ కార్యాలయంలో సామ రంగారెడ్డిని శనివారం ఈటల రాజేందర్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయన వెంట కొత్త పేట కార్పొరేటర్ పవన్ కుమార్ తదితరులు ఉన్నారు.

గంజాయి విక్రేత అరెస్టు



1.25 కిలోల గంజాయి స్వాధీనం..

నవతెలంగాణ - ధూల్ పేట్

గంజాయి విక్రేతను మంగళ్‌హాట్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మంగళ్‌హాట్ బలరామ్‌గల్లి ప్రాంతానికి చెందిన విక్రమ్ సింగ్ దర్గా హాజరీ ఫంక్షన్ హాల్ సమీపంలో ఉన్నట్లు సమాచారం వచ్చింది. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు అతన్ని రోడ్డుపై రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అతడి వద్ద నుంచి 1.25 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు పోలీసులు ఎన్డీపీఎస్ చట్టంలో కేసు నమోదు చేసి, జ్యుడీషియల్ రిమాండ్‌కు కోర్టు ముందు హాజరుపరిచారు.

లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఎస్సై



నవతెలంగాణ - మీర్ పేట్

ఓ ఇంటి స్థలం (ప్లాట్) వ్యవహారంలో ఒప్పందం (సెటిల్మెంట్) చేసి రూ. 10వేలు లంచం తీసుకుంటూ సబ్ ఇన్‌స్పెక్టర్ ఏసీబీ అధికారులకు స్టేషన్‌లోనే రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన ఘటన మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం... రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండల్ నాదర్గుల్ గ్రామానికి చెందిన నజీముద్దీన్ గత డిసెంబర్ లో సర్వేనెంబర్ 197లోని 200 గజాల నోటరీ ప్లాట్‌ను గుర్రంగూడకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి మాధవి సుభాష్‌కు రూ.4లక్షల 80వేలకు విక్రయించేందుకు ఒప్పందం చేసుకున్నాడు. సుభాష్ ముందుగా రూ.2 లక్షల 10వేలు నజీముద్దీన్‌కు చెల్లించి ఒరిజినల్ పత్రాలను తీసుకుని అగ్రిమెంటు చేసుకున్నాడు. సదరు ప్లాటు కొంతకాలంగా కోర్టు వివాదంలో ఉండడం, కొద్ది రోజుల్లో కోర్టు తీర్పు తనకు అనుకూలంగా వస్తుందని తెలిసి నజీముద్దీన్ తన ప్లాటు తిరిగి తనకే ఇచ్చేయాలని ఒత్తిడి తెచ్చాడు. ఇదే విషయంపై నజీముద్దీన్ మీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సివిల్ వివాదం అయినప్పటికీ ఎస్ఐ సైదులు తలదూర్చి బాధితుడు సుభాష్‌ను స్టేషన్‌కు పిలిపించి ఒరిజినల్ పత్రాలను వెనక్కి ఇవ్వాలని..ఇవ్వకపోతే పత్రాలను దొంగలించావని కేసు నమోదు చేస్తానని బెదిరించాడు. భయపడిన సుభాష్ పత్రాలను తిరిగి ఇచ్చేస్తానని ఎస్ఐ ముందు ఒప్పుకున్నాడు. అనంతరం ఎస్ఐ సైదులు సెటిల్మెంట్ చేసి సుభాష్ చెల్లించిన డబ్బులతో పాటు అదనంగా రూ. ఒక లక్ష 40వేలు ఇప్పించాడు. సెటిల్మెంట్ చేసి అదనంగా డబ్బులు ఇప్పించాను కదా తనకు లంచంగా రూ.20వేలు ఇవ్వాలని సుభాష్‌ను ఎస్ఐ డిమాండ్ చేయగా రూ. 5వేలు ఇస్తానని సుభాష్ అన్నాడు. సుభాష్ ఓ మధ్యవర్తితో స్టేషన్‌కు వచ్చి ఎస్ఐతో మాట్లాడి రూ.10వేలు ఇస్తాడు అని చెప్పడంతో అంగీకరించాడు. బాధ్యుడు సుభాష్ ఈ వివరాలను ముందుగానే తన మొబైల్లో రికార్డు చేసుకున్నాడు. తర్వాత ఈ విషయంపై ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో శనివారం రోజు బాధితుడు సుభాష్‌తో కలిసి పోలీస్ స్టేషన్‌కు వచ్చి డబ్బులు ఇస్తుండగా.. రెడ్ హ్యాండెడ్‌గా ఎస్ఐని పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ విలేకరులతో మాట్లాడుతూ..ఎస్ఐ సైదులును మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచడంతో పాటు ఆయన ఇంట్లో కూడా తనిఖీ చేస్తున్నామని తెలిపారు.2021లో సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సమయంలో సెటిల్మెంట్లు చేశాడనే ఆరోపణలతో అప్పటి పోలీస్ కమిషనర్ ఎస్ఐ సైదులును సస్పెండ్ చేయడం గమనార్హం. ఎవరైనా అధికారులు లంచం కోసం ఇబ్బంది పడితే 1064కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

ప్రయివేటు ఆస్పత్రులు సేవాభావంతో ముందుకెళ్లాలి

మంత్రి పొన్నం ప్రభాకర్







వతెలంగాణ- నాగోల్

ప్రైవేట్ ఆస్పత్రుల యజమాన్యాలు వ్యాపార దృక్పథంతో కాకుండా సేవాభావంతో పని చేస్తూ ముందుకెళ్లాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. నాగోలు డివిజన్‌లోని సుప్రజ ఆసుపత్రిలో అధునాతన టెక్నాలజీతో నూతనంగా ఏర్పాటు చేసిన కార్డియాలజీ విభాగాన్ని శనివారం ఆలేర్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ టూరిజం చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, నాగోలు డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ నాథ్ యాదవ్, సుప్రజ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ శిగ విజయ కుమార్ గౌడ్‌లతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఇప్పటికి ఎన్నో రకాల వైద్య సేవలను అందిస్తూ సుప్రజ ఆసుపత్రి అత్యాధునిక పరిజ్ఞానంతో కూడిన కార్డియా సెంటర్‌ను ప్రజలకు అందుబాటులోకి తేవడం సంతోషంగా ఉందన్నారు. వైద్యం అనేది ప్రభుత్వ కార్యక్రమం అయినప్పటికీ పరిస్థితులను బట్టి పెరుగుతున్న అనారోగ్యాలను దృష్టిలో పెట్టుకొని ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించి, ప్రజల ప్రాణాలను కాపాడుతున్నారని అన్నారు. ప్రైవేటు నర్సింగ్ హోమ్‌లలో, ఆసుపత్రులలో వైద్యో నారాయణుడిగా డాక్టర్లకున్న గౌరవాన్ని దృష్టిలో పెట్టుకొని ఎన్నో రోగాల బారిన పడి మీ వద్దకు వచ్చిన వారికి సకాలంలో మెరుగైన వైద్యం అందించి, వారిని ప్రాణాపాయ స్థితి నుండి కాపాడాలని సూచించారు.

తెల్లరేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ ఉన్న గర్భిణీకి రూ.20వేలకే సేవలు..

అనంతరం ఆసుపత్రి ఎండీ విజయకుమార్ గౌడ్ మాట్లాడుతూ కార్డియా సెంటర్‌తో పాటు శనివారం నుండి సుప్రజ మాతృ సంరక్షణ పేరుతో ఏర్పాటు చేసిన నూతన పథకాన్ని మంత్రి ద్వారా ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఆనందనం వ్యక్తం చేశారు. ఈ పథకం ద్వారా తెల్లరేషన్ కార్డు కలిగి ఆరోగ్యశ్రీ ఉన్న ప్రతి గర్భిణీ మహిళకు డెలివరీ సమయంలో 20వేల రూపాయలకే డెలివరీ సేవలందించి ఇంటికి పంపించడం జరుగుతుందని వివరించారు.

అదేవిధంగా తెల్ల రేషన్ కార్డు కలిగిన వృద్ధులకు 20 రూపాయలకే డాక్టర్ కన్సల్టేషన్ అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. వైద్య రంగంలో ఉన్న తాము కూడా సమాజసేవలో పాలు పంచుకోవాలనే ఉద్దేశంతో అనారోగ్యాలకు గురై కార్పొరేట్ వైద్యం పొందలేని నిరుపేదలకు తమ వంతుగా సహాయ సహకారాలు అందించి, ఆదుకోవాలనే ఉద్దేశంతో ఈ పథకాలను ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. ఈ సౌకర్యాన్ని తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ సుప్రజ ఆసుపత్రిలో ప్రవేశపెట్టిన పథకాలను ఉపయోగించుకొని ఆరోగ్యవంతులుగా కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీపీ సాయిశ్రీ, కాంగ్రెస్ నాయకులు వజీర్ ప్రకాష్ గౌడ్, సుప్రజ ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ శిగ అజయ్ కుమార్, గౌడ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కబ్జాలపై కేఎల్ఆర్ మాట్లాడడం హాస్యాస్పదం



- ప్రధాన కార్యదర్శి అరవింద శర్మ

నవతెలంగాణ - చైతన్యపురి

కబ్జాల గురించి కేఎల్ఆర్ మాట్లాడం హాస్యాస్పదంగా ఉందని మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. గ్రీన్‌హిల్స్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గురించి మాట్లాడే స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకుడు కేఎల్ఆర్‌కు లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రులే పార్టీ గేట్లు ఓపెన్ చేశామని అంటున్నారని, వాళ్లే ఇతర పార్టీ నాయకులను చేర్చుకుంటున్నారని విమర్శించారు. మీరు గేట్లు తెరిచినా, మూసుకున్నా సబితమ్మ కాంగ్రెస్ పార్టీలో చేరేదిలేదన్నారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకుల ఇంటి వద్దకు వెళ్లి కండువాలు కప్పడం దేశంలో ఎక్కడా చూడలేదన్నారు. ఓ ముఖ్యమంత్రి అంతగా దిగజారిపోయి రాజకీయాలు చేయడం ఎక్కడా లేదని ఎద్దేవా చేశారు. సబితా ఇంద్రారెడ్డిని ఉద్దేశించి అవినీతిపరులు పార్టీలోకి రాకూడదని ముఖ్యమంత్రి ముందే కేఎల్ఆర్ అనడం విడ్డూరంగా ఉందన్నారు.

ప్రజలకు సేవ చేయాలంటే అధికార పార్టీలో ఉండాల్సిన అవసరం లేదు..

ప్రజలకు ఇచ్చిన మాట కోసం కట్టుబడి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పార్టీ కోసం ఎంతో కష్టపడి పని చేయడంతో పాటు నియోజకవర్గాన్ని వేలాదికోట్లతో అభివృద్ధి చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీలపై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రజలకు సేవ చేయాలంటే అధికార పార్టీలో ఉండాల్సిన అవసరం లేదని, సబితా ఇంద్రా రెడ్డికి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. సబితమ్మ కోసమైతే మీరు నిశ్చయింతగా గేట్ మూసుకోవచ్చు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులే సోషల్ మీడియాలో సబితా ఇంద్రారెడ్డిపై పార్టీ మారుతుందని అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గం గురించి అంతగా అవగాహన లేని వ్యక్తి కేఎల్ఆర్ మాట్లాడడం.. దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. సబితమ్మపై అసత్య ఆరోపణలు, దుష్ప్రచారాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు నేలకొండ శ్రీనివాస్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, కంచర్ల శేఖర్, దుబ్బాక శేఖర్, మహ్మద్ షఫీ, అల్లావుద్దీన్ పటేల్, పాష పాల్గొన్నారు.

నేడు హయత్ నగర్ 1,2 డిపోలలో డయల్ యువర్ డీఎం

నవతెలంగాణ - హయత్ నగర్

ఆర్టీసీ బస్సులలో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు, సమస్యలపై హయత్ నగర్ 1,2 డిపోలలో నేడు(ఆదివారం) డయల్ యువర్ డీఎం కార్యక్రమం ఉంటుందని డిపో మేనేజర్లు విజయ్, శ్రీనివాస్‌లు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే 11గంటల నుండి 12 గంటల వరకు 9959226138, 9959226419 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలు

- ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్లు

నవతెలంగాణ - హయత్‌నగర్

గత కొంతకాలంగా విద్యుత్ మరమ్మతుల కోసం ఎల్‌సలు ఇవ్వకుండా విద్యుత్ అధికారులు ఇబ్బందులకు గురి చేశారు. దీంతో తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్లు ఆందోళనలు చేశారు. ఈ ఆందోళనలకు విద్యుత్ అధికారులు తలొగ్గి ఎల్‌సీ సమస్యలు తీర్చారు. ఈ మేరకు శనివారం సమస్యను తీర్చిన ఎస్ ఏ కరుణాకర్ బాబుకు ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్లు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ల ప్రతినిధి శశిధర్ రెడ్డి మాట్లాడుతూ..తమ సమస్యలకు స్పందించి 26చోట్ల కొత్త ట్రాన్సార్మర్ల ఏర్పాటుతో పాటు సరూర్ నగర్ సిర్కిల్‌లోని 27 చోట్ల 11కేవీ ఫీడర్ల పరిధిలో విద్యుత్ మరమ్మతులకు అనుమతులు మంజూరు చేశారని తెలిపారు. ఆయన వెంట ప్రదీప్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నవీన్ రెడ్డి, సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం



మల్‌రెడ్డి రాంరెడ్డి

నవతెలంగాణ - ఎల్బీనగర్

రానున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని ఆదివారం కర్మన్‌ఘాట్‌లోని కొత్తకాపు యాదవరెడ్డి గార్డెన్స్‌లో నిర్వహించనున్నట్లు రాష్ట్ర రోడ్ల అభివృద్ధి చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్, మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డి, పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గాల పార్టీ ఇంచార్జిలు హాజరవుతున్నట్టు పేర్కొన్నారు. కావున నియోజకవర్గంలోని బూత్ కమిటీల ప్రతినిధులు, డివిజన్, నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అన్ని రకాల అనుబంధ విభాగాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

ఎఫ్ కేఫ్ అండ్ బార్ ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

మాదాపూర్‌లోని క్యాపిటల్ పార్కులో అత్యాధునిక థీమ్‌తో ఎఫ్ కేఫ్ అండ్ బార్ ప్రారంభమైంది. ఈ గ్రాండ్ లాంచ్ కార్యక్రమంలో బిగ్ బాస్ సన్నీ, అర్జున్, మెహబూబ్, అశ్విని, తనీష్, నవీన్, మహేష్, మరికొంతమంది సినీ తారలు పాల్గొన్నారు. ఎఫ్ కేఫ్ అండ్ బార్ అత్యాధునిక థీమ్‌ను కలిగి ఉంది. ఇందులో కైనెటిక్ లైట్లు, అతిపెద్ద లాంజ్, విశాలమైన స్థలం ఉన్నాయి. ఇవి విద్యుదీకరణ, లీనమయ్యే వాతావరణాన్ని సృష్టిస్తాయి. హైదరాబాద్‌లో మొట్టమొదటి సారి వినూత్న కాన్సెప్ట్‌తో ఉంది. మంచి అనుభూతిలో మునిగిపోయేలా చేస్తుంది. 'ఎఫ్ కేఫ్ అండ్ బార్ గ్రాండ్ లాంచ్‌తో కేఫ్ లైఫ్ అండ్ బార్ ఎంటర్‌టైన్‌మెంట్ కొత్త తరుణానికి వేదికను ఏర్పాటు చేసినందుకు చాలా సంతోషిస్తున్నాం" అని ఎఫ్ కేఫ్ అండ్ బార్ నిర్వాహకులు రవి కిరణ్ తెలిపారు. 'ఎఫ్ కేఫ్ ఎక్కువగా ఇష్టపడేవారికి మంచి అనుభవాన్ని అందించడమే మా లక్ష్యం.

ఇక్కడ ప్రపంచ స్థాయి ఆతిథ్యంతో కొత్త కొత్త థీమ్స్‌తో వినూత్న ఏర్పాటు చేశాం. ఎఫ్ కేఫ్ అండ్ బార్ హైదరాబాద్ కేఫ్ లైఫ్ వారికి మ్యూజిక్‌తో పాటు మంచి ఫుడ్, పల్సేటింగ్ బీట్‌లు, రుచికరమైన పానీయాలు, అద్భుతమైన వంటకాలను అందిస్తుంది. ఈ వేదిక పార్టీ ఔత్సాహికులు, సెలబ్రిటీలకు మంచి పార్టీ ప్లేస్' అని తెలిపారు.

ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి



- చైర్మెన్ డాక్టర్ సోమశేఖర్ రెడ్డి

నవతెలంగాణ- సిటీబ్యూరో

నక్షత్ర హాస్పటల్, సూట్స్ కేర్ నెట్వర్క్ మరియు మహావీర్ ఇంజనీరింగ్ కాలేజ్ సహకారంతో తేమూరు గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం ఏర్పాటు చేసినట్లు చైర్మన్ డాక్టర్ సోమశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నక్షత్ర హాస్పిటల్, సూట్స్ కేర్, నెట్వర్క్ ఆధ్వర్యంలో అందరికీ అందుబాటులో అతి తక్కువ ధరకే వైద్యాన్ని అందించాలనే ఆలోచనలో భాగంగా హాస్పిటల్ నుండి దాదాపు 60 కిలోమీటర్ల పరిధిలో గల గ్రామాలను దత్తత తీసుకున్నామని తెలిపారు. నక్షత్ర ఫ్యామిలీ కార్డును ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ప్రజలకు వివిధ రకాల పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో నక్షత్ర హాస్పిటల్, సూట్స్ కేర్ సీఓఓ డాక్టర్ చంద్ర ప్రకాష్, డాక్టర్ కృష్ణ తులసి, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ నమ్రత, నవ్య, రవి, వెంకట్రావు, వెంకట్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు



- ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి

నవతెలంగాణ - చైతన్యపురి

ఈవ్‌టీజింగ్, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సరూర్ నగర్ ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు శనివారం ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ సరూర్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని రాజీవ్ చౌక్ నుండి శ్రీనగర్ కాలనీ, హెచ్ డీ ఎఫ్ సి బ్యాంక్ లైన్, వి ఎం హోమ్ వరకు, పి అండ్ టి కాలనీ, హాస్టల్స్ ఏరియా లో పెట్రోల్ మొబైల్స్, బ్ల్యూ కోట్స్, స్పెషల్ టీమ్స్‌తో స్పెషల్ డ్రైవ్‌ను ప్రతి రోజు రాత్రి 11:30 నుండి ఉదయం 03:30 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతాలలోని స్టూడెంట్స్ వారి వారి హాస్టల్స్ నుండి రాత్రి పూట బయటకి వచ్చి ప్రజలకు ఇబ్బందులు కలిగించొద్దని సూచించారు. గంజాయి పై ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉందన్నారు. గంజాయిని అమ్మినా, కొన్నా చట్ట రీత్యా నేరమని హెచ్చరించారు.



హైదరాబాద్‌లోని బోరబండ, ఆర్కే సొసైటీలో శ్రీ చక్ర సహిత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీ చక్ర మేరు ధ్వజస్తంభ మంత్ర ప్రతిష్టా సహిత మహా కుంభాభిషేకం మహోత్సవ కార్యక్రమానికి శనివారం అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శనం చేసుకొని, ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత కన్యకా పరమేశ్వరి మాతకు జరిగిన అభిషేకం యాగంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఊటుకూరి శ్రీనివాస్ గుప్త, ఆర్యవైశ్య సోదర సోదరీమణులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- నాగోల్

ఆత్మీయ సమ్మేళనంలో అతిథులకు సన్మానం

నవతెలంగాణ - చైతన్యపురి

మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి ముఖ్య నాయకుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథులుగా హాజరైన చేవెళ్ల లోక్ సభ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జి మాజీ శాసన సభ్యులు కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డికి శనివారం కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వక్క లంక శ్రీనివాసరావు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ అనిత రెడ్డి, బడంగ్‌పేట మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి, మాజీ మేయర్ మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, దేవ భాస్కర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వీఎస్ ఎన్ శ్రీనివాసరావు, చిలుకా ఉపేందర్ రెడ్డి, పున్నా గణేష్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
8
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
ఆదివారం | మార్చి 31, 2024 | www.navatelangana.com

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన మున్నూరు కాపు నేతలు



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ జిల్లా కేంద్రంతో పాటు మేడ్చల్ లో నియోజకవర్గంలోని ఆయా మండల కేంద్రాల్లో మున్నూరు కాపు కుల సంఘ భవనాల నిర్మాణాల కోసం ఔటర్ రింగు రోడ్డు వెంట స్థలాలు కేటాయించాలని కోరుతూ నియోజకవర్గంలోని అన్ని మండలాల మున్నూరు కాపు సంఘాల నాయకులు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. శనివారం హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల అధ్యక్షులు ఆకుల సురేష్ పటేల్, చిందం మహేందర్ పటేల్, నర్సింగ్ రావు పటేల్, భాస్కర్, కన్నాపటేల్, లక్ష్మణ్, మురళీధర్, నరేందర్, రఘురాం, రాంగోపాల్, రాంశెట్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ కంపెనీ ఉద్యోగులకు బొంతు శ్రీదేవి సన్మానం



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఈసీ నగర్ కాలనీలో నివాసం ఉండే బాలయ్యగౌడ్, సత్యనారాయణగౌడ్‌లు హిందుస్థాన్ గ్యాస్ కంపెనీలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందారు. వారిని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ శనివారం శాలువాతో సత్కరించి, పూల బొకే అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, బత్తుల శ్రీకాంత్ యాదవ్, భాను చందర్, గణేష్ గౌడ్, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్ మున్సిపాలిటీ స్థిరాస్థి పన్ను రూ.31.50 కోట్లు వసూలు



నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్ మున్సిపాలిటీలో స్థిరాస్తి పన్ను రూ.31.50 కోట్లు వసూల్ అయ్యింది. నేడు పన్ను చెల్లింపునకు చివరి రోజు కావడంతో శనివారం పన్ను చెల్లింపుదారులతో కౌంటర్లు కిక్కిరిసిపోయాయి. పన్ను చెల్లింపు విధానాన్ని డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ నరసింహా రెడ్డి, ఆఫీస్ సూపరింటెండెంట్ స్వామి పరిశీలించారు. పన్ను వసూల్ టార్గెట్ రూ.34 కోట్లు కాగా రూ.31. 50 కోట్లు వసూలు అయ్యిందని, ఆదివారం ఒక్కరోజులో మిగత పన్ను వసూల్ అవుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు.

ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలి

- తాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి
- పాడైన బోర్లకు వెంటనే మరమ్మతులు
- మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి



నవతెలంగాణ-జవహర్‌నగర్

ఎండా కాలన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు రాకుండా, మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్ ఎల్. తాజ్‌మోహన్‌రెడ్డి అన్నారు. జవహ ర్‌నగర్ పరిధిలోని పట్టణ ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా నీటి సరఫరా వివరాలను తెలుసుకున్నారు. బోర్లు పని చేస్తున్నాయా? లేదా అని అధికారులతో కలిసి పరిశీలించారు. తాగునీటి సరఫరాపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, పాడైన బోర్లకు వెంటనే మరమ్మతులు చేయించి అందు బాటులోకి తీసుకురావాలని సూచించారు. నీటి సమస్య ఉన్న చోట వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శానిటేషన్ జవాన్లకు పట్టణ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, స్వచ్ఛ జవహర్‌నగర్‌గా తీర్చిదిద్దాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఈ మాధవ చారి, ఏఈ రాజశేఖర్, ఇంజినీరింగ్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

అక్షర ఇంటర్నేషన్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి



- ఫీజు దోపిడీని అరికట్టాలని పాఠశాల ఎదుట విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నేతలు ఆందోళన

నవతెలంగాణ-ఘట్కేసర్

ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతూ విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్న అక్షర ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పాఠశాల ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఘట్కేసర్ మండలం చౌదరిగూడ పరిధిలోని అక్షర ఇంటర్నేషనల్ పాఠశాల యాజమాన్యం ఒక్క ఏడాదికే రూ.20 వేల వరకు ఫీజులు కట్టాలని, ప్రతి సంత్సరం యూనిఫాం తీసుకుంటే బుక్స్ తీసుకోవాలని తిరకాసు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేంటని ప్రశ్నిస్తే టీసీ తీసుకొని వెళ్లండని పాఠశాల యాజమాన్యం సమాధానం విడ్డూరంగా ఉందన్నారు. అధికారులు ఈ ఘటనపై పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పిల్లలకు అడ్మిషన్ తీసుకున్నప్పుడు మూడేండ్ల వరకు ఎలాంటి ఫీజులు పెంచబోమని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఫీజు చెల్లించడంలో రెండు, మూడు రోజులు ఆలస్యమైతే ఫైన్ కట్టాలని విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కూల్ యాజమాన్యం ఫీజు దోపిడీ విధానాలను నిలుపుద చేసే వరకు ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు అన్వర్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ మండల కార్యదర్శి ఆంజనేయులుపై దాడి



- బెల్టుతో వాతలు వచ్చేలా కొట్టిన వైనం



నవతెలంగాణ-మేడ్చల్

సీపీఐ మేడ్చల్ మండల కార్యదర్శి దుబ్బకోటి ఆంజనేయులుపై దాడి జరిగిన సంఘటన శుక్రవారం రాత్రి మండల పరిధిలోని రైలపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం రాత్రి 10.30 గంటల సమయంలో దుండిగల్ నుంచి తన బైక్ పై శ్రీరంగవరం గ్రామానికి వెళ్తుండగా మార్గమధ్యలో రైలపూర్ గ్రామ శివారులోకి రాగానే ఎదురుగా మోతాదుకు మించి అధికలోడుతో వస్తున్న రెండు టిప్పర్ లారీలను ఆపి అందులోని రాతికంకర (డస్ట్) రోడ్డుపై పడుతుందని, దానివల్ల ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురై అవకాశం ఉందని టిప్పర్ డ్రైవర్లకు సూచించాడు. దీంతో టిప్పర్ డ్రైవర్లు తమ యజమాని రైలపూర్ గ్రామానికి చెందిన సాయిరెడ్డిగారి ప్రవీణ్‌రెడ్డికి సమాచారం అందించారు. వెంటనే సంఘటన స్థలానికి వచ్చిన ప్రవీణ్‌రెడ్డి టిప్పర్లు ఎందుకు ఆపినవ్, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అంటూ పౌరుష పదజాలంతో దూషించి వాహనాలకు ఉపయోగించే బెల్టుతో దుబ్బకోటి ఆంజనేయులును విచక్షణ రహితంగా కొట్టాడు. శనివారం ఉదయం ఆంజనేయులు గ్రామస్తులతో కలిసి ప్రవీణ్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని టిప్పర్ల రాకపోకలను అడ్డుకున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై లావణ్యగౌడ్ రోడ్డుపై టిప్పర్లను ఆపడం సరికాదని, బాధితుడుపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. అనంతరం సాయి రెడ్డిగారి ప్రవీణ్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఆంజనేయులు మేడ్చల్ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు.

అర్హులకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కల్పించాలి

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధులు, పోలింగ్ రోజు అత్యవసర సేవలు నిర్వహించే అర్హులైన ప్రతి ఒక్కరికీ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం వారు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పనపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్-మల్కాజ్‌గిరి ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్‌లు విజయేందర్ రెడ్డి, అభిషేక్ ఆగస్త్యతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వికాస్ రాజ్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని, వారి కోసం ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ వద్ద ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు.

పోలింగ్ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్

పోలింగ్ రోజు ఎన్నికల విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బంది పేరు, ఎంప్లాయి కోడ్, హోదా, మొబైల్ నెంబర్, ఓటరు వివరాలు, అసెంబ్లీ సెగ్మెంట్ వివరాలు, ఓటరు జాబితాలో పార్ట్ అండ్ సీరియల్ నెంబర్, ఓటరు గుర్తింపు కార్డు నెంబర్ వివరాలను రూపొందించాలన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ ముగిసిన వెంటనే సదరు ఉద్యోగులందరికీ పోస్టల్ బ్యాలెట్ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ అందించే దిశగా అవసరమైన మేర అదనపు ఫారం 12లు సిద్ధం చేసుకోవాలన్నారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణా తరగతుల నిర్వహించే సమయంలో అవసరమైన మేర కంప్యూటర్లు ఏర్పాటు చేసి ఫారం 12లు అందజేసి ఉద్యోగి ఆప్షన్ తీసుకోవాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది సమర్పించిన ఆప్షన్‌లో ప్రకారం 'ఏ' ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద తమ ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలో అనే అంశం ఎస్.ఎం.ఎస్ ద్వారా పంపిస్తామన్నారు. ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం ప్రత్యేక సాధారణ సెలవు మంజూరు చేస్తారనీ, ఇందుకు ప్రభుత్వం ఉత్తర్వులు సైతం జారీ చేసిందన్నారు. ఉద్యోగుల నుంచి ఫారం 12 తీసుకుని ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు ప్రత్యేక అధికారిని కేటాయించాలన్నారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసిన ఫారం 12 సంబంధిత పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల వద్దకు వెళ్తాయన్నారు. ఏప్రిల్ 29వ తేదీ నాటికి పోటీ చేసే అభ్యర్థుల జాబితాను రిటర్నింగ్ అధికారులు సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఫారం '7ఏ' ను సీఈవో కార్యాలయం ధ్రువీకరించిన తర్వాత ఏప్రిల్ 30 నుంచి మే 1వ తేదీ వరకు రిటర్న్ అధికారి స్థాయిలో పోస్టల్ బ్యాలెట్‌లను ప్రింట్ చేయాలన్నారు. పార్లమెంట్ నియోజకవర్గం హెడ్ క్వార్టర్‌లో మే 3న, పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో మే 4 నుంచి 8 వరకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు స్వీకరించాలన్నారు. పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారికి ఫారం 12 సమర్పించి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది తమ ఓటు హక్కు పోస్టల్ బ్యాలెట్ ద్వారా పొందవచ్చని తెలిపారు.

అత్యవసర సిబ్బందికి ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు

భారత ఎన్నికల కమిషన్ అత్యవసర సేవల్లో పాల్గొనే సిబ్బందికి సైతం ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన రవాణా సేవలు, మీడియా, విద్యుత్, బీఎస్ఎన్ఎల్, పోస్టల్, టెలిగ్రామ్, ఆర్టీసీ, అగ్నిమాపక సేవలు, ట్రాఫిక్ పోలీస్, మొదలగు అత్యవసర శాఖల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్స్ సౌకర్యం కల్పిస్తున్నట్టు తెలిపారు. అత్యవసర సేవలలో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కోసం రిటర్నింగ్ అధికారికి ఏప్రిల్ 23వ తేదీ లోపు ఫారం 12డి సమర్పించాలనీ, సదరు దరఖాస్తులను పరిశీలించి రిటర్నింగ్ అధికారి ఏప్రిల్ 24వ తేదీర ఆమోదించిన దరఖాస్తులకు ఎస్ఎంఎస్ ద్వారా ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రంపై సమాచారం అందిస్తారని, మే 3 నుంచి 8 వరకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద వారి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని అన్నారు.

సీనియర్ సిటిజన్లకు ఇంటి వద్దనే ఓటు..

85 ఏండ్లు పైబడి పూర్తిగా నడవ లేని సీనియర్ సిటిజెన్లకు, నడవ లేని వికలాంగులకు, కోవిడ్ పేషెంట్లుకు ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ ప్రవేశపెట్టిందన్నారు. ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించు కోవాలనుకునే వారు ఏప్రిల్ 23వ తేదీ లోపు ఫారం 12డి సమర్పించాలన్నారు. రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో దరఖాస్తులను పరిశీలించి ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునే అర్హులను ఏప్రిల్ 25వ తేదీ నాటికి ఎంపిక చేస్తారని, ఏఆర్‌వోలు షెడ్యూల్ రూపొందించి బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటి వచ్చే షెడ్యూల్ సమాచారం ఓటర్లకు అందిస్తారని చెప్పారు. మే 3 నుంచి 6వ తేదీ వరకు మొదటి దశ, 8న రెండో దశ ఇంటి వద్ద పోలింగ్ పూర్తి చేస్తారన్నారు. ఇంటి వద్ద పోలింగ్‌కు వెళ్లే సమయంలో పోలింగ్ సిబ్బంది వీడియో గ్రాఫర్ తప్పనిసరిగా వెళ్తారని, రాజకీయ పార్టీలకు సైతం సమాచారం అందిస్తారని చెప్పారు. ఈ సమావేశంలో డీఆర్‌వో హరిప్రియ, ఎలక్షన్ సూపరింటెండెంట్ రాజేశ్వర్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కనీస మౌలిక వసతుల పనులను పూర్తి చేయాలి : కలెక్టర్ గౌతమ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలతో ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతుల పనులను పూర్తి చేయాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీసీ మీటింగ్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్, అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, ఈఈ, పీఆర్, ఈఈ ఆర్అండ్‌బీ, ఎంఏయూడీ, ఆర్‌డబ్ల్యుస్, ఈడబ్ల్యూఐడీసీ అధికారులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీటి సౌకర్యం, తరగతి గదుల మేజర్, మైనర్ మరమ్మతులు, టాయిలెట్లలను, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణ పనులు, విద్యుత్ సౌకర్యం, పెయింటింగ్ వంటి మౌలిక వసతుల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనుల గురించి కార్యాచరణ రూపొందించుకోవాల్సిందిగా కోరారు. జిల్లాలో అందుబాటులో ఉన్న ఇంజినీరింగ్ అధికారులు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లను ఏజెన్సీలను నియమించాలన్నారు. ఇంజినీర్లు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనులను గుర్తించాలన్నారు. మౌలిక వసతుల కల్పనతో పాఠశాలల అభివృద్ధికి ఎంతో ఉపయోగం ఉంటుందని తెలిపారు. అధికారులు నిబంధనలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి విజయకుమారి, ప్రణాళిక అధికారి మోహన్ రావు, ఆర్అండ్‌బీ ఈఈ శ్రీనివాస్, ఈడబ్ల్యూఐడీసీ, పంచాయతీ రాజ్, ఏఎంఓ రవీంద్ర రాజ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రపంచానికి అన్నం పెట్టే దిశగా భారత్ అభివృద్ధి

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



నవతెలంగాణ-శామీర్‌పేట

ప్రపంచ దేశాలకు అన్నం పెట్టే దేశంగా భారతదేశం వ్యవసాయంలో అభివృద్ధి చెందుతోందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. శామీర్‌పేట్ మండలం జినోమ్ వ్యాలీ పరిధిలో ఏటీజీసీ బయోటెక్ అగ్రి ఇన్నోవేషన్ బ్లాక్ సీ కోసం శంకుస్థాపన చేశారు. అంతకు ముందు ప్రొఫెసర్ అర్జుల రాంచంద్రా రెడ్డికి, మంత్రి తుమ్మలకు ఏటీజీసీ బయోటెక్ అధికారులు నస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఏటీజీసీ బయోటెక్ సంస్థ సౌకర్యాలు - రీసెర్చ్ ల్యాబ్‌లు, ప్రొడక్షన్ యూనిట్లను, ఇన్నోవేషన్ సెంటర్లను సందర్శించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల్లో తినడానికి తిండి లేని రోజుల్లో అధిక జనాభా కలిగిన మన దేశంలో వ్యవసాయం అభివృద్ధి చెందిందన్నారు. కరోనా టైంలో అన్ని పనులు నిలిచిపోయినా రైతుల పని మాత్రం ఆగలేదన్నారు. వ్యవసాయానికి ఏటీజీసీ సంస్థ సరికొత్త పరిజ్ఞానాన్ని అందిస్తుందన్నారు. ఎలాంటి క్రిమి సంహారక, పురుగు మందులు వాడకుండా పంటలను ఉత్పత్తి చేస్తున్నామని ప్రొఫెసర్ రాంచంద్రా రెడ్డి చెప్పడం సంతోషంగా ఉందన్నారు. మట్టితోనే మనకు వ్యసాయం నేర్పిన ఘనుడు పద్మశ్రీ అవార్డు గ్రహిత చింతల వెంకట్ రెడ్డి అని కొనియాడారు. అనంతరం ప్రొఫెసర్ రాంచంద్రా రెడ్డి, ఏటీజీసీ బయోటెక్ సీఈఓ వీ.బీ.రెడ్డి వ్యవస్థాయం ద్వారా వచ్చే క్రిమిసంహారక పురుగు మందుల ద్వారా వచ్చే వాతావరణ మార్పులు, పర్యావరణ విధ్వంసం లాంటి సమస్యలను ఆపడానికి నూతన ఆవిష్కరణలు చేయబోతున్నామని తెలిపారు. దేశంలోనే తెలంగాణను వ్యవసాయంలో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు శ్రమిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర తేజావత్ ఐఏఎస్, ప్రొఫెసర్ అప్పారావు హెచ్‌సీయూ మాజీ వైస్ చాన్స్‌లర్, నీలిమ (సహారా ఇంటర్నేషనల్ గ్రూప్ పీటీఐ లిమిటెడ్), మెరెడ్డి రాహుల్ రెడ్డి, డాక్టర్ కేఆర్‌కె. రెడ్డి, చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జీవీ రెడ్డి, రాజేష్, మార్కండేయ మేనేజింగ్ డైరెక్టర్ వీ. బి. రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రన్ ఫర్ జీసస్ ర్యాలీని ప్రారంభించిన బండారి



కాప్రాలో..



నేరేడ్‌మెట్‌లో..

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

యేసు తిరిగి లేచాడని చాటి చెబుతూ శనివారం నేరేడ్‌మెట్‌లోని క్రిస్టియన్స్ ఆధ్వర్యంలో 'రన్ ఫర్ జీసస్' కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ముఖ్య అతిథిగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రైస్తవ మత పెద్దలు ప్రార్థనలు చేసి రన్ ఫర్ జీసస్‌లో పాల్గొనే వారికి స్వాగతం పలికారు. నేరేడ్‌మెట్ చౌరస్తా నుంచి మల్కాజిగిరి చౌరస్తా వరకు 'రన్ ఫర్ జీసస్' కార్యక్రమం కొనసాగింది. ర్యాలీలో పాల్గొన్న వారు దారి పొడవున రన్ ఫర్ జీసస్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బ్రదర్ సుధీర్, బ్రదర్ కె.అరుణ్ కుమార్, బ్రదర్ చంటి బాబు, ఫాస్టర్లు జోసఫ్, డేవిడ్, శామ్యూల్, శరవన్, జాయ్, జార్జ్ స్టీవెన్, సెరళ అనీల్ కుమార్ పాల్గొన్నారు.

కాప్రాలో..

కుషాయిగూడ ఫాస్టర్స్ ఫెలోషిప్ ఆధర్వ్యంలో నిర్వహించిన రన్ ఫర్ జీసస్ రాలీని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రైస్తవులకు ఏ సమస్య వచ్చినా వారి పక్షాన నిలబడి సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు. తనకు అండగా ఉన్న వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కేపీఎఫ్ టీమ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కేపీఎఫ్ ప్రెసిడెంట్ రెవ, రాజు, సిస్టర్ జ్యోతి, ఫాస్టర్ జాన్ కెనడి, ఫాస్టర్ ఉదయ్, యేసురత్నం, సుదర్శన్, శామ్, రమేష్ తదితరులున్నారు.

వైభవంగా అభయాంజనేయుడి విగ్రహ ప్రతిష్ట



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని బొక్కోని గూడలో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాంతి కల్యాణం నిర్వహించారు. ఆలయ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా జడ్పీ చైర్మెన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, జడ్పీ ఫ్లోర్ లీడర్ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ఘట్కేసర్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, పోచారం మున్సిపల్ చైర్మెన్ బోయపల్లి కొండల్ రెడ్డి, మేడ్చల్ బిజెపి అధ్యక్షుడు విక్రం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

చిలుక గట్టయ్య కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-కీసర

కీసర మండల కేంద్రంలో వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన చిలుక గట్టయ్య కుటుంబానికి బీఆర్ఎస్ కీసర మండలాధ్యక్షుడు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి శనివారం రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. పేద ప్రజలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని సుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

ఘనంగా శ్రీరేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన



- పాల్గొన్న మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని రావల్‌కోల్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీరేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేను సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గోపని వెంకటేశం, మాజీ సర్పంచ్ రాజబోయిన మహేందర్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు హరత్‌రెడ్డి, సత్యనారాయణ రెడ్డి ఉన్నారు.

మేధాశక్తిలో పురుషులకు దీటుగా మహిళలు

- పట్నం సునీతా మహేందర్ రెడ్డి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మేధాశక్తిలో పురుషులకు ధీటుగా మహిళలు ఎదుగుతున్నారని కాంగ్రెస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. మేడ్చల్ జిల్లా పద్మశాలీ సంఘం అధ్యక్షురాలుప్రవల్లిక ఆధ్వర్యంలో నాగారం మున్సిపాలిటీలోని సువర్ణ కల్యాణ వేదికలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ప్రముఖ సంఘ సేవకురాలు జమున రాజేందర్, అఖిలభారత పద్మశాలీ సంఘం జాతీయ అధ్యక్షులు వనం దుశ్యాంతల, జాతీయ రాజకీయ అధ్యక్షులు బోల్ల శివ శంకర్ లు హాజరైయ్యారు. ఈ సందర్భంగా పద్మశాలిల కుల దైవం మార్కండేయ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సునీత మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచ మేధాశక్తిలో పురుషులకు ధీటుగా మహిళలు దూసుకు పోతున్నారన్నారు. పద్మశాలీల కుల బంధువులతో తనకు ఆత్మీయమైన అనుబంధం ఉందని, వారి సంక్షేమానికి గతంలో కృషి చేశానని తెలిపారు. ఎంపీగా గెలిస్తే పద్మశాలీల ప్రతి సమస్యను తీర్చేందుకు కృషి చేస్తానన్నారు. రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. స్త్రీ, పురుషుల సహకారంతోనే ఏదైనా విజయం సాధ్యమన్నారు. పద్మశాలీలు రాజకీయంగా వెనకబడ్డారని, అందరూ ఐక్యంగా ఉండి పద్మశాలీల అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా పద్మశాలీ సంఘం లోగోను ఆవిష్కరించారు. ఈటల జమున రాజేందర్ మాట్లాడుతూ.. మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారన్నారు. అనంతరం వారిని గజమాలతో సత్కరించారు.కాంగ్రెస్ ఇన్‌చార్జి వజ్రేష్ యాదవ్, నక్క ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ.. పద్మశాలీల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు.అనంతరం పలు క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలోఅఖిలభారత పద్మశాలి జాతీయ మహిళా అధ్యక్షురాలు వనం దుశ్యాం తల, కోశాధికారి మిరియాల విశ్వరేఖ, ఉపాధ్యక్షులు బండారులక్ష్మి, అరుణ, జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మ దమ్మాయిగూడ మున్సిపాలిటీ చైర్మెన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ సరిత, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మచ్చ వరలక్ష్మి, ఏ బ్లాక్ అధ్యక్షురాలు అనంత లక్ష్మి నాగారం కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి, దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి, యూత్ అధ్యక్షులు మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వరిగంటి వెంకటేష్ , యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సోమేష్, తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ నియోజకవర్గంలో వివిధ వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్
- నవతెలంగాణ,కాప్రా

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
ఆదివారం | మార్చి 31, 2024 | www.navatelangana.com

చిన్నారుల్లో అమోఘమైన ప్రతిభ

- మెడికల్ డైరెక్టర్ అశోక్ కుమార్, సెంట్రల్ హెడ్ లలిత, సాయి సందీప్



నవతెలంగాణ-ముషీరాబాద్

ఫస్ట్ క్రై ఇంటెల్లిటొట్స్ స్కూల్ మొదటి వార్షికోత్సవం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఘనంగా జరిగింది. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో చిన్నారుల ఆటపాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి మెడికల్ డైరెక్టర్ అశోక్ కుమార్, సెంట్రల్ హెడ్ లలిత, సాయి సందీప్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారుల్లో అమోఘమైనటువంటి ప్రతిభ దాగి ఉందన్నారు. దానిని వెలికి తీస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలిపారు. వారికి చదువుతోపాటు ఆటపాటల్లో కూడా నైపుణ్యాన్ని పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ సరిత పుష్ప శృతి వీణ తదితరులు పాల్గొన్నారు

గృహిణి అదృశ్యం..



నవతెలంగాణ - ధూల్ పేట్

ఓ గృహిణి అదృశ్యమైన సంఘటన మంగళ హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం టక్కర్ వాడి ప్రాంతానికి చెందిన బీ తనూజ బాయి, దర్శన్ బిదానియలు భార్య భర్తలు. ఈ నెల 29వ తేదీ మధ్యాహ్నం కుటుంబ సభ్యులతో తనూజ బాయి గొడవ పడి ఇంటి నుండి బయటకు వెళ్ళింది. సాయంత్రమైనా ఎంతకీ తిరిగి రాకపోవడంతో స్థానికంగా చుట్టూ పక్కల, బంధు మిత్రుల వద్ద వాకాబు చేశారు. ఫలితం లేక పోవటంతో పోలీసులకు పిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న మంగళహాట్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకం

- హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్
- సెక్టార్ ఆఫీసర్లు, జిల్లా స్థాయి, నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకమని, ఎన్నికల విధులు పూర్తి అవగాహనతో నిర్వర్తించినప్పుడే ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఉంటాయని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. శనివారం బంజారా హిల్స్‌లోని బంజారాభవన్‌లో సెక్టార్ ఆఫీసర్లు, జిల్లా స్థాయి, నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్స్ కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ మాస్టర్ ట్రైనర్లు ప్రతీ అంశంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. నియోజకవర్గ స్థాయిలో పీఓ, ఏపీఓలకు శిక్షణ ఇచ్చేప్పుడు వారి సందేహాలను నివత్తి చేయాలని, అందుకు ముందుగా నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్స్‌కు తీసుకుంటున్న శిక్షణలోని ప్రతీ అంశంపై పట్టు ఉండాలన్నారు. ఎన్నికల సిబ్బంది ఎంత అవగాహనతో పని చేస్తే ఎన్నికలు అంత బాగా జరుగుతాయన్నారు. ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు సరైన శిక్షణ ఇవ్వకపోతే తప్పులు జరిగే అవకాశం ఉంటుందన్నారు. మాక్ పోలింగ్‌లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పీఓ, ఏపీఓలకు అన్ని విషయాలపై ఏ.ఎల్.టీఎంలు స్పష్టంగా అవగాహన కల్పించాలని తెలిపారు. మాక్ పోల్ నిర్వహణ, ఈవీఎం ఆపరేట్ చేయడం, ప్రిసైడింగ్ అధికారుల విధులు, బాధ్యతలను, ప్రీ పోల్, పోలింగ్ తర్వాత చేయాల్సిన పనులు విడమర్చి చెప్పాలని, నిబంధనలను వివరించాలని సూచించారు. ఇంతకు ముందు పని చేశాం కదా అనే భావనతో విధులను తేలికగా తీసుకోకూడదన్నారు. మాక్‌పోల్, పోలింగ్ ప్రక్రియల సందర్భంగా ఎక్కడైనా ఈవీఎంలలో సాంకేతిక సమస్య తలెత్తితే సెక్టోరల్ అధికారులు వెంటనే పరిష్కరించేలా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల విధులలో ఉన్న ప్రతి ఒక్కరూ పోస్టల్ బ్యాలెట్ కోసం ఫారం -12 నింపి ఇవ్వాలని, డాటా ఎంట్రీలో ఏదైనా మార్పులు ఉంటే చెప్పినట్టయితే వెంటనే చేసి ఇస్తామన్నారు.

ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమైనదని హైదరాబాద్ జిల్లా కలెక్టర్, పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతీ పోలింగ్ కేంద్రం పరిధిలో నెలకొని ఉన్న పరిస్థితులను ముందుగానే గమనిస్తూ, ఎప్పటి కప్పుడు ఎన్నికల అధికారుల దృష్టికి తేవాలని సెక్టోరల్ అధికారులకు ఆయన సూచించారు. పోలింగ్ రోజున ఓటింగ్ శాతాన్ని వెంట వెంటనే అందించాలని, పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక వసతులు ఉన్నది లేనిది పరిశీలించి ఏర్పాట్లకు చర్యలు చేపట్టాలని సూచించారు. అంతకుముందు ఈవీఎం, వీవీ ప్యాట్, బ్యాలెట్ పేపర్, మాక్ పోలింగ్, పిన్ సీల్ వినియోగం, సెక్టోరల్, మాస్టర్ ట్రైనర్ల విధులు బాధ్యతలు , తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్, జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే, సికింద్రాబాద్ కంటోన్మెంట్ సీఈఓ మధుకర్ నాయక్, ఎన్నికల అదనపు కమిషనర్ అలివేలు మంగతాయారు, సెక్టోరల్ అధికారులు, జిల్లాస్థాయి, నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్లు, తదితరులు పాల్గొన్నారు.

సరుకుల తూకాల్లో మోసాలు

- సామాజికవేత్త ఆర్‌ఏ వినోద్ కుమార్

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

గోషామహల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని కిరాణా షాపుల్లో, డిపార్ట్ మెంటల్, ప్రొవిజనల్ స్టోర్స్, మాల్స్‌లో తోపుడుబండ్లపై పండ్లు అమ్మే వ్యాపారులు తూకాల్లో వినియోగదారులను మోసగిస్తున్నారని సామాజికవేత్త ఆర్‌ఏ వినోద్ కుమార్ ఆరోపించారు. శనివారం సుల్తాన్ బజార్‌లో ఆయన మాట్లాడుతూ.. కొందరు అవినీతి వ్యాపారులు వినియోగదారులను సరుకుల తూకాల్లో మోసగిస్తున్నారని, మరి కొందరు వ్యాపారులు కాలం చెల్లిన, నాసి రకం వస్తువులు, ఆహార పదార్థాలను అమ్ముతున్నారని తెలిపారు. సివిల్ సప్లై, ఆహార కల్తీ నియంత్రణ అధికారులు, విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ అధికారుల పర్య వేక్షణ లోపం, నిర్లక్ష్యం, వైఫల్యంతో ఎలాంటి ఆకస్మిక దాడులు చేయక పోవడంతో వ్యాపారులు అవకతవకలు, అక్రమాలకు పాల్పడు తున్నారని అన్నారు, దీనిపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వినియోగదారులను మోసం చేస్తూ, ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడే వ్యాపారులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో ఫుడ్ కంట్రోలర్ అధికారులు తనిఖీ చేయాలన్నారు. ప్రజలు తినే ఆహార పదార్థాల కల్తీపై తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.



ఏజీపీ హంసువర్మకు శుభాకాంక్షలు

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఏజీపీగా హంసువర్మను ప్రభుత్వం నియమించిన సందర్భంగా ఆయనను క్రిస్టియన్ మైనార్టీ నాయకులు గోస్ సులేమాన్ ,ఆర్ ఏ వినోద్ కుమార్ తదితరులు కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

పార్టీ ఫిరాయింపులకు పాల్పడడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

- భారత లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు తరుచు పార్టీలు మారు తూ పార్టీ ఫిరాయింపులకు పాల్పడడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు వంటిదని భారత లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు అన్నారు. అధికారంలో ఉన్న పార్టీలోకి నాయకులు తరుచు మారడం వల్ల ప్రజలు ఛీదరిం చుకుంటున్నారని, రాజకీయాలు అంటే విలువలు లేకుండా పోయిందని, ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని తెలిపారు. సమయం వచ్చినప్పుడు ఫిరాయింపుదారులకు సరైన గుణపాఠం చెపుతారని ఆయన హెచ్చరించారు. ఈ ఫిరాయింపులు కొత్తగా జరగడం లేదని, ఎప్పటి నుంచో కొనసాగుతున్నాయని, ఇకనైనా వీటికి చరమగీతం పాడాలని ఆయన సూచించారు.

జొమాటోతో తమ ఏకీకరణను విస్తరించిన సింప్ల్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

భారతదేశపు అగ్రగామి చెక్ అవుట్ నెట్‌వర్క్, సింప్ల్ తన 1-ట్యాప్ చెక్ అవుట్‌ను జొమాటో గోల్డ్, ఇంటర్‌సిటీ లెజెండ్స్, జొమాటో ఎవ్రీడేతో ఏకీకృతం చేయడానికి ఫుడ్ ఆర్డరింగ్, డెలివరీ ప్లాట్‌ఫారమ్ జొమాటోతో తన భాగస్వామ్యాన్ని విస్తరించనున్నట్టు ఆ సంస్థ శనివారం ఒక ప్రకటనలో ప్రకటించింది. కన్వర్షన్‌లను మెరుగుపరుచుకుంటూ, ప్లాట్‌ఫారమ్‌లోని ఇతర ప్రాంతాలలో వినియోగదారుడి నిలుపుదల చేయడమే కాకుండా సగటు ఆర్డర్ విలువను పెంచుతూ దేశవ్యాప్తంగా మిలియన్ల మంది కస్టమర్‌లకు సౌలభ్యాన్ని మెరుగుపరచడానికి ఇది ఉద్దేశించారు. ఈ విస్తరణ కస్టమర్‌ల కోసం సౌకర్యవంతంగా, మెరుగైన ఆహారాన్ని అందించడమనే జొమాటో విశాల దృక్పథానికి అనుగుణంగా ఉందన్నారు. ఈ అనుసంధానాల ద్వారా మిలియన్ల కొద్ది కొత్త వారు, ఇప్పటికే ఉన్న కస్టమర్‌లు జొమాటోలో సింప్ల్ 1-ట్యాప్ చెక్ అవుట్‌ని అనేక అవసరాలను తీర్చడానికి ఉపయోగించాలని భావిస్తుంది. తద్వారా రెండు కంపెనీలకు సేవ చేయదగిన వినియోగదారు వేదిక విస్తరిం చబడుతుంది. 2017 నుండి ఆరేండ్లలో జొమాటోలో సింప్ల్ 100 మిలియన్ల చెక్ అవుట్‌లను అధిగమించినందున ఇది ప్రాముఖ్యతను సంతరించుకుంది. చెక్‌అవుట్ దశలో సౌలభ్యం కోసం బలమైన వినియోగదారు ప్రాధాన్యతను సూచిస్తుంది. మెట్రో టైర్-1, 2 నగరాల్లోని కస్టమర్‌ల నుండి ఆర్డర్‌ల ఫ్రీక్వెన్సీతో పాటు ఆన్‌లైన్ కు వెళ్లే టైర్-3 నగరాల వెలుపల పెరుగుతున్న కస్టమర్ల ద్వారా ఇది నడపబడుతుంది. సింప్ల్ 1-ట్యాప్ చెక్ అవుట్‌తో ఆన్‌లైన్‌లో సౌలభ్యాన్ని కోరుకునే కస్టమర్ల సంఖ్య పెరుగుతున్నందున, రెండు కంపెనీలు రాబోయే రెండేండ్లలో తమ కస్టమర్ బేస్‌ను గణనీయంగా పెంచుకోవాలని భావిస్తున్నాయి



బీజేపీ కోఆర్డినేటర్ల సమావేశంలో లక్ష్మణ్

నవతెలంగాణ - ముషీరాబాద్

లోక్ సభ ఎన్నికల కార్యాచరణ ప్రణాళిక సమీక్ష లో భాగంగా బీజేపీ ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్ బూత్ సమన్వయకర్త(కోఆర్డినేటర్)ల సమావేశం శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షులు,రాజ్య సభ సభ్యులు డా. కె. లక్ష్మణ్ , గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ హాజరై బూత్ కోఆర్డినేటర్‌లకు ఎన్నికల కార్యాచరణ పై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి పూస రాజు, సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ ,సీనియర్ నాయకులు టి.గోపాల్, శ్రీకాంత్,దామోదర్, ఉమేష్ మరియు పలువురు నేతలు పాల్గొన్నారు.

నాంపల్లి క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ మెంబర్‌గా ఎన్.కుమార్

- అభినందనలు తెలిపిన ఐలు రాష్ట్ర కమిటీ



ఈనెల 28న జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికలలో నాంపల్లి మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టు ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్. కుమార్ మూడో స్థానంలో నిలిచారు. అయితే 28 వ తేదీన జరిగిన ఓట్ల లెక్కింపులో అవకతవ కలు జరిగాయని, ఆ రోజు 8వ స్థానంలో విజయం సాధించినప్పటికీ అధికారుల కు పిర్యాదు చేసి తిరిగి ఓట్ల లెక్కింపు కోసం పిర్యాదు చేశారు. కాగా శనివారం నిర్వహించిన ఓట్ల లెక్కింపు లో మూడో స్థానంలో విజయం సాధించారు. గత లెక్కింపులో ఓడిపోయిన సభ్యుడు సైతం గెలవడం కోసమెరుపు.

కుమార్ గెలుపు పట్ల ఐలు అభినందనలు

నాంపల్లి క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలలో విజయం సాధించిన న్యాయవాది ఎన్ కుమార్ కు ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ అభినందనలు తెలిపింది. రాష్ట్ర కార్యదర్శి కె.పార్థ సారథి ప్రకటన విడుదల చేస్తూ నిజాయితీగా నిబద్ధతతో న్యాయవాదిగా పనిచేస్తూ కక్షిదారుల అవసరాలే తన అవసరాలుగా పరిగణిస్తూ ఉండే కుమార్ విజయం సాధించడం మంచి పరిణామమని తెలిపారు. హైదరాబాద్ జిల్లా కమిటీలో పనిచేస్తూ ఐలు నిర్వహించే అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడంతో పాటు అందరినీ భాగస్వాములుగా చేయడంలో కుమార్ ముందుంటారని తెలిపారు. అలాగే వృత్తిలో, యూనియన్ అభివృద్ధిలో పాలుపంచుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



- చెత్తను రోడ్లపై వేయకూడదు
- జీహెచ్ఎంసీ శానిటరీ సూపర్వైజర్ గోవర్ధన్

నవతెలంగాణ-ముషీరాబాద్

చెత్తను రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వెయ్యకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జీహెచ్ఎంసీ శానిటరీ సూపర్వైజర్ గోవర్ధన్ అన్నారు. ముషీరాబాద్ లోని పలుబస్తీలో రోడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు జీహెచ్ఎంసీ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ శానిటరీ సూపర్వైజర్ గోవర్ధన్ మాట్లాడుతూ. ప్రతి బస్తీలో ప్రజలు తమ ఇండ్లలో చెత్తను చెత్త తరలించే ఆటో వాళ్లకు మాత్రమే ఇవ్వాలన్నారు. చెత్తను రోడ్లపై వేస్తే అంటు వ్యాధులు ప్రబలుతాయని తద్వారా చిన్నారులు అస్వస్థకు గురవుతారని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని జీహెచ్ఎంసీ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

నేషనల్ బిజినెస్ లీడర్ అవార్డులు ప్రదానం

- 60 మంది పారిశ్రామిక వేత్తలకు అందజేత
- ట్యాక్స్ ఫిల్లింగ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలోని పారిశ్రామిక రంగాల్లో ప్రతిభ చాటుతున్న 60 మంది అత్యుత్తమ పారిశ్రామికవేత్తల విజయాలను కీర్తిస్తూ ట్యాక్స్ ఫిల్లింగ్ ఇండియా నేషనల్ బిజినెస్ లీడర్ అవార్డుల వేడుకను హైటెక్ సిటీలోని టీ-హబ్‌లో నిర్వహించింది. టాక్స్ ఫిల్లింగ్ ఇండియా, నేషనల్ బిజినెస్ లీడర్ అవార్డ్స్ వ్యవస్థాపకుడు చల్లూరి శ్రీనివాస్, వరల్డ్ ఎన్విరాన్మెంట్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూఈఓ) వ్యవస్థాపకుడు సీహెచ్ వీరభద్ర సహకారంతో వారి వారి సంబంధిత రంగాల్లో విశేషమైన నాయకత్వం, అంకిత భావాన్ని ప్రదర్శించిన ప్రతిభావంతులైన వ్యక్తులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి చంద్రకుమార్, తెలంగాణ ఆదాయపు పన్ను కమిషనర్ జీవన్‌లాల్ లవిడియా, సీఐఎస్ఎఫ్ కమాండో శిప్రా శ్రీవాత్సవ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్, మల్లారెడ్డి నారాయణ హెల్త్‌సిటీ డైరెక్టర్ డాక్టర్ ప్రీతిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గౌరవ విశిష్ట అతిథులుగా హరి ఎప్పనపల్లి, విమలక్క, ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కె.సుజాత, మిసెస్ యూనివర్స్ ఇంటెలిజెన్స్-2017, ఫ్యాషన్, ఫిట్‌నెస్ కోచ్ అభిమాణిక, సుధా జైన్ హాజరయ్యారు.

అవార్డులు అందుకున్నవారు ఇలా..

డాక్టర్స్ ప్రాపర్టీస్ ఎండీ తమ్మినేని సత్యనారాయణ, సంకల్ప్ గ్రూప్‌కి చెందిన వీర్ విక్రమ్, పినాకిల్ ఎడ్యుకేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సత్యశ్రీ గుప్తా, వజ్ర ఈవెంట్స్ అరుణ్, మహమ్మద్ గులాం, అల్లు గోవింద రెడ్డి, జెమ్ ఓపెన్‌క్యూబ్ సీఈఓ వినోద్, బీఓఆర్ వ్యవస్థాపకుడు ప్రశాంత్, తదితరులు అవార్డులు తీసుకున్నారు.

యువకుల మధ్య తీవ్ర ఘర్షణ

- పరస్పరం దాడులు చేసుకున్న ఇరువర్గాలు
- ఉద్రిక్తతతో భయాందోళన చెందిన స్థానికులు

నవతెలంగాణ - ముషీరాబాద్

రాత్రి సమయంలో హోటల్ సమీపంలో ఇరు వర్గాలకు చెందిన యువకులు ఘర్షణకు దిగారు పరస్పరం దాడులు చేసుకుంటూ స్థానికులను భయాందోళనకు గురి చేశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రాంనగర్ మీ సేవ కేంద్రం పక్కనున్న హోటల్లో ఫాతిమా మసీద్ ప్రాంతానికి చెందిన దాదాపు 50 మంది యువకులు టాటా ఏస్ వాహనం విక్రయించగా వచ్చిన డబ్బులను పంచుకోవడంలో సంబంధిత యజమానుల చర్చించుకుంటూ ఈ సేవా సెంటర్ వద్ద గల ఒక హోటల్‌కు చేరుకున్నారు. పంపకాల్లో జరిగిన తేడాల వలన అకస్మాత్తుగా 50 మంది యువకులు ఒకరికొకరు తీవ్రస్థాయిలో ఘర్షణకు దిగారు. ఒకరికొకరు దాడులకు పాల్పడ్డారు. ఈ క్రమంలో వారంతా దాడులకు పాల్పడడంతో స్థానికులు వాహనదారులు భయభ్రాంతులకు గురయ్యారు. ఈ దాడుల్లో ఇద్దరు వ్యక్తుల తలలకు తీవ్ర గాయాలు కాగా మరికొందరికి స్వల్పంగా గాయపడ్డారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని సీసీ పుటేజీలను పరిశీలించారు. దాడులకు పాల్పడ్డవారిలో కొందరిని అదుపులోకి తీసుకున్నామని ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ నిరంజన్ చెప్పారు. పూర్తిస్థాయిలో వివరాలు సేకరించాక కేసు నమోదు చేస్తామన్నారు.

అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

నవతెలంగాణ - ధూల్ పేట్

అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని మంగళ్‌హాట్ పోలీసులు అరెస్టు చేశారు. మంగళ్‌హాట్ బలరామ్‌గల్లి ప్రాంతానికి చెందిన బాబన్ సింగ్ అక్రమంగా మద్యం విక్రయిస్తున్నాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న పోలీసులు అతన్ని పట్టుకున్నారు. అతడి వద్ద నుండి 2 కింగ్ ఫిషర్ బీర్ లైట్ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఒక లీటర్ హై రిస్క్ విస్కీ, 5 సీసాలు మాన్షన్ హౌస్ కలిపి మొత్తం 13 బాటిళ్ల స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ చట్టం పై పోలీసులు కేసు నమోదు చేశారు.

కుటుంబ కలహాల వల్ల పురుషుల ఆత్మహత్యలు

- పురుషుల హక్కుల సంఘం అధ్యక్షులు గుర్మీత్ సింగ్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

దేశ వ్యాప్తంగా ప్రతీ ఏడాది కుటుంబ కలహాల కారణంగా 90 వేల మంది పురుషులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, ఇవీ కేంద్ర ప్రభుత్వ లెక్కలు అని పురుషుల హక్కుల సంఘం అధ్యక్షులు గుర్మీత్ సింగ్ శనివారం ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో ఏ రాజకీయ పార్టీ, ప్రభుత్వాలు పురుషుల సంక్షేమం, భద్రతపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో రాజకీయ పార్టీలకు పురుషులు ఏ కారణంతో ఓట్లు వేయాలని ఆయన ప్రశ్నించారు. పురుషుల భద్రతకు ఎలాంటి చట్టాలు లేని కారణంగా వేధింపులకు, మానసిక క్షోభకు గురవుతున్నారన్నారు. భార్య, భర్తలు విడిపోతే పిల్లలను చూసుకునే అవకాశం పురుషులకు దక్కడం లేదని, న్యాయ స్థానాలను ఆశ్రయించి అప్పుడు వెళ్లవలసి వస్తున్నదని, పురుషుల కోసం ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అన్ని రాజకీయ పార్టీలు పురుషుల హక్కులపై ఎన్నికల మ్యానిఫెస్టోలో స్పష్టమైన హామీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు మహిళలకు అన్ని రంగాలలో పెద్ద పీట వేస్తున్నాయని, కానీ పురుషుల గురించి పట్టించుకోవడం లేదన్నారు.

మత విద్వేషాలు రెచ్చగొడుతున్న దుష్టశక్తుల ఆగడాలు సాగనీయం

- రజాకార్ సినిమాను బ్యాన్ చేయాలి
- ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

మత విద్వేషాలు రెచ్చగొడుతున్న దుష్టశక్తుల ఆగడాలను తెలంగాణలో సాగనీయమని, చరిత్రను వక్రీకరిస్తూ మతాల మధ్య వైషమ్యాలు సృష్టించే రజాకార్ సినిమాను బ్యాన్ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు వలీ ఉల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర డిమాండ్ చేశారు.శనివారం హిమాయత్ నగర్ లోని ఎస్.సత్యనారాయణరెడ్డి భవన్ లో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుజరాత్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో బీజేపీ ప్రజల మధ్య మత విద్వేషాలను రెచ్చగొడుతూ చీలికలు తెచ్చి అశాంతిని నెలకొల్పుతుందని, అవే విధానాలను తెలంగాణలో అమలు చేయాలని ప్రజల మధ్య మతం రంగుతో అల్లర్లు సృష్టించాలని బీజేపీ కుట్రలు పన్నుతున్నదని ఆరోపించారు. ఇలాంటి చర్యలను రాష్ట్ర ప్రజలు తిప్పికొట్టాలని, బీజేపీని రాష్ట్రం నుండి తరిమికొట్టాలని సూచించారు.ఇటీవల మేడ్చల్ జిల్లా చెంగిచర్ల ప్రాంతంలో జరిగిన ఘటన అదే కోవలోకి వస్తుందని, రెండు మతాల మధ్య వైరుధ్యాలను సృష్టించి ఘర్షణలకు బీజేపీ తెరలేపిందని ఆరోపించారు.కేవలం ఎన్నికల సమయంలోనే బీజేపీ ఈ నీచపు అకృత్యాలకు పాల్పడటం సిగ్గుచేటు అన్నారు. అదే విధంగా రజాకార్ సినిమాలో తప్పుడు చరిత్రను చూపిస్తున్నారని, అసలైన చరిత్ర పేరుతో ఈ వక్రీకరణలను చేస్తున్న కుట్రలను రాష్ట్ర యువత, ప్రజలు తిప్పికొట్టాలని, చరిత్రను వక్రీకరించే దుష్టశక్తులను భూగర్భంలో పాతరేయాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, ఆఫీస్ బేరర్స్ కునుకుంట్ల శంకర్, బిజ్జ శ్రీనివాసులు, టి.సత్య ప్రసాద్, పేరబోయిన మహేందర్, శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.

జల వనరుల పరిరక్షణకు కృషి చేయాలి

- జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో జల వనరుల పరిరక్షణకు విశేష కషి చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం కమిషనర్ శేరిలింగంపల్లి జోన్‌లోని నల్లగండ్ల లేక్‌ను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నల్లగండ్ల చెరువును సీ.ఎస్.ఆర్ పద్ధతి ద్వారా చేపట్టుకున్నందున వారితో మాట్లాడి సాధ్యమైనంత తొందరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని లేక్ అధికారులను, జోనల్ కమిషనర్‌ను ఆదేశించారు. సీ.ఎస్.ఆర్ ద్వారా చేపట్టే పనులను కమిషనర్ ఈ సందర్భంగా పరిశీలించారు. స్లూస్ పనులను, రింగ్ బండ్ ఫార్మేషన్ పనులు పూర్తి చేసినందున మిగతా పనులు ఫెన్సింగ్, సివరేజ్ డైవర్షన్, వాకింగ్, సైకిల్ ట్రాకింగ్, ఎలక్ట్రిసిటీ, సీ.సీ టివి చెరువు చుట్టూ ఏర్పాటుకు, ల్యాండ్ స్కేపింగ్‌తోపాటు సుందరీకరణ పనులను వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన కోరారు. అంతేకాకుండా నగరంలో గల చెరువులను కాపాడేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, చెరువుల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట చీఫ్ సిటీ ప్లానర్ రాజేంద్రప్రసాద్ నాయక్‌తోపాటు జోనల్ కమిషనర్ స్నేహ శబరిష్, లేక్స్ అడిషనల్ కమిషనర్ శివ కుమార్ నాయుడు, లేక్ ఈ.ఈ నాగరాజు, అపర్ణ ఇన్ ఫ్రా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

టీవీవీపీ ఆస్పత్రుల కాంట్రాక్టు కార్మికుల సమ్మె విరమణ..

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని ఏరియా ఆస్పత్రుల్లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు అందకపోవటంతో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఏప్రిల్ 1వ తేదీ నుంచి సమ్మె చేయనున్నట్టు ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే శనివారం టీవీవీపీ ఆస్పత్రులకు బడ్జెట్ విడుదల చేశారు. ఈ మేరకు సమ్మెను విరమించాల్సిందిగా టీవీ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ చెప్పారని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ తెలియజేశారు ఒకటి రెండు రోజుల్లో కార్మికులందరికీ పెండింగ్ వేతనాలు చెల్లించే విధంగా తగు చర్యలు తీసుకుంటామని వారు యూనియన్ ప్రతినిధులకు వివరించారన్నారు. అప్పటివరకు సమ్మెను విరమిస్తున్నట్లు కమిషనర్ కు హామీనిచ్చారు. వేతనాలు విడుదల చేయడానికి కృషి చేసినటువంటి హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీకి, ఫైనాన్స్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు కు, టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



మోతిలాల్ నెహ్రూ నగర్ కాలనీలో కుల మతాలకు అతీతంగా పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గౌరవ్ శ్రీనివాస్ అధ్యక్షుడు, నీరవ్‌షా, నంగునూరి చంద్రశేఖర్, మహమ్మద్ వికారుద్దీన్, కలీమ్ మనియర్ పాల్గొన్నారు. అనంతరం కాలనీ కుటుంబ సభ్యులు అందరూ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

నవతెలంగాణ-బేగంపేట

తులసీ భవన్ స్వర్ణోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కల్చరల్



ఒస్మానియా విశ్వవిద్యాలయం ప్రాంగణంలో భక్తి సాహిత్య సాంస్కృతిక కేంద్రం తులసి భవన్ స్వర్ణోత్సవం శనివారం వైభవంగా జరిగాయి. .ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ చింతా గణేష్ పాల్గొని భక్తి సాహిత్యం ప్రచారం గత ఐదు దశాబ్దాలుగా తులసి భవన్ కేంద్రంగా ప్రదీప్ కుమార్ చేస్తున్నారని అయన కృషి విస్మరించలేమని ప్రశంసించారు. ప్రముఖ రంగస్థల నటుడు దర్శకుడు ప్రొఫెసర్ ప్రదీప్ కుమార్ అధ్యక్షత వహించిన సభలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారి శివాంగి కుమార్, ప్రొఫెసర్ వందన, తదితరులు పాల్గొనీ నాటిక పోటీలలో పాల్గొని విజేత లైన వారికి బహుమతులు అందజేశారు. జంట నగరాల లోని కళాశాలలకు చెందిన విద్యార్థులు నాటిక పోటీలలో పాల్గొన్నారు. వేదిక పై జంగయ్య గౌడ్ వెంకటాచారి,డాక్టర్ ముదిగొండ భవాని డాక్టర్ భాగ్యవతి,డాక్టర్ ఉన్నిసా బేగం తదితరులు పాల్గొన్నారు.

టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలని నిరసన



నవతెలంగాణ-ఓయూ

ఓయూలో బీఆర్ఎస్వీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో శనివారం డా.బీ.ఆర్.అంబేద్కర్ లైబ్రెరీ ఎదుట టెట్ ఫీజులను తగ్గించాలని నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి జంగయ్య మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కొక్క టెట్ పేపర్‌కి కేవలం 200 రూపాయలు ఫీజు మాత్రమే ఉండేదని, కాని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పోటీ పరీక్షల అన్నింటికీ పరీక్ష ఫీజులని ఉచితమని చెప్పిన కాంగ్రెస్ పార్టీ నేడు ఒక్కొక్క పేపర్‌కి రూ.1000 రూపాయలు పెంచడం దారుణమన్నారు. రాష్ట్రంలో ఉన్న 4 లక్షల పైన టెట్ నిరుద్యోగ అభ్యర్థులకు ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం ఉచితంగా అప్లికేషన్లను తీసుకోవాలని నిరుద్యోగుల ఓట్లతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందన్నారు. నిరుద్యోగులకు భారమయ్యే ఫీజును పెంచడం చాలా దారుణమని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరా లోచించి ఉచితంగా నిరుద్యోగ టెట్ అభ్యర్థుల అప్లికేషన్లు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీరాష్ట్ర కార్యదర్శి జంగయ్య, నాగరాజు యాదవ్, మిథున్, నాగేందర్, శ్రావ్య, విజయ్, బాలు, కృష్ణ, సాయి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్వీ నేతలు చేసిన ఆరోపణలను ఖండిస్తున్నాం

- గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్

నవతెలంగాణ-ఓయూ



గత కొన్ని రోజులుగా బీఆర్ఎస్వీ నాయకులు నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.భీమానాయక్‌పై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ప్రకట నలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గిరిజన బిడ్డను ఘన చరిత్ర గల నిజాం కళాశాలకు ప్రిన్సిపాల్‌గా చూడలేని, ఓర్వలేని కొంతమంది వ్యక్తులు ఎలాంటి ఆధారాలు లేకుండా సినిమా షూటింగ్ పేరుపై డబ్బులు తీసుకున్నారని దుష్ప్రచారం చేస్తున్నారని, వాస్తవాలు గ్రహిం చకుండా కావాలని గిరిజన ప్రొఫెసర్‌పై బురదజల్లే ప్రయత్నం తగదని హెచ్చరి స్తున్నట్టు చెప్పారు. ఈ విషయంపై ప్రిన్సిపాల్‌తో మాట్లాడా మని, వారు జరిగిన సంఘటనపై ఓయూ ఉన్నత అధి కారులకు తెలియజేసినట్లు తెలిపారు. నిజంగా అక్రమాలు జరిగితే ఓయూ అధికారులు కమిటీ వేసి వాస్తవాలను తెలియజేయాలని కోరుతున్నామని శరత్ నాయక్ తెలిపారు.

హై కమాండ్ మాట మేము వింటాం.. మా బాధను వారు వినాలి..



- గజ్జల కాంతం, పిడమర్తి రవి

నవతెలంగాణ-బంజారాహిల్స్

కాంగ్రెస్ పార్టీ హైకమాండ్‌ను మేము గౌరవిస్తున్నామని, తెలంగాణ రాష్ట్రంలో 70 నుంచి 80 శాతం మాదిగలు బాధను కాంగ్రెస్ పార్టీ అర్థం చేసు కొని, జనాభా దామాషా ప్రకారం వారికి పార్లమెంటు స్థానాలు కేటా యిం చాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు గజ్జల కాంతం, పిడమర్తి రవిలు కోరారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ అంబేద్కర్ ప్రవేశపెట్టిన రిజర్వేషన్ ఒకే కుటుంబానికి లబ్ధి చేకూర్చే విధంగా ఉండకూడదని, దళిత కుటుంబాల్లోనే అట్టడుగు వారికి కూడా లబ్ధి చేకూర్చాలని తెలిపారు. రిజర్వేషన్లు అట్టడుగు వారికి అందుతేనే ఆర్థికంగా ఎదుగుతారన్నారు. పెద్దపల్లి కంటోన్మెంట్ సీట్లు మా దిగలకు ఇవ్వాలన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని కావాలని మాదిగల కోరు కుంటున్నారని, అందుకు కట్టుబడి మాదిగలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలి పించారన్నారు. సోనియాగాంధీ రాహుల్ గాంధీ మల్లికార్జున్ ఖర్గే చొరవ తీసుకొని కంటోన్మెంట్ సీటు పెడమర్తి రవికి ఇవ్వాలన్నారు. ఉస్మానియా విద్యార్థి నాయకులు ఉద్యమకాలంలో పనిచేశారనీ పెద్దపల్లి కూడా ఓ సామాన్య కార్యకర్తకు కేటాయించాలని ముఖ్యంగా తెలంగాణ ఉద్యమ సమయంలో అన్ని జాతులను ఏకం చేసి పోరాడిన గజ్జల కాంతంకు ఇవ్వాలన్నారు. ఇదే విష యంపై గత రెండు రోజులుగా మాదిగ కులాలు ఢిల్లీలో ధర్నా చేస్తున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ నాయకులు వెంకటస్వామి కుటుంబానికి సీట్లు కేటాయించి మాదిగ జాతికి అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఊట్ల వరప్రసాద్, ఒక్కలగడ్డ చంద్రశేఖర్, దేవరకొండ నరేష్, జోగు గణేష్ మీసాల మహేష్,తెడ్డు గంగారాం ,శ్రీనివాస్, కూరపటి సుదర్శన్ పాల్గొన్నారు.

వందే భారత్ సినిమా బృందానికి అభినందన సత్కారం

నవతెలంగాణ-కల్చరల్



కళారత్న మూవీస్ నిర్మాణంలో ప్రముఖ మేజిషియన్ మల్లం రమేష్ నిర్మించి దర్శకత్వం వహించిన వందే భారత్ సినిమా బృందానికి అభినందన సత్కారం శ్రీ త్యాగరాయ గాన సభ ప్రధాన వేదిక పై ప్రముఖ సాంస్కృతిక సేవా సంస్థ కళా నిలయం నిర్వహణలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలీస్ ఉన్నతాధికారి దార్ల కాళీదాస్ పాల్గొని మాట్లాడుతూ అధ్యాపక వృత్తి లో మంచి విద్యార్థుల ను సమాజానికి అందించే రమేష్ యువత కు ఉత్తమ సందేశం అందించాలని వందే భారత్ సినిమా తీశారన్నారు. ఇటువంటి సినిమా తీయటానికి సాహసం కావాలని రమేష్ ధైర్యంతో తాను చెప్పదలచుకున్న అంశాన్ని సూటిగా నిర్మొహమాటంగా సినిమాలో చెప్పారని అభినందించారు.. అధ్యక్షత వహించిన సంఖ్య శాస్త్రవేత్త దైవజ్ఞ శర్మ మాట్లాడుతూ సినిమా శక్తి వంత మాధ్యమం అన్నారు రమేష్ సమాజం పట్ల నిబద్ధత వున్న గొప్ప మనసు వున్న కళాకారుడు ధనం లేకున్నా సంకల్ప బలం తో సినిమా వందే భారత్ తీశారని కొని యాడరు సినిమా తీయటం వొక ఎత్తు అయితే విడుదల చేయటం మరింత కష్టమైన విడుదల చేశారనీ అన్నారు..దర్శకుడు మల్లం రమేష్ మాట్లాడుతూ నేటి పరిస్థితులు అవగాహనతో సమాజానికి ముఖ్యం యువతలో ఆలోచన కలిగించేందుకు వందే భారత్ సినిమా తీశానని ఇందులో నటించిన వారు చాలా మంది కొత్త వారేనని వారి సహకారం మరువలేనిది అన్నారు. ప్రముఖ నటుడు సుమన్ సుబ్బరాయ శర్మ వంటి వారు సినిమాలో నటించి సహకరించారని తెలిపారు. లాభాలు కోసం సినిమా తీయలేదనీ చెప్పారు.ఈ సందర్భంగా ఛత్రపతి శివాజి స్ఫూర్తి పురస్కారాలు వివిధ రంగ ప్రముఖులకు బహుకరించారు సురేందర్ పుష్ప కార్యక్రమం పర్యవేక్షణ చేశారు తొలుత బాలలు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

ట్రాఫిక్ రద్దీ నివారణకు చర్యలు తీసుకోవాలి

- సమన్వయంతో సిబ్బంది పనిచేయాలి
- వివిధ శాఖల అధికారులకు ట్రాఫిక్ డీసీపీ సుబ్బరాయుడు సూచన

నవతెలంగాణ-బేగంపేట్

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ నివారణకు ఆయా శాఖల అధికారులు కలిసి సమన్వయంతో పనిచేయాలని ట్రాఫిక్ డీసీపీ సుబ్బరాయుడు సూచించారు. శనివారం ట్రాఫిక్ అదనపు డీసీపీ రంగారావు, ఏసీపీ శంకర్ రాజు , ఇన్‌స్పెక్టర్లు వెంకట రాములు, ఉప శంకర్, ఆర్టీసీ ఆసిస్టెంట్ మేనేజర్ విజయకుమార్, ఆర్పీఎఫ్ ఇన్స్పెక్టర్ సరస్వత్ లతో కలిసి ఆయన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో పర్యటించి ట్రాఫిక్ నియంత్రణపై పలు సూచనలు సలహాలు అందించారు. రైల్వే స్టైషన్ పరిసరాల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో వాహ నాల రద్దీ ఎక్కువంగా ఉంటుందని దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆ యన అధికారులను ఆదేశించారు. ప్రతి రోజు వేలాది మంది ప్రయాణికుల రాకపోకలతో రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో అధికారులందరూ సమ న్వయంతో పనిచేస్తే మెరుగైన ఫలితాలు ఉంటాయన్నారు. రైల్వే స్టేషన్ ఔట్ గేటు వద్ద ఆర్టీసీ



బస్సులు ముందుకు వచ్చి మలుపు తీసుకోకుండా చూడాలని, ఎక్కువ సమయం వేచి చూడటం వలన వెనుక వైపు బస్సులు బారులు తీరి ట్రాపిక్‌కు ఇబ్బందులు కలిగిస్తున్నాయని ఆ యన చెప్పారు. ఆర్టీసీ డ్రైవర్లకు, సెట్విన్ డ్రైవర్లకు కూడా అవసరమై తే ఒకమారు శిక్షణ అందించాలని సూచించారు. ఆల్ఫాహొటల్ ఎదురుగా రెండు వైపుల నుంచి ఆటోలు వస్తు ండటంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడు తుండటంతో ఒక వైపు మాత్రమే అను మతించాలని ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు. అలాగే అక్కడ ఉన్న ద్విచక్ర వాహనాల పార్కింగ్ రోడ్డును ఆక్రమించి ఏర్పాటు చేసిన ఆక్రమణలను తొలగించాలని ఆదేశించారు. ఫుట్‌పాత్ వ్యాపారులు కూడా పుట్‌పాత్, రోడ్డు ను ఆక్రమిం చకుండా తమకు కేటా యించిన స్థలాల్లో మాత్రమే వ్యాపారాలు నిర్వ హిం చుకునేలా చూడాలని చెప్పారు. రైల్వే స్టేషన్ లోపల ప్రయాణికులను తీసుకుని వచ్చే వాహనాలు వేగంగా భయటకు వెళ్లేలా చూడాలని ఆర్పీఎఫ్ పోలీసులకు సూచించారు. అలాగే ఇంకా ఎలాంటి చర్యలు తీసుకుంటే ఆహణదారులకు సాఫీ ప్రయాణం, మెరుగైన ఫలితాలు ఉంటాయో ఆలోచించాలని ఆయన అధికా రులను కోరారు.

సీఐటీయూలో చేరికలు

- టీఆర్ఎస్‌కేవీ నుంచి సీఐటీయూలో చేరిన ఆటో యూనియన్ నాయకులు



నవతెలంగాణ-బేగంపేట్

సీఐటీయూ చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై సికింద్రాబాద్‌లోని వివిధ ప్రాంతాలకు చెందిన ఆటో డ్రైవర్లు, సికింద్రాబాద్‌లోని ఆల్ఫా హెూ టల్స్ వద్ద ఉండే టీఆర్ ఎస్‌కేవీ ఆటో యూనియన్ నాయకులు సీఐటీ యూలో చేరారు.సికింద్రాబాద్ జోన్ కార్యదర్శి టి.మహేందర్ ఆధ్వర్యంలో సీఐటీయూ నగర కార్యదర్శి ఎం.వెంకటేష్ వారికి సభ్యత్వం ఇచ్చి సాద రంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ కేంద్ర ప్రభుత్వం రోడ్ సేఫ్టీ బిల్లును తీసుకొచ్చి కార్మికులను అనేక రకాల బాధలకు గురిచేయాలని ప్రయత్నం చేస్తోందని, మతం పేరుతో రాజకీ యాలను చేస్తూ కార్మికుల మధ్య ఐక్యత లేకుండా విచ్ఛిన్నం చేసే ప్రయ త్నం చేస్తోందని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా కార్మికులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదని, నేడు రాష్ట్రంలో మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పిం చడంతో ఆటో డ్రైవర్లకు గిరాకీలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్స్‌ను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఆటో డ్రైవర్లను ట్రాఫిక్ పోలీసులు అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, పోలీసుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఏఐఆర్ టీడబ్ల్యుఎఫ్ నగర కార్యదర్శి కె.అజయ్ బాబు,సికింద్రాబాద్ కార్యదర్శి టి మహేందర్‌లు మాట్లాడుతూ నగరంలో ఆటో డ్రైవర్ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అనేకమంది ఆటోడ్రైవర్లకు ఆటో స్టాండ్స్ లేకపోవటం వలన అనేకరకాలుగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ట్రాఫిక్ పోలీసులు వారిని చలానాల పేరుతో వేధించడం దుర్మార్గమని, వారికి ఆటో స్టాండ్స్ ఏర్పాటుకు అవకాశం కల్పించి వారికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశా రు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు, ఉత్తమ్‌కుమార్, రాబర్ట్, మహేష్, సతీష్, రమేష్, వేంకటేశ, మహమ్మద్ రహీం, రాము, ఎల్లయ్య, శామ్, ఇబ్రహీం, సలీం, వేంకటేష్, సురేందర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బంజారాహిల్స్ డివిజన్ పరిధిలో సర్ఫరాజ్ ఖాన్ ఆధ్వర్యంలో శనివారం ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం జూబ్లీ హిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ పాల్గొని మాట్లాడుతూ తన డివి జన్ పరిధిలో జరిగే కార్యక్రమాలను విజయవంతంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్, హుజురాబాద్ ఎంఎల్ఎ కౌశిక్‌రెడ్డిలు పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు



తెలిపారు.బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఘనంగా ముగిసిన శిక్షణ తరగతులు



- పాల్గొన్న పీజీ, పీహెచ్డీ విద్యార్థులు

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొ.టి.నవనితరావు సిఎఫ్ఆర్డీ వారి ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా ఓయూ సిఎఫ్ఆర్డీ కార్యాలయం(పీటీఎస్ఆర్- సీఎఫ్ఆర్డీ)లో "హెచ్‌పిఎల్‌సి, యువి-విజుబుల్ స్పెక్ట్రోస్కోప్, ఎఫ్‌టీఐఆర్ టెక్ని క్స్" అనే అంశంపై డిబిటి-బిల్డర్ వారి ఆర్థిక సహకారంతో మూడు రోజుల శిక్షణా కార్యక్రమం ఘనంగా ముగిసింది. ఈ మూడు రోజుల శిక్షణ తరగతులో హై పెరఫార్మెన్స్ లిక్విడ్‌క్రోమాటోగ్రఫీ(హెచ్‌పీసీఎల్) యువి, విజుబుల్ స్పెక్ట్రోస్కోపీ, ఫోరియర్ ట్రాన్స్‌ఫార్మేషన్ ఫ్రారెడ్ స్పెక్ట్రోస్కోపీ (ఎఫ్‌టీఐఆర్) పద్ధతులపై శిక్షణ అందజేశారు.ఈ శిక్షణ అంశంపై సంబంధిత నిపుణులు ప్రసంగించారు. పాల్గొన్న పీజీ, పీహెచ్డీ విద్యార్థులు అనేక సందేహాలు అడిగి నివృత్తి చేసుకు న్నారు. విద్యార్థులను వారి విద్యా వృత్తిపరమైన ప్రయత్నాలకు అవసంమైన నైపు ణ్యాలు, పరిజ్ఞానం అందజేశారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథి ఓయూ యూజీసీ స్టాఫ్ కాలేజ్ డైరెక్టర్ ప్రొ.స్మితా సిపవార్ మాట్లాడుతూ సాంకేతిక నైపుణ్యాలు, శిక్షణ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్ర మానికి గౌరవ అతిథి, న్యూఢిల్లీ జెఎన్‌యూ స్కూల్ ఆఫ్ ఫిజికల్ సైన్సెస్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎల్. రాజు చౌహాన్ మా ట్లాడుతూ రసాయన పరిశోధన, వాటి ప్రా ముఖ్యత, సాంకేతిక నైపుణ్యాలను పొందడంలో ముఖ్యమైన అంశాలపై వివరిం చారు. అదే విధంగా ఓయూ హ్యూ మన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ సెంటర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్.పి. మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో హాజరైన వారు సైంటిఫిక్ సెషన్‌లలో ప్రాక్టికల్ ట్రెనింగ్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమ కన్వీనర్ పీటీఎస్ ఆర్- పీఎఫ్ఆర్‌డీ డైరెక్టర్, ప్రొఫెసర్ సందీప్త బూర్గుల, వర్క్ షాప్‌కు హాజరైన వారిని అభినందించారు. భవిష్యత్తులో ఇటువంటి అనేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు ఆమె చెప్పారు. పీటీఎస్ఆర్- పీఎఫ్ఆర్‌డీలో ప్రయి వేట్ సంస్థలతో పోల్చితే తక్కువ ఫిజు తో విలువైన అభ్యాస అవకాశాలను అందించాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆమె చెప్పారు. ఈ 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఫిట్ హైదరాబాద్ కోసం 10కే రన్



నవతెలంగాణ-బంజారాహిల్స్

నగర యువతలో ఫిట్‌నెస్‌పై అవగాహన కల్పించేందుకు ఆదివారం ఉదయం నెక్లెస్ రోడ్‌లో 10కే రన్ నిర్వహిస్తున్నట్లు పల్లవి ఫౌండేషన్ సీఈవో మల్క యశస్వి తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన శనివారం ఆవిష్కరించారు. ఆయన మాట్లా డుతూ పల్లవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్ట్రీట్ కాజ్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఇతర ప్రముఖులు హాజరవుతారన్నారు. ఫౌండేషన్ తరపున తమ వంతుగా సమాజానికి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇటీవల లక్ష మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్యాడ్స్, ఇతర స్టేషనరీ అందిం చామన్నారు. తన తండ్రి మల్క కొమరయ్య స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

కార్మిక వ్యతిరేక ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పాలి

- నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ)

నవతెలంగాణ-బంజారాహిల్స్

రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కార్మిక వ్యతిరేక బీజేపీ ప్రభుత్వాన్ని ఓటు అనే ఆయుధంతో గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని హైదరాబాద్ నిమ్స్ కాంట్రాక్ట్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్ పిలు పునిచ్చారు. శనివారం పంజాగుట్టలోని నిమ్స్ ఆసుపత్రి ఆవరణలో మధ్యాహ్న భోజనం సమయం తర్వాత నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో కార్మిక వ్యతిరేక బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని కార్మిక వర్గానికి పిలుపు నిచ్చారు. కార్మికులకు ప్రస్తుతం ఉన్న 8 గంటల పని దినాన్ని తొలగించి బీజేపీ ప్రభుత్వం 12 గంటలు పని దినం ప్రవేశపెట్టిందని, నిత్యావసర ధరలు పెంచి కార్మికుల నడ్డి విరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. సిబిఐ, ఈడి, ఐటి వంటి సంస్థలను తమ సొంత ప్రయోజనాలకు ఉపయోగించుకుంటూ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తుందని విమర్శి మరోసారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు కార్మికులకు ఎలాంటి హక్కులు ఉండవని రాజ్యాంగాన్ని రద్దు చేసే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు. యూనియన్ అధ్యక్షులు ఎం.వెంకటేష్ మా



ట్లాడుతూ నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలను సవరిస్తూ విడుదల చేసిన 73 షెడ్యూల్డ్ పరిశ్రమల ప్రీమినిలరీ నోటిఫికేషన్‌లో కనీస వేతనం చాలా అన్యాయంగా నిర్ణయించారన్నారు. ఈ నోటిఫికేషన్ పెట్టు బడిదారులకు, యజమానులకు ఉపయోగం తప్ప కార్మికులకు ఎలాంటి ప్రయో జనం లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 73 షెడ్యూల్ పరిశ్రమల కనీస వేతనాల జీవోలను సవరించి కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణ యించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో ప్రధాన కార్యదర్శి ఇ.నరసింహతో పాటు సభ్యులు పాల్గొన్నారు.

మానవుల ఎదుగుదలకు కారణం పక్షులు జంతువులే : ఎస్ఎఫ్‌డీ

నవతెలంగాణ-ఓయూ

ఓయు ఆర్ట్స్ కళాశాల వద్ద సకోర అభియాన్ కార్యక్రమాన్ని స్టూడెంట్స్ ఫర్ డెవలప్మెంట్ (ఎస్ఎఫ్‌డీ) ఉస్మానియా యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్‌డి జాతీయ కన్వీనర్ మయూర్ జావేరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మయూర్ జావేరి మాట్లాడుతూ ఈ ప్రపంచంలో సకలకోటి జీవరాసులు జీవించే స్వేచ్ఛ ఉందని, ఈ భూమి మీద ఉన్న సకలకోటి జీవరాసులు వాటి పని అవి చేసుకుంటూ జీవిస్తూ ఉంటాయి. కానీ మనుషులు అలా కాకుండా ప్రతి ఒక్క దానిని నాశనం చేయడానికి పూనుకున్నట్టుగా వ్యవహరి స్తున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. సకోర అభియాన్ అంటే పక్షులు , జంతు వులతో మిత్రుత్వం చేయడమని అర్థం. ఈ వేసవికాలంలో గ్రామాల్లో పట్టణాల్లో వీధుల్లో ఉండే చిన్న చిన్న పక్షులు, కొన్ని జంతువులు కనీసం తాగడానికి నీరు లేక అల్లాడుతూ నీరు లేకపోవడంతో మరణించే అవ కాశం ఉందని, అలాంటి పక్షులకు జంతువులకు నీళ్లను ఆహారాన్ని అందిం చి ఆ జీవులను రక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదని స్టూడెంట్స్ ఫర్ డెవలప్‌మెంట్ నేతలు చెప్పారు. ఎస్ఎఫ్‌డీ స్టేట్‌కో కన్వీనర్ ధరవత్ కోతి మాట్లాడుతూ ఒకప్పుడు మానవులు అభివృద్ధి చెందడానికి ఈ పక్షులు జంతువులే కారణమని, ఈ పక్షుల గూడు నిర్మాణాన్ని చూసే



గూడు కట్టుకోవడం పక్షులు సాయంత్రం పూట వెళ్లి నది ఒడ్డున నీళు తాగడానికి వెళ్లేవని, వాటిని చూసి నీటి మార్గాన్ని కనుగొనడం జరిగిందన్నారు. పక్షులు, జంతువులు నేడు అంతరిస్తున్నాయంటే రాబోవు కాలంలో మాన వులు అంతరించే అపాయం కూడా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మహానగర ప్రముఖ్ రామకృష్ణ, ఎస్ఎఫ్‌డి ప్రాంత ప్రముఖ్ స్వామి, ఎస్ఎఫ్‌డి ప్రాంత కన్వీనార్ చంద్రశేఖర్, కోకన్వీనర్లు ప్రదీప్, గోపాల్, విద్యానగర్ విభాగ్ కన్వీనర్ పృథ్వీ,స్టేట్ అల్ యూనివర్సిటీస్ కన్వీ నర్ జీవన్,స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబెర్స్ శ్రీహరి, యూనివర్సిటీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాన్ఫిడెన్షియల్ సెక్షన్ అడిషినల్ కంట్రోలర్‌గా ప్రొ. కృష్ణంరాజు

నవతెలంగాణ-ఓయూ



ఉస్మానియా విశ్వవిద్యాలయం టెక్నాలజీ కళాశాల కెమిస్ట్రీ విభా గం ప్రొ.కృష్ణంరాజు కీలకమైన బాధ్యతలు స్వీకరించారు. గతంలో నిజాం కళశాల ఐక్యూఏసి కో ఆర్డినేటర్, ఓయూ పరీక్షల విభాగం బీఏ, బీఎస్సీ ఆడిషినల్ కంట్రోలర్‌గా, పని చేశారని తెలి పారు. అ అనుభవంతో ఓయూ పరీక్షల విభాగం కాన్ఫిడెన్షియల్ విభాగం ఆడిషినల్ కంట్రోలర్‌గా నియమితులయినట్లు, శనివారం సాయంత్రం బాధ్యతలు స్వీకరిం చనున్నట్లు ఈ సందర్భంగా ప్రొఫెసర్స్ తెలిపారు. అనంతరం ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలియజేస్తు, అభినందించారు.

నవతెలంగాణ
హైదరాబాద్
HMDA
ఆదివారం | మార్చి 31, 2024 | www.navatelangana.com

వాహన తనిఖీల్లో రూ. 5 లక్షలు సీజ్



నవతెలంగాణ-ముషీరాబాద్

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో దోమలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని హిమయత్ నగర్ వై జంక్షన్ వద్ద ఏసీపీ మొగులయ్య, దోమలగూడ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి వాహన తనిఖీలు నిర్వహించగా విజయభాస్కర్ అనే వ్యక్తి ఎటువంటి పత్రాలు లేకుండా రూ.5 లక్షలను తరలిస్తుండడం

'నేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి'

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రస్తుతం సిరిసిల్లలో నేత కార్మికులు ఎదుర్కుంటున్న దుర్భర పరిస్థితిలను ప్రభుత్వం మానవతా దృక్పథంతో పరిష్కరించాలని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ సీఎం రేవంత్ రెడ్డిని అభ్యర్థించారు. గత ప్రభుత్వ హయాంలో బతుకమ్మ చీరల పేరిట కొంతమంది మాస్టర్ వీవర్లకు లబ్ధి చేకూర్చే విధంగా గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో నేడు నేత కార్మికులు పనిలేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. బతుకమ్మ చీరల పేరిట నెలకొని ఉన్న రూ. 270 కోట్ల బకాయిలను, చేనేత సహకార సంఘాలకు చెల్లించాల్సిన రూ. 9 కోట్ల ప్రభుత్వం వెంటనే చెల్లించి కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాజకీయ కారణాలతోనే ప్రస్తుతం సిరిసిల్లలో కష్టాలను ఎదుర్కొంటున్న నేతన్నల పక్షాన కేటీఆర్ మాట్లాడడం లేదని వారి హయాంలో ఇచ్చిన ఆర్డర్లకు సంబంధించిన బకాయిలను రాబట్టడానికి ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయడం లేదని ప్రశ్నించారు. కార్మికులకు శీఘ్రగతిన ముద్ర లోన్ సదుపాయాన్ని అందజేసే విధంగా స్థానిక ఎంపీ బండి సంజయ్ కృషి చేయాలన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి నేతన్నల సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని కనుగొనే విధంగా ప్రయత్నాలను ముమ్మరం చేస్తామని తెలిపారు.

హైదరాబాద్‌పై పార్టీల ఫోకస్

- ఈ సారి సై అంటున్న మజ్లిసేతర పార్టీలు
- ఇప్పటికే బీజేపీ, తాజాగా బీఆర్ఎస్ అభ్యర్థులు ఖరారు..
- ఇంకా ప్రకటించని కాంగ్రెస్
- ముమ్మరంగా ప్రచారం



నవతెలంగాణ - ధూల్‌పేట్

ఎంతో కాలంగా ఎంఐఎం కంచుకోటగా ఉన్న హైదరాబాద్ పార్లమెంట్ స్థానానికి ఈసారి పోటా పోటీ పెరుగుతోంది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అనూహ్య మార్పులు కనబడుతున్నాయి. సాధారణంగా ఇక్కడ ఎన్నికలు ఎప్పుడూ ఏకపక్షమే అని చెప్పొచ్చు. ముస్లింలు అధికంగా ఉన్న ఈ నియోజక వర్గంలో ఎంఐఎందే ఆధిపత్యం. 1989 నుంచి ఎంఐఎం వరుసగా తొమ్మిది సార్లు హైదరాబాద్ లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించింది. సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ 1984-89 మధ్య స్వతంత్ర అభ్యర్థిగా ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. 1989 నుంచి 2004 వరకు సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ ఎంఐఎం ఎంపీగా ఉండగా 2004 నుంచి అసదుద్దీన్ ఒవైసీ హైదరాబాద్ ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

మజ్లిసేతర పార్టీలు సై

ఈ సారి మజ్లిసేతర పార్టీలు కూడా హైదరాబాద్ పార్లమెంట్ స్థానంలో సై అంటున్నాయి. దీంతో హైదరాబాద్ పార్లమెంట్ ఎన్నికలు హాట్ టాపిక్ గా మారాయి. ఈ లోక్ సభ ఎన్నికల్లో ఎంఐఎం నుంచి ఆ పార్టీ అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీనే పోటీ చేస్తారని తెలుస్తోంది. ఇక ఆయనపై భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్), భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభ్యర్థులను ప్రకటించాయి. బీఆర్ఎస్ తన అభ్యర్థిగా గడ్డం శ్రీనివాస్ యాదవ్ ను ప్రకటించగా, మాధవీలతను బీజేపీ ప్రకటించింది. కాగా కాంగ్రెస్ అభ్యర్థిని ఇంకా ప్రకటించలేదు.

పోరు రసవత్తరం

ఈ ఎన్నికల్లో హైదరాబాద్ పార్లమెంట్ స్థానంలో ఎన్నికల పోరు రసవత్తరంగా కనబడుతోంది. మజ్లిస్ పార్టీ ఇక్కడి నుంచి సులభంగా విజయం సాధిస్తామని అనుకుంటున్నప్పటికీ.. రోజు రోజుకు రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. మజ్లిస్ పార్టీని ధీటుగా ఎదుర్కోవడానికి బీజేపీతో పాటు కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంబీటీ పార్టీలు ఇప్పటికే సిద్ధంగా ఉన్నాయి. ఎన్ని పార్టీలు ఎన్నికల బరిలో ఉన్నా అటు ఎంఐఎం అధినేత, అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ, ఇటు బీజేపీ అభ్యర్థి మాధవీలత లు తమ విజయాన్ని ఆపలేరని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్య బీఆర్ఎస్ అధిష్టానం ప్రకటించిన బీఆర్ఎస్ అభ్యర్థి శ్రీనివాస్ యాదవ్ కూడా హైదరాబాద్ పార్లమెంట్‌లో గులాబీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

పోటా పోటీ..

గతంలో మజ్లిస్ పార్టీతో దోస్తానా కొనసాగించిన బీఆర్ఎస్ ఇక్కడ ఓ డమ్మీ అభ్యర్థిని ఎన్నికల బరిలోకి దింపేదని విమర్శలు ఉన్నాయి. అయితే ఈసారి అలా జరగ లేదు. బీఆర్ఎస్ నుండి గడ్డం శ్రీనివాస్ యాదవ్‌ను ప్రకటించడంతో కార్యకర్తలతో కలిసి ఆయన ప్రచారం మొదలు పెట్టారు. ఎంఐఎంకు గట్టి పోటీ ఇస్తూనే హైదరాబాద్ పార్లమెంట్‌లో గులాబీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బీఆర్ఎస్‌లోకి రావడంతో ఇక్కడ దళిత, బడుగు, బలహీన వర్గాలు ఉన్నందున తమ పార్టీకి ఆదరణ లభిస్తుందని బీఆర్ఎస్ నేతలు గెలుపు ఖాయమని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఇక ఈసారి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆ పార్టీ గాలివీస్తోందని అంటున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నుంచి కూడా ఇక్కడ బలమైన అభ్యర్థి బరిలో ఉంటారని భావిస్తున్నారు. అలీ మస్కతీని కాంగ్రెస్ పార్టీ తరపున రంగంలోకి దింపే చాన్స్ ఉందని ప్రచారం జరుగుతోంది. బీజేపీ అధిష్టానం ఇక్కడ మహిళా అభ్యర్థి మాధవీలతను రంగం లోకి దింపారు. ఆమె ప్రచారం చేస్తున్నారు. ముస్లిం వర్గానికే చెందిన ఎంబీటీ కూడా ఎన్నికల బరిలోకి దిగుతోందని తెలుస్తోంది. ఎంఐఎంకు పోటీగా ఇక్కడ ఎంబీటీ నుంచి ఆ పార్టీ అధికార ప్రతినిధి అంజదుల్లాఖాన్ పోటీ చేస్తారని సమాచారం. చివరి వరకు ఎంబీటీ పోటీ చేస్తుందా.. లేక బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం మధ్య గట్టి పోటీ ఉంటుందా చూడాల్సిందే.

పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులకు రాచకొండ సీపీ సన్మానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాచకొండ పోలీసు కమిషనరేట్‌లో వివిధ హెూదాలల్లో పనిచేసి పదవీ విరమణ పొందిన వారిని రాచకొండ సీపీ తరుణ్ జోషీ ఘనంగా సన్మానించారు. శనివారం నేరేడ్‌మెట్‌లోని పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు డీసీపీ(ట్రాఫిక్-1) రవి కుమార్, సీసీఆర్‌బీ ఎస్ఐ కే.మోహన్‌రెడ్డి, ఉప్పల్ ఉమెన్ పోలీస్‌స్టేషన్ శ్రీరామ్‌రెడ్డి, అంబర్‌పేట ఏఆర్ ఎస్ఐ డీ.యాదయ్యతోపాటు స్వచ్ఛంద పదవీవిరమణ పొందిన నాచారం పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐగా పనిచేస్తున్న జీ. రుపెందర్ రెడ్డి, అంబర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న హెడ్‌కానిస్టేబుల్ డీ. లక్ష్మా రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఉద్యోగ నిర్వహణలో సుధీర్ఘ కాలంగా అంకిత భావంతో పనిచేసి పదవీ విరమణ చేస్తున్న అధికారులకు అభినందనలు తెలిపారు. ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలని, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని సూచించారు. సమాజసేవలో పాలు పంచుకోవాలన్నారు. రిటైర్ మెంట్ డబ్బును భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని డబ్బులను ఆచితూచి ఖర్చు చేయాలన్నారు. ఈ సందర్భంగా కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ బెనిఫిట్ ఫండ్ క్రింద రూ. 30,000లతోపాటు సొసైటీ పొదుపు మొత్తాన్ని చెక్కులను సీపీ వారికి అందచేశారు. ఈ కార్యక్రమంలో సీఏఓ అకౌంట్స్ అధికారి సుగుణ, ఏసీపీ శ్రీధర్‌రెడ్డితోపాటు పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు సీ.హెచ్ భద్రా రెడ్డి, ప్రసాద్ బాబు, రంగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న ఓటీఎస్

- కమిషనర్ రోనాల్డ్ రోస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీ పరిధిలో ప్రాపర్టీ టాక్స్ ఆదివారంతో ముగియనున్నందున ఓ.టి.ఎస్ వన్ టైం సర్వీస్‌ను సద్వినియోగం చేసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ కోరారు. 31న ఆదివారం రాత్రి 12 గంటలలోపు తమ ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లించి వడ్డీ పై 90 శాతం పొందవచ్చునని కమిషనర్ తెలిపారు. శనివారం బి.ఎస్.ఎన్.ఎల్ కంపెనీ వారు తమ 140 ప్రాపర్టీ లకు సంబంధించిన రూ. 13 కోట్ల 01 లక్షల 15 వేల 464 బకాయిలు ఆన్ లైన్ లో చెల్లించినట్టు కమిషనర్ చెప్పారు. ఓటీఎస్ ద్వారా తమ బకాయిలను చెల్లించేందుకు ఒకే ఒక రోజు గడువు ఉన్నందున వెంటనే మీ బకాయిలను, మై జీహెచ్ఎంసీ యాప్, సర్కిల్ కార్యాలయంలోని సిటీజన్ సర్వీస్ సెంటర్‌లో, మీ సేవ సెంటర్‌లో గాని, బిల్ కలెక్టర్ వద్ద చెల్లించి 90 శాతం రాయితీ పొందవచ్చునని కమిషనర్ తెలిపారు. బకాయి ఉన్న వారు వెంటనే చెల్లించిన పక్షంలో నగర అభివృద్ధికి దోహదపడిన వారవుతారని తెలిపారు.

IN THE COURT OF THE HONOURABLE VI ADDITIONAL DISTRICT JUDGE,RANGA REDDY DISTRICT :: AT : KUKATPALLY
O.S. No. 98 OF 2023

Between:
B. Ashok Yadav ...Plaintiff
And
B. Bheem Rao and 56 others ... Defendants

To
43. M/s. G.P.R. Holdings, rep. by its partners,Office at H.No.8-2-684/3/15, Bhavani Nagar,Road No.12. Banjara Hills, Hyderabad
a) Sri G. Shyam Prasad Reddy, S/o. late Sri G. Ranga Reddy, aged about 48 years, occ: Partner, R/o. H.No.8-2-684/3/15, Bhavani Nagar, Road No.12. Banjara Hills, Hyderabad
b) Sri Syed Mohammed Fayaz S/o. Zainul Abedin Syed,aged about 57 years, Occ: Partner, R/o. H.No.8-2-684/3/15,Bhavani Nagar, Road No.12. Banjara Hills, Hyderabad
Sir/s,
Please take notice that the plaintiff filed the above suit against you and others for partition of suit schedule properties, which is posted on 12-04-2024 for your appearance either in person or through your counsel at 10.30AM otherwise the matter will be decided in your absence.

// BY ORDER OF THE COURT//
(K. LENIN GOUD)
Counsel for Plaintiff.

IN THE COURT OF THE HON'BLE III Addl.JUNIOR CIVIL JUDGE,AT:SANGAREDDY
O.S. No. 1483 of 2022

BETWEEN:
Smt. Ratna Rao Manduri & Another ...Petitioner/Plaintiff
And
Sri. C. Raghu Jha and Others ...Respondents/Defendants

Notice

To,
1. C. Raghujha, S/o. SS Ganesh, R/o.H.No. Plot No.221, 1-10/1/1, Ratna Rekha Mansion, Ashok nagar, Hyderabad. TS.
2.V. srinivas, S/o. V Rama Rao, age: R/o. Venkatapuram colony, near telecom quarters, Padmarao Nagar, Secunderabad.
3.G. Shilpa Reddy, D/o. G.Anand Reddy, R/o. Plot No.55, Park view enclave, Bowenpally, Hyderabad
4.G. Kavya Reddy, D/o. G.Anand Reddy, R/o. Plot No.55, Park view enclave, Bowenpally, Hyderabad

Please take notice that the above case is posted for your Appearance on 10/04/2024 before the Hon'ble court at 10-30 AM. If you fail to Appear and defend the case, the case will be decided Exparte against you.

// by Order of the Court//
M/s.P.Jaipal Reddy B.Com, LLM,
G.Krishna Swamy
M.Jyothy
Advocates
#5-2-61/3/A, Jalal Bagh, SangareddyDist
Telangana(India)-502 001
E.Mail: jaipalreddypatlolla@gmail.com
Cell: 9440003620; 9182862662

IN THE COURT OF THE HON'BLE MOTOR ACCIDENT TRIBUNAL-CUM-PRINCIPAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
M.V.O.P.NO.762 OF 2022

BETWEEN:
SABITA CHAND And others ... PETITIONERS
A N D
K.RAMBABU And others .. RESPONDENTS

To
R-3 Anil Kumar Misra,S/o Balaji Misra,Aged about 25 years, Occ: Business (Juice Center), R/o Goppanpally Thanda, Serilingampally Mandal, Ranga Reddy District.

NOTICE

The Petitioners herein had filed the above petition for compensation under Section 166 of the M.V.Act, 1988 and Rule 475/1B of A.P.M.V.Rules, 1989, R/w Section 140 (c) of M.V.Act, 1988 against the Respondents which includes you. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above O.P. and the matter is posted to 08.04.2024 at 10.30 a.m. and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/-
M.RAJ KUMAR, Advocate,
H.No.11-8-186/1193, G4, V.G.Homes Apartment, Road No.5, Sai Krishna Nagar Colony, Saroornagar, Hyderabad - 500 035

NOTICE

IN THE COURT OF THE HON'BLE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL (PRINCIPAL DISTRICT JUDGE) AT JANGAON
M.V.O.P. NO.78 OF 2021

Between:
Thipparapu Yellesh ...Petitioners
AND
Nadipelly Venkata Rama Rao & Others ...Respondents
To,

NOTICE

R1) Nadipelly Venkata Rama Rao, S/o Seetharama Rao, Aged about 46 Years, Occupation: Driver of Crime Vehicle, R/o CED Choud Ray, INC. Com 104, Inter Change PLAZA, STE-IOD, MIRC, Hyderabad.

Please take notice that the Petitioners have filed a Petition Under Sec. 166(1) A of M.V. Act, against you. The above petition is posted to 03-04-2024 for your appearance. Therefore, both you are hereby informed to appear before the Hon'ble Motor Accident Claims Tribunal (Principal District Judge) at Jangaon of Telangana State on 03-04-2024 at 10.30 A.M. without fail either in person or through an Advocate, failing which the matter will be decided in your absence.

//BY ORDER OF THE HON'BLE COURT//
SRI B. DAYAKAR REDDY, B.A.,LL.B.,
ADVOCATE - JANGAON.
CELL NO.9505551729.
JANGAON
DATE : 30-03-2024

IN THE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE RANGA REDDY DISTRICT COURTS, AT : LBNAGAR
O.S No. 807 OF 2023

Between:
NAGIREDDY SENA REDDY AND ANOTHER ...PLAINTIFFS
AND
M/S. ARCA DIAGNOSTIC AND OTHERS ....DEFENDANTSS

To,
M/S. ARCA DIAGNOSTIC, Regd Office: 5-5-165/2/GF, Plot no. 3&4, Hill colony, Vanasthalipuram, Near Panama Godowns, Hyderabad., Rep by its Authorised Signatories and Managing Partners

Take notice that the above-named Plaintiffs filed the above suit for passing the judgement and decree in their favour directing you and four others to vacate the Suit Schedule property and deliver the vacant physical possession of the Suit Schedule property to the plaintiffs and to direct the defendants to pay Rs.2,65,16,605.29 ps., payable as on 31.8.2023 along with interest at the rate of 24% per annum from the date of filing of the suit till realization; The suit in OS No. 807/2023 stands posted on 12-04-2024 for hearing and disposal. Failing which, the matter shall be heard and disposed in your absence.

//BY ORDER OF THE COURT//
Case Next data 12-04-2024
M. VENKATESWER RAO, Advocate
Office: 16-11-16/86, 1ST Floor Sripuramcolony, Malakpet, Hyderabad -
Mobile: 9394552685

IN THE COURT OF HON'BLE VI ADDL DISTRICT JUDGE AT: KUKATAPLLY
MVOP.No 22 OF 2021

BETWEEN
K.Lakshmi Kumar .....Petitioner
AND
Balaji Pavan Keer and another ..... Respondent

To
Balaji Pavan Keer , S/o Ramkumar Keer, , Age:35yrs,Occ :Business, R/oH.no 14-51,S N Colony, Ramachandrapuram, Ramachand rapuram (M),Sangareddy(D), TS

Please take notice that the above named Petitioner filed MVOP against you for Claiming Compensation and the said matter stand posted to 18-04-2024 for your appearance and counter, if any, Hence you're stands hereby directed to be appear before the above said Hon'ble court on 18-04-2024 at 10:30 A.M either in person or through an Advocate, by failing, which the matter will be decide on merits by as per procedure laid under law.

//BY ORDER OF THE COURT//
M/S NAKKA CHANDRASEKHAR
J. Gopi Tapasvi Reddy & ASSOCIATES ADVOCATES
OFF AT 1-1-21/93, RAMNARESH-NAGAR,HYDERNAGAR, KUKATPALLY(M),MECHA L/MALKAJGIRI DIST TELANGANA-85

IN THE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE RANGA REDDY DISTRICT COURTS, AT : LBNAGAR
I.A.No. 927 of 2024
IN
O.S No. 807 OF 2023

Between:
NAGIREDDY SENA REDDY AND ANOTHER ...PLAINTIFFS
AND
M/S. ARCA DIAGNOSTIC AND OTHERS ....DEFENDANTSS

To,
M/S. ARCA DIAGNOSTIC, Regd Office: 5-5-165/2/GF, Plot no. 3&4, Hill colony, Vanasthalipuram, Near Panama Godowns, Hyderabad., Rep by its Authorised Signatories and Managing Partners

Take notice that the above-named Plaintiffs filed the above suit for passing the judgement and decree in their favour directing you and four others to vacate the Suit Schedule property and deliver the vacant physical possession of the Suit Schedule property to the plaintiffs and to direct the defendants to pay Rs.2,65,16,605.29 ps., payable as on 31.8.2023 along with interest at the rate of 24% per annum from the date of filing of the suit till realization; The suit in OS No. 807/2023 stands posted on 12-04-2024 for hearing and disposal. Failing which, the matter shall be heard and disposed in your absence.

//BY ORDER OF THE COURT//
Case Next data 12-04-2024
M. VENKATESWER RAO, Advocate
Office: 16-11-16/86, 1ST Floor Sripuramcolony, Malakpet, Hyderabad -
Mobile: 9394552685

IN THE COURT OF HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT : HAYATHNAGAR
O.S. No. 215 of 2024

Between:
Smt. Ganapathi Suvarna and others ...Plaintiffs
AND
All Concerned ...Defendants

To,
All Concerned

Please take notice that the Plaintiffs have filed the above SUIT for declaration to declare them as legal heirs of Alluri Ram Reddy S/o Guru Murthy, who died on 04-02-2023 in respect of Suit Schedule Property and the same has been posted on 22-04-2024. If any person having any objection or claims, they may appear on 22-04-2024 at 10:30 AM, either in person or through advocate, Otherwise the matter will be decided basing the documents available on record.

SCHEDULE PROPERTY

All that the house bearing house No. B-380 with buildup area of 35.56 Sq.Yds or 42.33 Sq Mtrs on 150 Sq.Yds or 125.30 Sq.Mtrs in LIG Category in Phase-II, of Vanasthalipuram Residential complex, in Survey No. 201,situated at Sahebnagar Kalan Village, Hayathnagar Mandal, Ranga Reddy District, and bounded by :
North : 9Mt. vide road
South : House No. B-384
East : House No. B-381
West : House No. B-379

\\ By order of the court \\
Sri L.BHASKAR Advocate,
Flat No. 402, Ravikiran Apartments, Vinay Nagar Colony, Saidabad, Hyderabad-59
Cell : 9348303819

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: RAJENDRANAGAR
O.S.No. 83 OF 2024

Between:
1.Sadhala Surya Reddy, S/o. Late.Sadhala Sathi Reddy,Aged about:61 Years,Occ:Business,
2. Sadhala Raja Shekar Reddy,S/o. Sadhala Surya Reddy, Aged about:38 Years, Occ: Business,The Plaintiff 1 &2 are R/o.6-3-88, Reddy Colony,Shivarampally Village, Rajendranagar Mandal,R.R.District-500 052.
3.Nagam Jhansi,W/o.Nagam Dhanpal Reddy,D/o.Sadhala Surya Reddy,Aged about:38 Years,Occ: Housewife, R/o. H.No.1-7/C, Nagarjuna Colony, Ragannaguda, Turkaymjal,Ranga Reddy District-501 510.
4. Sadhala Kanya,W/o.Yasa Ravi Kumar,D/o.Sadhala Surya Reddy,Aged about:34 Years,Occ: Housewife,R/o.H.No.8-6-52/V/9 E,Plot No.9,Venkata Ramana Colony, Road No.10, Near MSR Boys Hostel,Vanasthalipuram, Hayathnagar,R.R.District-500 070. ...PLAINTIFFS
A N D
1. The Tahasildar, Rajendranagar, Ranga Reddy District,At:Rajendranagar.
2. All Concerned. ..DEFENDANTS

To
All Concerned

That the general public are hereby informed that the plaintiffs herein filed the above suit for declaration to declare the plaintiffs are the legal heirs of deceased Sadhala Sudishna, Who died on 24-06-2022. That the above suit posted on 15-04-2024 for appearance. Hence, in this regard if any person or persons having interest or objection whatsoever, then they may appear before the said Court at 10: 30 AM on 15-04-2024 either personally or through an Advocate and submit their claims, otherwise, the matter will be decided exparte.

By Order of the Court
V.NISHANTH REDDY Advocate
H.NO.6-2-68/1, Shivarampally, Rajendranagar Mandal, Ranga Reddy District.
Ph.No.9700263873.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT. AT: HAYATHNAGAR.
O.S.NO. 208 OF 2024.

Between:
Jorka Sabita & others .....Plaintiffs
And
The Tahsildar Abdullapurmet Mandal & another ... Defendants

To,
All Concerned ... Defendant No.2

Please take notice that the Plaintiffs have filed the above suit against you and another, to declare them as the Legal Heirs of the deceased Jorka Narsimha, S/o. J. Anjaiah and Consequently to declare them absolute owners and peaceful possessors of the suit schedule property. The above suit is posted to 16-04-2024. You are hereby summoned to appear before the Hon'ble Court on 16-04-2024, at about 10.30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided as per law. Hence this notice.

SCHEDULE OF THE PROPERTY

All that the land bearing Plot No.27, admeasuring 150 Sq.yds., or 125.4Sq.mtrs., in Sy.Nos.72, 76 and 77, situated at Abdullapur Village, erstwhileunder Hayath nagar Revenue Mandal, presently Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District and bounded by:NORTH : Plot No.28
SOUTH : Plot No.26
EAST : 20' Wide Road
WEST : Plot No.15

(BY ORDER OF THE COURT)
M/s.HEMANTH PRAVEEN KUMAR
Advocate & Associates
Plot No.71, Raghavendra Nagar, Hayathnagar, Hyderabad
Counsel for the Plaintiffs.

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD
O. S. No: 738 of 2020

Between :
State Bank of India, RACPC-Himayathnagar Branch,Hyd. ...Plaintiff
AND
G. Paritala Subhash Naidu ...Defendant

To
G. Paritala Subhash Naidu S/o. Venkateshwarlu Paritala Aged 51 years, Occ: Business R/o 1-8-254, Opp. Hanumantha Rao Saree House Chikkadpalli Hyd -500020.

NOTICE

Take notice that the plaintiff bank filed the above suit for recovery of amount against the defendant and the said suit is stands posted for your appearance on 26.04.2024. Hence your are hereby directed to appear before the said court on 26.04.2024 at 10.30 AM personally or through an advocate failing which the matter will be heard in your absence.

// By order of the Court //
B. Sriram Kartik, S Kishore, Advocates,
Plot No.22, Sri Sai Nagar Colony, Road No.4, GSI Post, Hyderabad-500068.

IN THE COURT OF THE HON'BLE IV ADDL JUDGE CUM FAMILY COURT AT KARIMNAGAR
I.A. No. 654 of 2023
in
A.S. No. 26 of 2020

Between:-
Thota Mallikarjun Rao ...Petitioner/Appellant
AND
1) Rapolu Kamala (died) ..Respondent/Defendant No.1
2) The Tahsildar, Karimnagar Rural Mandal, Karimnagar District.
3) To whomsoever it may concern ...Respondents/Defendants
4) Puramsetty Indira ...Proposed Respondent No.4

To
Puramsetty Indira, W/o. Vijay (D/o. Late Sudhakar Rao), Aged: 39 years, Occ: Household, R/o. Nagunoor Village of Karimnagar Rural Mandal and District. Presently residing at H.No.1-7-781, South Kamala Nagar, ECIL, Kapra Municipal locality, Medchal Malkaljgiri District.

Please take notice, whereas the above named Petitioner/Appellant filed a petition filed the petition U/s.22 rule 4 C.P.C. to implead the Respondent No.4 .. Further the filed the petition U/s.22 rule 4 C.P.C. to implead the Respondent No.4 herein. sent several notices through court and register post, but it is report that you are not available. Therefore the above case is **posted on 03-04-2024 at 10-30 a.m.** for your appearance, before this Hon'ble Court. Hence you may present on the above said date,by in person or along with your counsel and admit the claim of the plaintiff or oppose the same. In case of default the petition will be heard and determined in your absence.

"By the order of the court"
Sd/-
JUPALLY SATYANARAYANA RAO ADVOCATE
H.No: 3-7-882, Vavilalapally, KARIMNAGAR 505 001 (T.S.)
Mobile: 94405 17091.

IN THE COURT OF THE HON BLE V ADDL. DISTRICT JUDGE: R.R.DISTRICT: AT L.B.NAGAR:
O.S.NO. 58 OF 2019

BETWEEN:
K.Sudhakar Reddy ....Petitioner
AND
K.Shiva Kumar & others ...Respondents

To
Ramavath Ganesh S/o Lokya, aged 26 years, Occ: Driver, R/o B17, S5, Vambay Colony, Adarsh Nagar, Saroornagar, R.R.District. ... Respondent No.2

Whereas the above named Petitioner has instituted the above petition for compensation U/S 166 of Motor Vehicle Act against you and others. You are hereby summoned to appear in person or through an Advocate duly instructed and able to answer all material questions relating to the petition on 29-4-2024, at 10-30 A.M. Take notice in default of your appearance and to file counter in the above petition, the case will be heard and determined in your absence.

(BY ORDER OF THE COURT)
Mr. D. Ravinder Reddy Advocate
Ibrahimpatan, R.R.District.
Cell: 98491 93422

IN THE COURT OF THE HON'BLE ADDL SENIOR CIVIL JUDGE AT : BHONGIR
O.S. NO. 92 OF 2023

Between:
P. Manikya Veena, Rep by AGPA Holders
Thodupunuri Venkateshwar Rao and another .... Plaintiffs
AND
1.Yelloni Satyanarayana Rao and another ... Defendant No.1

To
Yelloni Satyanarayana Rao, S/o. Late Yelloni Sheshabhai, aged about 66 years, Occ:Business, R/o. H-No.1-92/3, Bhavani Nagar, Nacharam, Mallapur, R.R.Dist.

The above suit has been filed by P. Manikya Veena Rep by AGPA holder Thodupunuri Venkateshwar Rao and another for Declaration of title and recovery of possession against defendants. The said suit is stands posted to 19.04.2024 for appearance of Defendant No.1 before the Hon'ble Court at 10.30 a.m. either in person or through Your Counsel/Advocate, failing which the matter will be decided by the Hon'ble Court in Your absence as per law.

//BY ORDER OF THE COURT//
Sd/-
K.RAJASHEKAR
Advocate
#6-3-249/2/307, Flat No.307 Gayatri Apartments, Road No.1, Banjara Hills, Hyderabad-500034
krsadvocates@gmail.com,
Mob.No. +91 9949761469

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No: 25/2022

గోపిశెట్టి బేబిరాణి ... వాది
వర్సెస్
కొండవీటి వెంకట నాగసురేష్‌బాబు & అదర్స్ ... ప్రతివాదులు

To
D1, కొండవీటి వెంకట నాగసురేష్ బాబు S/o. నిమ్మేశ్వరరావు, R/o. ఫ్లాట్ నెం.102, ప్లాట్ నెం.5, రాజలింగం గౌడ్ ఎన్‌క్లేవ్, మల్లికార్జున నగర్, చింతల్, కుతుబ్లాపూర్, కే.వి. రంగారెడ్డి జిల్లా, తెలంగాణ.
D2, కొండవీటి రామ్ ప్రసాద్, S/o. నిమ్మేశ్వరరావు, R/o. డోర్ నెం. 4-84, గ్రౌండ్ ఫ్లోర్, చందానగర్, శెరిలింగంపల్లి, కే.వి.రంగారెడ్డి జిల్లా, తెలంగాణ.

మీకు పై కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. అందువలన మీకు నోటీసు జారి నిమిత్తము శ్రీకోర్టు వారు తేది.07.05.2024 న ఉదయం గం॥10.30 నిమిషములకు పై కోర్టులో స్వయంగా గానీ లేక ఏజెంటు ద్వారా గానీ హాజరై ఎట్టి అక్షేపణలు ఉన్న ఎడల తెలుపుకొనవలసినది లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది : 07-05-2024
ఇట్లు: **శ్రీ జి.టి. శివశర్మ**
పిటీషనర్ తరఫు అడ్వకేట్, దరిశి, ప్రకాశం జిల్లా.
దరిశి
తేది : 29-03-2024

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IA No: 564/2022
IN
O.S. No: 25/2022

గోపిశెట్టి బేబిరాణి ... పిటీషనర్/ప్లెయింటిఫ్
వర్సెస్
కొండవీటి వెంకట నాగసురేష్‌బాబు & అదర్స్ ... రెస్పాండెంట్లు /డిఫెండెంట్స్

To
D1, కొండవీటి వెంకట నాగసురేష్ బాబు S/o. నిమ్మేశ్వరరావు, R/o. ఫ్లాట్ నెం.102, ప్లాట్ నెం.5, రాజలింగం గౌడ్ ఎన్‌క్లేవ్, మల్లికార్జున నగర్, చింతల్, కుతుబ్లాపూర్, కే.వి. రంగారెడ్డి జిల్లా, తెలంగాణ.
D2, కొండవీటి రామ్ ప్రసాద్, S/o. నిమ్మేశ్వరరావు, R/o. డోర్ నెం. 4-84, గ్రౌండ్ ఫ్లోర్, చందానగర్, శెరిలింగంపల్లి, కే.వి.రంగారెడ్డి జిల్లా, తెలంగాణ.

మీకు పై కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. అందువలన మీకు నోటీసు జారి నిమిత్తము శ్రీకోర్టు వారు తేది.07.05.2024 న ఉదయం గం॥10.30 నిమిషములకు పై కోర్టులో స్వయంగా గానీ లేక ఏజెంటు ద్వారా గానీ హాజరై ఎట్టి అక్షేపణలు ఉన్న ఎడల తెలుపుకొనవలసినది లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది : 07-05-2024
ఇట్లు: **శ్రీ జి.టి. శివశర్మ**
పిటీషనర్ తరఫు అడ్వకేట్, దరిశి, ప్రకాశం జిల్లా.
దరిశి
తేది : 29-03-2024

IN THE COURT OF THE HON'BLE ADDL JUNIOR CIVIL JUDGE-cum-VII ADDL.M.M. COURT: R.R.DIST. AT : HAYATH NAGAR
O.S.No. 178 of 2024

Between:-
Smt. Mamindla Madhavi and another ...Plaintiffs
AND
1. The Tahsildar, Abdullahpurmet, Defendants
2. All Concerned

Please take notice that the above named Plaintiffs filed the above O.S. to declare the plaintiffs as absolute owners and possessors of suit schedule property i.e. open land bearing plot No.27 (Western Part), admeasuring 300 Sq.yards or equivalent to 250.8 Sq.Metres, in Sy.No.222, 223/, 223/ఆ, 223/ఆ, 283/ఇ and 287, in REDWING NEST, situated at Majeedpur Village, Abdullahpurmet Revenue Mandal, Ranga Reddy District, as well as to declare the Plaintiffs herein as Legal Heirs of late Mamindla Srinivas, who died on 17-02 -2022 and the matter is posted to 08-04-2024 for appearance, as such if any person/s is/are having any objections, they may appear before this Court on 08-04-2024 at 10-30 A.M. either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided on merits.

// By order of the Court //
JUNNA HANMANT REDDY K. VENUGOPAL REDDY
Advocate
Flot.No.202, 2nd Floor, Sal Spandana Plaza, Habsiguda Main Road, Hyd-500007
Cell:: 9989422169.

IN THE COURT OF THE HON'BLE III ADDL., JUNIOR CIVIL JUDGE-CUM-III ADDL., METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT COURTS AT L.B.NAGAR
O.S.No. 159 of 2022

Between:
Canara Bank, Karmanghat Branch, R.R.Dist., ...Plaintiff
And
Sri Korra Badyanaka ....Defendant

To
Sri Korra Badyanaka S/o K.Motyanayak, aged about 29 years, Occ: Taxi Driver, R/o Plot No.812, Vinayaka Hills, Almasguda, Saroornagar, R.R.Dist-500079.

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of **Rs.4,91,950/-** together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the **04th April, 2024, at 10.30 am.** In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By Order of the Court//
N.Venugopala Rao, Advocate
1-2-234/2/1, Plot No.2/P, Road No.4, SRL Colony, Kothapet, Hyderabad.
Mob: 98492 64568

PUBLIC NOTICE
IN THE COURT OF THE HON'BLE IV ADDL JUNIOR CIVIL JUDGE; IV ADDL METROPOLITAN MAGISTRATE RANGA REDDY DISTRICT AT L.B NAGAR
O.S. No. 710 OF 2023

Between:
Sangem Mahender, S/o.Sangem Laxmaiah, aged about 37 years, Occ: Business, Residing at H.No.6-9, Nanak Nagar, Yacharam Village and Mandal, Ranga Reddy District, 501509. ...Plaintiff
AND
D1. P. Shankar, S/o. P. Balaiah, Aged about 66 years, Occ: Private Service, R/o. H.No.2-77, Karmanghat Village, Saroornagar Mandal, Ranga Reddy District- 500079.
D2. K. Shiva Raj, S/o. K. Kistaiah, Aged about 66 years, Occ: Retired employee, R/o. H.No.18-9-205, Chandrayangutta, Keshavagiri, Hyderabad - 500005.
D3. P. Narsimha, S/o. P. Lakshmaiah, Aged about 66 years, Occ: Private Service, R/o. H.No.18-9-205, Chandrayangutta, Keshavagiri, Hyderabad - 500005.
D4. A. Bala Chandra, S/o. A. Laxmaiah, Aged about 63 years, Occ: Business, R/o. H.No.18-3-401/1, Kandikalgate, Hyderabad -500005.
D5. M. Hanumanthu, S/o. Ramanna, Aged about 58 Years, Occ: Driver, R/o. H.No.22-2-185/56/B, Amberpet, Hyderabad.
D6. B.Devalaxmi, W/o. Bala Mallesh Aged about 50 Years, Occ: House Wife, R/o. H.No.4-46, Chandrampet, Sircilla Mandal & District.
D7. B. Venkatesh, S/o. Ramulu Aged about 51 Years, Occ: Business, R/o. H.No.11-21-1879, LB Nagar Hyderabad.
D9. J. Satyamma, W/o. J. Sree Ramulu, Aged about 69 years, Occ: Retired, R/o. H.No.6-3-23/1, Prem Nagar, Khairtabad, Hyderabad-500004
...Defendants

Whereas the above-named Plaintiffs filed the above suit for suit for declaration of title and declare registered sale deeds bearing document nos. (I) 1049 of 1999, Dated 15-02-1999, Registered at Champapet, II) 7593 of 2001, Dated 19-10-2001, Registered at Champapet, III) 2069 OF 2007, Dated 07-12-2007, Registered at LB Nagar, IV). 556 OF 2009, dated 02-02-2009, registered, at LB Nagar, V) 8231/1999, Dt.21-12-1999, Registered at Champapet is null and void and perpetual injunction the matter is posted for the summons to defendant no. D1 to D7 and D9. Further it is informed to the above-named defendants if having any claims/objections regarding the above case you of the above said person/persons may appear before this Hon'ble Court on **18-04-2024** at 10:30 AM either in person or through an Advocate, duly instructed by you, with all relevant documents and counters if any, failing which the matter will be decided on merits in exparte.

(By order of the Court)
Sd/-K. SUDHAKAR
(Advocate)
H.No. 11-14-394/60,
Siri Nagar, LB Nagar, Hyderabad-6
Mobile: 9866267880.



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి దీపా దాస్ మున్షి చేతులమీదుగా, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో కలిసి ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ కండువా కప్పుకుని, కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే గత 17 వ తేదీన పార్టీ మరుతున్నట్టుగా ప్రకటించిన కార్పొరేటర్ ..ఆ మరుసటి రోజునే కార్యకర్తల అభిప్రాయమే శిరోధార్యం అంటూ.. పార్టీ మార్పు విరమించుకున్నట్టుగా ప్రకటించారు. మళ్ళీ శనివారం రోజున మేయర్ విజయ లక్ష్మితో కలిసి పార్టీ కండువా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కప్పుకున్నారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి



మతసామరస్యాలకు ప్రతీక ఇఫ్తార్ విందులు దోహదపడతాయని గాజుల రామారం డివిజన్ కార్పొరేటర్, గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు రావుల శేషగిరి అన్నారు. శుక్రవారం సాయంత్రం కుత్బుల్లాపూర్ మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రషీద్ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్‌లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు ఆయనతోపాటు జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్‌లు హాజరై ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం కోస ఎంతో కృషి చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల పట్ల వివక్ష చూపుతున్నారని వారు విమర్శించారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు చేయడం ద్వారా శాంతి సమాజం సిద్ధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పెద్దబాల్ అంజన్ గౌడ్, ఓరుగంటి కృష్ణ గౌడ్, రషీద్ బేగ్, నవాబ్, చందర్ గౌడ్, ముస్లిం సోదరులు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మల్కాజిగిరిలో గులాబీ జెండా ఎగరేద్దాం



- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ కోటపై గులాబీ జెండా ఎగరేద్దామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. శనివారం ఉదయం గాజులరామారం డివిజన్ ఆక్సిజన్ పార్కులో స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి వాకర్స్‌తో ముచ్చటిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ గత పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి నుంచి గెలిచిన ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గానికి చేసింది ఏమి లేదని కనీసం ఏ ఒక్కరోజు ఈ ప్రాంతాల్లో తిరిగి ప్రజా సమస్యలు పట్టించుకున్న పాపానపోలేదని ఆరోపించారు. ఇక్కడి ప్రజలు ప్రశ్నించే గొంతుకని అప్పట్లో గెలిపిస్తే చివరకు రేవంత్ రెడ్డి ప్రశ్నార్థకంగానే ఈ ప్రాంతాన్ని పాలించాడని ఎద్దేవా చేశారు. అదే మన అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నిత్యం ప్రజల్లో ఉంటూ ఇప్పటికే ఈ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని ప్రజా సంక్షేమం కోసం పనిచేసే రాగిడి లక్ష్మారెడ్డి లాంటి వ్యక్తిని భారీ మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గంలో పాటు మన ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్పొరేటర్ రావుల శేషగిరి, డివిజన్ అధ్యక్షులు విజయరామ్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరిశె శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ ఎస్.కమలాకర్, రషీద్ బెగ్, మహేష్, నవీన్, ప్రవీణ్ పాల్గొన్నారు.

2న జర్నలిస్టుల సదస్సును విజయవంతం చేయండి



- టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే ఐజేయూ) మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 2 న మంగళవారం జర్నలిస్టుల సద స్సు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డమీ ది బాలరాజు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సద స్సులో "ప్రజాస్వామ్యంలో ఎన్నికలు - ఓటు" హక్కు అనే అంశం పై పలువురు వక్తలు ప్రసంగిస్తారని ఆయన చెప్పారు. నగరంలోని ఈసిఐఎల్ ఏ.ఎస్.రావు నగర్‌లో ని డాక్టర్ హెూమీ జే బాబా కమ్యూనిటీ హాల్‌లో ఉద యం 10 గంటలకు సదస్సు ప్రా రంభమవుతుందన్నారు. ఈ కార్యక్ర మాని ముఖ్య అతిథులుగా తెలంగా ణ మీడియా అకాడమీ చైర్మెన్ కె.శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికల నిఘా వేదిక తెలుగు రాష్ట్రాల కన్వీనర్ డాక్టర్ వి.వి. రావు, ఉప్పల్ శాసన సభ్యులు బండారు లక్ష్మారెడ్డి, టీ యూడబ్ల్యూ జే ప్రధాన కార్యదర్శి విరహత్ అలీ, కోశాధికారి మహిపాల్ రెడ్డిలు హాజర వుతారని తెలిపారు. ఈ సదస్సులో మేడ్చల్ జిల్లాల్లోని వివిధ ప్రాంతాల నుంచి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

చెరువును అభివృద్ధి చేసి ప్రజలకు అందిస్తాం

- డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ , కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావులు



నవతెలంగాణ-కేపీ హెచ్‌బీ

చెరువును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ , హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావులు అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అంబీర్ చెరువును నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్‌తో హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ 8 వ వార్డు కార్పొరేటర్ సురేష్ రెడ్డిలు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చెరువు అపరిశుభ్రం వలన, పేరుకుపోయిన గుర్రపు డెక్క వలన దోమలు పెరిగి స్థానికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దోమల నివారణ, డెంగ్యూ, మలేరియా రోగాల నుంచి ప్రజలను రక్షించేందుకు, దుర్వాసన సమస్యను పరిష్కరించేందుకు అంబీర్ చెరువులో గుర్రపు డెక్కను తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో అంబీర్ చెరువును అత్యంత సుందరంగా తీర్చి దిద్దుతామన్నారు. చెరువులో కలుషిత నీరు చేరకుండా, కబ్జాలకు గురి కాకుండా పూర్తి స్థాయిలో సంరక్షిస్తామని పేర్కొన్నారు. చిన్న పిల్లలు ఆడుకునేందుకు ఆట పరికరాలను, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, నవీన్ నాయుడు, ధర్మ రెడ్డి, వేణు గోపాల్ రాజు, రమేష్, శివ, మనోహర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీ వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట




- కాంగ్రెస్ మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-కేపీ హెచ్‌బీ

కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీ వర్గాలకు పెద్ద పీట వేస్తుందని మల్కాజిగిరి పార్లమెంటు నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిలు అన్నారు. ముస్లింల పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని శనివారం బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని హబీబ్ నగర్‌లో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు వారితో పాటు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్‌లు పాల్గొని, ముస్లీం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతికగా నిలుస్తాయన్నారు. ముస్లింలకు కాంగ్రెస్ పార్టీలో అత్యధిక ప్రయోజనాలు దక్కుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, బి బ్లాక్ అధ్యక్షులు నాయకులు, ముస్లీం, పాల్గొన్నారు.

నర్సింగ్ హెూంలో ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ-సిటీబ్యూరో



నాచారంలోని బాపూజీ మెటర్నిటీ అండ్ నర్సింగ్ హెూంను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ బృందం శనివారం ఆకస్మిక తనిఖీ చేసి సి-సెక్షన్ ఆడిట్ నిర్వహించారు. సి-సెక్షన్ డెలివరీలను నియంత్రించాలనే లక్ష్యంతో రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ ఆదేశాల మేరకు డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ టి.రఘునాథస్వామి, కీసర డివిజన్ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఎన్.నారాయణరావు, ఎంసీహెచ్, పీసీపీఎన్‌డీటీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ గీతా ప్రసాద్, ఎన్‌టీఈపీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సంధ్యారాణి, ఆడిట్ బందం అన్ని సి-సెక్షన్ల కేసు షీట్‌లు, రికార్డులు, రిజిస్టర్‌లను పరిశీలించి కొన్ని సూచనలు చేసింది. రోగి ఒక్క సమాచారం, ప్రసూతి చరిత్ర, సిజేరియన్ విభాగం వివరాలు, (సిజేరియన్ చేయాలన్న నిర్ణయంలో పాల్గొన్న అత్యంత సీనియర్ ప్రసూతి వైద్యుని వివరాలు) మునుపటి గర్భాశయ సిజేరియన్ విభాగం సూచనలు, గర్భధారణ వివరాలు, తల్లి, నవజాతి శిశువు ప్రసూతి అనంతరం ఆరోగ్య పరిస్థితి, అత్యవసర సి-సెక్షన్ అవశ్యత క్షుణ్ణంగా తనిఖీ చేసి కొన్ని కేస్ షీట్లు, రిజిస్టర్లు, రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రఘునాథస్వామి మాట్లాడుతూ డబ్ల్యూహెచ్ఓ 2015 సిఫార్సుల ప్రకారం, ఇచ్చిన జనాభాలో సి-సెక్షన్‌ల సిఫార్సు రేటు 10-15శాతం ఉండాలని పేర్కొన్నారు. ఇటీవలి ఎన్ఎఫ్‌హెచ్ఎస్-5 సర్వే ప్రకారం, దక్షిణ భారత రాష్ట్రాల్లో 35శాతం కంటే ఎక్కువ సిజేరియన్ జననాలు జరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా తెలంగాణలో అత్యధికంగా 61శాతం జననాలు కేవలం సి సెక్షన్ విధానం ద్వారా జరుగుతున్నాయన్నారు. అత్యధికంగా సి-సెక్షన్లు నిర్వహించే ప్రయివేటు వైద్యులపై దష్టి సారిస్తున్నామని తెలిపారు. జిల్లాలో సి-సెక్షన్ ప్రసవాలు పెరుగుతున్న ధోరణికి, దోహదపడుతున్న ప్రయివేటు హాస్పిటల్స్‌పై అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు కూడా బాధ్యతా రహితంగా పంతుళ్లు సూచించిన ముహూర్తం, శుభ తేదీలు, సమయాల ఆధారంగా సిజేరియన్‌లను ఎంచుకోవడాన్ని ప్రోత్సహించవద్దని తెలిపారు. సి-సెక్షన్ చేయించుకోవడం వల్ల కాన్పు తర్వాత ఇతర శస్త్రచికిత్సల్లో సమస్యల ప్రమాదం పెరుగుతుందన్నారు. ప్లాసెంటా ప్రెవియా అధిక ప్రమాదాలు మావి గర్భాశయం సమస్యలు (ప్లాసెంటా అక్రెటా) తీవ్రం అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ పీహెచ్‌సీ ఎంఓడాక్టర్ సౌందర్య లత, బోగి ప్రకాష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సీన్ మారింది..!

- అసెంబ్లీ ఎన్నికల తర్వాత మారిన రాజకీయాలు
- బీఆర్ఎస్ నుంచి పలువురు నేతలు జంప్
- బీజేపీలో కరువైన సమన్వయం
- చేరికలపై ఫోకస్ పెంచిన కాంగ్రెస్
- పార్లమెంట్ ఎన్నికల్లో ఓటరు మనోగతం ఎటువైపో..?

నవతెలంగాణ-సిటీబ్యూరో

అసెంబ్లీ ఎన్నికల తర్వాత మల్కాజిగిరి పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని నియోజకవర్గాల్లో ఆయా పార్టీల్లో సీన్ మారిపోయింది. ఈ నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల్లో ఓటరు మనోగతం ఎటువైపు ఉంటుందో అనేది ఆసక్తికరంగా మారింది. శాసనసభ ఎన్నికల్లో ఈ సెగ్మెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో అత్యధిక ఓట్లు బీఆర్ఎస్ సాధించగా, ఆ తర్వాత కాంగ్రెస్, మూడో స్థానంలో బీజేపీ నిలిచింది. గత పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి స్థానాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఈ ఎన్నికల్లో ఫలితం ఎలా ఉంటుందనేది చూడాల్సిందే. నియోజకవర్గాల్లో మారిన పరిస్థితుల నేపథ్యంలో ఓటరు తీరు కూడా మారుతుందా..? లేదంటే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు పోలిక లేదన్నట్టుగా వైవిధ్యంగా తీర్పునిస్తారో చూడాల్సిందే..?

బీఆర్ఎస్ నుంచి వలసలు..

అసెంబ్లీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ నుంచి మల్కాజిగిరి సెగ్మెంట్ పరిధిలో మేడ్చల్ జెడ్పీటీసీ శైలజ, జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో పలువురు కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరిపోయారు. కొంతమంది ద్వితీయ శ్రేణి నాయకులు కూడా కాంగ్రెస్‌లోకి జంప్ చేశారు. మండల, మున్సిపల్, టౌన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శు లు, ఇతర మెంబర్లు ఇటీవలే కాంగ్రెస్‌లో చేరారు. మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, ఆయన అల్లుడు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కూడా కాంగ్రెస్‌లో చేరుతారనే ప్రచారం సాగుతోంది. ఈ సెగ్మెంట్‌లో బీఆర్ఎస్ మొదటి స్థానంలో నిలిచింది. తద్వారా రాబోయే పార్ల మెంట్ ఎన్నికల్లో దీని ప్రభావం ఎలా ఉంటుందో చూడాల్సిందే. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్యంగా ఆయా నియోజకవర్గాల్లో ముఖ్య నేతలు పార్టీ మారడంతో అక్కడ ఓటర్లను ఆకట్టుకునేందుకు శ్రమించాల్సిన పరిస్థితి కనిపిస్తోంది.

బీజేపీలో సఖ్యత కుదిరేనా..?

బీజేపీ అభ్యర్థిగా ఈటల రాజేందర్‌కు ఆయా నియోజకవర్గాల్లో ముఖ్య నేతలతో సఖ్యతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల ఎంపీ టికెట్ దక్కకపోవడంతో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ తీవ్ర అసం తృప్తిలోకి వెళ్లారు. ముఖ్య నాయకులతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తానని కూడా చెప్పారు. ఇక బీజేపీ మేడ్చల్-మల్కాజిగిరి అర్బన్ జిల్లా అధ్యక్షులు పన్నాల హరీశ్‌రెడ్డి టికెట్టు దక్కకపోవడంతో ఏకంగా పార్టీకే రాజీనామా చేసి ఇప్పటి వరకు కనిపించ లేదు. ఈ రెండు పరిణామాలకు ప్రాధాన్యత సంతరించుకుంది. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ తనకు టికెట్ ఇవ్వలేదన్న అసంతృప్తిలో పార్టీ కార్యక్రమాలకు దూరంగానే ఉంటున్నారు. ఈ నేపథ్యంలో 'మల్కాజిగిరి' గెలవాలంటే ప్రధానంగా ముఖ్య నేతల మధ్య సమన్వయం అవసరమన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే ఈ పార్టీలో పరిస్థితులు చక్కదిద్దుకుంటాయా..? లేదా..? అనేది వేచి చూడాల్సిందే.

కాంగ్రెస్ బలగం పెరుగుతోంది..

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పార్లమెంట్ ఎన్నికలు జరుగుతుండగా, సీఎం సిట్టింగ్ స్థానం మల్కాజిగిరిపై ఆ పార్టీ ఫుల్ ఫోకస్ పెట్టింది. ఇన్‌చార్జి మంత్రిగా వ్యవహరిస్తున్న తుమ్మల నాగేశ్వర్‌రావు మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో గెలుపు కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమావేశాలు పూర్తి చేశారు. అన్ని నియోజకవర్గాల్లో పార్టీ బలగం పెరుగుతుండటంతో ఎన్నికల్లో విజయం సాధిస్తామన్న ధీమా వ్యక్తమవుతోంది.

అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో సాధించిన ఓట్లు..

పార్టీ	ఓట్లు
బీఆర్ఎస్	9,38,064
కాంగ్రెస్	5,88,716
బీజేపీ	4,20,708

మత్తుమందు (చరస్) విక్రయించే వ్యక్తి అరెస్టు

- 90 గ్రాముల చరస్
- రూ. 11000 నగదు
- అప్పో 10 ఎక్స్ సోనీ ఫోన్ స్వాధీనం



నవతెలంగాణ-దుండిగల్

తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ అరికట్టేందుకు ప్రతిష్టాత్మకంగా చర్యలు తీసుకుంటోంది. అయినా నగరంలో రోజురోజుకు యువతి, యువకులకు, విద్యార్థులకు అలవాటు అయ్యే విధంగా విక్రయదారులు మత్తు పదార్థాలు గుట్టు చప్పుడు కాకుండా సరఫరా చేస్తూనే ఉన్నారు. పలు ప్రదేశాలలో పోలీసులకూ పట్టు బడుతూనే ఉన్నారు. తాజాగా దుండిగల్ పోలీసులు చరస్ మత్తుమందు విక్రయించే వ్యక్తిని వలపన్నీ అరెస్టు చేశారు. దుండిగల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..... మేడ్చల్ జిల్లా దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్‌లోని శ్రీ సాయి బాలాజీ ఎస్ ఆర్ కె హెూమ్స్ విల్లా నెంబర్12 లో నివసించే కనగాల ఉదయ్ కుమార్ డాగ్ బ్రీడర్‌గా పనిచేస్తున్నాడు. అయితే మత్తుమందు చరస్ వేరే వ్యక్తికి విక్రయించే నిమిత్తం ... గండి మైసమ్మ పరిధిలోని రాజు బస్తీ కేంద్రంగా ఇక్కడికి రావాలని తెలపడంతో పోలీసులకు నిషేధిత చరస్ మత్తుమందు విక్రయాలు జరుగుతున్నదని.. విక్రయ దారుడు శనివారం 8గంటలకు వస్తున్నాడని ముందస్తు సమాచారం తెలుసుకొని పోలీసులు ముందుగానే ఫిర్యాదు దారుడితో ఉదయం 7 : 50 ని॥ కు పోలీసులు వల పన్నీ ఉన్నారు. ఈ క్రమంలో సమీపంలోని చెట్ల పొదల్లో అనుమా నాస్పదంగా దాక్కున్న ఒక వ్యక్తి కనిపించాడు. ఫిర్యాదు దారుడు విక్రయించే వ్యక్తితో మాట్లాడేందుకు ప్రయత్నిస్తుండగా సిబ్బంది కనిపించడంతో ఆ వ్యక్తి టెన్షన్ పడి అక్కడి నుండి తప్పించుకు పోయేందుకు ప్రయత్నించాడు. ఫిర్యాదు దారుడు అతన్ని పట్టుకున్నాడు. పోలీసులు విక్రయ దారుడు ఉదయ్ కుమార్‌ను తీసుకొని దుండిగల్ పోలీసు స్టేషన్‌కి తీసుకువెళ్లి పూర్తి వివరాలు సేకరించారు. పోలీసుల విచారణలో ఉదయ్ కుమార్ హిమాచల్ ప్రదేశ్‌లో చరస్ తక్కువ ధరకు లభిస్తుందని అక్కడి నుండి తీసుకువచ్చి విక్రయిస్తున్నట్లు తెలిపాడు. అనంతరం పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఉదయ్ కుమార్ వద్ద నుండి 90గ్రాములు బెగ్రస్ చరస్, రూ.11 వేలు నగదు, సోనీ సెల్ ఫోన్ స్వాధీన పరుచుకున్నారు.

పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరాలి

- జిల్లా గణేష్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్, పదవికి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీలో చేరాలని జిల్లా గణేష్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి రెండు సార్లు కార్పొరేటర్‌గా గెలిచి, కోట్లు సంపాదించుకుని బీఆర్ఎస్ ప్రభుత్వం కోల్పోయిన మూడు నెలల వ్యవధిలోనే పార్టీ మార్పు స్వలాభం కోసం తప్ప మిగతాది ఏమి లేదన్నారు. తనే స్వయంగా పలుమార్లు తొంభై శాతం పనులు డివిజన్‌లో పూర్తయ్యాయని, మీడియా సమక్షంలో చెప్పి, మరి ఇంకా దేనికోసం పార్టీ మారినట్టు అని ప్రశ్నించారు. అసలు ఉద్యమ కాలం నుంచి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, పార్టీ ఉనికిని కాపాడుటకు ఆర్థికంగా రాజకీయ పరంగా అప్పటి నుంచి ఇప్పటివరకు నష్టపోయింది మేమని.... అయన వెళితే వెళ్ళని మేము మాత్రం, ఎమ్మెల్యే గాంధీ వెంటే, బీఆర్ఎస్‌లోనే ఉంటా ం అని ప్రకటించారు. మొన్న టికి మొన్న కార్యకర్తల అభీష్టం మేరకు, బీఆర్ఎస్ పార్టీ మారె ప్రసక్తే లేదు అని తేల్చి చెప్పారు. తల్లి పాలు తాగి రొమ్ము గుద్దిన వైనంగా, ఈయన రాజకీయ చేరిత్రలో ఒక చీకటి రోజు అని, అసలు ఈయన ఆధ్వర్యంలో ఒక్క నాయకుడు, కార్యకర్త బాగుపడ్డది లేదనీ, సొంతలాభం తప్పా వేరే ఆలోచన లేదు అంటూ ఘాటుగా విమర్శించా రు. రాజకీయ గురువు ఎమ్మెల్యే కృష్ణరావు, స్థానిక ఎమ్మెల్యే గాంధీ, ఎమ్మెల్సీ నవీన్ రావుని కాదని, ఎందుకు వెళ్లినట్టు అని అన్నారు. ఇప్పటికైనా అధిష్టానం ఆలోచిం చి నిజమైన కార్యకర్తలకు అండగా ఉండి, వారి ఎదుగు దలకు సహకరిస్తారని ఆశిస్తున్నామని అన్నారు.

పలు డివిజన్‌లలో బస్తీ పర్యటన కార్యక్రమం



బీజేపీ మల్కాజిగిరి అభ్యర్థి ఈటెల రాజేందర్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

స్థానిక మూసాపేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావుల ఆధ్వర్యంలో, బీజేపీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ శనివారం డివిజన్‌లో పర్యటించారు. భరత్ నగర్ పార్క్ లో డైలీ వాకర్స్‌తో సరదాగా ముచ్చటిస్తూ, ఈసారి కేంద్రంలో బీజేపీ 400 పైన ఎంపీ సీట్లను గెలుస్తుందని, 401 గా మల్కాజిగిరి స్థానం కూడా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. అలాగే బీఆర్ఎస్‌కు ఓటేసిన, కాంగ్రెస్‌కు ఓటేసిన వాళ్లకేంద్రంలో ఒరగబెట్టేది ఏమీ లేదని, వాళ్ల అధికారంలోకి వచ్చేది లేదని కాబట్టి ఆ రెండు పార్టీలకు ఓట్లు వేస్తే మురికికుంటలో వేసినట్టు అవుతుందని ఎద్దేవ చేశారు. గత పది సంవత్సరాలుగా కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ దేశ ప్రజల కోసం అనేక సంస్కరణలు, అలాగే మహిళా మణులకు గౌరవ ప్రదమైన స్థానాన్ని కల్పించాలని వారన్నారు. ఒకప్పుడు ఈ దేశంలో ఏ క్షణంలో ఎక్కడ బాంబు పేలుతుందో అని కాంగ్రెసు ప్రభుత్వంలో ప్రజలందరూ వణికిపోయారని, ఈ పది సంవత్సరాల్లో ప్రజలంతా స్వేచ్ఛగా ప్రశాంతంగా నిర్భయంగా బతికారని ఆ ధైర్యాన్ని కల్పించిన వ్యక్తి ప్రధాన మంత్రి మోడీ అని కొనియాడారు. దేశంలో కాంగ్రెస్‌కు 35కు మించి ఎంపీ సీట్లు రావని, ఇక బీఆర్ఎస్, వీఆర్ఎస్‌గా మారిందని ప్రజలంతా ఇప్పుడు మోడీ వైపు ఉన్నారన్నారు. దేశంలోనే అత్యంత పెద్దదైన పార్లమెంటు నియోజకవర్గం మన మల్కాజ్గిరి అని 5 లక్షల మెజారిటీతో బీజేపీ ఎంపీ అభ్యర్థి అయిన నన్ను ప్రజలంతా ఆశీర్వదించి గెలిపిస్తే తప్పకుండా కేంద్రం నుంచి అనేక నిధులు తీసుకుని వచ్చి ఈ పార్లమెంట్‌ని అభివృద్ధిలో కూడా నెంబర్ వన్ పార్లమెంటుగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికలు దేశ ప్రయోజనాల కోసం జరిగే ఎన్నికలని దేశం సంరక్షణగా ఏ నాయకుడి చేతిలోనైతే ఉంటుందో ఆ నాయకుడే మన మోడీ అని వారిని మళ్లీ మనం 400 పైచిలుకు పార్లమెంట్ మెజారిటీ స్థానాలను అందించాలని అన్నారు, అనంతరం జనతా నగర్‌లో మల్లన్న స్వామి ఆశీస్సులు తీసుకొని కైతలాపూర్ గ్రౌండ్స్‌లో యువకులతో క్రికెట్ ఆట ఆడి వారి పర్యటన ముగించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర రావు, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు మల్లేష్ గౌడ్, డాకయ్య, కంచి మహేందర్, మహేష్, శ్రీధర్, నాగరాజు, గిరి, శివ, తదితరులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ: లోక్‌సభ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా తనకు మద్దతు ఇచ్చి అత్యధిక మేజార్టీతో గెలిపించాలని మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. బస్తీ పర్యటన కార్యక్రమంలో భాగంగా శనివారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్, బాలాజీ నగర్ డివిజన్‌ల్లో నిర్వహించిన బస్తీ పర్యటన కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావులు పాల్గొన్నారు. బీజేపీ కార్యకర్తల కుటుంబాలతో ముచ్చటించారు. అనంతరం పితృవియోగం చెందిన బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శేఖర్ గుప్తా కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రపంచానికి మొదటి వ్యాక్సిన్ ను అందించిన ఘనత బీజేపీ ప్రభుత్వానిదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రతీ నీటి బొట్టు ఎంతో విలువైంది

- చుక్క నీటిని సృష్టించలేం.. ఉన్న నీటిని సంరక్షించుకుందాం
- అభ్యుదయ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ఎం. అశోక్
- ఆదర్శనగర్‌లో సంక్షేమ సంఘ సభ్యులు, జలమండలి సిబ్బంది, విద్యార్థులతో ర్యాలీ



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రతి నీటి బొట్టు ఎంతో విలువైనదని, ఒక్క నీటి చుక్కను కూడా మనం సృష్టించలేమని ప్రతి నీటి బిందువు మన ఆత్మ బంధువుగా భావించి ఆదా చేసుకోవాలని అభ్యుదయ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ఎం.అశోక్ అన్నారు. వర్షపు నీటిని ఒడిసి పట్టి ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి ఇంకించాలని అప్పుడే భూగర్భ జలం సమృద్ధిగా మనకు లభిస్తుందని వివరించారు. జలమండలి, అభ్యుదయ ఎడ్యుకేషనల్ సొసైటీ, స్థానిక ఆదర్శనగర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం గుడ్ షెపర్డ్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆయనతోపాటు స్థానిక హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు ఏర్వ శంకరయ్యలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీరు సమస్త జీవకోటికి ప్రాణాధారం నీటిని వృధా చేయకూడదని తెలియజేస్తూ బ్రోచర్‌ను పాఠశాల ప్రిన్సిపల్ లత, ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులచే జల ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులతో పాటు ఆదర్శనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కరపత్రములు, బ్యానర్ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు దుర్గ, నాంచారమ్మ, నాగభూషణం, శివలాల్, నారాయణగౌడ్, కోటేశ్వరరావు, ఆర్టీసి శ్రీనివాస్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

హిందూ ముస్లింల ఐక్యతకు నిదర్శనం ఇఫ్తార్

- బీఆర్ఎస్ యూత్ నాయకులు కొలుకుల జైహింద్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

హిందూ ముస్లింల ఐక్యతకు నిదర్శనం ఇఫ్తార్ విందులని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ యూత్ నాయకులు కొలుకుల జైహింద్ అన్నారు. శనివారం సాయంత్రం జగద్గిరిగుట్ట డివిజన్ పరిదిలో భగత్ సింగ్ మార్గ్‌లో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి హజరత్ అలీ నివాసంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు హాజరై ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని అన్నారు. రంజాన్ తోఫా(దుస్తులు)అందజేసి పేద ముస్లింలకు అండగా బీఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా ఉన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఓరుగంటి కృష్ణ గౌడ్, నవాబ్ బాయ్, యూత్ నాయకులు రాయి విగ్నేష్, మైలారం రాజు, గోరే బాయ్, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

మహిళల్లో ఐరన్ లోపం సమస్య పోవాలంటే...



దానిమ్మ : రోజూ దానిమ్మ పండు లేదా దానిమ్మ పండ్ల రసం తీసుకోవాలి.
పాలకూర: ఇనుము సమృద్ధిగా లభించే పాలకూరను క్రమపద్దతిలో తీసుకోవాలి.
ఆపిల్: రోజూ ఆపిల్ పండు తింటే రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పెరుగుతుంది.
జామ: జామ పండ్లలో సి విటమిన్‌తోపాటు ఐరన్ అధికంగానే ఉంటుంది, రక్త వృద్ధిని పెంచుతుంది.
బీట్ రూట్: శరీరంలో హిమోగ్లోబిన్ శాతం పెరుగుతుంది. వీటిలో ఐరన్ అధికంగా ఉంటుంది.
ఖర్జూరం: ఖర్జూరంలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది.

సపోటాతో ఎన్ని ప్రయోజనాలో...



శరీరానికి తక్షణ శక్తినిస్తుంది. కంటిచూపును మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఎముకల గట్టితనానికి ఉపయోగపడుతుంది. రక్తస్రావాన్ని తగ్గించడంలో సహాయం చేస్తుంది. ఒత్తిడిని నివారిస్తుంది. జలుబు, దగ్గు తగ్గటానికి దోహదం చేస్తుంది. చర్మం కాంతివంతంగా ఉండేలా చూస్తుంది. మూత్రపిండాల వ్యాధుల నుండి రక్షణ అందిస్తుంది.



అప్పుడే మనది ప్రజాస్వామ్య దేశం



డాక్టర్ ఊర్వశి సాహ్ని... మహిళా హక్కుల కార్యకర్త, విద్యావేత్త. బాలికల విద్య, విద్యలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. అందుకు అనుగుణంగా పాఠశాలల్లో, పాఠ్యాంశాల్లో సంస్కరణలు అవసరమని గుర్తించారు. దీని కోసమే 30 ఏండ్ల కిందట స్టడీ హాల్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఏర్పాటు చేశారు. ఆ వైపుగా ఉపాధ్యయులకు శిక్షణ కూడా ఇస్తున్నారు. అలాగే బాలికల కోసం ఎన్నో పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యా రంగంలో విశేష కృషి చేస్తున్నారు. 'దేశంలోని పిల్లలందరికీ నాణ్యమైన, లోతైన విద్య అందినప్పుడే మనది ప్రజాస్వామ్య దేశం అవుతుంది' అంటున్న ఆమె పరిచయం నేటి మానవిలో...

సామాజిక సంస్థ

ఊర్వశి 1983లో సురక్ష అనే మహిళా హక్కుల సంస్థను స్థాపించారు. డిజిటల్ స్టడీ హాల్‌కు సహ వ్యవస్థాపకురాలిగా, డైరెక్టర్‌గా కూడా ఉన్నారు. ఫౌండేషన్ ద్వారా అభివృద్ధి చేయబడిన బోధనా పద్ధతి ఉత్తరప్రదేశ్‌లోని గ్రామీణ, పట్టణ పాఠశాలలకు విస్తరించింది. లక్ష మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇందులో భాగం పంచుకున్నారు. ఆమె మహిళలకు స్థిరమైన జీవనోపాధిని కల్పించే దీదీ అనే సామాజిక సంస్థను కూడా ఏర్పాటు చేశారు. స్టడీ హాల్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారతదేశంలో విద్యను సంస్కరించడానికి, బాలికల విద్యను పెంపొందించడానికి ఆమె చేసిన కృషికి 1994లో బర్కిలీ హాస్ అంతర్జాతీయ అవార్డును అందుకున్నారు. అలాగే 2011లో అశోక ఫెలోషిప్‌ను అందుకున్నారు. 2017లో సోషల్ ఎంట్రప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును సైతం పొందారు.



ఫౌండేషన్ నడిపే క్రమంలో మీరు ఎదుర్కొన్న ప్రాథమిక సవాలు?

కుటుంబంలో, సమాజంలో బలంగా ఉన్న పితృస్వామ్య భావజాలం బాలికలు, మహిళల జీవితాలను పరిమితం చేసే సామాజిక నిబంధనలు. ఇది చాలా బాధాకరమైన విషయం. అయితే ఇదంతా చాలా సహజమని అందరూ భావిస్తాను. వివక్షను అనుభవిస్తూ ఉంటారు. ఇలాంటి పరిస్థితుల్లో జీవిస్తున్న అమ్మాయిలు నేను సమానమని, నాకు నచ్చినట్టు జీవించే హక్కు ఉందని తెలుసుకోవడం ప్రాథమిక సవాలు. దీనిపై నిరసన తెలిపే విధంగా అమ్మాయిలని తీర్చిదిద్దాలి. వాళ్ళను హక్కుల కోసం పోరాడే శక్తులుగా మార్చాలి.

ఈ ప్రయాణంలో మీకు గొప్ప ఆనందాన్ని కలిగించింది ఏమిటి?

మా విద్యార్థులు అసమానతలతో పోరాడడం, మనుగడ సాగించడం, అభివృద్ధి చెందడం నాకు గొప్ప ఆనందాన్ని ఇస్తుంది. వారు తమను తాము అభివృద్ధి చేసుకోవడమే కాకుండా వారి కుటుంబాలు పేదరికం నుండి బయట పడేందుకు అండగా నిలబడుతున్నారు. కుటుంబ సభ్యులు కూడా అభివృద్ధి చెందేందుకు వీలు కల్పిస్తున్నారు. వారిలో చాలా మంది ఇప్పుడు వారి సొంత హక్కుల కోసం గట్టిగా మాట్లాడుతున్నారు. అలాగే వారి కమ్యూనిటీలలో లింగ సమానత్వానికి ఛాంపియన్‌లుగా ఉన్నారు. అలాగే అబ్బాయిలు కూడా లింగ సమానత్వం కోసం అమ్మాయిలకు అండగా నిలబడుతున్నారు. వారి హక్కుల కోసం వారి సోదరీమణులతో కలిసి పోరాడుతున్నారు.

ఇప్పటి వరకు మీరు ఎంత మంది జీవితాలను ప్రభావితం చేయగలిగారు?

సంస్థ ఆధ్వర్యంలో మేము ముందుగా తల్లులకు తమ పిల్లలను పాఠశాలకు పంపించేందుకు అవసరమైన ఆర్థిక వనురులను ఏర్పాటు చేయాలనుకున్నాము. దాని కోసం సాహ్ని దీదీ అనే క్యాటరింగ్, టైలరింగ్ వెంచర్‌ను ప్రారంభించాము. ఇది కార్పొరేట్ ఆఫీసులకు భోజనాలు అందించడంలో లక్నోలో మంచి కృషి చేస్తున్నది. దీని ద్వారా మహిళల ఆదాయం రెట్టింపు అయ్యింది. ఫలితంగా వారు తమ పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు ముందుకు వస్తున్నారు. మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్‌లోని 993 ప్రభుత్వ పాఠశాలల్లో కృషి చేస్తున్నాము. 24వేల మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చాము. 501,000 మంది బాలికలకు నాణ్యమైన విద్యపై అవగాహన కల్పించాము.

వెనుకబడిన పిల్లల కోసం...

ప్రస్తుతం ఊర్వశి పట్టణ ప్రాంతాలలోని మురికివాడలకు చెందిన సుమారు 1,000 మంది బాలికలకు స్వయంగా నాణ్యతమైన విద్యను అందిస్తు న్నారు. స్టడీ హాల్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ నేరుగా 4,000 మంది విద్యార్థులకు విద్యను అందిస్తోంది. ఇందులో మధ్యతరగతి పట్టణ పిల్లలు, పేద ప్రాంతాల నుండి వెనుక బడిన బాలికలు, అబ్బాయిలు, బడి బయట పిల్లలు, గ్రామీణ పిల్లలు కూడా ఉంటారు. ఊర్వశి చేస్తున్న కార్యక్రమాలు ఒబామా ఫౌండేషన్ గ్లోబల్ గర్ల్స్ అలయన్స్, క్లింటన్ ఫౌండేషన్‌లు కూడా గుర్తించాయి.

మిమ్మల్ని కొనసాగించేది ఏమిటి?

నేటికీ సమాజంలో నెలకొన్న లింగ అసమానత వల్ల సమస్య పరిష్కారానికి దూరంగా ఉంది. కాబట్టి మేము ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సి ఉంది. అయినా నేటి వరకు మా అబ్బాయిలు, అమ్మాయిలతో కలిసి మేము సాధించిన విజయం నాకు కొనసాగడానికి శక్తితో పాటు ఇంకా సాధించగలం అనే ఆశ, ధైర్యాన్ని ఇస్తున్నాయి. ఇదే నేను నా పనిని కొనసాగించడానికి ముఖ్య కారణం.

మహిళా హక్కుల కార్యకర్తగా, విద్యావేత్తగా సమాజానికి మీరేం చెప్పాలనుకుంటున్నారు?

లింగ వివక్ష లేని ప్రపంచం మనందరికీ మంచిది. మన ఇళ్లలో, మన కమ్యూనిటీలలో, మన దేశంలో దానిని సాధించడానికి మనమందరం కలిసి పోరాడాలి. ఇంట్లో, సమాజంలో మహిళలకు అన్ని విధాలుగా సమాన పౌరులుగా ఉండే హక్కును కల్పించకుండా మన దేశం పూర్తి సామర్థ్యాన్ని సాధించలేదు. దేశంలో విద్యా అవకాశాలు లోతుగా, విస్తృతంగా ఉండాలి. అప్పటి వరకు భారతదేశం పూర్తి ప్రజాస్వామ్య దేశం అని మనం చెప్పుకోలేము. ■



భారతరత్న పురస్కారాలు ప్రదానం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావుతో పాటు.. మరో ముగ్గురికి భారత రత్న పురస్కారాలను ప్రదానం చేశారు. శనివారం నాడిక్కడ రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ అవార్డులు అందజేశారు. మొత్తం ఐదుగురికి కేంద్ర ప్రభుత్వం భారత రత్నలు ప్రకటించగా.. బీజేపీ సీనియర్ నేత అద్వానీ అనారోగ్యం కారణంగా కార్యక్రమానికి హాజరుకాలేదు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తరపున ఆయన కుమారుడు పీవీ ప్రభాకర్ రావు భారత రత్న పురస్కారం అందుకున్నారు. అలాగే చౌదరి చరణ్ సింగ్ తరపున ఆయన కుమారుడు జైన్ చౌదరి, మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ తరపున ఆయన కుమారుడు రామ్‌నాథ్ ఠాకూర్, వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్.స్వామినాథన్ తరపున ఆమె కుమార్తె డాక్టర్ నిత్య పురస్కారాలు అందుకున్నారు.

వెళ్లి ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా అద్వానీ నివాసానికి వెళ్లి అద్వానీని సన్మానించనున్నారు. నలుగురికి మరణాంతరం ఈ పురస్కారాలు ప్రకటించగా.. వీరిలో ఇద్దరు మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చౌదరి చరణ్ సింగ్‌తో పాటు బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్, వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ ఉన్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే తదితరులు హాజరయ్యారు.

కాంగ్రెస్ ఖాతాలో జీహెచ్ఎంసీ..?

(మొదటిపేజి తరువాయి)

రాష్ట్రవ్యాప్తంగా పలు మున్సిపాల్టీల పాలకవర్గాలు కాంగ్రెస్ ఖాతాలోకి వచ్చాయి. ఈ క్రమంలో బల్దియా పరిధిలో సైతం మార్పు తప్పేలా లేదు. ఇప్పటికే బల్దియా మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియొద్దీన్, చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవీ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. తాజాగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్ పెద్దలతో మరికొంత మంది కార్పొరేటర్లు టచ్‌లో ఉన్నట్టు తెలుస్తోంది.

హస్తం గూటికి మరికొంత మంది..

గ్రేటర్ హైదరాబాద్‌లో 150 వార్డులకుగాను గత ఎన్నికల్లో కాంగ్రెస్ రెండు స్థానాలను మాత్రమే గెలుచుకుంది. ఈ క్రమంలో ఇటీవల కొందరు కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరడంతో ఆ పార్టీ బలం పెరిగింది. ముఖ్యంగా ఎంపీ ఎన్నికల్లోపు బీఆర్ఎస్, బీజేపీ నుంచి దాదాపు 30 నుంచి 40 మంది కార్పొరేటర్లు కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారని తెలుస్తోంది. ఇప్పటికే కొందరు కార్పొరేటర్లు కాంగ్రెస్ పెద్దలతో మంతనాలు చేసుకుని, అంతర్గత ఒప్పందాలు చేసుకున్నట్టు సమాచారం. మరో రెండుమూడు వారాల్లో పలువురు కార్పొరేటర్లు హస్తం గూటికి చేరడం ఖాయంగా కనిపిస్తోంది.

రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్న ఎమ్మెల్యేలు కాంగ్రెస్ గూటికి చేరేందుకు అధికసంఖ్యలో సుముఖత చూపిస్తున్న విషయం తెలిసిందే. అన్నీ అనుకున్నట్టు జరిగితే మరికొద్ది రోజుల్లోనే ఐదారుగురు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారని సమాచారం. అదే దారిలో కార్పొరేటర్లూ సిద్ధమవుతున్నారు. అదే జరిగితే గ్రేటర్ సైతం కాంగ్రెస్ ఖాతాలో చేరుతుంది.

కరెంటు కోతలు... నీటి కొరత ఉండొద్దు

(మొదటిపేజి తరువాయి)

యూనిట్ల సరఫరా చేశామని గణాంకాలతో వివరించారు. గత ఏడాది మార్చి 14న 297.89 మిలియన్ యూనిట్లు సరఫరా అత్యధిక రికార్డు కాగా, ఈ ఏడాది 308.54 మిలియన్ యూనిట్లతో కొత్త రికార్డు నమోదైందని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనూ గత ఏడాదితో పోలిస్తే విద్యుత్ డిమాండ్ బాగా పెరిగిందనీ, మే నెలలో ఉండాల్సిన డిమాండ్ మార్చి నెలలోనే వచ్చిందని చెప్పారు. ఏదేమైనా రాష్ట్రంలో పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలకు కరెంటు, తాగునీటి సమస్యలు రాకుండా అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని రెండు శాఖల అధికారుల్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

వామపక్షాలకూ ఐటీ నోటీసులు

(మొదటిపేజి తరువాయి)

ఇప్పుడు నోటీసు పంపింది. గతంలో తనకు అందిన నోటీసుపై పలు సందర్భాలలో వివరణలు ఇవ్వడం జరిగిందని సీపీఐ (ఎం) వివరించింది. 'గత సంవత్సరం మే 13న మాకు నోటీసు పంపారు. సెక్షన్ 13ఏ కింద పన్ను మినహాయింపు కోరుతూ మేము పంపిన అభ్యర్థనను తోసిపుచ్చినట్లు అందులో తెలిపారు. రూ.22,66,30,515 చెల్లించాలని చెప్పారు. ఈ షోకాజ్ నోటీసుకు కేవలం నాలుగు రోజుల వ్యవధిలోనే...అంటే 2023 మే 13 లోగా సమాధానం ఇవ్వాలని సూచించారు. సవివరమైన సమాధానం అందజేసేందుకు వాస్తవాలను సేకరించాల్సి ఉన్నందున మే 29 వరకూ గడువు ఇవ్వాలని మే 16న కోరాము. అయితే మే 23న ఆదాయపన్ను శాఖ తుది ఆదేశాలు జారీ చేసింది. సీపీఐ (ఎం) సమాధానం దాఖలు చేయలేదని అభియోగం మోపింది. 2016-17 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.15.59 కోట్ల పన్ను విధించింది' అని తెలియజేసింది.

కోర్టు మెట్టికాయలు వేసినా...

ఈ వ్యవహారంపై సీపీఐ (ఎం) ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. సమాధానం ఇచ్చేందుకు గడవు పొడిగింపు కోరుతూ పార్టీ నుండి తనకు అభ్యర్థన ఏదీ అందలేదని ఆదాయపన్ను శాఖ చేసిన వాదనను న్యాయస్థానం తోసిపుచ్చింది. సాధారణంగా ఇలాంటి కేసుల్లో గడువు పొడిగింపులు సర్వసాధారణంగా జరుగుతూనే ఉంటాయి. ఐటీ శాఖ స్పందించే వర కూ (జూలై నెల) సీపీఐ (ఎం) ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది.

2022 నుండి సాగుతూనే ఉంది

సీపీఐ (ఎం)కు సంబంధించిన పన్ను వివాదం 2022లో మొదలై ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. కానీ కాంగ్రెస్, సీపీఐకి మాత్రం లోక్‌సభ ఎన్నికలకు ముందే నోటీసులు జారీ చేశారు. ఇక్కడ గమనించాల్సిన విషయమేమంటే ఎన్నికల బాండ్ల పథకంపై అనేక పౌర సమాజాలు న్యాయస్థానంలో పిటిషన్లు దాఖలు చేసినప్పటికీ రాజకీయ పార్టీలలో ఒక్క సీపీఐ (ఎం) మాత్రమే కోర్టును ఆశ్రయించింది. 'ప్రతిపక్ష పార్టీలను లక్ష్యంగా చేసుకొని ఇలా నోటీసులు పంపుతున్నారని చెప్పడానికి ఆధారాలేవీ లేవు కానీ అది కేవలం కాకతాళీయం మాత్రం కాదు' అని సీపీఐ (ఎం) వర్గాలు 'ది వైర్' పోర్టల్‌కు తెలిపాయి.

బీజేపీకీ జరిమానా వేయాలన్న ఖర్గే

ప్రతిపక్ష ఇండియా కూటమిలో కాంగ్రెస్, సీపీఐ (ఎం), సీపీఐ పార్టీలు భాగస్వాములన్న విషయం తెలిసిందే. మద్యం కుంభకోణంలో అమ్‌ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టుకు వ్యతిరేకంగా ఈ పార్టీలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి. 'ప్రతిపక్షాలపై సమర్థనీయం కాని ఇలాంటి చర్యలకు పాల్పడాలని ఆదాయపన్ను శాఖపై ఎవరు ఒత్తిడి తెస్తున్నారు?' అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ప్రశ్నించారు. అధికార బీజేపీ రూ.4,600 కోట్ల పన్ను బకాయిలు చెల్లించాల్సి ఉన్నదని, అయితే దానికి మినహాయింపు ఇచ్చారని ఆయన ఆరోపించారు. '2017-18లో 1297 మంది వ్యక్తులు తమ పేర్లు, చిరునామాలు వెల్లడించకుండా బీజేపీకి రూ.42 కోట్లు అందించారని ఎన్నికల కమిషన్ అందజేసిన సమాచారం స్పష్టంగా చెబుతోంది. కేవలం రూ.14 లక్షల డిపాజిట్లకే కాంగ్రెస్‌కు రూ.135 కోట్ల జరిమానా విధించారు. మా పార్టీ బ్యాంక్ ఖాతాలు స్తంభింపజేశారు. ఈ లెక్కన గత ఏడు సంవత్సరాలలో బీజేపీకి రూ.4,600 కోట్ల జరిమానా విధించాల్సి ఉంటుంది' అని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఖర్గే వ్యాఖ్యానించారు.

ఇద్దరు అదనపు ఎస్పీలపై వేటు

(మొదటిపేజి తరువాయి)

అధికారులను దర్యాప్తు అధికారులు ప్రశ్నించినట్టు తెలిసింది. కొంత వరకు సమాచారమిచ్చిన వీరు.. మరికొంత సమాచారాన్ని దాటవేసే ప్రయత్నం చేసినట్టు సమాచారం.

ఈ కేసులో అరెస్టయిన రాధాకిషన్‌రావు నగర టాస్క్‌ఫోర్స్ ఓఎస్డీగా గత ప్రభుత్వ అధికార పక్షానికి అసెంబ్లీ ఎన్నికలలో సంపూర్ణంగా సహకరించినట్టు దర్యాప్తు అధికారుల దృష్టికి వచ్చింది. కొన్ని కోట్ల రూపాయలను అధికార పక్షానికి చెందిన కొందరు కీలక నాయకుల సూచనల మేరకు టాస్క్‌ఫోర్స్‌కు చెందిన అధికారిక వాహనాలలోనే మూడో కంటికి తెలియకుండా గమ్యస్థానాలకు చేర్చినట్టు దర్యాప్తు అధికారులకు తెలిసింది. హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలేగాక వివిధ జిల్లాల్లోని మారుమూల ప్రాంతాలకు కూడా రాధాకిషన్‌రావు ఈ డబ్బులను చేరవేసినట్టు సమాచారం. ఇందుకోసం, టాస్క్‌ఫోర్స్‌లోనే తనకు అనుకూలమైన టీంను తయారు చేసుకొని వారిని ఇదే పనికి ఉపయోగించుకున్నట్టు తెలిసింది.

ఈ విషయంలో మరికొందరు అధికారుల నుంచి దర్యాప్తు అధికారులు సమాచారాన్ని సేకరిస్తున్నట్టు సమాచారం. తాజాగా, భుజంగరావు, తిరుపతన్నలను విచారిస్తున్న అధికారులు.. ఫోన్ ట్యాపింగ్, తద్వారా కొందరు వ్యాపారుల నుంచి దండుకున్న డబ్బులు, వాటిని వినియోగించుకున్న తీరుకు సంబంధించి మరింత సమాచారాన్ని సేకరిస్తున్నారని తెలిసింది. ఈ నేపథ్యంలోనే శనివారం మరో ఇద్దరు ఎస్ఐబీకి చెందిన ఇన్‌స్పెక్టర్లను పిలిచి స్పెషల్ టీం అధికారులు విచారిస్తున్నట్టు సమాచారం. ఈ క్రమంలో ప్రస్తుతం ఇతర విభాగాల్లో పని చేస్తున్న ఇద్దరు ఐజీ స్థాయి అధికారులను కూడా విచారించటానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నట్టు తెలిసింది.

రాధాకిషన్‌రావును కూడా మరింత లోతుగా విచారించటానికి ఆయనను కస్టడీకి తీసుకోవటానికి అవసరమైన పిటిషన్‌ను సోమవారం నాడు అధికారులు కోర్టులో దాఖలు చేయబోతున్నట్టు తెలిసింది. పోలీసు శాఖలో భాగమైన ఎస్ఐబీ.. రాష్ట్ర డీజీపీ పర్యవేక్షణ కిందనే పని చేస్తుందనీ, ఆయనకు తెలియకుండా ఎస్ఐబీలో ఒక్క చర్య కూడా సాగదనీ, ఈ నేపథ్యంలో ఎస్ఐబీలో చోటు చేసుకున్న అక్రమ ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి అప్పటి డీజీపీని కూడా విచారించాలని ప్రతిపక్షాల నుంచి ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతున్నది.

ముందస్తు బెయిల్‌తో న్యాయం అందకుండా పోరాదు : సుప్రీం రూలింగ్

న్యూఢిల్లీ : అనేక కేసుల్లో బెయిల్ ఒక నిబంధన అని, కానీ ముందస్తు బెయిల్ మాత్రం కాదని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. ముందస్తు బెయిల్ న్యాయం అందకుండా పోవడానికి దారి తీయరాదని, ముఖ్యంగా మహిళలపై జరిగిన తీవ్రమైన నేరాల్లో ఈ పరిస్థితి ఎదురుకాకూడదని పేర్కొంది. ముందస్తు బెయిల్ మంజూరు చేసేందుకు న్యాయస్థానాలకు గల అధికారం అసాధారణమైనదని, అంతేకానీ ఎవరు అడిగితే వారికి ఇచ్చేది కాదని జస్టిస్ సి.టి.రవికుమార్, జస్టిస్ సంజయ్‌కుమార్‌లతో కూడిన బెంచ్ పేర్కొంది. ప్రతి ఒక్క కేసులోనూ వాస్తవాలు, పరిస్థితులపై ఆధారపడి, కోర్టు విచక్షణాధికారంతో మంజూరు చేయాల్సిన అంశమని ఇటీవల ఒక తీర్పు సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. బీహార్‌లో మహిళలపై దాడులు సహా తీవ్రమైన నేరాలకు పాల్పడి ఇండియన్ పీనల్ కోడ్ నిబంధనల కింద నమోదైన కేసుల్లోని వ్యక్తులు ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేయగా వాటిని విచారించిన న్యాయస్థానం పై తీర్పునిచ్చింది.

పాట్నా హైకోర్టు వారి ముందస్తు బెయిల్ విజ్ఞప్తిని తిరస్కరించింది. దాంతో వారు సుప్రీంను ఆశ్రయించారు. సుప్రీం కూడా హైకోర్టు నిర్ణయాన్నే సమర్థించింది. తీవ్రమైన నేరాల్లోని నిందితులకు ఇలా ముందస్తు బెయిల్ పేరుతో రక్షణ కల్పించేటపుడు న్యాయస్థానాలు చాలా జాగ్రత్తగా ఆచితూచి వ్యవహరించాలని సూచించింది. కొన్నిసందర్భాల్లో ఈ ముందస్తు బెయిల్‌తో సాక్ష్యాధారాలు నాశనమవడానికి దారి తీస్తుందని హెచ్చరించారు. అవాంఛనీయమైన అరెస్టులు జరుగుతాయనుకున్నపుడు వ్యక్తిగత స్వేచ్ఛను రక్షించుకోవడానికి ఉద్దేశించిన తాత్కాలిక రక్షణే ఈ ముందస్తు బెయిల్ అని అన్నారు. అర్హమైన కేసుల్లో ముందస్తు బెయిల్‌ను మంజూరు చేయరాదని చెప్పడం తమ తీర్పు ఉద్దేశం కాదని జస్టిస్ రవికుమార్ చెప్పారు.

ప్రతి పౌరుడిపై రూ.లక్షన్నర అప్పు

(మొదటిపేజి తరువాయి)

సుమారు రూ.14.13 లక్షల కోట్ల రుణం తీసుకోనున్నట్టు ఇటీవల బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారని ప్రియాంక గాంధీ తాజాగా సామాజిక మాధ్యమం ఎక్స్ అకౌంట్‌లో ప్రశ్నించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రూ.14 లక్షల కోట్లు అప్పు తీసుకోవాలని ఆర్థిక శాఖ ప్రతిపాదించింది. ఎందుకోసం ఆ డబ్బు అని ప్రియాంక ఈ సందర్భంగా మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి 2014 వరకు దేశం చేసిన అప్పు రూ.55 లక్షల కోట్లు మాత్రమే. కానీ గడిచిన పదేండ్లలో మోడీ సర్కారు ఆ రుణాన్ని రూ.205 లక్షల కోట్లకు చేర్చింది. అంటే మోడీ సర్కారు గత పదేండ్లలో సుమారు రూ.150 లక్షల కోట్ల అప్పు చేసింది. దీంతో దేశంలోని ప్రతి పౌరుడిపై రూ.1.5 లక్షల అప్పు ఉన్నట్టు ఆమె పేర్కొన్నారు.

కేజ్రీవాల్ అరెస్టును నిరసిస్తూ నేడు ఢిల్లీలో భారీ బహిరంగసభ

- హాజరుకానున్న 'ఇండియా' వేదిక అగ్రనేతలు రాహుల్, ఖర్గే, ఏచూరి

న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అక్రమంగా అరెస్టు చేయడాన్ని, ప్రతిపక్ష పార్టీలపై దర్యాప్తు సంస్థలతో దాడులు చేయిస్తూ మోడీ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడడాన్ని నిరసిస్తూ ఆదివారం భారీ బహిరంగసభ నిర్వహించేందుకు 'ఇండియా' వేదిక సిద్ధమైంది. ఇక్కడి రామ్‌లీలా మైదానంలో నిర్వహించే ఈ సభకు కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, ఎన్‌సీపీ అధినేత శరద్‌పవార్, జార్ఖండ్ సీఎం చంపయీ సొరేన్, మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాకరే, బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్, డీఎంకే నాయకుడు తిరుచ్చి శివ, టీఎంసీ నేత డెరెక్ ఓబ్రెయిన్, సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సీపీఐ(ఎంఎల్), ఫార్వర్డ్ బ్లాక్ అగ్రనేతలు హాజరవుతారు.

19 నుంచి జూన్ 1 వరకూ ఎగ్జిట్ పోల్స్‌పై నిషేధం

న్యూఢిల్లీ : ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకూ ఎగ్జిట్ పోల్స్‌ను నిషేధిస్తూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) శనివారం నోటిఫికేషన్ విడుదల చేసింది. పోలింగ్ ముగియడానికి నిర్ణయించిన సమయంతో ముగిసే 48 గంటల వ్యవధిలో ఒపీనియన్ పోల్స్, మరేదైనా పోల్ సర్వేతో సహా ఎన్నికలను ప్రభావితం చేసే వాటిని నిషేధిస్తున్నట్లు పేర్కొంది. ఏప్రిల్ 19వ తేదీ ఉదయం 7.00 గంటల నుంచి జూన్ 1వ తేదీ సాయంత్రం 6.30 గంటల మధ్య ఎగ్జిట్ పోల్స్ నిర్వహించడం, ప్రచురించడం లేదా ప్రచారం చేయడంపై నిషేధం విధించింది. లోక్‌సభ ఎన్నికలతోపాటు ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, ఒడిశా, సిక్కిం అసెంబ్లీలకు కూడా ఎన్నికలు జరగనున్నాయి. 12 రాష్ట్రాల్లోని 25 అసెంబ్లీ నియోజకవర్గాలకు విడివిడిగా ఉప ఎన్నికలు కూడా జరుగనున్నాయి.

అరుణాచల్‌లో 10 స్థానాల్లో బీజేపీకి ఏకగ్రీవం

- 50 స్థానాల్లోనే పోటీ

న్యూఢిల్లీ : అరుణాచల్ ప్రదేశ్‌లోని 60 అసెంబ్లీ స్థానాలకుగాను 10 స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుత సీఎం పెమా ఖండూ ఒక్కరే ముక్తో నుంచి పోటీ చేయడంతో ఆయన ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. నామినేషన్ల ప్రక్రియకు చివరి తేదీ అయిన ఈ నెల 30 వరకూ ఆయా నియోజకవర్గాల్లో ఒక్కొక్కరు మాత్రమే నామినేషన్లు వేసినట్లు రాష్ట్ర ఎన్నికల అధికారులు తెలిపారు.

ఐపీఎల్‌లో నేడు
హైదరాబాద్ X గుజరాత్
వేదిక : అహ్మదాబాద్ ,సమయం : మ. 3.30
సూపర్‌కింగ్స్ X క్యాపిటల్స్
వేదిక : విశాఖపట్నం ,సమయం : రా.7.30
స్టార్‌స్పోర్ట్స్‌లో ప్రసారం..



సన్‌రైజర్స్‌కు ఎదురుందా?

నేడు గుజరాత్‌తో హైదరాబాద్ పోరు



అహ్మదాబాద్ : సన్‌రైజర్స్ హైదరాబాద్. ఐపీఎల్‌లో ఇప్పుడు అందరూ చర్చించుకుంటున్న జట్టు. గత సీజన్‌లో పేలవ బ్యాటింగ్‌తో స్వల్ప స్కోర్లతో ఆపసోపాలు పడిన హైదరాబాద్.. ఈ సీజన్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగుతోంది. తొలి రెండు మ్యాచుల్లోనూ 200 పైచిలుకు పరుగులు సాధించింది. ముంబయి ఇండియన్స్‌పై 277 పరుగులతో ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక స్కోరు సాధించిన రికార్డును సొంతం చేసుకుంది. ధనాధన్ బ్యాటింగ్ మంత్ర జపిస్తున్న సన్‌రైజర్స్ నేడు గుజరాత్ టైటాన్స్‌తో తలపడనుంది. తొలి రెండు మ్యాచుల్లో ఓ విజయం సాధించిన ఇరు జట్లు నేడు రెండో విజయంపై కన్నేసి బరిలోకి దిగుతున్నాయి.

ట్రావిశ్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్, అభిషేక్ శర్మ, ఎడెన్ మార్‌క్రామ్.. సన్‌రైజర్స్‌కు చారిత్రక స్కోరు అందించిన విధ్వంసక బ్యాటర్లు. చివరగా అహ్మదాబాద్‌లో ప్రపంచకప్ ఫైనల్లో భారత్‌కు గాయం చేసే ఇన్నింగ్స్ ఆడిన ట్రావిశ్ హెడ్ నేడు సన్‌రైజర్స్ తరఫున ఆ జోరు కొనసాగించేందుకు చూస్తున్నాడు. టాప్ ఆర్డర్‌లో ట్రావిశ్ హెడ్ ఇన్నింగ్స్ హైదరాబాద్‌కు ఎక్స్‌ఫ్యాక్టర్‌గా నిలుస్తుంది. అభిషేక్ శర్మ కలల ఇన్నింగ్స్‌తో అందరినీ మెప్పించాడు. మయాంక్ అగర్వాల్ సైతం ఈ ధనాధన్ బృందంలో చేరితే హైదరాబాద్‌కు ఎదురుండదు. మార్‌క్రామ్, క్లాసెన్ జోడీగా దక్షిణాఫ్రికాకు ఎన్నో అద్భుత ఇన్నింగ్స్‌లు ఆడారు. ఇప్పుడు ఆ పని సన్‌రైజర్స్ తరఫున కొనసాగిస్తున్నారు. కెప్టెన్ పాట్ కమిన్స్ సన్‌రైజర్స్ రాత మార్చినట్టే కనిపిస్తున్నాడు. కఠిన సమయంలో కమిన్స్ ముందుండి జట్టును నడిపిస్తున్న తీరు విమర్శకుల మెప్పు పొందుతుంది. భువనేశ్వర్ కుమార్, నటరాజన్, షాబాజ్ అహ్మద్‌లు బంతితో కమిన్స్‌కు సహకరిస్తే హైదరాబాద్‌కు మరో విజయం ఖాయమే.



లక్నో సూపర్ విక్టరీ

• ఛేదనలో పంజాబ్ కింగ్స్ చతికిల • లక్నో 199/8, పంజాబ్ 178/5

నవతెలంగాణ-లక్నో

ఐపీఎల్17లో లక్నో సూపర్ జెయింట్స్ బోణీ కొట్టింది. పంజాబ్ కింగ్స్‌పై 21 పరుగుల తేడాతో సూపర్ విక్టరీ సాధించింది. 200 పరుగుల భారీ ఛేదనలో పంజాబ్ కింగ్స్‌కు ఓపెనర్లు శిఖర్ ధావన్ (70, 50 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సులు), జానీ బెయిర్‌స్టో (42, 29 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సులు) 102 పరుగుల సెంచరీ భాగస్వామ్యంతో అదిరే ఆరంభం అందించారు. కానీ ప్రభుసిమ్రన్ (19), జితేశ్ శర్మ (6), శామ్ కరన్ (0) నిరాశపరిచారు. లియాం లివింగ్‌స్టోన్ (28 నాటౌట్, 17 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులు) పోరాడినా ఫలితం లేకపోయింది. 20 ఓవర్లలో పంజాబ్ కింగ్స్ 5 వికెట్లకు 178 పరుగులే చేసింది. అంతకుముందు, క్వింటన్ డికాక్ (54, 38 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సులు) అర్థ సెంచరీతో కదం తొక్కగా.. తాత్కాలిక కెప్టెన్ నికోలస్ పూరన్ (42, 21 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సులు), ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్య (43 నాటౌట్, 22 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సులు) ధనాధన్ ఇన్నింగ్స్‌లతో చెలరేగారు. డికాక్, పూరన్, కృనాల్ రాణించటంతో పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్‌జెయింట్స్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 199 పరుగుల భారీ స్కోరు సాధించింది.

డికాక్ దంచేశాడు :

టాస్ నెగ్గిన లక్నో సూపర్‌జెయింట్స్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఇంపాక్ట్ ప్లేయర్ కెఎల్ రాహుల్ (15, 9 బంతుల్లో 1 ఫోర్, సిక్స్) అర్షదీప్ సింగ్‌కు వికెట్ ఇచ్చుకోగా ఓ సిక్సర్, ఫోర్ బాదాడు. కానీ అతడి ఓవర్లో వేగంగా వికెట్ కోల్పోయాడు. దేవదత్ పడిక్కల్ (9) మళ్లీ నిరాశపరిచాడు. మరో ఓపెనర్ క్వింటన్ డికాక్ (54) అంచనాలను అందుకున్నాడు. ఆరంభంలో జట్టును దూకుడుగా నడిపించాడు. రెండు సిక్సర్లు, ఐదు ఫోర్లతో 34 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించిన డికాక్.. జట్టును భారీ స్కోరు దిశగా తీసుకెళ్లాడు. మార్కస్ స్టోయినిస్ (19) రెండు సిక్సర్లతో మెరిసినా.. వికెట్ నిలుపుకోలేదు. ఆయుశ్ బదాని (8) సైతం విఫలమయ్యాడు. ఈ సమయంలో నికోలస్ పూరన్ (42), కృనాల్ పాండ్య (43 నాటౌట్) దంచి కొట్టారు. పూరన్ మూడు సిక్సర్లు, మూడు ఫోర్లతో దండయాత్ర చేయగా.. పాండ్య సైతం నాలుగు ఫోర్లు, రెండు సిక్సర్లతో మోత మోగించాడు. డెత్ ఓవర్లలో ఈ ఇద్దరు ధనాధన్ మెరుపులతో చెలరేగటంతో లక్నో సూపర్‌జెయింట్స్ భారీ స్కోరు నమోదు చేసింది. పంజాబ్ కింగ్స్ బౌలర్లలో శామ్ కరన్ ఆకట్టుకున్నాడు. కరన్ మూడు వికెట్లు పడగొట్టగా.. అర్షదీప్ సింగ్ రెండు వికెట్లు తీసుకున్నాడు. రబాడ, రాహుల్ చాహర్ చెరో వికెట్ ఖాతాలో వేసుకున్నారు. హర్‌ప్రీత్ బరార్ వికెట్ తీయకున్నా పరుగుల నియంత్రణ పాటించాడు. హర్షల్ పటేల్ (45/0) భారీగా పరుగులు సమర్పించుకున్నాడు.

తీరంలో ఐపీఎల్ సందడి

విశాఖలో నేడు ఢిల్లీ, చెన్నై ఢీ



విశాఖపట్నం : ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) సందడి విశాఖపట్నం తీరానికి చేరుకుంది. ఢిల్లీ క్యాపిటల్స్ తొలి రెండు ఆతిథ్య మ్యాచులను విశాఖపట్నంలో ఆడనుంది. ఇందులో భాగంగా నేడు చెన్నై సూపర్‌కింగ్స్‌తో ఢిల్లీ క్యాపిటల్స్ తలపడనుంది. మెగా మ్యాచ్ కోసం ఇరు జట్లు ఇప్పటికే విశాఖకు చేరుకోగా.. ఐపీఎల్ వినోదం కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సూపర్‌కింగ్స్, క్యాపిటల్స్ మ్యాచ్ నేడు రాత్రి 7.30 గంటలకు ఆరంభం.

హ్యాట్రిక్ ఎవరికి : ఐపీఎల్17లో సూపర్‌కింగ్స్, క్యాపిటల్స్ విభిన్న ఆరంభాలను దక్కించుకున్నాయి. చెన్నై తొలి రెండు మ్యాచుల్లో సాధికారిక విజయాలు నమోదు చేయగా.. ఢిల్లీ రెండు మ్యాచుల్లోనూ పేలవ ప్రదర్శనతో ఓటమి పాలైంది. విదేశీ, స్వదేశీ క్రికెటర్ల సూపర్ ఫామ్‌తో సూపర్‌కింగ్స్‌కు ఎదురు లేదు. కానీ ఢిల్లీ క్యాపిటల్స్ పరిస్థితి దారుణం. బంతితో, బ్యాట్‌తో ఆ జట్టు కనీస పోటీ ఇవ్వటం లేదు. ఓవరాల్‌గా పోరాటతత్వమే లోపించింది. క్యాపిటల్స్‌ను గట్టెక్కించగల సమర్థ ఆటగాళ్లు ఆ శిబిరంలో కరువయ్యారు. సూపర్‌కింగ్స్ నెగ్గితే ఆ జట్టుకు హ్యాట్రిక్ విజయం కానుండగా.. ఢిల్లీ క్యాపిటల్స్‌కు అది హ్యాట్రిక్ ఓటమి అవుతుంది. రచిన్ రవీంద్ర, డార్లీ మిచెల్, శివం దూబె, ముస్తాఫిజుర్ రెహమాన్, మతీశ పతిరణలు సూపర్‌కింగ్స్‌కు... రిషబ్ పంత్, మిచెల్ మార్ష్, పృథ్వీ షా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ క్యాపిటల్స్‌కు కీలకం కానున్నారు.

మద్యం మత్తులో మహిళా అథ్లెట్లపై దాడి!

ఏఐఎఫ్‌ఎఫ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు దీపక్ శర్మపై తీవ్ర ఆరోపణలు



గోవా : స్పెయిన్ మహిళల ఫుట్‌బాల్ జట్టు ఎదుర్కొన్న తరహా సంఘటన భారత ఫుట్‌బాల్‌లోనూ వెలుగుచూసింది. అఖిలభారత ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్‌ఎఫ్) ఎగ్జిక్యూటివ్ సభ్యుడు, హిమాచల్ ప్రదేశ్ ఫుట్‌బాల్ సంఘం కార్యదర్శి దీపక్ శర్మ మహిళా అథ్లెట్లపై భౌతిక దాడికి పాల్పడిన ఘటన గోవాలో జరిగింది. ఇండియన్ ఉమెన్స్ లీగ్2లో పాల్గొనేందుకు హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన ఖాద్ ఎఫ్‌సీ జట్టుకు గోవాకు వచ్చింది. గోవాకు బయల్దేరినప్పటి నుంచి మద్యం సేవిస్తున్న దీపక్ శర్మ.. రాత్రి వేళల్లో మహిళా అథ్లెట్లు గది తలుపులు తెరిచే ఉంచాలని వాట్సాప్ గ్రూప్‌లో ఓపెన్ మెసేజ్ చేశారు. ఇందుకు విరుద్ధంగా వ్యవహరించిన అమ్మాయిలపై దీపక్ శర్మ దాడి చేసినట్టు తెలుస్తోంది. 'మ్యాచ్‌లో గాయపడిన కారణంగా ఆ రోజు డిన్నర్ చేయలేదు. రాత్రి 11 గంటలకు బాగా ఆకలి వేయటంతో గుడ్లు ఉడకబెట్టుకునేందుకు కిచెన్‌లోకి వెళ్లాను. ఈ సమయంలో వచ్చిన దీపక్ శర్మ ఆగ్రహంతో ఊగిపోతూ దాడి చేశాడు. మా రూమ్‌లో ఓ అమ్మాయి డ్రెస్ మార్చుకుంటున్నా.. కనీసం తలుపు కొట్టకుండా లోపలికి ప్రవేశించి విచక్షణ రహితంగా కొట్టాడు. మహిళల జట్టుతో ఉంటూ మద్యం సేవిస్తున్నా టీమ్ మేనేజర్ నందిత శర్మ (దీపక్ శర్మ భార్య) ఆయననే వెనకేసుకొచ్చింది. దీపక్ శర్మ నుంచి మాకు ప్రాణహాని ఉంది. తక్షణమే చర్యలు తీసుకోవాలి' అని పాలక్ వర్మ, రితికా ఠాకూర్ అనే అథ్లెట్లు టోర్నమెంట్ నిర్వాహకులకు ఫిర్యాదు చేశారు.

విజేతలకు రూ. 3 లక్షల నగదు బహుమతి

17వ హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ టోర్నీ ఆరంభం



హైదరాబాద్ : 17వ హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ శనివారం ఘనంగా ఆరంభమైంది. హైదరాబాద్‌లోని లేక్‌వ్యూ టెన్నిస్ అకాడమీలో తెలంగాణ రాష్ట్ర అవినీతి నిరోధక విభాగం (ఏసీబీ) డైరెక్టర్ ఆఫ్ జనరల్ సి.వి ఆనంద్‌తో కలిసి హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ అసోసియేషన్ (హెచ్‌ఓటీఏ) అధ్యక్షుడు నంద్యాల నర్సింహారెడ్డి పోటీలను ప్రారంభించారు. ఈ టోర్నీలో దేశవ్యాప్తంగా 300 మందికి పైగా క్రీడాకారులు పోటీపడుతున్నారు. పురుషుల ఓపెన్ విభాగంలో 30, 40, 50, 60, 70, 80 ప్లస్ వయో విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. అన్ని విభాగాల్లో విజేతలకు ఓవరాల్‌గా రూ. 3 లక్షల నగదు బహుమతి అందజేయనున్నారు. 'దేశవ్యాప్తంగా క్రీడాకారులు పోటీపడే టోర్నమెంట్‌ను ఏడాదిలో నాలుగుసార్లు నిర్వహిస్తున్న హెచ్‌ఓటీఏకు అభినందనలు. ఈ టోర్నీలో ఇప్పుడు అమెరికా నుంచి సైతం అథ్లెట్లు పోటీపడుతుండటం గొప్ప విషయం' అని సివి ఆనంద్ అన్నారు. 'ఎటువంటి లాభాపేక్ష లేకుండా హెచ్‌ఓటీఏ టోర్నీలు నిర్వహిస్తున్నాం. టోర్నమెంట్‌లో పోటీపడే క్రీడాకారులకు జెర్సీతో పాటు ఉచిత భోజన, వసతి సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని' నంద్యాల నర్సింహారెడ్డి తెలిపారు. అమెరికా ఎంబసీ నుంచి ఫ్రాంక్, లిండాలు, టోర్నమెంట్ డైరెక్టర్ వాసుదేవ రెడ్డి, హెచ్‌ఓటీఏ ఆఫీస్ బేరర్లు లగ్గాని శ్రీనివాస్, సదాశివ రెడ్డి, రమణ, మెహర్ ప్రకాశ్, చక్రి సహా అధికారిక స్పాన్సర్ టీఏఎస్‌ఎల్‌ఏ గ్రూప్ ఎండీ ఉదయ్ రెడ్డి తదితరులు టోర్నమెంట్ ఆరంభ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఫ్యాన్ వార్స్ స్పోర్ట్స్‌లో తగదు

హార్దిక్ పాండ్యకు అశ్విన్ మద్దతు



ముంబయి : భారతీయ సినిమా సంస్కృతి, ఫ్యాన్ వార్స్ కల్చర్ ఇప్పుడు భారత క్రికెట్‌లోకి ప్రవేశించిందని సీనియర్ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ అన్నాడు. హీరో ఆరాధన, హీరో కోసం ఫ్యాన్ వార్స్ సినిమాల్లో చూస్తుంటాం. ఇప్పుడు స్పోర్ట్స్‌లోనూ అదే తరహా కల్చర్ కనిపిస్తుంది. అహ్మదాబాద్, హైదరాబాద్‌లో హార్దిక్ పాండ్యను అభిమానులు హేళన చేశారు. ఇటువంటి సంస్కృతి ఏ మాత్రం మంచిది కాదని, అభిమానులు దీన్ని సరి చేసుకోవాలని అశ్విన్ కోరాడు. 'మార్కెటింగ్, బ్రాండింగ్, పీఆర్ వంటివి ఇందులో ఎన్నో అంశాలు ఉన్నాయి. హార్దిక్ పాండ్య మన ఆటగాడు. భారత జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తాడు. మనం ఎవరిని హేళన చేస్తున్నామో అర్థం చేసుకోవాలి. ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా క్రికెట్‌లో ఇటువంటివి ఎప్పుడైనా చూశామా?. భారత క్రికెట్‌లోనూ గంగూలీ సారథ్యంలో సచిన్.. సచిన్ సారథ్యంలో గంగూలీ ఆడారు. ఈ ఇద్దరూ రాహుల్ ద్రవిడ్ కెప్టెన్సీలో ఆడారు. ఈ ముగ్గురు అనిల్ కుంబ్లే సారథ్యంలో ఆడారు. ఈ నలుగురు దిగ్గజాలు ఎం.ఎస్ ధోని జట్టులో ఉన్నారు. విరాట్ కెప్టెన్సీలో ధోని ఆడాడు. ఆటలో ఇవన్నీ సర్వ సాధారణం. అభిమానులకు నచ్చిన క్రికెటర్, జట్టు, ఫ్రాంచైజీకి చీర్స్ కొట్టండి. కానీ అది మరో ఆటగాడిని హేళన చేసి కాదు' అని అశ్విన్ తన యూట్యూబ్ చానెల్‌లో అన్నాడు. ముంబయి ఇండియన్స్, రాజస్థాన్ రాయల్స్ ఏప్రిల్ 1న ముంబయి వాంఖడేలో తలపడనున్నాయి. హార్దిక్ పాండ్య కెప్టెన్‌గా తొలిసారి హోమ్ గ్రౌండ్ వాంఖడేలో ఆడనుండగా.. అభిమానుల స్పందన పట్ల సర్వత్రా ఆసక్తి నెలకొంది.

నవచిత్రం

దెయ్యాన్ని ప్రేమిస్తే?


ఆశిష్, వైష్ణవి చైతన్య

ఆశిష్, వైష్ణవి చైతన్య హీరో, హీరోయిన్లుగా శిరీష్ సమర్పణలో దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్ పై హర్షిత్ రెడ్డి, హన్షిత, నాగ మల్లిడి నిర్మించిన చిత్రం 'లవ్ మీ'. అరుణ్ భీమవరపు దర్శకుడు.

'ఇఫ్ యు డేర్' అనేది ఉప శీర్షిక. ఈ మూవీ నుంచి 'రావాలి రా' అనే పాటను శనివారం విడుదల చేశారు. ఈ సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో దిల్ రాజు మాట్లాడుతూ, 'ఐదుగురు సింగర్లతో పాటు వైష్ణవితో కీరవాణి ఈ పాటను పాడించారు. నేను కూడా ఇంతలా హమ్ చేశానంటే.. అందరూ ఈ పాటను హమ్ చేస్తూనే ఉంటారు. కీరవాణి ఎంతో మెలోడియస్‌గా ట్యూన్ చేశారు. ఈ స్టోరీ విన్నప్పుడు ఓ కొత్త కథ విన్న ఫీలింగ్ అనిపించింది. ప్రేక్షకులు ఎలాంటి రియాక్షన్ ఇస్తారో చూడాలి. సినిమా చూస్తున్నంత సేపు కూడా నెక్స్ట్ సీన్ ఏంటన్నది ఊహించలేరు. ఇది చాలా న్యూ అటెంప్ట్' అన్ని తెలిపారు.

'ఇది డిఫరెంట్ హర్రర్ థ్రిల్లర్ లవ్ స్టోరీ. ఇలాంటి కొత్త సినిమాలను ఆడియెన్స్ ఆదరిస్తారని ఆశిస్తున్నాను. ఏప్రిల్ 25న మా చిత్రం రాబోతోంది' అని హీరో ఆశిష్ చెప్పారు. హీరోయిన్ వైష్ణవి చైతన్య మాట్లాడుతూ,'సెల్లార్‌లో అద్భుతమైన సెట్ వేసి ఈ పాటను షూట్ చేశారు. ఆ రోజు బ్యాక్‌గ్రౌండ్‌లో సాంగ్ ప్లే అవుతుంటే నాకు ఎంతో భయం వేసింది. ఇంత మంచి పాట ఇచ్చిన చంద్రబోస్‌కి థ్యాంక్స్' అని చెప్పారు. దర్శకుడు అరుణ్ భీమవరపు మాట్లాడుతూ, 'ఘోస్ట్‌ని లవ్ చేస్తే ఎలా ఉంటుంది? అనే ఆలోచననే ఈ సినిమా' అని అన్నారు.

తమిళ నటుడు డేనియల్ బాలాజీ కన్నుమూత


డేనియల్ బాలాజీ

ప్రముఖ తమిళ నటుడు డేనియల్ బాలాజీ (48) గుండెపోటుతో కన్నుమూశారు. ఛాతీలో నొప్పి కారణంగా చెన్నైలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరిన ఆయన చికిత్స పొందుతూ శుక్రవారం తుదిశ్వాస విడిచారు. టీవీ సీరియల్స్‌తో కెరీర్ ఆరంభించిన డేనియల్ బాలాజీ తెలుగు, తమిళం, మలయాళం వంటి తదితర భాషలల్లో దాదాపు 40 చిత్రాల్లో నటించారు. తెలుగులో వెంకటేష్‌తో 'ఘర్షణ', నానితో 'టక్ జగదీష్' వంటి చిత్రాల్లో ఆయన నటించారు. 'డేనియల్ ఆకస్మిక మరణం దిగ్భ్రాంతికరమైనది. తన కళ్లను దానం చేసి ఎదుటివారి జీవితాల్లో వెలుగుల్ని నింపారు' అంటూ కమల్‌హాసన్‌తోపాటు పలువురు సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు.

ప్రతి మహిళ చూడాల్సిన సినిమా



సాయి సిద్ధార్థ్ మూవీ మేకర్స్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం.1గా తెరకెక్కిన సినిమా 'మెర్సి కిల్లింగ్'. సాయికుమార్, పార్వతీశం, ఐశ్వర్య, హారిక ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని సిద్ధార్థ్ హరియల, మాధవి తాలబత్తుల నిర్మించారు. సూరపల్లి వెంకటరమణ దర్శకుడు. వేదుల బాల కామేశ్వరి సమర్పిస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఘనంగా జరిగిన ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సాయికుమార్ మాట్లాడుతూ,'ప్రతి మహిళ చూడవలసిన సినిమా. ఆడవారిపై జరుగుతున్న అకృత్యాలు ఈ సినిమాలో కళ్ళకు కట్టినట్లు చూపించారు. స్వేచ్ఛ అనే అమ్మాయి చుట్టూ తిరిగే కథ ఇది. మరోసారి మరో మంచి పాత్రతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాను' అని అన్నారు.

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ఆధారంగా తెరకెక్కిన చిత్రం చిత్రమిది. 'స్వేచ్ఛ అనే అనాథ బాలిక తనకు న్యాయం జరగాలంటూ చేసే పోరాటం అందరికీ కనెక్ట్ అవుతుందని దర్శకుడు వెంకటరమణ ఎస్ తెలిపారు.

డబుల్ ధమాకా..


నితిన్

రాబిన్‌హుడ్

హీరో నితిన్ తనకు బ్లాక్ బస్టర్ 'భీష్మ' వంటి చిత్రాన్ని అందించిన దర్శకుడు వెంకీ కుడుముల దర్శకత్వంలో చేస్తున్న చిత్రం 'రాబిన్‌హుడ్'. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ హ్యూమరస్ యాక్షన్ అడ్వెంచర్ టీజర్‌లో నితిన్ దొంగగా కనిపించారు. వెంకీ కుడుముల నితిన్ పాత్రను చాలా యూనిక్ ప్రజెంట్ చేశారు. శనివారం నితిన్ పుట్టినరోజు. ఈ ప్రత్యేక సందర్భంగా, రాబిన్‌హుడ్ మేకర్స్ సరికొత్త పోస్టర్‌తో ముందుకు వచ్చారు. ఇది నితిన్ అభిమానులకు ప్లజంట్ సర్‌ప్రైజ్ ఇచ్చింది.

నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ చిత్రంలో రాజేంద్ర ప్రసాద్, వెన్నెల కిషోర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

ఈ చిత్రానికి సంగీతం: జివి ప్రకాష్ కుమార్, డీవోపీ: సాయి శ్రీరామ్, ఆర్ట్ డైరెక్టర్: రామ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: హరి తుమ్మల, లైన్ ప్రొడ్యూసర్: కిరణ్ బళ్లపల్లి.

తమ్ముడు



నితిన్, డైరెక్టర్ శ్రీరామ్ వేణు కలయికలో రూపొందుతోన్న చిత్రం 'తమ్ముడు'. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. శనివారం హీరో నితిన్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా నుంచి మేకర్స్ టైటిల్ లోగో, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. స్పెషల్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం అన్నీ ఎలిమెంట్స్‌తో ప్రేక్షకులను మెప్పించటానికి యూనిక్‌గా రూపొందుతోందని దర్శక, నిర్మాతలు చెప్పారు. దిల్, శ్రీనివాస కళ్యాణం వంటి సినిమాల తర్వాత శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో నితిన్ చేస్తోన్న మూడో సినిమా 'తమ్ముడు'. ఈ చిత్రానికి నిర్మాతలు – దిల్ రాజు, శిరీష్.

ఓ భామ.. అయ్యో రామ

సుహాస్ హీరోగా నటిస్తున్న మరో వైవిధ్యమైన ప్రేమకథా చిత్రం 'ఓ భామ అయ్యో రామ'. మాళవిక మనోజ్ హీరోయిన్. ఈ చిత్ర షూటింగ్ పూజా కార్యక్రమాలు శనివారం ఫిలింనగర్ దైవసన్నిధానంలో ఘనంగా జరిగాయి. విఆర్స్‌అండ్ చిత్రలహరి టాకీస్ పతాకంపై హరీష్ నల్లా, ప్రదీప్ తాళ్లపు రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రామ్ గోదాల దర్శకుడు. హీరో, హీరోయిన్‌పై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత దిల్ రాజు క్లాప్ ఇచ్చారు. దర్శకుడు వశిష్ట కెమెరా స్విచ్చాన్ చేశారు. మరో దర్శకుడు కొలను శైలేష్ బౌండెడ్ స్క్రిప్ట్‌ను దర్శకుడికి అందజేశారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

'అసమానతల' ప్రపంచం!



ఎన్ అజయ్ కుమార్
9441122809

'పురికో బుద్ధి..జిహ్వకో రుచి' అనే నానుడి అందరికీ తెలిసిందే. కార్పొరేట్ దోపిడీ పెరుగుతున్నకొద్దీ ప్రపంచంలో మరిన్ని అద్భుతాలు ఆవిష్కృతమవుతున్నాయి. ఇప్పటికే అనేక వింతలు, విశేషాలు ఎప్పటికప్పుడు వార్తలు, టీవీల్లో వైరల్ అవుతూనే ఉన్నాయి. కొంతమంది ఔత్సాహికులు వారికి నచ్చినవాటిపై వీడియోలు చేసిమరీ 'నెట్టింట' పెడుతున్నారు. అయితే ఇప్పుడు నేను చెప్పబోయే విషయం ఖరీదైన కార్లలో తిరుగుతూ, విలాసవంతమైన భవనాల్లో సేదతీరుతూ చెమట వాసన కూడా తెలియని లగ్జరీ పీపుల్స్‌కు మాత్రమే.

నదీ తీరాన, సముద్రంపై షిప్‌ల మీద, విలాసవంతమైన రెస్టారెంట్లలో, ఇష్టమైన పర్యాటక ప్రాంతాల్లో ఇలా వినూత్నంగా డిన్నర్ ప్లాన్స్ వేసుకొని చాలామంది ఎంజాయ్ చేస్తుంటారు. అదే అంతరిక్షంలో అయితే ఇంకెలా ఉంటుంది? సరదాగా భూమి నుండి లక్ష అడుగుల దూరంలోకి అంతరిక్షంలోకి జర్నీ చేస్తే ఇటు సూర్యోదయం..అటు సూర్యాస్తమయాన్ని చూస్తూ గాల్లో



తేలుతూ మంచి రుచికరమైన డిన్నర్ చేస్తుంటే..! ఆహా.. ఓహో ఆ ఊహే అద్భుతంగా ఉందికదూ. ఈ కొంగొత్త ఆలోచనతో ఓ వ్యాపారవేత్త అంతరిక్షంలో డిన్నర్ ప్లాన్ చేశాడట! బెలూన్ ద్వారా నిర్వహించే ఈ ట్రిప్‌కు స్పేస్ వీఐపీ అనే సంస్థ రూపకల్పన చేసింది. వచ్చే ఏడాది నుంచి ప్రారంభం కానున్న ఈ పర్యటన కోసం కంపెనీ ఇప్పటికే ప్రముఖ డానిష్ షెఫ్‌ను (పాకశాస్త్రనిపుణుడు) రంగంలోకి దింపింది. ప్రపంచంలో ఐదో అత్యద్భుత రెస్టారెంట్‌గా పేరుగాంచిన ప్రముఖ డానిష్ రెస్టారెంట్‌లో ఆయన షెఫ్‌గా ఉన్నారు. హైటెక్ స్పేస్ బెలూన్‌లో అతిథులకు షెఫ్ స్వయంగా ఆహారాన్ని వడ్డిస్తారట..!

ఈ ట్రిప్‌లో భాగంగా పర్యాటకులు లక్ష అడుగుల ఎత్తున అంతరిక్షంలోకి బెలూన్‌లో వెళతారు. సూర్యోదయ, సూర్యాస్తమయాల్ని ఆస్వాదిస్తూ డిన్నర్‌ని ఎంజాయ్ చేస్తారు. అంతరిక్ష పర్యాటకం ఊపందుకుంటున్న తరుణంలో ఈ కొత్త ఆలోచనతో చేసిన బిజినెస్ స్టార్టింగే మాంచి ఊపందుకుంది. 'ముందు మాకు రిజిస్ట్రేషన్ చేయండి.. మాకు రిజిస్ట్రేషన్ చేయండి' అంటూ జనాలు కూడా ఎగబడుతుండటం ఇక్కడ విశేషం. మొత్తం ఆరుగురు.. ప్రత్యేక క్యాప్సూల్‌లో సిట్టింగ్ అవకాశం కల్పించే ఈ బెలూన్ అంతరిక్ష పర్యటనకు ఒక్కోటిక్కెట్ ధర సుమారు ఐదు లక్షల డాలర్లుగా (సుమారు రూ.4.14 కోట్లు) ఉండొచ్చని తెలుస్తోంది. ధర ఇంత భారీగా ఉన్నా ఔత్సాహిక పర్యాటకులు మాత్రం వెనక్కు తగ్గడంలేదు. ఇండియా నుంచి కూడా చాలామంది దీని గురించి తెలుసుకునేందుకు ఉత్సాహం చూపిస్తున్నారట! ట్రిప్ గురించి ప్రకటించిన 24 గంటలలోపే చాలామంది తమ పేర్లు రిజిస్టర్ చేసుకుంటామంటూ ముందుకొస్తున్నారట.

ఇదంతా ఒక విధంగా అభివృద్ధి అవుతున్న ప్రపంచంగా మనకు కనిపిస్తుంది. ఇంకా మన ఇండియా లాంటి దేశమైతే ఏదైనా సాధిస్తే మాటల్లోనే చెప్పలేం. అంతరిక్షంలోకి వ్యోమనౌకను పంపి విజయవంతమయ్యాం. దీని గురించి మారుమూల ప్రాంతంలోని సామాన్య జనానికి పూర్తిగా తెలియకపోయినా..ఏదో సాధించామనే ఒక భావోద్వేగం వారి రోమాలు నిక్కబొడుచుకునేలా చేశాయి. చాటీ ఆరంగుళాలు ముందుకు పెరిగిందనడంలో ఆశ్చర్యం లేదు. 'సాధించాం..రా.' అనే ఫీలింగ్ మనసులో బలంగా నాటుకుంది. ఇదంతా శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంలో మన శాస్త్రవేత్తలు చేసిన కృషి. కాదనలేం..అభినందించాల్సిందే. దీని ఫలాలు ఎప్పుడో ఏదోరూపంలో భవిష్యత్తు తరానికి చెందుతాయనేది ఆశాభావం. అయితే ఇక్కడ చెప్పాల్సిన అంశమేమిటంటే అంతరిక్షంలోకి పంపిన రాకెట్‌తో అనేక పరిశోధనలకు ప్రయోజనం. కానీ అంతరిక్షంలో చేసే డిన్నర్‌తో ఏం ఉపయోగమనేది ప్రశ్న?

ఇక్కడ లోతుగా చూడాల్సింది పేద, ధనిక మధ్య తారతమ్యాలు. ధనవంతులు, బాగా బలిసినోళ్లు ఏం చేసినా అది వైరల్‌గానే మారుతుంది. తాజాగా అంతరిక్షంలో డిన్నర్‌కు చేసే ప్లానింగ్ కూడా అలాంటిదే. ఇటీవల భారతదేశ దిగ్గజ వ్యాపార వేత్త అయిన అనిల్ అంబానీ కొడుకు అనంత్ అంబానీ మ్యారెజ్ రిసెప్షన్ ఎంత అంగరంగ వైభవంగా జరిగిందో తెలిసిందే. ఆ కార్యక్రమానికి అయిన ఖర్చు వేల కోట్ల రూపాయలు. అందులో వంట చేసినోడికి ఇచ్చిన పారితోషికంతో పేద కుటుంబం ఏడాది హాయిగా గడపొచ్చు. మన మధ్యతరగతి జనాలు పార్కుల్లో ఆనందంగా గడుపుతారు. ఇంకొంతమంది జలపాతాల్లో విహరిస్తారు. మరికొందరు సాగరతీరాన సరదాగా గడపుతారు. ఎక్కువమంది ట్రెయిన్‌లలో ప్రయాణిస్తారు. కుటుంబాలతో షికారుకెళ్తారు. దీని ద్వారా మానసికోల్లాసమే కాకుండా ట్రిప్పులకు ఉపయోగించే కార్ల ద్వారా డ్రైవర్లకు లేదా బోటుషికారులు చేస్తే దాని నిర్వాహకులకు, మనం విహారయాత్రకు కాలు బయటపెడితే చాలు.. ఏదో రూపాన కొన్ని కుటుంబాలు జీవనోపాధి పొందుతాయి. మరీ పేదరికంలో ఉండి ఈ కాస్త ఆనందాన్ని కూడా పొందలేని వారు శ్రమలోనే దాన్ని ఆస్వాదిస్తారు. కూలి పనులు, వ్యవసాయ పనులు చేసేటప్పుడు పాడే పాటల ద్వారా ఆనందం పొందుతారు. ఇదంతా నాణానికి ఒకవైపు మాత్రమే.

సముద్ర తీరాన ఏర్పాటుచేసిన రెస్టారెంట్లలో కడుపునిండా తినొచ్చు, రుచులను ఆస్వాదించొచ్చు. ఆకాశంలో విహరిస్తూ చేసే విన్యాసాల గురించి గొప్పగా చెప్పుకోవచ్చు. ఎత్తయిన పర్వతాలపై పడుకునేందుకు ఏర్పాటు చేసిన గదుల్లో హాయిగా నిద్రపోవచ్చు. కానీ అతికొద్ది ధనవంతులు మాత్రమే ఉపయోగించుకునే ఇలాంటి వాటివల్ల నాగరికత అభివృద్ధి చెందుతుందంటే ఏకీభవించలేము. సగం కాలిన కడుపుతో బతుకున్న ప్రజలు ప్రపంచంలో కొన్ని కోట్ల మంది ఉన్నారు. మనదేశంలోనైతే ముడొంతుల్లో ఒక వంతు జనాభా అలాగే ఉంది. సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమైంది. దీనికి పాలకుల సహకారం కూడా అదేస్థాయిలో ఉంది. దేశం నుంచి దోచుకుపోయిన వేల కోట్ల రూపాయల ప్రజాధనంతో విదేశాల్లో, ఇలాంటి ఖరీదైన పర్యటనలతో ప్రశాంతంగా గడుపుతున్నవారు అనేకమంది ఉన్నారు.వారి గురించి మాట్లాడటం ఇప్పుడు దేశమున్న పరిస్థితుల్లో చాలా అవసరం.కానీ మనమది చేస్తున్నామా?

మన దేశంలోనిదే మణిపూర్ ఒక చిన్న రాష్ట్రం. జాతివైషమ్యాలతో ఏడాదికిపైగా మండుతోంది. ఎంతోమంది దిక్కులు పిక్కటిల్లేలా రోదించారు. ఆడపిల్లల్ని నడిరోడ్డుపై నగ్నంగా నడిపించి మరీ హత్య చేశారు. ఆదుకునేందుకు, అడ్డుకునేందుకు ఏ ఒక్కరూ రాలేదు. కనీసం పరామర్శకు కూడా ఆ కుటుంబాలు నోచుకోలేదు. చాలా కుటుంబాలు హత్యకు గురయ్యాయి. చిన్నారులు తల్లిదండ్రులను కోల్పోయి అనాథలయ్యారు. ఇంతటి దారుణమైన పరిస్థితి అక్కడుంటే ధైర్యం చెపాల్సిన మన ప్రధాని దేశ, విదేశాల్లో పర్యటిస్తారు. ఇంకా చెప్పాలంటే వరల్డ్‌కప్ ఫైనల్ చూస్తారు. కాశ్మీర్ వెళ్తారు, లడక్‌లో ప్రయాణిస్తారు. లక్షద్వీప్‌లో సేదతీరుతారు. కానీ మణిపూర్ బాధితుల్ని పరామర్శించేందుకు ఆయనకు ఒక్క పూట కూడా సమయం దొరకదు! ఇది మన దేశప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం. దేశానికి అన్నం పెట్టే రైతన్న ఢిల్లీ నడిరోడ్డుపై మద్దతు ధరకోసం రోజుల తరబడి ఆందోళనలు చేస్తున్నారు. చాలామంది గ్రామీణ ప్రాంతాల్లో ఉండే రైతులకు ఈ విషయం కూడా తెలియదు తమ కోసమే పోరాడుతున్నారన్న సంగతి. ఇలాంటివాటి గురించి ఎవరికీ బాధలేదు. కనీసం చర్చ కూడా పెట్టరు. కానీ కార్పొరేట్ మాయజాలంతో ఆకట్టుకునే అంతరిక్షాల్లో డిన్నర్‌లు, విమానాల్లో విందుల గురించి బాగా సెర్చ్‌చేస్తారు. పర్యటనలకు అడ్వాన్స్ బుకింగ్‌లు కూడా చేసు కుంటారు. ఇది మన పాలకులు చెబుతున్న అభివృద్ధి. ఇదేనా దేశం వెలుగుతున్న తీరు! ఇది మారాలి. మనకు రోజు ఎంతోమంది తారసపడుతుంటారు. ఏవో కబుర్లు చెప్పుకుంటూ కాలక్షేపం చేస్తారు. చుట్టుపక్కల వారు, మన స్నేహితులు, వారి బాధలు, సమస్యలు ఏకరువు పెడుతుంటారు. కానీ ప్రస్తుతం ఈ పోటీ ప్రపంచంలో మనమెక్కడున్నాం? పేదరికం, నిరుద్యోగం పెరగడానికి కారణమెవరు? పేద,ధనిక మధ్య పెరుగుతున్న అంతరాలు ఇంకెంతకాలం? వీటి గురించి ప్రధానంగా చర్చించాలి. సగటు మనిషి ఆవేదన తీర్చేందుకు తోటిమనిషి ఉన్నారన్న ధైర్యమివ్వాలి. ప్రపంచంలో ఏమూలన సమస్య ఉన్నా తమదిగా భావించాలి. అలా కృషిచేస్తూ పోరాడే ప్రగతిశీల ఉద్యమాలకు, అభ్యుదయ శక్తులకు తోడుగా నిలవాలి. అప్పుడే ఈ అసమానతల ప్రపంచాన్ని అర్థం చేసుకోగలం.

> దేశానికి అన్నం పెట్టే రైతన్న ఢిల్లీ నడిరోడ్డుపై మద్దతు ధరకోసం రోజుల తరబడి ఆందోళనలు చేస్తున్నారు. చాలామంది గ్రామీణ ప్రాం తాల్లో ఉండే రైతులకు ఈ విషయం కూడా తెలియదు తమ కోసమే పోరాడుతున్నారన్న సంగతి. ఇలాంటివాటి గురించి ఎవరికీ బాధలేదు. కనీసం చర్చ కూడా పెట్టరు. కానీ కార్పొరేట్ మాయజాలంతో ఆకట్టుకునే అంతరిక్షాల్లో డిన్నర్‌లు, విమానాల్లో విందుల గురించి బాగా సెర్చ్‌చేస్తారు. పర్యటనలకు అడ్వాన్స్ బుకింగ్‌లు కూడా చేసు కుంటారు. ఇది మన పాలకులు చెబుతున్న అభివృద్ధి. ఇదేనా దేశం వెలుగుతున్న తీరు! ఇది మారాలి.

మత్తుకు చిత్తవుతున్న యువత





గడప రఘుపతిరావు
9963499282

ఉడుకు రక్తం, ఉక్కు నరాలతో ఉరకలెత్తే యువతరమే ఏ దేశానికైనా సహజ వనరులను మించిన బలమైన సంపద. యువత ఆరోగ్యంగా, పటిష్టంగా సక్రమమైన మార్గంలో ఉన్నప్పుడు ఆ దేశం అభివృద్ధి సాధించడం చాలా సులభం.మన దేశముతో పాటు ప్రపంచంలో అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాలను తీసుకుంటే ఎక్కడైనా యువతరానిదే కీలకపాత్ర. అధిక శాతం మంది యువ జనాభాతో ప్రపంచంలోనే నవ యువదేశంగా కీర్తించబడుతున్న మనదేశం ఇంకా అభివృద్ధి సాధించాల్సి ఉంది. అయితే అద్భుతాలను సృష్టించాల్సిన ఈ యువశక్తి ఇప్పుడు "మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాల" బారిన పడి నిర్వీర్యంగా మారడం ఆందోళన కలిగిస్తోంది.ముఖ్యంగా విద్యార్థుల వరకు రావడమే అందరికీ ఆందోళన కలిగిస్తోంది.ఈ మధ్య గ్రామాల్లో కొందరు విద్యార్థులు గంజాయి తాగుతూ, అమ్ముతూ పోలీసులకు చిక్కడంతో డ్రగ్స్ వినియోగంతో పాటు గంజాయి వాడకమూ అధికంగా పెరిగిందనే అసలు విషయం బయటపడింది.

కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగానే విద్యార్థులకు డ్రగ్స్ అలవాటు చేయిస్తున్నారని, ఇటువంటి వాళ్ల వలలో చిక్కుకోకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలనీ తల్లిదండ్రులు కూడా ఎప్పడికప్పుడు పిల్లలను గమనిస్తూ ఉండడం వల్ల కొంతవరకైనా అరికట్టవచ్చని నిపుణులు అంటున్నారు. ఒక విద్యార్థి ఇంటి నుంచి బయటకెళ్లిన దగ్గర్నుంచి స్కూల్లో అతనేం చేస్తున్నాడు? స్నేహితులు ఎలాంటివారు? బయటేం చేస్తున్నాడు? ఇలాంటి విషయాలను తల్లిదండ్రులు అప్పుడప్పుడూ ఒక కంట కనిపెడుతూ ఉండాలి. పిల్లలపై నమ్మకం ఉంచడం ముఖ్యమే కానీ, పూర్తిగా పర్యవేక్షణ లేకుండా ఉండటం మంచిది కాదనీ ప్రస్తుతం చాలామంది తల్లిదండ్రులు ఇద్దరూ వారిపనుల్లో బిజీ అయిపోయి పిల్లలను పట్టించుకోకపోవడం వల్ల, ఇలాంటి అలవాట్లు చేసుకొని భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. పిల్లలకు కష్టాలు తెలువకుడదని అడిగిన వెంటనే, బైక్, పాకెట్‌మనీ ఇవ్వడం వల్ల విలాసవంతమైన లైఫ్ స్టైల్‌కు అలవాటు పడి, చాలామంది విద్యార్థులు మరింత ఆనందం కోసం డ్రగ్స్, మద్యపానం, గంజాయి వంటి వాటికి బానిసలుగా మారుతున్నారు.వీటికి బానిసలుగా మారి, విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకుని జీవచ్ఛవాలుగా మారుతున్నారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థులు, యువకులు, తల్లిదండ్రులు ప్రతీక్షణం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మద్యపానం, డ్రగ్స్ అనేవి జీవితాన్ని నాశనం చేసే విషయాలని వాటి జోలికి వెళ్లకుండా స్వీయనియంత్రణతో ఉండాలని తెలియచేయాలి.అదే విధంగా స్నేహితులే వ్యక్తిత్వాన్ని నిర్ణయిస్తారని విద్యార్థులు గుర్తించి వ్యసనాలు, చెడు అలవాట్లు ఉన్న స్నేహితుల్ని వీలైనంత దూరంగా ఉంచడం వల్ల కొంతైనా తగ్గించవచ్చు.డ్రగ్స్ మహమ్మారి నేడు ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న అత్యంత భయంకర వ్యసనంగా మారింది.దీనిని తరిమికొట్టాల్సిన బాధ్యత యువత, విద్యార్థులపై ఉంది.ఒక్క చిన్న తప్పు అందమైన జీవితాన్ని నాశనం చెయ్యకుండా ఉండాలంటే "గంజాయి, డ్రగ్స్, మద్యపానం" వంటి వాటిని దగ్గరకు రానియ్యకుండా ఉండి జీవితాంతం ఆనందంగా ఉండి దేశాభివృద్ధికి సహకరిస్తారని ఆశిద్దాం.

> ఒక విద్యార్థి ఇంటి నుంచి బయటకెళ్లిన దగ్గర్నుంచి స్కూల్లో అతనేం చేస్తున్నాడు? స్నేహితులు ఎలాంటివారు? బయటేం చేస్తున్నాడు? ఇలాంటి విషయాలను తల్లిదండ్రులు అప్పుడప్పుడూ ఒక కంట కనిపెడుతూ ఉండాలి. పిల్లలపై నమ్మకం ఉంచడం ముఖ్యమే కానీ, పూర్తిగా పర్యవేక్షణ లేకుండా ఉండటం మంచిది కాదనీ ప్రస్తుతం చాలామంది తల్లిదండ్రులు ఇద్దరూ వారిపనుల్లో బిజీ అయిపోయి పిల్లలను పట్టించుకోకపోవడం వల్ల, ఇలాంటి అలవాట్లు చేసుకొని భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. పిల్లలకు కష్టాలు తెలువకుడదని అడిగిన వెంటనే, బైక్, పాకెట్‌మనీ ఇవ్వడం వల్ల విలాసవంతమైన లైఫ్ స్టైల్‌కు అలవాటు పడి, చాలామంది విద్యార్థులు మరింత ఆనందం కోసం డ్రగ్స్, మద్యపానం, గంజాయి వంటి వాటికి బానిసలుగా మారుతున్నారు.

విద్యార్థి దశలో చెడు వ్యసనాల బారిన పడి, యువకులు తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. కాలేజీలు, విశ్వవిద్యాలయాల్లో విచ్చలవిడిగా దొరుకుతున్న డ్రగ్స్, పెరిగిపోతున్న "మద్యం" అలవాటు, వారి జీవిత గమ్యాన్ని పతనం వైపు నడిపిస్తున్నాయి.ఈ మధ్య హై స్కూల్ స్థాయి విద్యార్థులు కూడా "గంజాయికి" అలవాటు పడ్డారని వార్తను చూస్తే భావిభారత పౌరులుగా ఎదగాల్సిన యువతరం ఎటువైపు వెళుతుందో తెలియని పరిస్థితి ఉంది.

మన తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలో ఇప్పుడు అందరినీ కలవరపరిచే విషయం "డ్రగ్స్". మరింత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే వీటికి అధిక శాతం మంది "విద్యార్థులు" బానిసలుగా మారడటం. సరదాగా స్నేహితులతో మొదలు పెట్టిన ఈ అలవాటు చివరకు వారిని బానిసలుగా మార్చి,పరువు ప్రతిష్టలను తీసి అర్ధాంతరంగా జీవితాన్ని కోల్పోయే పరిస్థితికి తీసుకువస్తుంది.విద్యార్థులకు యువకులకు డ్రగ్స్‌ను మొదట తక్కువధరలో ఇచ్చి, అలవాటు అయిన తర్వాత ఎక్కువ ధరలకు అమ్మడంతో వాటిని కొనే స్తోమత లేక దొంగతనాలకు అలవాటు పడి అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించడానికి ప్రయత్నించి కటకటాల పాలైపోతున్నారు కొందరు యువకులు. కొన్నేళ్ల క్రితం వరకూ హైదరాబాద్ లాంటి పట్టణాలలో మరియు కొన్ని విశ్వ విద్యాలయాలకు మాత్రమే పరిమితమైన డ్రగ్స్ భూతం ఇప్పుడు శరవేగంగా విస్తరించి పట్నం నుండి పల్లెలకు విస్తరించింది. ధనవంతులు, గ్లామర్ ఫీల్డ్‌లో ఉన్నవారికి, విశ్వవిద్యాలయాల్లో కొంతమందికి పరిమితమైన ఈ డ్రగ్ సంస్కృతి, గ్రామాల్లోకి,పాఠశాల

తెలంగాణ రాష్ట్ర ఉనికి



భూగోళ శాస్త్రాన్ని ఆంగ్లంలో Geography అంటారు. Grugraphy అనే పదం గ్రీకు భాష నుండి పుట్టినది. గ్రీకు: భాషలో graphy అనగా భూమి, Geo అనగా రాయటం లేదా గీయటం అని అర్థం. ఈ విదం Geo, graphy అనే రెండు పదాల కలయిక. భూ స్వరూపాలు, శీతోష్ణస్థితి, ఉద్భతి సంపద జంతు జాలాల విస్తరణల అధ్యయనమే జాగ్రఫీ. భూగోళ శాస్త్ర పితామహుడి (Father of Geography)గా హికోటియస్‌ను పేర్కొంటారు.

తెలంగాణ ప్రాంతాన్ని పురాణాలలో దక్షిణపథం అని పేర్కొంటారు. దక్షిణ పథం అంటే నర్మద - తుంగభద్ర నదుల మధ్య ప్రాంతం. అనగా దక్షిణ భారతదేశానికి దారి అని అర్థం. ఇది ఉత్తర దక్షిణ దేశాల సంగమ స్థానం. ఢిల్లీ సుల్తానుల కాలంనాటి ఆమీర్ ఖుస్రో అనే కవి "తెలంగాణ" అనే పదం ఢిల్లీ సుల్తానుల కాలం నాటి నుంచే పిలువబడేదని పేర్కొన్నాడు.

ఈజిప్షియన్ క్రీడ అయిన "టాలమి" తను రచించిన "ది గైడ్ టు జియోగ్రఫీ" అనే గ్రంథంలో గోదావరి నదిని "తెల్లివాహ" అని పేర్కొన్నారు. "తైలంగులు" తెలంగాణ ప్రాంతంలో "తెల్లివాహనది" ఒడ్డున నివసించేవారని పేర్కొన్నారు.

"తైలంగులు" అనే తెగ తెలంగాణ ప్రాంతం నుండి మయన్మార్ వలసవెళ్లినట్లు చారిత్రక ఆధారాలు కలవు. అందుకే తెలంగాణ ప్రజానికానికి తెలంగాణనైట్ అనే పేరు వచ్చింది.

ప్రముఖ పురావస్తు శాస్త్రవేత్త పరబ్రహ్మశాస్త్రి గారి అభిప్రాయం ప్రకారం, తెలుగువారు నివసించిన ప్రాంతం త్రిలింగ దేశంగా వ్యవహరించబడింది. దీని ప్రకారం, ప్రస్తుత తెలంగాణను తొలి ఆంధ్రదేశానికి నాందిగా భావించాలి. తెలంగాణలో జీవనదైన గోదావరిని "తెలివాహ నది"గా వ్యవహరించేవారు. తద్వారా, ఈ నదీ పరివాహక ప్రాంతంలో నివసించే ప్రజలను త్రిలింగులుగా వ్యవహరించి, కాలక్రమంలో త్రిలింగ దేశంగానూ, తెలంగాణాగానూ స్థిరపడి ఉండొచ్చు.

సి. శ్రీరామశర్మ అభిప్రాయం ప్రకారం, అమీర్ ఖుస్రో నుంచి అబుల్ ఫజల్ మధ్యకాలంలో అంటే స్థూలంగా అల్లాఉద్దీన్ ఖిల్జీ నుంచి అక్బర్ కాలం మధ్యలో, తెలంగాణా అనే పేరు వ్యవహారికంగా మారింది. తెలంగాణ అనే పదం సంగారెడ్డిలోని తెల్లాపూర్ శాసనం (క్రీ.శ. 1417), ప్రతాప రుద్రగణపతి వెలిచర్ల శాసనం, శ్రీకృష్ణదేవరాయల తిరుమల, చిన్న కంచి శాసనాల్లో స్పష్టంగా పేర్కొనబడింది.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ నేపథ్యం - ముఖ్యమైన ఘట్టాలు, సంఘటనలు

వివిధ ప్రాంతాలలో వచ్చిన ప్రత్యేక రాష్ట్ర డిమాండ్ నేపథ్యంలో 1948లో భాషా ప్రాతిపదికపై రాష్ట్రాల ఏర్పాటు అంశంపై ఎస్.కె. థార్ నేతృత్వంలో ఒక కమిటీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిటీ భాషా ప్రాతిపదిక రాష్ట్రాల వల్ల జాతికి ముప్పు అని తేల్చింది. కానీ బి.ఆర్. అంబేద్కర్ 1948 అక్టోబర్‌లో థార్ కమీషన్ సిఫార్సుల మేరకు భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును స్వాగతించారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు గురించి జైపూర్ కాంగ్రెస్ సమావేశం- 1948లో తీసుకున్న నిర్ణయాల అమలులో నెహ్రూ ప్రభుత్వం జాప్యం చేసింది. దీంతో అందరిలో అసంతృప్తి మొదలయింది. అక్టోబర్ 19, 1952 పొట్టి శ్రీరాములు ఆంధ్రరాష్ట్రం కోసం అమరణ నిరాహార దీక్ష చేపట్టినాడు. దీక్షను 58 రోజుల పాటు కొనసాగించి మరణించాడు. కేంద్రప్రభుత్వం దిగివచ్చి 19 డిసెంబర్, 1952 ఆంధ్రులకు కొత్త రాష్ట్రం ఏర్పాటుకై వాంఛూ కమిటీని నియమించింది. సెప్టెంబర్ 1953లో ఆంధ్రరాష్ట్ర యాక్ట్ పార్లమెంట్‌లో ఆమోదం పొందింది. అక్టోబర్ 1, 1953న కొత్త ఆంధ్రరాష్ట్రం ఆవిర్భవించింది.

ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కేంద్రంపై ఒత్తిడి ఎక్కువ అయింది. దీని ఫలితంగా భారత ప్రభుత్వం 29 డిసెంబర్ 1963న ఫజల్ అలీ నేతృత్వంలో ఓ కమీషన్‌ను ఏర్పాటు చేసింది. సెప్టెంబర్ 1955లో ఈ కమీషన్ 16 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాలుగా ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఉభయ ప్రాంతాల పెద్దమనుషుల మధ్య ఒప్పందంతో 1956, నవంబర్ 1న విశాలాంధ్ర ఏర్పాటు అయ్యింది.

హైదరాబాద్ రాష్ట్రం

హైదరాబాద్ రాజ్యంపై భారత యూనియన్ చేపట్టిన "ఆపరేషన్ పోలో" (1948, సెప్టెంబర్ 13 నుండి 17 మధ్య జరిగిన)తో 1948 సెప్టెంబర్ 18న నిజాం సంస్థానంలో మిలిటరీ ప్రభుత్వం ఏర్పడింది. జె. ఎన్. చౌదరి హైదరాబాద్‌లోని, చాలామంది యువకులను రజాకారులుగా అనుమానించి దారుణంగా హతమార్చాడని ఇతనిపై అభియోగాలు వచ్చాయి. ఇతని నేతృత్వంలోని సైన్యం గ్రామాలలో చొరబడి యువకులను, కమ్యూనిస్టులుగా భావించి వారిని హతమార్చినాడు. ఈ నేపథ్యంలో ప్రజావ్యతిరేక ఉద్యమం ఆవిర్భవించడంతో "పౌర ప్రభుత్వాన్ని ఏర్పాటు (1950)" చేయడం జరిగింది. 1952లో హైదరాబాద్ రాష్ట్రంలో జరిగిన సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రిగా ఎన్నుకొనబడ్డాడు.

1952 వరంగల్లో ప్రారంభమైన ముల్కీ ఉద్యమం, 1956, ఫిబ్రవరి 20న జరిగిన పెద్దమనుషుల ఒప్పందంలోని అంశాలు ఉల్లంఘున, 1969లో ఖమ్మంలో ప్రారంభమైన ప్రత్యేక తెలంగాణ ఉద్యమం తీవ్రరూపం దాల్చింది. దీనితో ఏప్రిల్ 11న 1969 నాటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ 8 సూత్రాల పథకాన్ని ప్రకటించగా దీన్ని తెలంగాణ ప్రజలు తిరస్కరించి తిరిగి ఆందోళనలు చేపట్టారు. 1972లో సీమాంధ్రలో జై ఆంధ్ర ఉద్యమం మొదలయింది.

ఇరు ప్రాంతాల వారిని శాంత పరిచేందుకు 1973 సెప్టెంబర్ కేంద్రప్రభుత్వం 6 సూత్రాల పథకంతో పరిష్కారం చూపింది. దీన్ని సక్రమంగా అమలు చేయకపోవడం వల్ల తెలంగాణ ఉద్యోగస్థులలో తీవ్ర అసంతృప్తి (దశాబ్ద కాలంగా) రగలడంతో ఉద్యోగాలలో తమకు అన్యాయం జరిగిందంటూ ఆందోళనలకు దిగడంతో అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 610 జీవోను తెచ్చింది. ఈ జీవోను అమలు చేయకపోవడం మూలంగా ఉద్యోగస్థులలో అసంతృప్తి రెట్టింపై ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం మళ్లీ ఊపందుకుంది.

తెలంగాణ సిద్ధాంత కర్త "ప్రొ. జయశంకర్ సార్" మార్గదర్శకత్వంలో కే.సి.ఆర్. ప్రత్యేక రాష్ట్ర డిమాండ్ "తెలంగాణ రాష్ట్ర సమితి 2001, ఏప్రిల్ 27న స్థాపించారు. కే.సి.ఆర్ 2009, నవంబర్లో చేపట్టిన నిరాహార దీక్షతో కేంద్రప్రభుత్వం తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు చేస్తున్నట్లు 9 డిసెంబర్, 2009న ప్రకటన చేసింది. కేంద్రప్రభుత్వం 03 ఫిబ్రవరి, 2010న శ్రీకృష్ణ కమిటీని నియమించి, ప్రత్యేక రాష్ట్ర డిమాండ్‌ను పరిశీలించుటకు ఏర్పాటు చేయగా కమీషన్ 2010 డిసెంబర్‌లో తన నివేదికను కేంద్రానికి సమర్పించింది. కె.సి.ఆర్. ఆధ్వర్యంలోని తెలంగాణా రాష్ట్ర సమితి (టి.ఆర్.ఎస్.) మరియు ప్రొ. కోదండరామ్ సార్ ఆధ్వర్యంలోని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ కీలక పాత్ర పోషించడంతో సిడబ్ల్యుసి 2013, జూలై, 30న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నారు.

- **2013, ఆగస్టు 5న అప్పటి కేంద్ర ఆర్థిక మంత్రి చిదంబరం తెలంగాణ ప్రక్రియ ప్రారంభమైందని లోక్‌సభలో ప్రకటించారు. 2013, అక్టోబర్ 3న కేంద్ర హోంశాఖ రూపొందించిన తెలంగాణ నోట్‌ను కేంద్రం ఆమోదించింది.**
- **2014, ఫిబ్రవరి 6 కేంద్ర క్యాబినెట్ తెలంగాణ బిల్లును ఆమోదించింది. 2014, ఫిబ్రవరి 13న అప్పటి కేంద్ర హోం శాఖామంత్రి సుశీల్ కుమార్ షిండే లోక్‌సభలో తెలంగాణ బిల్లును ప్రవేశపెట్టాడు.**
- **2014, ఫిబ్రవరి 18న తెలంగాణ బిల్లుపై మూజువాణి ఓటుతో లోక్‌సభ ఆమోదించింది.**
- **2014, ఫిబ్రవరి 20న రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ పి.జె. కురియన్ ఆమోదంతో తెలంగాణ బిల్లు ఆమోదం పొందింది.**
- **1 మార్చి, 2014న తెలంగాణ బిల్లుపై రాష్ట్రపతి సంతకం చేస్తూ ఆమోదముద్ర వేశారు. అదేరోజు ఉమ్మడి రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించారు.**
- **2 మార్చి, 2014న కేంద్రం తెలంగాణ ఏర్పాటుకై ఆవిర్భావ తేది లేకుండా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.**
- **4 మార్చి, 2014న కేంద్రం తెలంగాణ ఆవిర్భావ దినంగా 2 జూన్, 2014 అని ప్రకటించింది.**
- **2 జూన్, 2014న భారతదేశంలో 29వ రాష్ట్రంగా ఆవిర్భవించింది.**

నోట్: "ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం- 2014"ను ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ (సవరలు) చట్టం- 2014 (2014, నవంబర్ 19)గా 17, 2014న సవరించబడింది ఈ సవరణ మే 20, 2014 నుంచి అమలు చేయడం జరిగింది.

దీని ప్రకారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 327 రెవెన్యూ గ్రామాలను, 87 గ్రామ సంచాయితీలను అవశేష ఆంధ్రప్రదేశ్‌కు బదిలీ చేయడం జరిగింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఈ క్రింది ఏడు మండలాల్లో మొదటి అయిదు మండలాలను ఆంధ్రప్రదేశ్ పూర్తిగాను, చివరి రెండింటిని పాక్షికంగాను కలపడం జరిగింది. అవి 1. కూనవరం, 2. వేలేరు పాడు, 3. కుకునూరు, 4. వి.ఆర్. పురం, 5. చింతూరు 6 భద్రాచలం, 7 బూర్గంపాడు.

ఈ సవరణ చట్టం ఫలితంగా తెలంగాణ రాష్ట్రం 2.76 లక్షల హెక్టార్ల విస్తీర్ణంను కోల్పోయినది. ఫలితంగా రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణం 1,12,077 చ.కి.మీ. (పూర్వం రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణం (1,14,840 చ.కి.మీ. లకు కుదించబడినది. రాష్ట్రలో సుపరిపాలన అందించడానికి, ప్రభుత్వ పథకాలను, సంక్షేమ కార్యక్రమాలను ప్రభావవంతంగా అమలు చేయాలనే ఉద్దేశ్యంతో 2016, అక్టోబర్ 11 విజయ దశమి పర్వదినాన, అనగా దసరా రోజున కొత్తగా 21 జిల్లాలు ఏర్పడడంతో తెలంగాణ రాష్ట్రంలో మొత్తం జిల్లాల సంఖ్య 31కి చేరినది. పూర్వపు హైదరాబాద్ రాష్ట్రంలో మూడుసార్లు జిల్లాల పునర్వవస్థీకరణ జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఈ ప్రాంతంలోనిదే కనుక మార్పు తెలంగాణ రాష్ట్రానికి కూడా వర్తిస్తుంది.

ప్రస్తుతం "జిల్లాల పునర్వ్యవస్థీకరణ చట్టం- 1974" ప్రకారం తెలంగాణలో కొత్త జిల్లాలను ఏర్పాటు చేయడం జరిగింది. కొత్తగా 25 రెవెన్యూ డివిజన్లు, 125 మండలాలను ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో రాష్ట్రంలో మొత్తం జిల్లాల సంఖ్య 31కి, రెవెన్యూ డివిజన్లు 68కి, మండలాలు 584కి పెరిగాయి. తెలంగాణలో చివరిసారిగా 1978 ఆగష్టు 15న రంగారెడ్డి జిల్లాను ఏర్పాటు చేయడం జరిగింది. (1953లో ఖమ్మం)

రాష్ట్రంలో జిల్లాల ఏర్పాటు నేపథ్యంలో ప్రజల నిరసనల ఫలితంగా ముసాయిదా నోటిఫికేషన్లో ఇచ్చినవి కాకుండా. అదనంగా సిరిసిల్ల, జనగామ, గద్వాల్, ఆసిఫాబాద్ జిల్లాలను ఏర్పాటు చేయాలని రాజ్యసభ సభ్యుడు కే.కేశవరావు నేతృత్వంలో ఏర్పాటైన హైపవర్ కమిటీ సూచించినది. ఈ హైపవర్ కమిటీలో సభ్యులు-1 జోగురామన్న 2. పోచారం శ్రీనివాసరెడ్డి, 3. జగదీశ్వరెడ్డి.

రాష్ట్రంలో జిల్లాల పునర్విభజనను "జనాభా, విస్తీర్ణాన్ని మరియు కుటుంబాల సంఖ్యను ప్రాతిపదికగా" తీసుకొని చేపట్టడం జరిగింది.

నవ్య తెలంగాణ నూతన సమాచారం

తెలంగాణ రాష్ట్రం 2014 జూన్ 2న భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి విడిపోయి, 29వ రాష్ట్రంగా ఆవిర్భవించినది. తెలంగాణ రాష్ట్రం దక్షిణ భారత ద్వీపకల్పంలో $77^0 15$ నుండి $81^0 19$ తూర్పు రేఖాంశాలు, 15ు50 నుండి 19..51 ఉత్తర అక్షాంశాల మధ్య నెలకొని ఉంది. హైదరాబాద్ రాజధానిగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది.

జిల్లాల పునర్వ్యవస్థీకరణకు ముందు తెలంగాణ రాష్ట్రంలో సగటు జిల్లా జనాభా 35 లక్షలు అనగా దేశంలో మూడవ స్థానం. జిల్లాల పునర్వ్యవస్థీకరణ తర్వాత 10.3 లక్షలు అనగా దేశంలో రాష్ట్ర ర్యాంకు 17వ స్థానానికి పడిపోయినది.

జిల్లాల పునర్వ్యవస్థీకరణకు ముందు తెలంగాణ రాష్ట్రంలో జిల్లా సగటు విస్తీర్ణం 11,208 చ.కి.మీ. అనగా దేశం రెండవ స్థానం, మొదటి స్థానం ఆంధ్రప్రదేశ్. ప్రస్తుతం జిల్లా సగటు భౌగోళిక విస్తీర్ణం రీత్యా 3,608 చ.కి.మీ. అనగా తెలంగాణ రాష్ట్ర ర్యాంకు 15కు పడిపోయింది.

గమనిక:- 1. నూతన ఆంధ్రప్రదేశ్ "హైదరాబాద్" రాజధానిగా 100 ఏండ్ల వరకు ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం వుంటుంది.

2) 1865లో మొదటి సాలార్‌జంగ్ అయిన సర్ మీర్ తురబ్ అలీఖాన్ హైద్రాబాద్ రాష్ట్రంలో జిలాబందీ. పేరుట 10 జిల్లాలను ఏర్పాటు చేశారు.

అప్పుడు తెలంగాణలో 8 జిల్లాలు కలవు. అప్పటి జిల్లాల సగటు విస్తీర్ణం 18,880 చ.కి.మీ. జిల్లా సగటు జనాభా 6.92 లక్షలు.